ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం : fb.com/vaartha
PUBLISHED FROM SRIKAKULAM , VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM
10-9-2022 శనివారం సంపుటి : 28 సంచిక : 221, పేజీలు : 10+6 వెల : 6.50

19న ఎలిజబెత్ రాణి అంత్యక్రియలు 5లో
తెనాలి నుంచే పోటీ చేస్తా : నాదెండ్ల 6లో



## రైతుల మహాపాదయాత్రకు హైకోర్టు పచ్చజెండా

### యాత్ర అనుమతి కోసం పోలీసులకు దరఖాస్తు చేసుకోవాలి

### రైతుల దరఖాస్తు పరిశీలించి పోలీసులు అనుమతినివ్వాలి

**విజయవాడ.సెప్టెంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి నుంచి అరసవల్లి వరకు ఆ ప్రాంత రైతులు తలపెట్టిన మహా పాద యాత్రకు ఏపీ హైకోర్టు అనుమతినిచ్చింది.ఏపీకి ఏకైక రాజధానిగా ఉండాలనే డిమాండ్‌పై రైతులు ఈ మహాపాదయాత్రను తలపెట్టారు.వారికి ప్రభుత్వం నుంచి అనుమతి రావడం లేదంటూ హైకోర్టును ఆశ్రయించడంతో శుక్రవారం ఉదయం పాదయాత్రను పరిమిత ఆంక్షలతో కొనసాగించుకోవచ్చునని న్యాయస్దానం స్పష్టం చేసింది.అమరావతి రైతు ఉద్యమం ప్రారంభమై 1000రోజులుకు చేరుకుంటున్న సందర్భంగా రాజధానిగా అమరావతిని కొనసా గిం చాలని కోరుతున్న రైతులు ఈ నెల 12నుంచి మహాపాదయాత్రను తలపెట్టారు. అమరావతి ప్రాంతం నుంచి శ్రీకాకుళం జిల్లా అరసవల్లి వరకు మహాపాద యాత్రకు అనుమతిని ఇచ్చే విధంగా అనుమతిని కోరుతూ అమరావతి పరిరక్షణసమితి కార్యదర్శి గద్దె తిరుపతిరావు,ఎ.శివారెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసారు.ఈ పాదయాత్ర వలన శాంతి భద్రతల సమస్య తలెత్తే అవకాశముం దంటూ పాదయాత్రకు అనుమతిని నిరాకరిస్తూ గురువారం అర్దరాత్రి డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి అనుమతిని నిరాకరిస్తూ ఉత్త ర్వులు జారీ చేసారు.పాదయాత్రకు డీజీపీఅనుమతి నిరాకరించిన నేపథ్యంలో రైతుల పిటిషన్‌ను శుక్రవారం మొదటి కేసుగా ధర్మాసనం విచారించింది. పాద యాత్ర అనుమతికోసం పోలీసులకు ఈ రోజే దరఖాస్తు చేసుకోవాలని రైతులకు న్యాయస్థానం సూచిం చింది.రైతుల దరఖాస్తును పరిశీలించి వెంటనే అనుమతులివ్వాలని పోలీసుశాఖను హైకోర్టు ఆదేశించింది.పాదయాత్రలో 600మంది పాల్గొనేలా అనుమతినిచ్చింది. పాదయాత్ర ముగింపు సభకు ముందస్తుగా అనుమతి తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది.




## 15 నుంచి అసెంబ్లీ

### సమావేశాలు 5 రోజులు జరిగే అవకాశం

**విజయవాడ,సెప్టెంబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 15 నుంచి ప్రారంభం కానున్నాయి.ఆ మేరకు రాజ్‌భవన్ నుంచి ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ గెజిట్ జారీ చేసారు.అయిదు రోజుల పాటు ఈ సమావేశాలు జరుగుతాయి.15వ తేది ఉదయం 9గంటలకు శాసనసభా సమావశాలు ప్రారంభమవుతాయి. ఈనెల15న ఉదయం 10గంటలకు ఏపీ శాసనమండలి సమావేశాలు ప్రారంభం కానున్నాయి.శాసనమండలి సమావేశాలు కుడా అయిదు రోజుల పాటు కొనసాగుతాయి.ఈ సమావేశాల్లో మూడు రాజధానులకు సంబంధించిన బిల్లును సభలో ప్రవేశపెట్టే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ఈ సమావేశాల్లోనే అత్యంత కీలకమైన పలు బిల్లులు కుడా సభలో ప్రవేశ పెట్టే అవకాశాలున్నట్లు చెబుతున్నారు.

## కాల్వలతో చెరువుల అనుసంధానం



### రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర కరవుని అధిగమించాలి

### ప్రపంచ ఆర్థిక సంస్థల సాయంతో 10 ప్రాజెక్టులు

### మచిలీపట్టణం, భావనపాడు, రామాయపట్నంలో పోర్టుల నిర్మాణం: సీఎం జగన్


**విజయవాడ,సెప్టెంబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** కరవు ప్రాంతాల్లో కాల్వల ద్వారా చెరువులను అనుసంధానం చేయాలసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మో హనరెడ్డి అధికారులను ఆదేశించారు.న్యూడెవలప్‌మెంట్ బ్యాంకు(ఎన్డీబీ), ఏషియన్ ఇన్‌ఫ్రాస్టక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకు(ఏఐఐబీ),జపాన్ ఇంటర్నేషనల్ కోపరేషన్ ఏజెన్సీ(జైకా), ప్రపంచబ్యాంకు, కెఎఫ్‌బీ బ్యాంకుల ద్వారా రాష్ట్రానికి భారీ రుణ సహాయానికి ఒప్పందం లభించిందన్నారు,ఈ బ్యాంకుల రుణసహకారంతో 10 ప్రాజెక్టులను నిర్మిస్తున్నట్లు తెలిపారు.ఇందు కోసం రూ.25,497.28కోట్లు వ్యయం అవుతుందన్నారు.ఎక్స్‌టర్నెల్ ఎయిడెడ్ ప్రాజెక్ట్స్(ఈఏపీ)పై సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తన వ్యక్తిగత కార్యాలయంలో కీలక సమీక్షను ఉన్నతాధికారులతో నిర్వహించారు. ఈ సమావేశంలో అధికారులకు సీఎం జగన్ పలు కీలకాదేశాలు జారీ చేసారు. లక్ష్యాలకు అనుగుణంగా ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి కావాలన్నారు.రాయలసీమ, ఉత్తరాంధ్ర,ప్రకాశంలు కరవు పరిస్దితులను అధిగమించాలన్నారు.ఇందుకోసం కార్యచరణ వేగవంతంగా జరగాలన్నారు.నిర్దేశిత ఎక్స్‌టర్నెల్ ఎయిడెడ్ ప్రాజెక్ట్స్‌ల విషమంలో నిర్మాణాత్మకం,ఒక కార్యచరణ ప్రణాళికతో వ్యవహరించాల న్నారు. అధికారులు ఈ ప్రాజెక్టల విషయంలో అత్యంత శ్రద్ధను చూపించాలన్నారు.పూర్తి దృష్టిని కేంద్రీకరించి పనిచేయాలన్నారు.ఎక్కడ అలసత్వం,దాటివేత,నిర్లక్ష్యం కన్పించకూడదన్నారు.నిర్దేశిత గడువులోగా వివిధ ప్రాజెక్టులన్ని పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.కరువు ప్రాంతాలను ఈ ప్రాజెక్టుల ద్వారా సుభిక్షం చేయాల్సిన అవసరం అత్యంత ముఖ్యమన్నారు.ఈ విషయంలో ప్రభుత్వం కచ్చిత్వంతో వ్యవహరిస్తోందన్నారు.కరువు అనే మాటలేకుండా రాయలసీమలో మంచినీరు,సాగునీరు అందుబాటులోకి తీసుకుని రావాలన్నారు.రాయలసీమ, ప్రకాశం,ఉత్తరాంధ్ర తదితర కరువు ప్రాంతాల్లో చెరువులను కాల్వలకు అను సంధానం చేయడంపై అధికారులు దృష్టిపెట్టాలన్నారు.దీని ద్వారా వరదనీటిని కుడా చుక్కకుడా వృధా కాకుండా సద్వినియోగం చేసుకోవడానికి వీలు చిక్కుతుందన్నారు.నియోజకవర్గాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని ఉండాల్సినచోట్ల ఉన్నాయా? లేవా? ఉన్న చెరువుల పరిస్దితి ఏంటీ? అన్న అంశంపై సమగ్ర అధ్యయనం చేయాలన్నారు.ఒకవేళ అవసరమైనచోట చెరువులు లేకపోతే, కొత్త ≫2



## ఇది కాంగ్రెస్ యాత్ర

### అధ్యక్షుడెవరో త్వరలోనే తెలుస్తుంది: రాహుల్

**కన్యాకుమారి, సెప్టెంబరు 9:** కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష ఎన్నికల్లో పోటీచేయడంపై ఇప్పటికీ రాహుల్ గాంధీ తన వైఖరిని స్పష్టం చేయలేదు. అయితే మీడియా అడిగిన ప్రశ్నలకు మాత్రం ఇప్పటికే పార్టీ అధ్యక్ష ఎన్నికల్లో పోటీచేయడంపై తాను స్పష్టతనిచ్చానని, ఏం చేయాలో ఎలాచేయాలో ముందే నిర్ణయించుకుని స్పష్టంగా ఉన్నట్లు తెలిపారు. అధ్యక్షపదవి చేపట్టే అంశంలో ఎలాంటి సందిగ్ధత తనకు లేదని అన్నారు.అంతేకాకుండా పార్టీ అధ్యక్ష పదవికి సంస్థాగత ఎన్నికలు జరుగుతున్నాయని, అధ్యక్షుడు ఎవరు అనేది కొద్దిరోజుల్లోనే తెలిసిపోతుందని రాహుల్ తెలిపారు.భారత్‌జోడోయాత్ర రెండోరోజు ప్రారంభం సందర్భంగా కన్యాకు మారిలో ఆయన శుక్రవారం మీడియాతోమాట్లాడారు. ఎవరు యాత్రను పర్యవేక్షి స్తారు, నాయకత్వం వహిస్తారన్న అంశంలో ఎలాంటి వివాదంలేదని, నాయకునిగా తాను బాద్యతలు స్వీకరించేందుకు వెనకడుగు వేస్తున్నట్లు వస్తున్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు. యాత్రకు తాను ఆధ్వర్యం వహించడంలేదని, కేవలం తాను యాత్రలో పాల్గొంటున్నట్లు తెలిపారు. భారత్‌జోడో యాత్ర అనేది కాంగ్రెస్ పార్టీ రాజకీయ అంశమని, ఎందుకంటే ఇది కాంగ్రెస్ పార్టీ యాత్ర అని తాను ఈ యాత్ర లో పాల్గొనేందుకు అంగీకరించినట్లు రాహుల్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కొన్ని సిద్ధాంతాల పునాదులపై ఏర్పడిన పార్టీ అని ఈ సిద్ధాంతాలు ఇప్పుడు దేశం మొత్తం వ్యాపించాయని, అందుకే తాను పార్టీ నిర్వహించే పాల్గొనేందుకు అం గీకరించినట్లు తెలిపారు. భారత్ జోడో యాత్రలో పాల్గొనడంద్వారా వ్యక్తిగతంగా తనకు మంచి అనుభవం వస్తుందని భావిస్తున్నట్లు తెలిపారు. నాలుగునెలలపాటు జరిగే ఈ యాత్ర ముగిసిన తర్వాత దేశంపైతనకు మరింత పూర్తి అవగాహన వస్తుందని, అన్నిప్రాంతాలపై పూర్తి అవగాహనపెరిగి మరింత మేధస్సు పెంచుకు నేందుకు ఉపకరిస్తుందని రాహుల్ తెలిపారు.




• అటల్ ఇన్నోవేషన్ మిషన్: 10,000 కి పైగా అటల్ టింకరింగ్ ల్యాబ్‌లతో **75 లక్షలకు** పైగా విద్యార్థుల అనుసంధానం
• పిఎమ్ రీసెర్చ్ ఫెలోషిప్ దేశంలోని అత్యుత్తమ ప్రతిభతో అధిక-నాణ్యత కలిగిన పరిశోధనను, సృజనాత్మకతను అనుసంధానిస్తుంది. పి.హెచ్.డి. పూర్తి చేసేందుకు **రూ.50 లక్షలకు** పైగా ఫెలోషిప్, పరిశోధన గ్రాంటుల విడుదల
• ప్రపంచంలో అతి పెద్ద అంకుర సంస్థల నిలయంగా భారతదేశం. దేశంలో 107 యూనికార్న్‌లు, **77,000 కి పైగా** అంకుర సంస్థల ఏర్పాటు
• సాంకేతిక ఆధారిత సేవల రంగంలో వినూత్న ఆవిష్కరణలకు ప్రాధాన్యత, గత ఆరు సంవత్సరాలలో ప్రపంచ ఆవిష్కరణల సూచీ జాబితాలో **81వ స్థానం నుంచి 46వ స్థానానికి** చేరుకున్న భారత్
• గత ఏడు సంవత్సరాల కాలంలో పేటెంట్ నమోదులు రికార్డు స్థాయిలో **50%** వృద్ధి చెందాయి. 2014-15లో 42,700 గా ఉన్న **పేటెంట్ దరఖాస్తుల** సంఖ్య 2021-22లో 66,400 కి చేరింది
• ప్రజల జీవన విధానంలో సానుకూల మార్పులు తీసుకుని రావాలన్న లక్ష్యంతో ప్రగతిశీల డ్రోన్ విధానానికి రూపకల్పన, ప్రైవేటు భాగస్వామ్యంతో అంతరిక్ష రంగం మరింత బలోపేతం

# జై అనుసంధాన్

ప్రతిభను సృజనాత్మకతతో అవకాశాలతో అనుసంధానం చేయడం ద్వారా దేశం ప్రగతి పథంలో పయనిస్తోంది

"శాస్త్ర సాంకేతిక, ఆవిష్కరణల వంటి అనేక రంగాల్లో దేశం మునుపెన్నడూ లేనివిధంగా అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నది."
– నరేంద్ర మోదీ

cbc 22201/13/0115/2223

శాస్త్ర ఆవిష్కరణ రంగాల అభివృద్ధి సాధన లక్ష్యంగా తొలిసారిగా జరగనున్న **కేంద్ర-రాష్ట్ర శాస్త్రీయ సదస్సును గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ** సెప్టెంబరు 10వ తేదీ ఉదయం 10.30 గంటలకు (వీడియో కాన్ఫరెన్స్ ద్వారా) ప్రారంభిస్తారు.



రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభించిన ప్రధాన మంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గవర్నర్ బిశ్వభూషణ్

# ఆరోగ్యవంతమైన సమాజం కోసం ప్రభుత్వం కృషి: గవర్నర్ హరిచందన్

**రాజ్‌భవన్‌నుంచి ప్రధాన మంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో వర్చువల్‌గా పాల్గొన్న గవర్నర్ హరిచందన్**

**కార్యక్రమంలో తన కార్యాలయం నుంచి పాల్గొన్న ఏపీ ఆరోగ్యమంత్రి విడదల రజని**

**విజయవాడ,సెప్టెంబరు9,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆరోగ్య వంతమైన వ్యవస్థ నిర్మాణం కోసం తమ ప్రభు త్వం అన్ని విధాలుగా ముందుంజన ఉండేందుకు ప్రయత్నిస్తుందని ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ స్పష్టం చేసారు.కేంద్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకుని వచ్చే ప్రతి ఆరోగ్య పథకాన్ని విజయవంతంగా అమలు చేయడానికి కృషి చేస్తామన్నారు.భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దృశ్య,శ్రవణ విధానంలో శుక్రవారం ప్రారంభించిన ప్రధాన మంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ విజయ వాడలోని రాజ్‌భవన్ నుంచి పాల్గొన్నారు.2025 నాటికి దేశం నుండి క్షయవ్యాధి నిర్మూలన ధ్యేయంగా ప్రధాన మంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్ మిషన్ పనిచేయనున్నది,ఇది రోగి-కేంద్రీకృత ఆరోగ్యవ్యవస్థకు సమాజ మద్దతును అందించే దిశగా తొలి అడుగు కానుంది.టీబీని నిర్మూలించాలనే ప్రతిష్టాత్మక లక్ష్యాన్ని సాధిం చడానికి ప్రజలందరినపి సంఘటితం చేసి,ఒకే విధాన మార్గంలోని తీసుకుని రావడం మిషన్ కీలక లక్ష్యం.దీంతో పాటుగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము"ని-క్షయ్‌మిత్ర"ను ప్రారంభించారు. చికి త్స పొందుతున్న వారికి సహాయాన్ని అందించే దాతలకు ఈ కార్యక్రమం వేదికగా నిలుస్తోంది. దీనిలో పోషక,అదనపు రోగ నిర్ధారణ, వృత్తిపరమైప మద్దతు వంటి మూడు అంశాలు ఉన్నాయి,2018మార్చిలో ఢిల్లీలో జరిగిన ఎండ్ టీబీ సమ్మిట్‌లో 2030 నాటి సస్టైన్ డెవాల ప్మెంట్ లక్ష్యంకంటే అయిదేళ్ళు ముందుగా టీబీని అంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రధాన మంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్ అందులో భాగంగానే రూపుదిద్దుకుంది.ఈ కార్యక్రమం ప్రారంభ సందర్భంగా ఏపీ గవర్నర్ హరిచందన్ పథకం అమలులో ఏపీ పూర్తి సహ కారాన్ని అందిస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమం లో కేంద్ర ఆరోగ్యమంత్రి మన్సుఖ్ మాండవ్య, ఆరోగ్యశాఖ సహాయ మంత్రి భారతి ప్రవీణ్ పవార్, కేంద్ర మంత్రులు, వివిధ రాష్ట్రాల గవర్నర్లు,లెఫ్టినెంట్ గవర్నర్‌లు,ఆయా రాష్ట్రాల ఆరోగ్యమంత్రులు పాల్గొన్నారు.కార్యక్రమంలో గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సీసో డియా తదితరులు పాల్గొన్నారు.రాష్ట్ర ఆరోగ్య మంత్రి విడదల రజనీకుడా తన కార్యాలయం నుంచి ప్రధాన మంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్ ప్రారంభ కార్యక్రమంలో వర్చువల్ విధానంలో పాల్గొన్నారు.రాష్ట్రంలో క్షయతో సహా పలు సంక్లిష్ట వ్యాధుల నియంత్రణకు తీసు కుంటున్న చర్యలు సంక్షిప్తంగా వివరించారు. ప్రధాన మంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్‌కు రాష్ట్రం లక్ష్యాలను పూర్తి చేయడానికి అనుగు ణంగా సహకరిస్తోందని తెలిపారు.

# కాల్వలతో చెరువుల అనుసంధానం

≫ వాటిని నిర్మించాలన్నారు.ఇది అత్యవసరం గానే తీసుకోవాలన్నారు.ఉన్న చెరువుల స్థితి గతులు గమనించి పూడికతీతలు చేయించడం, విస్తరించడం చేయాలన్నారు.ఈ చెరువులన్నిం టిని కుడా గ్రావిటీ ద్వారా నీరు ప్రవహించే విధంగా కాల్వలతో అనుసంధానం చేయాల న్నారు. దీని వలన పర్యావరణ సమతుల్యత అధికంగా ఉండటంతో పాటుగా భూగర్భజలాలు పెరుగుతాయన్నారు.చెరువుల కింద చక్కగా భూములు సాగు జరుగుతుందన్నారు. వ్యవ సాయం బాగుండంతో ఉపాధి ఆదాయాలు పెరు గుతాయన్నారు.ఈ ఆదాయాలు స్థిరంగా వుం డట వలన ఆర్థిక వ్యవస్థ పరిపుష్టమగుతుం దన్నారు.వ్యవసాయం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థల్లో అత్యంత ముఖ్యమైందన్నారు.రాష్ట్రానికి అధిక ఆదాయాన్ని ఇచ్చే ఈ వ్యవస్థ పరిపుష్టి కావాలంటే సాగునీటి ప్రాజెక్టులు అందుబాటులో ఉండాలన్నారు.అనుబంధ సేద్యపు వనరులైన చెరువులను ఈ క్రమంలోనే మనం అభివృద్ధి చేసుకోవాలన్నారు.అందువలనే చెరువులను అభివృద్ధి చేసుకోవాలన్నారు.ఒక సమగ్రమైన అధ్యయనం చేసి చెరువులు తవ్వకం, అభివృద్ధి, కాల్వలతో అనుసంధానం చేయాలన్నారు. సాగునీటి కాల్వలు పటిష్టంగా సమర్థవంతంగా ఉండాలన్నారు.కాల్వలను అభివృద్ధి చేసుకునే దిశలో ఆలోచన జరగాలన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రపంచ బ్యాంకు వంటి ఆర్థిక సంస్థల సహకారంతో చేపట్టాలన్నారు.రాష్ట్రంలో గత ప్రభుత్వం అలసత్వం,నిర్లక్ష్యం వలన అనేక పనులు పూర్తికాకుండా నిలిచిపోయాయన్నారు. పనులు కాకుండా నిలిచిపోయిన వంతెనలు, ఆర్వోబీలు,ఫ్లైవోవరులుల నిర్మాణం పూర్తి చేయడంపై దృష్టిని పెట్టాలన్నారు.నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా పూర్తి చేయాల న్నారు. మనం కొత్తగా పోర్టులు నిర్మిస్తున్నా మన్నారు. దాని వలన సమీప,చుట్టుపక్కల ప్రాంతాల్లో మంచి అభివృద్ధి జరుగుతుందన్నారు.పోర్టు నిర్మాణం వలన రవాణా వ్యవస్థ అభివృద్ధి చెందుతుందన్నారు.దీనితో పాటుగా ప్రాంతీ యంగా అభివృద్ధి జరుగుతుందన్నారు. రాష్ట్రం లో కొత్తగా రామయపట్నం,.మచిలీపట్టణం, భావనపాడులో మూడు పోర్టులు కడుతున్నా మన్నారు.అందువలన ఆ చుట్టుపక్కల అభివృద్ధి చెందే అవకాశాలు బాగా ఉంటాయన్నారు. కాబట్టి వాటి పరిధిలో ల్యాండ్ బ్యాంకు అవసర మన్నారు.ఈ బ్యాంకుల ఏర్పాటు అత్యావశ్య కమని గుర్తించాలన్నారు.ల్యాండ్ బ్యాంకుల ఏర్పాటుపై అధికారులు పూర్తి శ్రద్ద పెట్టాల న్నారు.దీని వల్ల పోర్టు ఆధారితంగా పెద్ద ఎత్తున అభివృద్ధి జరుగుతుందనే విషయాన్ని అధికారులు గుర్తించాలన్నారు.మనం రవాణా వ్యవస్థలను అత్యంత శక్తివంతంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు.రహదారి రవాణా వ్యవస్థను మనం పటిష్టంగా రూపొందిస్తున్నా మన్నారు. పోర్టులను జాతీయ రహదారులతో అనుసం ధానం చేస్తూ 25 రోడ్లు ఏర్పాటు చేస్తున్నా మన్నారు.రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలను ఎంత పటిష్టంగా అమలు చేస్తున్నామో,రా ష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి సహకరించే వ్యవస్థలను శక్తివంతం చేసుకోవాలన్నారు.ఈ సమీక్షా సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి సమీర్‌శర్మ, పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మి, ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ రావత్, జలవనరులశాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్,రహదారులు,భవనాల శాఖ ముఖ్య కార్య దర్శి ఎం టీ కృష్ణబాబు, పరిశ్రమలశాఖ డైరెక్టర్ జి.సృజన, ఏపీయూఎఫ్‌డీసీ ఎండీ పి. రాజా బాబు ఇతర ఉన్నతాధికారులు పాల్గొ న్నారు.

# చిత్తూరులో గురుకుల పాఠశాల విద్యార్థిని అనుమానాస్పద మృతి

**చిత్తూరు, సెప్టెంబరు 9 ప్రభాతవార్త:** చిత్తూరు కొం గారెడ్డిపల్లిలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురు కుల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని విజయలక్ష్మీ శుక్రవారం అనుమాన స్పదంగా మృతి చెందింది. సాంఘీక సంక్షేమ గురుకుల హాస్టల్‌లో వుండి విద్యనభ్యసిస్తున్న విజయలక్ష్మీ గురువారం సాయంత్రం వరకు ఆరోగ్యంగానే గడిపింది. గురువారం రాత్రి ఆమె కు కొద్దిపాటి జ్వరం రావడం, గురుకుల హాస్టల్‌లో నిర్వాహకులు ఎవరు లేకపోవడంతో తోటి విద్యార్థులు విజయలక్ష్మీని మాత్ర ఇచ్చారు. ఆపై ఆమె నిద్రకు ఉపక్రమించింది. శుక్రవారం తెల్లవారుజాము 4.30 గంటలకు విజయలక్ష్మీ



ఆరోగ్యం ఒక్కసారిగా విషమించింది. విజయలక్ష్మీ నిద్రలోనే వాంతులు చేసుకోవడంతో తోటి విద్యార్థులు హాస్టల్ సిబ్బందికి సమాచారం అందించారు. ఈ మేరకు హాస్టల్ నిర్వాహకులు విజయలక్ష్మీని చికిత్స నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే విజయలక్ష్మీ మృతి చెందిందని వైద్యాధికారులు నిర్ధారించారు. ఎస్ఆర్ పురం మండలం తుం గమిట్ట గ్రామంకు చెందిన దివంగత కృష్ణయ్య, జ్యోతిల కుమార్తె విజయలక్ష్మీ. తండ్రి లేని కుమా ర్తెను ఎలాగైనా ఉన్నత చదువులు చదివించాలని భావించిన తల్లి జ్యోతి కుమార్తె విజయలక్ష్మీని చిత్తూరులోని గురుకుల పాఠశాలలో చదువు కోసం చేర్పించింది. అయితే శుక్రవారం తెల్లవారు జాము తమ కుమార్తె చిత్తూరు ఆసుపత్రిలో మృతి చెందిందని సమాచారం తల్లి జ్యోతికి చేరడంతో ఆమె కన్నీటి పర్యంతమై బంధువులతో చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని విలవిలలాడింది. గురుకుల పాఠశాల ప్రిన్సిపల్, డిసిఓల నిర్లక్ష్యంతోనే ఈ సంఘటన జరిగిందని ఆరోపిస్తూ ప్రజా సంఘాలు గురుకుల పాఠశాల ఎదుట శుక్రవారం ఆందోళనకు దిగారు. మరోవైపు హాస్టల్ విద్యార్థిని మృతి చెందిదనే సమాచారం తెలియడంతో చిత్తూరు ఆర్డీఓ డాక్టర్ రేణుక, నగర డిఎస్పీ సుధాకర్‌రెడ్డిలు గురుకుల పాఠశాల, ఆసుపత్రికి చేరుకొని సంఘటనపై విచారణ నిర్వహించారు. హాస్టల్‌లో తోట విద్యార్థులను విచారించిన వీరికి విజయలక్ష్మీ గురువారం రాత్రి వరకు ఆరోగ్యంగా వుందని కొంత నలుసుగా వుందని చెప్తే మాత్రలు ఇచ్చి నిద్రపుచ్చామని తోటి విద్యార్థులు ఆర్డీఓ డాక్టర్ రేణుకను వివరించారు. తెల్లవారుజాము విజ యలక్ష్మీ ఒక్కసారిగా వాంతులు చేసుకోవడంతో సమాచారంను నిర్వాహకులకు తెలియజేశామని వారు చికిత్స నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్ళారని అక్కడే ఆమె మృతి చెందినట్లు తమకు తెలిసిందని తోటి విద్యార్థినిలు వివరించారు. ఈ ఘటన తెలిసిన వెంటనే విజయవాడలోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలల కార్యదర్శి పవనమూర్తి హుటా హుటిన గురుకుల పాఠశాల చేరుకొని విద్యార్థి నిలను విచారించారు. పోలీసులు విజయలక్ష్మీ మృతదేహంను పోస్టుమార్టం నిర్వహించి ఆమె కుటుంబ సభ్యులకు అప్పగించారు. పోస్టుమార్టం నివేదిక వెల్లడి అయిన అనంతరం విజయలక్ష్మీ మృతికి కారణాలు తెలుస్తాయని సాంఘీక సం క్షేమ గురుకుల పాఠశాలల కార్యదర్శి పవన మూర్తి, డిఎస్పీ సుధాకర్‌రెడ్డిలు పేర్కొన్నారు. పోస్టుమార్టం నివేదిక ఆధారంగా చర్యలు తీసు కొంటామని వారు పేర్కొన్నారు. చిత్తూరు వున్ టౌన్ ఎస్ఐ వసంత కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడిని సత్కరిస్తున్న ఎల్.రత్తయ్య, డిఎస్ దీక్షిత్ తదితర నగర ప్రముఖులు

# చట్టసభల స్థాయి తగ్గించడం శ్రేయస్కరం కాదు

**మాతృభాషకు ప్రాధాన్యమిస్తేనే మనకు మనుగడ**

**చేపట్టిన పదవులన్నీ బాధ్యాతాయుతంగా నిర్వహించాం: మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు**

**గుంటూరు అర్బన్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త :** చట్టసభల స్థాయిని తగ్గించడం దేశానికి ఎంతమాత్రం శ్రేయ స్కరం కాదని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు పేర్కొన్నారు.ఉపరాష్ట్రపతిగా పదవీ విరమణ చేసిన వెంకయ్య నాయుడు స్థానిక రింగురోడ్డులోని సిద్ధార్థ గార్డెన్స్‌లో నగర ప్రముఖులు ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ పత్రికలు, విద్య,వైద్యం ఓ మిషన్‌కోసం నడిచేవి,ఇప్పుడు కమీషన్ కోసం నడుస్తున్నట్లుగా ఉందన్నారు.రాజ్యాంగం ప్రసాదించిన వ్యవస్థలను కాపాడుకునే బాధ్యత అందరిపైనా ఉందన్నారు.చట్టసభలో మాట్లాడే భాష సభ్యత,సంస్కారంతో ఉండాలన్నారు. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లో ఎం జరుగుతుందని ప్రపంచమంతా చూస్తుం దన్నారు.మాతృభాషకు ప్రాధాన్యం ఇచ్చి మన భాషను మనం గౌరవించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.మాతృభాషలో చదివిన చాలామంది దేశంలో అత్యున్నత స్థానాలకు ఎదిగారని అందుకు ఉదాహరణ తాను,రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీ,సుప్రీంకోర్టు మాజీ చీఫ్ జస్టిస్ రమణ అన్నారు. స్వాతంత్ర్యం కోసం పోరాడిన వారిలో సుభాష్ చంద్రబోస్ కూడా ప్రముఖులే అన్నారు.జాతిపిత గాంధీజీ ముం దుండి నడిపిన మిగతా వారి పాత్ర తక్కువేమి కాదన్నారు.చాలామంది పోరాట యోధులకు దక్కాల్సిన గుర్తింపు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.రాజ్యాంగ పదవుల కంటే జనం మధ్యలో ఉండి పనిచేయటం అంటే తన కిష్టమన్నారు. పదవి విరమణ చేశాక గతంలో మాదిరిగా నేను నాకిష్టమైన ప్రదేశాలకు వెళ్ళే అవకాశం వచ్చిందని తన మనసులోని మాట పంచుకున్నారు.తన జీవితంలో స్నేహ సంపద,నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి ఉండడం వల్లే ఈ స్థాయికి వచ్చాన న్నారు.ఆత్మీయ సమావేశంలో మాజీమంత్రులు ఆలపాటి రాజేంద్రప్రసాద్,కామినేని శ్రీనివాస్, కన్నా లక్ష్మీనారాయణ,నక్కా ఆనంద్‌బాబు, ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్, పున్నయ్య చౌదరి, భాజపా నేతలు జమ్ముల శ్యామ్ కిషోర్, వల్లూరు జయప్రకాష్ నారాయణ,జూపూడి రంగ రాజు,విద్యావేత్తలు విజ్ఞాన్ లావు రత్తయ్య, బాష్యం రామకృష్ణ,డి.ఎన్ దీక్షిత్, వివిధ రంగాల ప్రముఖులు నగరప్రజలు పాల్గొన్నారు.



## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

**మొత్తం బాధితులు 61.27 కోట్లు**

**మరణాలు-65.13 లక్షలు**

**దేశంలో**

**తాజా కేసులు - 6,080**

**మరణాలు - 18**

**తెలంగాణలో**

**తాజా కేసులు- 128**

**మృతులు -0**

# తెలంగాణలో కొత్తగా 128 పాజిటీవ్ కేసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, సెప్టెంబరు9:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మళ్లీ పెరుగుతున్నాయి. శుక్రవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 128కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,35,747పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెంది నట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 11,398మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,74,71,785మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,30,703మంది కోలుకోగా (99.40శాతం) శుక్రవారం 177 మంది కోలుకున్నారు,మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 933కు చేరింది.శుక్రవారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో 54కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. ఆదిలాబాద్‌లో4, భద్రాద్రి కొత్తగూడెంలో2, జగిత్యాలలో1,జనగామ్‌లో1,జయంశంకర్ భూపాలపల్లిలో1,జోగులాంబ గద్వాలలో0, కామారెడ్డిలో3, కరీంనగర్‌లో6, ఖమ్మంలో4, కొమురంభీమ్ ఆసిఫాబాద్‌లో0, మహబూ బ్‌నగర్‌లో5, మహబూబాబాద్‌లో4, మంచిర్యా లలో2,మెదక్‌లో5,మేడ్చల్ మల్కాజిగిరిలో6, ములుగులో0,నాగర్‌కర్నూలులో0, నల్లగొండలో2, నారాయణ్‌పేటలో6, నిర్మల్‌లో0, నిజామాబాద లో2, పెద్దపల్లిలో0, రాజన్నసిరిసిల్లలో0, రంగారెడ్డిలో11, సంగారెడ్డిలో1, సిద్దిపేటలో1, సూర్యపేటలో0, వికారాబాద్‌లో2, వనపర్తిలో0, వరంగల్ రూరల్ లో0, హన్మకొండలో4,యాదాద్రి భువనగిరిలో1 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

## వారం - వర్జ్యం

**10-9-2022 శనివారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం

భాద్రపద మాసం, శుక్ల పక్షం, కార్తి పుబ్బ

పూర్ణిమ మ.3-29; శతభిషం ఉ.10-30

వర్జ్యం సా.4-39 ల 6-11

రా.కా.ఉ.9-00-10.30 వ

యమగండం మ.1-30 ల 3-00 వ

దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** అకారణంగా ఆందోళనకు లోనవు తారు. హోల్ సేల్ వ్యాపారులకు లాభం.

**వృషభం:** విద్యార్థులకు శుభ యోగం. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**మిథునం:** విద్యార్థులకు ఉన్నత విద్యావకా శాలు లభిస్తాయి. వాహన యోగం.

**కర్కాటకం:** కుటుంబంలో స్వల్ప వివాదా లకు ఆస్కారం. ఆకస్మిక ధన లాభం.

**సింహం:** శుభ కార్యాలకు హాజరవుతారు. చిరు వ్యాపారులకు పోటీ అధికం.

**కన్య:** గతంలో ఆగిపోయిన పనులు తిరిగి ప్రారంభిస్తారు. గృహ యోగం.

**తుల:** కళాకారులకు ఆర్థిక ప్రోత్సాహం లభిస్తుంది. ఉద్యోగులకు బాధ్యతలధికం.

**వృశ్చికం:** స్త్రీలకు ఆరోగ్య సమస్యలుం టాయి. ఉద్యోగాభివృద్ధి బాగుంటుంది.

**ధనుస్సు:** ధర్మ రక్షణకై పాటుపడతారు. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**మకరం:** దేవాలయాలు సందర్శిస్తారు. సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**కుంభం:** కుటుంబంలో ఐకమత్యం ఏర్ప డుతుంది. ఉద్యోగులకు పదోన్నతి.

**మీనం:** తీర్థ యాత్రలు చేస్తారు. వృద్ధుల ఆరోగ్యం మెరుగవుతుంది. ధన ప్రాప్తి.

- **పాలకుర్తి సంతోష శర్మ,** విజయపురి కాలనీ, హైదరాబాద్

# జాతీయ ముహూర్తం ఖరారు

- **11న లేదా దసరారోజు జాతీయ పార్టీని ప్రకటించనున్న తెలంగాణ సిఎం కెసిఆర్**
- **తొలుత పార్టీ ఆవిర్భావం, తర్వాత చేరికలు**
- **సిఎంగా ఉంటూనే దేశ రాజకీయాలను నడపాలని నిర్ణయం**
- **రేపు కుమారస్వామితో భేటీ**
- **ముఖ్యులతో విడివిడిగా చర్చలు**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు9:** టిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు జాతీయ రాజకీయా ల్లోకి ప్రవేశించేందుకు దాదాపుగా ముహూర్తం ఖరారైందని విశ్వసనీయంగా తెలుస్తోంది. అంతా సిద్ధమైతే ఈనెల 11న జాతీయ రాజకీయాల్లోకి కెసిఆర్ ప్రవేశాన్ని అధికారికంగా ప్రకటించే అవకాశంఉందని, లేదా అక్టోబర్‌లో దసరా పండుగ రోజు ఖరారు చేసే అవకాశం ఉందని సమాచారం. తెలంగాణ సిఎంగా ఉంటూనే కెసిఆర్ జాతీయ రాజకీయాల్లో ప్రవేశిస్తారని ముఖ్యమంత్రిగా ఉంటూనే దేశరాజకీయాల్ని నడిపిస్తారని టిఆర్ఎస్ వర్గాలు పేర్కొంటున్నాయి. తెలంగాణను కాపాడు కుంటూ తెలంగాణ మాడల్‌ను దేశ ప్రజలకు చూపిస్తూ కెసిఆర్ జాతీయ ప్రజాస్వామిక రాజ కీయ సమరాన్ని సాగిస్తారని స్పష్టం చేస్తున్నాయి. మొత్తంగా తెలంగాణ వేదికగానే సిఎం కెసిఆర్ నేతృత్వంలో నూతన జాతీయ రాజకీయ పార్టీ అవతరించబోతున్నది. అనేక చారిత్రక పరిణామా లకు ప్రత్యక్ష సాక్షి అయిన చారిత్రక నగరం హైదరాబాద్ వేదికగానే కెసిఆర్ జాతీయ రాజకీయ పార్టీ అవిర్భావం జరుగుతుందని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ముఖ్యమంత్రిగా ఉంటూ జాతీయ స్థాయిలో గొంతెత్తినప్పుడే దాని ప్రభావ శీలత, వ్యాప్తి ఎక్కువగా ఉంటుందని, అప్పుడే జాతీయ పార్టీని వేగంగా,బలంగా అన్ని ప్రాంతాలకూ విస్తరించగలుగుతామని,అందుకే ఈ వ్యూహాన్ని ఎంచుకున్నామని టిఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. 8 ఏండ్ల క్రితం ఏర్పడిన తెలంగాణ అభివృద్ధికి ఆటంకం కలగకూడదనే ఉద్దేశంతోనే కెసిఆర్... బిజెపితో, కేంద్ర ప్రభు త్వంతో చాలా రోజుల పాటు సత్సంబంధాలను కొనసాగిస్తూ వచ్చారు. కశ్మీర్ వంటి జాతి ప్రయోజనాలకు సంబంధించిన అనేక విషయాల్లో మోడీ ప్రభుత్వానికి బేషరతుగా మద్దతు ఇచ్చారు. అయితే రాష్ట్రం పట్ల మోడీ ప్రభుత్వం క్రమంగా మారుతుందని సిఎం కెసిఆర్ భావించారు.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:09/09/22

DAY - SINGAM SERIES Dr No:151
1st Prize Rs.100000/- 469783
2nd Prize Rs.7000/- 94262
3rd Prize Rs.3500/-
05167 16375 32550 43286 59536
61245 66227 78563 79076 92251
4th Prize Rs.200/-
2666 3216 3501 4097 5207 5642 6419
7226 8294 8496
5th Prize Rs.100/-
0468 0523 0637 2213 3419 4051 6763
6968 8303 8618
6th Prize Rs.50/-
0004 1794 3617 4951 6949 7724 8982
0083 1920 3678 5022 6959 7814 9134
0311 1985 3689 5284 7075 7873 9241
0326 2075 3698 5391 7077 8010 9310
0448 2092 3725 5433 7184 8012 9342
0703 2114 3971 5882 7276 8017 9363
0724 2236 3973 6110 7312 8087 9368
1085 2448 4058 6410 7424 8123 9751
1137 2474 4086 6496 7451 8151 9878
1265 2485 4102 6529 7460 8448 9970
1282 2609 4139 6555 7471 8466
1287 3168 4210 6598 7528 8571
1370 3240 4363 6695 7529 8605
1762 3246 4601 6734 7566 8669
1771 3456 4606 6740 7655 8745

DAY - KUIL SERIES Dr No:151
1st Prize Rs.100000/- 817860
2nd Prize Rs.7000/- 54065
3rd Prize Rs.3500/-
15660 16398 21314 38963 53614
61510 61527 62771 78024 93766
4th Prize Rs.200/-
0823 1193 2141 2628 6224 7301 7644
7670 7867 9816
5th Prize Rs.100/-
0485 1399 4396 4513 4868 7216 8040
8638 8805 9195
6th Prize Rs.50/-
0109 1886 2618 4316 5756 6846 8474
0218 1932 2664 4319 5805 6967 8475
0359 2160 2690 4511 5906 7015 9149
0615 2167 2708 4607 6163 7177 9267
0722 2205 3240 4680 6216 7219 9636
0879 2208 3265 4871 6235 7350 9779
1024 2243 3334 4902 6271 7452 9862
1345 2422 3428 4953 6376 7504 9904
1351 2436 3434 5052 6430 7529 9906
1467 2441 3528 5394 6481 7591 9937
1522 2458 3957 5466 6527 8002
1561 2540 4121 5486 6623 8099
1683 2562 4135 5548 6690 8140
1829 2568 4237 5565 6815 8193
1836 2575 4260 5581 6828 8289

ROSA DEER GOLD FRIDAY
DrawDate on:09/09/22

DAY - ROSA SERIES Dr No:151
1st Prize Rs.100000/- 248451
2nd Prize Rs.7000/- 46048
3rd Prize Rs.3500/-
01413 20913 52839 63913 69309
81392 86205 91031 94592 95963
4th Prize Rs.200/-
0766 0783 0987 1359 3572 4148 4873
5876 8604 9064
5th Prize Rs.100/-
0441 1458 1977 2333 3410 3764 4717
6186 6465 7795
6th Prize Rs.50/-
0027 1703 3408 4930 6466 8334 9387
0098 1762 3515 4934 6753 8416 9433
0148 1834 3599 4954 6762 8440 9467
0168 1923 3621 4971 6859 8491 9471
0200 2004 3627 5019 6905 8582 9612
0205 2134 3695 5180 6990 8613 9707
0307 2225 3783 5189 7333 8667 9835
0412 2397 4179 5481 7570 8809 9837
0516 2707 4194 5762 7693 8899 9917
0675 2834 4311 5882 7713 8972 9927
0782 2992 4438 6080 7755 9015
0789 3009 4484 6127 7899 9077
0861 3083 4615 6269 8202 9232
1645 3143 4628 6333 8268 9239
1684 3187 4676 6447 8315 9260

DAY - DEER SERIES Dr No:151
1st Prize Rs.100000/- 637787
2nd Prize Rs.7000/- 92462
3rd Prize Rs.3500/-
10456 19140 25818 41044 46655
62756 65663 80985 95191 95894
4th Prize Rs.200/-
0539 1525 2056 2103 2778 4562 4634
6994 8850 9846
5th Prize Rs.100/-
0102 0461 1643 2204 2569 4882 4930
6724 7471 7535
6th Prize Rs.50/-
0036 1182 2386 4174 5787 7565 8925
0078 1204 2403 4404 6198 7581 8928
0209 1302 2486 4489 6424 7589 8931
0225 1335 2610 4511 6558 7847 9170
0304 1611 2746 4531 6734 7852 9236
0361 1742 2839 4598 6756 7914 9256
0367 1821 3019 4674 6813 8000 9587
0686 1865 3398 4798 6867 8210 9616
0700 1950 3457 5252 6954 8306 9772
0707 1976 3666 5309 7108 8569 9869
0748 1985 3734 5359 7349 8695
0800 2159 3899 5443 7351 8726
0890 2276 3969 5612 7403 8759
1086 2321 3987 5667 7408 8778
1089 2322 4014 5770 7549 8810

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:09/09/22

DAY - THANGAM SERIES Dr No:151
1st Prize Rs.100000/- 135745
2nd Prize Rs.7000/- 69530
3rd Prize Rs.3500/-
00090 21780 22113 29663 47330
50054 50670 60879 67938 74033
4th Prize Rs.200/-
0004 0576 1181 2999 3136 4425 6627
7232 7366 8230
5th Prize Rs.100/-
0172 0850 2194 3030 5323 5718 5844
6409 6918 8286
6th Prize Rs.50/-
0089 1547 3108 5002 6351 7876 9256
0211 1676 3150 5046 6460 8075 9289
0291 1885 3529 5083 6692 8114 9371
0303 1951 3602 5320 6747 8269 9515
0308 2120 3771 5332 6978 8484 9526
0315 2314 3921 5354 7009 8502 9666
0642 2338 3986 5409 7056 8568 9838
0658 2444 4024 5791 7129 8729 9914
0685 2556 4429 5792 7172 8812 9941
0791 2773 4440 5863 7277 8841 9969
0888 2797 4630 6116 7319 8977
0938 2980 4680 6146 7373 9040
1159 3032 4811 6212 7394 9143
1243 3090 4855 6225 7556 9162
1412 3105 4973 6266 7631 9232

DAY - VAIRAM SERIES Dr No:10
1st Prize Rs.50000/- 368297
2nd Prize Rs.7000/- 80819
3rd Prize Rs.3500/-
45108 46337 61035 72029 85379
87796 90796 92427 97162 99524
4th Prize Rs.200/-
0025 0035 0561 2521 3037 4279 4427
4795 5327 9272
5th Prize Rs.100/-
0943 1136 1391 1670 2025 4347 4570
4571 7743 7900
6th Prize Rs.50/-
0018 2309 3612 5229 6700 7801 9091
0222 2359 3769 5265 6764 7832 9111
0323 2425 3956 5298 6808 7848 9139
0544 2467 3989 5375 6847 7918 9181
0765 2504 4160 5414 6911 8152 9402
0867 2529 4280 5432 6985 8240 9407
1139 2541 4289 5652 7010 8343 9462
1283 2648 4385 5653 7061 8382 9538
1734 2699 4410 5696 7140 8510 9757
1793 2853 4792 5837 7229 8550 9987
1830 3020 4882 5845 7393 8622
2084 3079 4983 6208 7559 8757
2119 3220 5085 6289 7663 8777
2224 3378 5132 6644 7687 9002
2289 3542 5137 6647 7715 9074

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:09/09/22

DAY - NALLANERAM SERIES Dr No:151
1st Prize Rs.50000/- 819736
2nd Prize Rs.7000/- 93604
3rd Prize Rs.3500/-
17505 41201 49746 57221 58373
63813 67296 73762 90942 93941
4th Prize Rs.200/-
0201 1373 1484 2065 2442 3384 3574
4683 6933 9103
5th Prize Rs.100/-
0219 0895 1116 1222 1653 4149 4543
4951 8657 9597
6th Prize Rs.50/-
0395 1918 3074 4642 6825 8042 9016
0662 1947 3233 4654 6877 8116 9157
0674 1995 3280 4677 6918 8131 9195
0716 2057 3281 4694 7091 8163 9237
0816 2249 3316 4865 7242 8309 9245
0831 2355 3374 4927 7254 8371 9435
0875 2417 3649 5119 7380 8439 9800
1184 2582 3684 5226 7436 8499 9812
1260 2698 3712 5393 7503 8590 9911
1323 2741 3773 5543 7735 8685 9950
1339 2764 3792 5668 7758 8692
1748 3007 3834 5924 7788 8720
1759 3012 4230 6025 7866 8779
1778 3019 4454 6233 7870 8788
1896 3072 4560 6367 7944 8794

DAY - MANI SERIES Dr No:10
1st Prize Rs.50000/- 591966
2nd Prize Rs.7000/- 57362
3rd Prize Rs.3500/-
00181 01186 31743 40326 53257
56748 57651 70889 96994 99816
4th Prize Rs.200/-
0190 0334 1005 1698 4020 4761 5076
6172 6896 9909
5th Prize Rs.100/-
1245 3635 4058 4217 4779 4850 4903
6936 7570 7922
6th Prize Rs.50/-
0001 1332 3084 5038 6772 8123 9151
0432 1719 3283 5061 6922 8166 9292
0467 1818 3585 5177 6931 8167 9294
0594 1859 3693 5207 6974 8239 9348
0745 2005 3694 5309 6988 8310 9508
0850 2022 3996 5411 7004 8375 9596
0865 2348 4026 5762 7206 8504 9605
0902 2478 4044 5807 7208 8513 9715
0906 2514 4077 6023 7324 8535 9893
0939 2588 4228 6056 7340 8556 9956
1173 2802 4306 6198 7365 8589
1192 2816 4577 6199 7389 8605
1214 2880 4591 6298 7980 8653
1252 2942 4863 6306 8031 8710
1278 3065 4943 6647 8041 9093

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:09/09/22

DAY - KUMARAN SERIES Dr No:151
1st Prize Rs.50000/- 925247
2nd Prize Rs.7000/- 34830
3rd Prize Rs.3500/-
02667 10486 13372 13390 28931
38417 43831 47349 81230 88441
4th Prize Rs.200/-
1165 2287 2530 2559 3191 4480 4495
4736 5988 8230
5th Prize Rs.100/-
2113 2743 2925 2976 4286 6035 6807
7511 9089 9253
6th Prize Rs.50/-
0031 1244 2768 4492 5904 7532 8730
0052 1275 2913 4508 6031 7637 8771
0057 1466 3130 4576 6129 7803 9168
0410 1545 3138 4685 6245 7943 9247
0419 1572 3177 4831 6248 8068 9442
0439 1662 3197 4836 6310 8121 9599
0611 1671 3300 4925 6352 8229 9683
0723 1754 3334 5114 6379 8258 9869
0840 1944 3395 5294 6402 8289 9870
0909 2038 3485 5298 6410 8361 9871
0961 2320 3819 5395 6528 8363
1021 2510 3994 5460 6581 8470
1099 2521 4135 5476 6960 8545
1164 2579 4155 5690 7133 8560
1242 2757 4250 5842 7498 8643

DAY - VISHNU SERIES Dr No:151
1st Prize Rs.50000/- 743738
2nd Prize Rs.7000/- 52943
3rd Prize Rs.3500/-
05552 09783 10384 17862 32497
39042 45358 75640 84151 99863
4th Prize Rs.200/-
0525 1171 1374 1735 1926 4427 4429
6329 6476 8003
5th Prize Rs.100/-
1080 1452 1548 4462 4546 4682 7215
8764 9215 9733
6th Prize Rs.50/-
0187 1536 2723 4354 5767 7098 8727
0233 1605 2733 4440 5791 7141 8776
0380 1893 3022 4464 5824 7166 8916
0415 1910 3067 4501 5884 7597 9175
0439 1927 3111 4540 5953 7616 9230
0704 1933 3218 4601 6012 7624 9333
0752 1951 3274 4769 6103 7768 9576
0754 2070 3408 4797 6232 7869 9779
0856 2140 3409 4858 6565 7886 9788
0971 2318 3651 4942 6667 8210 9971
1113 2331 3799 4953 6693 8272
1114 2512 4110 5090 6839 8325
1183 2617 4236 5499 6907 8403
1316 2634 4243 5590 6966 8484
1339 2691 4318 5709 7008 8722

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:09/09/22

SWARNALAXMI SERIES Dr No:151
1st Prize Rs.50000/- 351581
2nd Prize Rs.7000/- 73452
3rd Prize Rs.3500/-
16152 27231 38416 49595 51934
62353 62705 73830 84609 95290
4th Prize Rs.200/-
0900 1623 2085 2885 2961 4555 4997
8741 9416 9428
5th Prize Rs.100/-
0529 1713 2228 3141 3376 4430 6747
7618 9119 9232
6th Prize Rs.50/-
0151 2066 3505 4602 6432 7958 9495
0246 2100 3534 4948 6685 7963 9530
0346 2118 3572 5018 6872 8068 9582
0369 2538 3579 5105 6986 8121 9622
0413 2590 3867 5387 7030 8354 9630
0469 2711 3881 5592 7103 8456 9686
0504 2714 3986 5717 7284 8651 9707
0603 2849 4072 5842 7406 8663 9759
0748 2874 4371 5846 7484 8688 9806
0806 2950 4373 5852 7489 8747 9963
1211 2954 4413 5884 7603 9178
1242 2958 4441 6095 7605 9187
1579 3122 4500 6233 7786 9248
1683 3139 4539 6326 7850 9283
1885 3233 4561 6351 7864 9345

DAY - LION SERIES Dr No:10
1st Prize Rs.50000/- 237306
2nd Prize Rs.7000/- 94355
3rd Prize Rs.3500/-
15756 26649 37218 48322 48797
59115 59726 61986 72862 83429
4th Prize Rs.200/-
0951 1845 2583 2770 3464 3898 4545
5322 6465 6652
5th Prize Rs.100/-
2410 2546 2925 3009 3293 3674 5839
6946 8652 9812
6th Prize Rs.50/-
0020 1271 2785 4056 5615 7922 9180
0036 1314 2829 4071 5683 7933 9311
0124 1408 2899 4076 5909 8148 9368
0349 1527 2936 4229 6053 8253 9369
0351 1621 2944 4479 6205 8387 9385
0551 2148 3006 4521 6355 8402 9597
0584 2152 3070 4553 6573 8505 9627
0705 2226 3095 4625 6588 8556 9748
0754 2229 3111 4684 7138 8634 9810
0772 2239 3692 4830 7458 8741 9884
0833 2371 3740 5084 7600 8826
0849 2497 3779 5242 7619 8965
1035 2499 4015 5272 7671 9027
1139 2623 4021 5339 7687 9093
1207 2780 4033 5613 7689 9111

# అట్టహాసంగా టిడిపి అసమ్మతివర్గ నేతల ఆత్మీయ సమ్మేళనం

- ఇన్‌చార్జిని మార్చాలని కరాఖండిగా అధిష్టాన కమిటీ వద్ద ఫిర్యాదు
- రేసులో ఉన్న స్థానిక నాయకుల్లో ఒకరికి టిక్కెట్టు ఇవ్వాలి

**కళ్యాణదుర్గం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీలో ఇన్‌చార్జి ఉమామహేశ్వరనాయుడు, మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉన్నం వర్గానికి జరుగుతున్న వర్గ పోరాటంను పరిష్కరించేందుకు ఇటీవల విజయవాడలో ఇరువర్గాల ముఖ్యనాయకులతో అధిష్టానం నియమించిన ఫోర్‌మెన్ కమిటీ ముందు పంచాయతీ జరిగిన నేపథ్యంలో అసలు విషయాలు కార్యకర్తలకు వివరించాలనే ఉద్దేశ్యంతో నియోజకవర్గ టిడిపి కార్యకర్తల ఆత్మీయ సమ్మేళాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్మాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అనంతపురం పార్లమెంటు ఉపాధ్యక్షులు, మున్సిపల్ మాజీ చైర్మన్ వ్యాఖ్యాతగా వ్యవహరించి ప్రసంగిస్తూ ఫోర్‌మెన్ కమిటీలో ఏం జరిగిందనే విషయాలపై కార్యకర్తలు అసక్తిగా ఎదురు చూస్తున్నారని, ఉమా వర్గం తమకే మద్దతు పలకారని బాణసంచా పేల్చి, కేక్ కట్ చేసుకున్నారని సోషియల్‌మీడియాలో హల్‌చల్ సాగిన నేపథ్యంలో అయోమయంలో ఉన్న కార్యకర్తలకు అసలు నిజాలు వెల్లడించేందుకే ఈ ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కళ్యాణదుర్గం ఎస్‌సి నియోజకవర్గంగా ఉన్నపుడు అందరితో కలసి పార్టీఎవరికి టిక్కెట్టు ఇచ్చినా గెలిపించుకున్నామని, 56వేల మెజారిటీ కూడా సాధించిన సందర్బం ఉందన్నారు. అప్పట్లో ఎన్నికల కోసం పార్టీ ఇచ్చిన నిదులు మిగిలిపోతే అ




నిధులతో పార్టీ కార్యాలయాన్ని కొన్నామన్నారు. అప ్పట్లో రూ.20ల అస్తి నేడు కోటి రూపాయల విలువ చేస్తుందన్నారు. కాగా ఓటరు కార్డు-అధార్‌కార్డు అనుసంధానం కార్యక్రమాన్ని అందరు కలసి కట్టుగా నిర్వహించేందుకు కృషి జరగాలని సూచించారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీలో ఏం జరుగుతోంది, ఎందుకు నాయకుల మద్య విభేదాలు ఉన్నాయనే అంశాలతో పాటు ఏ వర్గం కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు అనే అంశాలపై రాష్ట్ర తెలుగుదేశం పార్టీకి స్పష్టమైన సమాచారం ఉందని తెలిపారు.కుప్పంలో అన్న క్యాంటీను ధ్వంసం చేస్తే ఉమావర్గం అంబేద్కర్ విగ్రహం వద్ద ఎంత మంది కార్యకర్తలు పాల్గొన్నారు, సీనియర్ నాయకుల అధ్వర్యంలో ఎంత మంది పాల్గొన్నారు.ఎవరి బలం ఎంతుందనే అంశాలపై అధిష్టానానికి అవగాహన ఉందన్నారు.2019లో దివాకర్‌రెడ్డి కారణంగానే కళ్యాణదుర్గం, శింగనమల అభ్యర్థులను మార్చే ్రప ియ ్ ఠ త ్ న ం ల ో ఉమామహేశ్వర్‌కు టిక్కెట్టు పొరపాటుగా వచ్చిందని గుర్తు చేసారు. అ పొరపాటును సరిదిద్దుకోవాల్సిన అవసరం ఏ ర్ ప డి ం ద న్నా ర ు కాలానుగుణంగా మార్పులు సహజమేనని పార్టీ మాత్రమే శాశ్వితమన్నారు. ఇన్‌చార్జి పదవిలో ఉన్న ఉమామహేశ్వరనాయుడు సీనియర్ నాయకులందరినీ విభేధించి ఎన్నికల్లో ఎలా గెలుస్తావని ప్రశ్నించారు.

ఈ నేపథ్యంలో కళ్యాణదుర్గంలో పార్టీని రక్షించుకోవాలంటే వెంటనే ఇన్‌చార్జిని మార్చాలని, ఎన్నికల సమయంలో ఎవరికి టెక్కెట్టు ఇచ్చినా గెలిపించుకుంటామని అధిష్టానానికి వివరించామన్నారు. వారం రోజుల్లోనే మరోసారి చంద్రబాబు వద్దకు రావాలని పిలుపు వస్తుందని, ఇన్‌చారి ్జని మార్పు జరుగుతుందని భరోసా ఇచా ్చరు. తెలుగుదేశం పార్టీ కోసం 30 సంవత్సరాలుగా నిజాయితీగా పనిచేసామని, అయితే హను మంతరాయచౌదరి ఉన్నతికి పనిచేసినా అయన ఎమ్మెల్యే అయిన తరువాత విభేధించాల్సి వచ్చిందని, ఉమామహేశ్వం ్నాయు డుకకు మద్దతు ఇచ్చిన మాట వాస్తవమన్నారు.పార్టీ కార్యక్రమాలపై పార్టీ నుండి వచ్చిన సమాచారాన్ని తమకు తెలిపకుండా, సీనియర్లను కాదని నిర్ణయాలు చేసుకోవడమే కాకుండా స్థానిక సంస్థల ఎన్నికల్లో తాము సూచించిన ఒకరిద్దరు కార్యకర్తలకు టిక్కెట్టు ఇవ్వకుండా సొంత నిర్ణయాలు తీసుకోవడాన్ని వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. పార్టీలో గౌరవం కోసం కార్యకర్తలు పనిచేస్తున్నారని పేర్కొన్నారు.

ఇన్‌చారి ్జ ఏకపక్షనిర్ణయాలను వ్యతిరేకిస్తున్నామని, అయను వెంటనే తొలగించాలని అధిష్టానానికి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.



శ్రీసిటీని సందర్శించిన కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖ అదనపు కార్యదర్శి

# శ్రీసిటీలో జపాన్ ఇండస్ట్రియల్ టౌన్‌షిప్ పనితీరుపై సమీక్ష

- హాజరైన కేంద్ర వాణిజ్య పరిశ్రమలశాఖ అదనపు కార్యదర్శి
- ఒక్క శ్రీసిటీలోనే జపాన్‌కు చెందిన 27 కంపెనీలు
- 15 వేల మందికి ఉపాధి

**తడ, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలో విస్తరించిన శ్రీసిటీ పారిశ్రామికవాడలో శుక్రవారం జపాన్ ఇండస్ట్రియల్ టౌన్‌షిప్ పనితీరుపై సమీక్ష నిర్వహించారు. ఒక్క శ్రీసిటీలోనే ఏకంగా 27 జపాన్ కంపెనీలు స్థాపించి ఉన్నారు. శుక్రవారం కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖ అదనపు కార్యదర్శి సుమిత్ర దావ్ర శ్రీసిటీని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె జేఐటీ తీరుపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

జపాన్ ఇండస్ట్రియల్ టౌన్‌షిప్‌లో అందిస్తున్న అంతర్జాతీయ స్థాయి మౌలిక సదుపాయాలు, ప్లగ్ అండ్ ప్లే సౌకర్యాలు, ఇప్పటి దాకా అభివృద్ధి చేసిన పారిశ్రామిక ప్లాట్లు, భాషానువాదం, వివిధ సౌలభ్యాల ఏర్పాటు, సులభతర మద్దతు, రెసిడెన్షియల్ క్లస్టర్లు, ప్రత్యేక ప్రోత్సాహకాలు వంటి వసతుల గురించి శ్రీసిటీ ప్రెసిడెంట్ సతీష్ కామత్ వివరించారు. దేశంలోనే 13 జేఐటీలలో శ్రీసిటీ రెండవ అతిపెద్దది అని ఈ జపాన్ కంపెనీల పెట్టుబడి 1.3 బిలియన్ డాలర్లుగా ఉందన్నారు. సుమారు 15వేల మందికి జపాన్ దేశానికి చెందిన 27 కంపెనీలలో ఉపాధి అవకాశాలు లభించినట్లు చెప్పారు. శ్రీమతి సుమిత్ర దావ్రా మాట్లాడుతూ దేశంలోనే అత్యధిక పారిశ్రామిక కేంద్రీకృత టౌన్‌షిప్‌లు కలిగిన జపాన్ శ్రీసిటీలో తమ కార్యకలాపాలను ఎప్పటికప్పుడు విస్తరిస్తోం ద న్నారు. సులభతర వ్యాపారాన్ని మెరుగుపరచడాన్ని ప్రస్తుతం ఉన్న సౌకర్యాలతో పాటు ఇంకా అవసరమైన మార్పుల కోసం సల హాలు, సూచనలను ఆమె కోరారు. జపాన్ దేశానికి చెందిన పలువురు పరిశ్రమల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఇక్కడ పెట్టుబడుల గురించి వివరించారు. శ్రీసిటీ పరిసరాలతో పాటు కొబెల్కో, ఇసుజు పరిశ్రమలను సుమిత్ర దావ్రా సందర్శించారు.

జపనీస్ కంపెనీ గ్రూప్ తరపున ఐఎంటీపీ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ తైజో యువామి, ఇసుజు పరిశ్రమ డీజీఎం వేణుగోపాల్ వంటి వారు కొన్ని సమస్యలను అదనపు కార్యదర్శి దృష్టికి తీసుకురాగా, వీటి పరిష్కారానికి ఆమె హామీ ఇచ్చారు.


ఇన్వెస్ట్ ఇండియా సీనియర్ అసిస్టెంట్, వైస్ ప్రెసిడెంట్‌లు సాయిసుధా చంద్రశేఖరన్,

రాజా సింగ్ ఖురానా, సిఐఐ దక్షిణ ప్రాంత అధికారి షంషుద్దిన్, జపాన్ ఎక్స్‌టర్నల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ అధికారి హిడికి ఆసభ, తిరుపతి ఏపీ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అధికారులు, శ్రీసిటీ అధికారి రమేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బూర్జ పోలీస్‌స్టేషన్ ఘటనలో ముగ్గురి సస్పెన్షన్ జిల్లా ఎస్పీ నుండి ఆదేశాలు

**పాలకొండ, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త** శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస నియోజకవర్గం బూర్జ పోలీస్‌స్టేషన్‌లో అనుమానస్పద మృతి ఘటనలో ఎస్ఐతో పాటు మరో ఇద్దరిని సస్పెండ్ చేస్తూ శుక్రవారం జిల్లా ఎస్పీ జిఆర్.రాధిక ఆదేశాలు జారీ చేశారు. మెజిస్టీరియల్ విచారణ తరువాత ఈ కేసులో సంబంధం ఉందని బాధ్యులను చేస్తే స్టేషన్ హౌస్ అధికారి మహమ్మద్ యాసిన్, హెచ్‌సి పి.లక్ష్మణరావు(రైటర్), మహిళా కానిస్టేబుల్ రాజేశ్వరమ్మలపై సస్పెన్షన్ వేటు వేసినట్టు అధికార వర్గాల ద్వారా తెలిసింది. ఈనెల 6వ తేదీన మురపాక మహేష్ అనే దళిత వ్యక్తి బూర్జ పోలీస్‌స్టేషన్‌లో ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన తెలిసిందే. అయితే ఈ సంఘటన జిల్లాలో తీవ్ర సంచలనమైంది. గతంలో మహేష్ భార్య బూర్జమండలం సుంకరి పేట గ్రామానికి చెందిన శ్రీదేవి ఆత్మహత్యకు పాల్పడిన కేసులో పోలీసులు మహేష్‌ను విచారణ చేస్తున్న సమయంలో. మహేష్ పోలీస్‌స్టేషన్‌లో, పోలీసుల ముందే ఆత్మహత్యకు పాల్పడడం మరణించడం జరిగింది. దీన్ని కప్పిపుచ్చుకునేందుకు పోలీస్‌శాఖ నానా అగచాట్లు పడడం, రెండు జిల్లాల్లో వున్న పోలీస్ బలగాలను మొత్తం రప్పించి కావలా కాయించడం, చివరకు మెజిస్టీరియల్ విచారణలో కూడా మహేష్ ఆత్మహత్యకు పాల్పడినట్టు ఎస్సీ ్ఎస్టీ సెల్ డిఎస్‌పి బాలరాజు ధృవీకరించారు. అయితే కేసు విచారణ అనంతరం శుక్రవారం జిల్లా ఎస్పీ ఈ ఘటనను బాద్యులను చేస్తూ ఎస్ఐతో పాటు హెచ్‌సి, కానిస్టేబుళ్లను సస్పెండ్ చేస్తూ తీసుకున్న నిర్ణయంతో ఆత్మహత్య ఘటనపై అనుమానాలు,సందేహాలకు నివృతి తీరినట్టు అయింది. ఏది ఏమైనా చట్టం తన పని తాను చేసుకుపోతుంది అనడానికి ఈ ఘటన ఒక ఉదాహరణగా చెప్పుకోవచ్చు.

## మన ఊరు, మన బడి కార్యక్రమానికి సిఎంఆర్ యాజమాన్యం రూ. 50 లక్షల విరాళం




**ఖమ్మం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :** సి.ఎం.ఆర్ ఫౌండర్ చైర్మన్ మావూరి వెంకటరమణ వ్యాపార రంగంలోనే కాకుండా సామాజిక దృక్పదమే విధిగా భావించి తెలుగు రాష్ట్రాలలో సేవా కార్యక్రమాలలో ముందుండే వ్యక్తి మావూరి రమణ. ఇటీవలే ఖమ్మంలో సి.ఎం.ఆర్ షాపింగ్‌మాల్ 19వ స్టోరును ప్రారంభించిన సందర్భంలో ఖమ్మం ప్రజలకు ఎంతగానో ఉపయోగపడే మన ఊరు మనబడి కార్యక్రమానికి రవాణాశాఖామాత్యులు పువ్వాడ అజయ్‌కుమార్ జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ మున్సిపల్ కమిషనర్ ఆదర్శ సురభి, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ సమక్షంలో సిఎంఆర్ ఫౌండర్ చైర్మన్ మావూరి వెంకటరమణ, మేనేజింగ్ డైరెక్టర్ మావూరి మోహన్‌బాలాజీ రూ. 50 లక్షల రూపాయల విరాళం ఇవ్వడం జరిగింది. ఇదేవిధంగా తమ వ్యాపార సంస్థలు ఉన్న ప్రతీచోట ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉపయోగపడే మౌలిక సదుపాయాలు కల్పించారు.


## నిట్ లో నేడు నాల్గవ స్నాతకోత్సవం 480 మంది ఇంజినీరింగ్ పట్టభద్రులకు ప్రదానం

**తాడేపల్లిగూడెం,సెప్టెంబరు09,ప్రభాతవార్త:** పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం లో గల జాతీయ సాంకేతిక విద్యా సంస్థ (నిట్) ఆంధ్రప్రదేశ్ 4వ స్నాతకోత్సవం ఈ నెల 10వ తేదీ శనివారం నిర్వహిస్తున్నట్లు నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఐఐటి ముంబై మోనాష్ యూనిర్శిటీ సీఈవో ఉన్ని కృష్ణన్ పాల్గొంటారని తెలిపారు. ఆయన చేతులు మీదుగా 2018-2022 విద్యా సంవత్సరానికి సంబంధించిన 480 మంది విద్యార్థులకు డిగ్రీలు అందజేస్తారన్నారు. అలాగే అన్ని రంగాల్లో ఉత్తమ ప్రతిభ కనపరచిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేస్తామని తెలిపారు. కంప్యూటర్ సైన్స్, మెకానికల్, సివిల్, మెటలాజికల్, మెటాలజీ, ఎలక్ట్రానిక్, ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్, బయోకెమికల్ తదితర బ్రాంచిల వారీగా ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు డిగ్రీలు ఉన్ని కృష్ణన్ చేతులు మీదుగా అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్ర ్మంలో నిట్ ఇన్‌ఛార్జి డైరెక్టర్, ప్రస్తుత నాగపూర్ నిట్ డైరెక్టర్ డాక్టర్ పడోలే, డీన్లు, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొంటారని తెలిపారు.

## డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్‌గా ఐఏఎస్ అధికారి వినోద్‌కుమార్



**విజయవాడ,సెప్టెంబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్(డీఎంవో)గా యువ ఐఏఎస్ అధికారి వినోద్‌కుమార్‌ను నియమిస్తూ శుక్రవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసారు.పూర్తి స్థాయి అదనపు బాధ్యతలతోఈ పదవిలో వినోద్‌కుమార్ కొనసాగుతారు.ఏపీ రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ పరిధిలో ఏపీ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ ఉంది.వినోద్‌కుమార్ ప్రస్తుతం ఏపీ హెల్త్ సర్వీసెస్ స్ట్రెంథనింగ్ ప్రాజెక్ట్(ఏపీహెచ్ఎస్ఎస్‌పీ) ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా కొనసాగుతున్నారు. వైద్య ఆరోగ్యశాఖలో వినోద్‌కుమార్‌కు సమర్ధమైన అధికారిగా గుర్తింపు ఉంది.



## చరిత్రాత్మక కళాఖండాలను కాపాడుకోవాలి! ఎమ్మెల్యే మధుసూధనరెడ్డి

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:** శతాబ్దాల నాటి పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయం. ఇక్కడి ఆలయంలో నిర్వహిస్తున్న కాలసర్పదోష నివారణ పూజలు,రాహుకేతుదోష నివారణ పూజలకు ఎంతో ప్రాధాన్యత సంతరించుకుందని ఈ ఆలయం భావి తరాలకు వరమని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన ఆలయంలోని పురాతన కళాఖండానికి జీవం పోయించి ప్రారంభించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వంలో ఆలయాల బాగుకు ముఖ్యమంత్రి జగనన్న ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారని ప్రాధాన్యత క్రమంలో బాగు చేయటానికి ప్రత్యేకంగా నిధులు ఇవ్వటానికి కూడా వెనుకాడటం లేదని వివరించారు.

రాశిచక్రం పునరుద్దరణః- శ్రీకాళహస్తీశ్వరాలయంను దర్శించుకునే భకక్తులు ఇక్కడ చూడదగ్గ అంశాల్లో రాశి చక్రం ఒక్కటి ఆలయం ఎప్పుడు నిర్మించారో అప్పుడే దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారి గర్భగుడి ముందు కప్పుపై రాశి చక్రాన్ని వెజిటబుల్ కలర్స్‌తో రూపకల్పన చేసారు. వందల సంవత్సరాలు గడుస్తున్నా రాశిచక్రం అలాగే ఉండటం గమనించదగ్గ విషయం అయితే కలర్స్ షేడ్ కావటంతో దానిని కొత్తగా రూపొందించాలని ధర్మకర్తల మండలి ఏర్పడిన తరువాత చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ప్రతిపాదించారు.ఈ మేరకు శాసనసభ్యుడు బియ్యపు మధుసూధన రెడ్డితో చర్చించారు.ఈ పద్మవ్యూహ ఫల చిత్రాలను చెన్నైకు చెందిన జికె ఆర్ట్స్ డైరెక్టర్ కుటుంబానికి చెందిన సాయిమణి, విజయకుమార్, సుధాకర్‌లు వారి సొంత నిధులతో ఆర్గానిక్ పెయింట్స్‌తో రూపొందించుటకు కళాకారులతో చర్చించి రూపొందించారు. వీటిని శుక్రవారం సుమూహూర్తంగా శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ప్రారంభించారు. దాతలకు భావి తరాలకు అద్భుతమైన కళాఖండాన్ని పాత విధానంలో రూపొందించినందుకు ఆలయం తరఫున ఎంఎల్ఏ ఘనంగా సత్కరించారు. స్వామి అమ్మవార్ల సన్నిధిలో శేష వస్త్రాలను అందించారు.చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ సంకల్పం నిస్వార్థమైతే ఈశ్వరుడు దారి చూపుతాడని దానికి ఈ పెయింటింగ్‌యే నిదర్శనమన్నారు. తాను ఎంతో మంది ద్వారా ప్రయత్నించినా ఈశ్వరుడే వీరిని పంపారని సొంత నిధులతో కళాకారులతో చిత్రీకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమాల్లో ఇఓ సాగర్‌బాబు ఎఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, ఎసి మల్లికార్జున్ ప్రసాద్ బోర్డు సభ్యులు మున్నారాయల్, జయశ్యాం రాయల్, కొండూరు సునిత, పసల సుమతి, రమాప్రభ, మల్లికార్జున్ గౌడ్, ఎంపి.శ్రీదేవి, చింతామణి పాండు, నీలా, పార్టీ నాయకులు మార్కెటింగ్ కమిటి చైర్మెన్ వయ్యాల కృష్ణారెడ్డి,నరసింహాలు, పిఎం చంద్ర, సూరాగారి సురేష్, గణేష్, హరినాయుడు, శేఖర్, నరసింహులు, ధన, రమేష్ పాల్గొన్నారు.

## తిరుమల కొండ కిటకిట - సర్వదర్శనానికి 18గంటలు

**తిరుమల,సెప్టెంబర్ 9 ప్రభాతవార్తప్రతినిధి:** వారాంతం శుక్రవారం కావడం ,రెండవశని,ఆదివారాలు రావడంతో ఉదయం 6గంటలకే తిరుమలకొండపై భక్తులు పోటెత్తారు. చిరుజల్లులను సైతం లెక్కచేయకుండా ఏడుకొండల స్వామి దర్శనానికి భక్తులు భారీగా తరలివచ్చారు. శుక్రవారం మధ్యాహ్నానికి భక్తుల లైన్లు ఆలయం వెలుపల మూడుకిలోమీటర్లు ఆస్థానమండపం వరకు చేరాయి. భారీగా భక్తులు తిరుమలకు చేరుకోవడంతో కొండ కిటకిటలాడుతోంది. ఇక శని,ఆదివారాల్లో ఈ రద్దీ మరింత రెట్టింపయ్యే అవకాశం వుంది. వారాంతం రెండవశని,ఆదివారాలు కలసి రావడంతో శుక్రవారం ఉదయానికే తిరుమలలో భక్తులు పోటెత్తారు. కొండపై వైకుంఠం-1,2 క్యూకాంప్లెక్స్‌లు నిండిపోయాయన్నారు.

# సమష్టి కృషితో దేశంలో 2025 నాటికి క్షయ వ్యాధి నిర్మూలన : రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

## ప్రధాన మంత్రి టిబి ముక్త్ భారత్ అభియాన్ ప్రారంభం

**ఏలూరు,సెప్టెంబరు09,ప్రభాతవార్త:** దేశంలో 2025 నాటికి క్షయ వ్యాధిని నిర్మూలించడానికి ప్రజలు, వైద్యాధికారులు సమిష్టిగా కృషి చేయాలని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కోరారు. భారద రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దృశ్య శ్రవణ విధానంలో శుక్రవారం' ప్రధానమంత్రి టిబి ముక్త్ భారత్ అభియాన్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎంపికైన ఏలూరు జిల్లా పెదపాడు మండలం వట్లూరు పిహెచ్‌సి పరిధిలోని కొత్తూరు ఆరోగ్య ఉప కేంద్రం నుంచి డియంహెచ్ఓ డాక్టర్ బి.రవి, అదనపు డియంహెచ్ఓ రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మాట్లాడుతూ 2025 నాటికి దేశం నుండి క్షయ వ్యాధి నిర్మూలన ధ్యేయంగా' ప్రధానమంత్రి టిబి ముక్త్ భారత్ అభియాన్' మిషన్ పని చేస్తుందన్నారు. ఇది రోగి కేంద్రీకృత ఆరోగ్య వ్యవస్థకు సమాజ మద్దతును అందించే దిశగా తొలి అడుగు కానుందన్నారు. టిబిని నిర్మూలించాలనే ప్రతిష్టాత్మక లక్ష్యాన్ని సాధించడానికి ప్రజలందరినీ ఏకమార్గంలోకి తీసుకువచ్చే విధానాన్ని హైలైట్ చేయడం ఈ ప్రచారం లక్ష్యమన్నారు. ఈ సందర్భంగా భారత రాష్ట్రపతి 'ని-క్షయ్ మిత్ర'ని కూడా ప్రారంభించగా, చికిత్స పొందుతున్న వారికి సహాయాన్ని అందించే దాతలకు ఇది వేదిక కానుంది. దీనిలో పోషక, అదనపు రోగ నిర్ధారణ, వృత్తిపరమైన మద్దతు వంటి మూడు అంశాలు ఉన్నాయి. కార్యక్రమంలో కేంద్ర ఆరోగ్య మ ంత్రి మున్సుఖ్ మాండవ్య, ఆరోగ్య శాఖ సహాయ మంత్రి భారతి ప్రవీణ్ పవార్, కేంద్ర మంత్రులు, గవర్నర్లు, లెఫ్టినెంట్ గవర్నర్లు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం ఏలూరు జిల్లా డియంహెచ్ఓ డాక్టర్ బి.రవి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2018 మార్చిలో ఢిల్లీలో జరిగిన' ఎండ్ టిబి సమ్మిట్' లో 2030 నాటికి సస్టయిన్‌బుల్ డెవలప్‌మెంట్ లక్ష్యం కంటే ఐదు సంవత్సరాల ముందు టిబిని అంతం చేయాలని పిలుపునిచ్చారని దానికనుగుణంగా యంపిలు, ఎమ్మెల్యేలకు తదితర ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో జిల్లాలో క్షయ వ్యాధితో బాధపడుతున్న వారికి అండగా ఉంటూ వ్యాధి నిర్మూలనకు సమిష్టిగా కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ వ్యాధి నిర్మూలనకు అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయని వైద్యులు చెప్పిన విధంగా మందులు వాడి ఆరు నెలల్లో నయం చేసుకోవచ్చున్నారు. ఈ వ్యాధి ముఖ్యంగా మందులు, పౌష్టికాహారం తోనే తగ్గుతుందన్నారు. దేశంలో ప్రతి లక్ష మందిలో 243 మంది ఈ వ్యాధి కలిగి ఉన్నారన్నారు. దీంతో పోలిస్తే ఏలూరు జిల్లాలో తక్కువ కేసులు ఉన్నప్పటికీ ఈ వ్యాధి నిర్మూలన పై అవగాహన కల్పించవలసిన అవసరం ఉందన్నారు. వ్యాధిగ్రస్తులకు ఉచితంగా మందులు అందించడం జరుగుతుందన్నారు. డిప్యూటీ డియంహెచ్ఓ డాక్టర్ రత్నకుమారి మాట్లాడుతూ క్షయ వ్యాధి సోకిన వారి కుటుంబాలు కూడా ఐఎంహెచ్ అనే మందు అందరికీ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కడిమి గోవిందరావు, పలు ఎన్జీఓ ప్రతినిధులు పాల్గొన్నారు.



'ప్రధానమంత్రి టిబి ముక్త్ భారత్ అభియాన్' కు ఎంపికైన కొత్తూరు ఆరోగ్య ఉప కేంద్రం వద్ద వైద్యాధికారులు, సిబ్బంది

## కార్యనిర్వాహక రాజధానిగా విశాఖ : మాజీ మంత్రి కొడాలి నాని

**విజయవాడ,సెప్టెంబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ కార్యనిర్వాహక రాజధానిగా విశాఖ ఏర్పాటు కావడం ఖాయమని మాజీ మంత్రి కొడాలి వెంకటేశ్వరరావు(నాని) స్పష్టం చేసారు.విశాఖకు పరిపాలన వ్యవహార విభాగాలు తరలివెళ్ళే విషయంలో అనుమానాలు లేవన్నారు.విశాఖలో కేవలం రూ.10వేల కోట్లు పెట్టుబడి పెడితే సంపద సృష్టించవచ్చునన్నారు.శుక్రవారం నాని మీడియాతో మాట్లాడుతూ అమరావతిని మహానగరాలతో పోల్చి చంద్రబాబు ప్రజలను మోసం చేసే దిశలో వ్యవహరిస్తున్నారన్నారు.విశాఖ అభివృద్ధి చెందుతున్న నగరమన్నారు.ఇప్పటికే దేశంలో అతి పెద్ద నగరాల్లో ఒకటిగా వున్న విశాఖ పరిపాలనా రాజధాని అయితే మరింతగా అభివృద్ధి చెందుతుందన్నారు.ప్రభుత్వం పెట్టుబడి పెద్దగా పెట్టాల్సిన అవసరం లేదన్నారు.ఏడు అసెంబ్లీ నియోజకవరా ్గలు వున్న నగరంగా విశాఖ ఉందన్న విషయం గుర్తించాలన్నారు.29 గ్రామాలు వున్న అమరావతి ఎక్కడా? విశాఖ ఎక్కడా అన్నారు.అమరావతి రాజధాని పేరుతో చంద్రబాబు దోచుకునే ప్రయత్నం చేసాడన్నారు.అమరావతి ప్రాంతాన్ని ఏమీ అభివృద్ధి చేసారో చెప్పాలన్నారు.సరైన రోడ్డు.భవన వసతి లేకుండా చేసారన్నారు.అమరావతికి చంద్రబాబు చేసిందేమీటో చెప్పాలన్నారు.రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులతో చేతులు కలిపి దండుకోనే ప్రయత్నం బాబు చేసారన్నారు. ముఖ్యమంత్రి జగన్ శాసన రాజధానిగా అమరావతిని అభివృద్ధి చేస్తున్నారన్నారు.ం ్హదారులను అభివృద్ధి చేయడమే కాకుండా,గత ప్రభుత్వంలో అర్దాంతరంగా ఆపేసిన భవనాలను నిరి ్మస్తున్నారన్నారు.ఏపీ ప్రభు త్వం మూడు రాజధానుల నిర్ణయానికి కట్టు బడి ఉందన్నారు. చంద్రబాబు,ఆయన కుమారుడు అక్కసుతో, కుళ్ళుమోతు తనంతో చేసే వి ష్ప్రచారాలను జనం తిప్పికొడుతున్నారన్నారు.



10-9Pg4:Layout 1 9/10/22 12:57 AM Page 1




వార్త

బలమే జీవనం
బలహీనతే మరణం.
–జెరిమిటేలర్

# ఒత్తిడికి గురిచేస్తున్న విద్యావిధానం!


'మేధస్సును పంచేవారు మనిషి, మనస్సును పంచేవాడు మహర్షి' అన్నారు పెద్దలు. మన విద్యాలయాల్లో అంతోఇంతో మేధస్సును అందిస్తున్నారు. కానీ మనస్సును పంచేవారే కరవైపోయారేమోననిపిస్తున్నది. పరిస్థితులు వికటించి భావిభారత పౌరులుగా ఎదిగి ఎంతో ఉజ్వల భవిష్యత్ ఉన్న ఎంతోమంది విద్యార్థుల జీవితాల్లో అంధకారం అలుముకొని అర్థాంతరంగా బలవన్మరణాల పాలవుతున్నారు. విద్య ఒక వ్యాపార రంగంగా రూపాంతరం చెందినప్పటి నుండి ఈ దురదృష్టపు పరిస్థితులు దాపురిస్తున్నాయి. ఇవి రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. కరోనాకాలంలో ఇతర రంగాలతోపాటు విద్యారంగంపై కూడా ఆ రక్కసి తీవ్ర ప్రభావమే చూపింది. దేశవ్యాప్తంగా కోట్లాది మంది విద్యార్థులు చదువులకు దూరమయ్యారు. ఇక పద్ధతి, క్రమంలేకుండా పాలకులు తీసుకుంటున్న నిర్ణయాలు కూడా విద్యాప్రమాణాలను అంతకంతకు దిగజార్చుతున్నాయి. మారుతున్న కాలమాన పరిస్థితులకు అనుగుణంగా తల్లిదండ్రుల ఆకాంక్షలను దృష్టిలో ఉంచుకొని అందుకు అవసరమైన జీవనోపాధికి ఉపయోగపడే విద్యను అందించడంలో పాలకులు విఫలమవుతున్నారని చెప్పొచ్చు. ఇదేదో ఇప్పటికిప్పుడు ప్రారంభమైందని చెప్పడం లేదు. దేశవ్యాప్తంగా ప్రభుత్వరంగంలో విద్యాభివృద్ధికి కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో కూడా యేటా వేలాది కోట్ల రూపాయలు ఖర్చుపెడుతూనే ఉన్నారు. కానీ విద్యాబోధన ప్రమాణాలు ఆశించిన మేరకు జరగడం లేదు. ఇందుకు కారణాలు ఏమిటి? కారకులు ఎవరు? దారి తప్పుతున్న విద్యారంగాన్ని ఎలా సక్రమ మార్గంలో పెట్టాలనే ఆలోచన పాలకులు అప్పుడప్పుడు ప్రకటనల ద్వారా వ్యక్తం చేస్తున్నా అవి కాగితాలకే పరిమితమవుతున్నాయి. అన్నింటికంటే పాఠశాలల్లో, కళాశాలలలో ఏం జరుగుతున్నది? పాఠాలు ఎలా చెప్తున్నారు? బోధనా సిబ్బందితో ఇతర పనులు ఏమేమీ చేయిస్తున్నారు. అందువల్ల విద్యార్థులకు జరుగుతున్న నష్టం అధ్యయనం చేసి లొసుగులను సరిదిద్దే పర్యవేక్షక యంత్రాంగం దాదాపు లేదనే చెప్పాలి. అందుకే ప్రభుత్వ పాఠశాలల్లో చేరితే చదువు రాదనే అభిప్రాయం బలంగా ఉంది. రెక్కాడితేకానీ డొక్కాడని రోజువారీ కూలీలు సైతం ఏ మాత్రం అవకాశం ఉన్నా ప్రైవేట్ విద్యవైపు మొగ్గుచూపుతున్నారు. మారుమూల గ్రామాల్లో ఉన్నవారు సైతం మరోమార్గం లేని పరిస్థితుల్లో ప్రభుత్వ పాఠశాలలకు పంపుతున్నారే తప్ప ఏమాత్రం అవకాశం ఉన్నా మమ్మీ, డాడీ చదువులు చదివించేందుకు వెనుకాడడం లేదు. దీనిని అవకాశంగా తీసుకొని కొన్ని ప్రైవేట్ యాజమాన్యాలు ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నాయి. ఇంటర్నేషనల్ స్కూల్ పేరుతో ఎయిర్‌కండిషన్ బస్సులు, గదులు, తదితర ఆకర్షణలు చూపి మధ్యతరగతి కుటుంబాల నుండి ఒకటో తరగతి చదువుకు కూడా వేలు, లక్షలు దండుకుంటున్నారు. ప్రాథమిక విద్య పరిస్థితే ఇలాఉంటే ఇంటర్మీడియేట్ విద్య కూడా ఇందుకు భిన్నంగా లేదు. ఇంటర్మీడియేట్ అనేది విద్యార్థుల భవిష్యత్ నిర్ణయంలో ఎంతో కీలకపాత్ర వహిస్తున్నది. ఇంటర్ విద్యపాఠశాల విద్యకు, ఉన్నత విద్యకు వారధిగా ఉంది. ఈ స్థాయిలోనే విద్యార్థులు తమ గమ్యాన్ని ఎంచుకుంటారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుంటారు. ఈ దశలోనే పాలకులు కూడా ఒక నిర్దిష్టమైన, స్పష్టమైన పటిష్టమైన విధానం ఉండాలి. కానీ గత రెండు, మూడు దశాబ్దాలుగా పరిశీలిస్తే పార్టీలు మారినప్పుడే కాదు ముఖ్యమంత్రులు, చివరకు మంత్రులు మారినప్పుడు కూడా విధానాలు మారిపోతున్నాయి. దీంతో విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా మారుతున్నది. పరీక్షలు సమర్థవంతంగా లీక్‌కు అవకాశం లేకుండా నిర్వహించలేకపోతున్నారు. అంతేకాదు కనీసం తప్పులు లేకుండా ప్రశ్నాపత్రాలు ఇవ్వలేకపోతున్నారంటే ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో చెప్పకనే చెబుతున్నది. ఎంసెట్ పరీక్షాపత్రాల్లో పొరపాట్లు దొరల్లుతున్నాయంటే ఏమనుకోవాలి. ఎంసెట్ విధానంలో కూడా ఎన్నో మార్పులు చేశారు. ఎంసెట్ పరీక్షలనే ఎత్తివేయాలని ఒకదశలో ప్రతిపాదన ముందుకు తెచ్చారు. ఆనాటి ప్రభుత్వం ఒక కమిటీని కూడా నియమించింది. ఆ కమిటీ కొన్ని నిర్దిష్టమైన సూచనలుచేసింది. ఇంటర్ సిలబస్‌బోధన, పరీక్షావిధానాలను పటిష్టపరిచి పేపర్ లీకేజీలను అరికట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలన్నీ అమలుపరిచి పరీక్షలపట్ల విద్యార్థులు, వారితల్లిదండ్రుల్లో నమ్మకాన్ని కలిగించాలని స్పష్టంగా పేర్కొంది. ప్రైవేట్ కళాశాలలకు ధీటుగా ప్రభుత్వ కళాశాలను కూడా రూపుదిద్దాలని, అందుకు అవసరమైన వనరులు కల్పించాలనే ఎన్నో సూచనలు చేసింది. కానీ అవేమీ పట్టించుకున్న దాఖలాలు లేవు. మరొకపక్క పిల్లల చదువులపై తల్లిదండ్రుల ఆరాటం, ఆసక్తి అంతకంతకు పెరిగి వారిని చదివించుకోవడం ఒక్కటే తమ జీవిత లక్ష్యంగామారింది. అందుకోసం తల్లిదండ్రులు చేస్తున్న త్యాగాలు చూస్తుంటే విస్తుపోవాల్సివస్తుంది. పిల్లల చదువుల కోసమే పల్లెల నుంచి పట్టణాలకు వలస వచ్చి దొరికిన చిన్నాచితక ఉపాధితో జీవనం సాగిస్తున్నారు. వచ్చేకొద్దిపాటి జీతంలో పొదుపు చేసి ఫీజులు కడుతున్నారు. ఇక ఈ పోటీలో పిల్లలపై పెరుగుతున్న ఒత్తిడి అంతాఇంతా కాదు. ఈ మానసిక ఒత్తిడి, అశాంతి భరించలేక అటు తల్లిదండ్రులను ఒప్పించలేక యేటా పదుల సంఖ్యలో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. కొత్త చట్టాలు, కొత్త విధానాలు తీసుకురాకపోయినా పర్వాలేదు. ఉన్న చట్టాలతో విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించేందుకు త్రికరణశుద్ధిగా ప్రయత్నం జరగాలి.

మనిషి జీవితంలో ధైర్యం పాత్ర అమోఘమైనది. ధైర్యమున్న చోటికి రావడానికి భయానికే భయం.



మహాత్మాగాంధీ

విధి అంటూ ఎవరూ సృష్టించలేదు. మనకు మనమే సృష్టించుకున్నాం. మన మాట, ఆలోచన, ప్రవర్తన వల్ల మన జీవితానికి మనమే బాధ్యులం.



డబ్ల్యు ఎమర్సన్

# ఆరోగ్యాన్ని కాటేస్తున్న కల్తీపాలు

**ఒక వ్యక్తి త్రికరణశుద్ధిగా ప్రయత్నం చేస్తే ఎంతమేలు చేయవచ్చో కురియన్ చేతల్లో చూపెట్టారు. గుజరాత్ పాలసహకార సంఘాలఉత్పత్తి ఆనాడు రెండువందల నలభైఏడు లీటర్లు. ఇప్పుడది దాదాపు నాలుగువందల కోట్లలీటర్లకు చేరింది. ప్రపంచంలో భారీగా పాలఉత్పత్తి చేసి భారతదేశానికి ఖ్యాతి గడించింది. అమూల్ బ్రాండ్‌కు విశ్వవ్యాప్తంగా గుర్తింపు లభించింది. కురియన్ సాధించిన క్షీర విప్లవం వల్ల దేశంలో కోట్లాదిమంది రైతుకుటుంబాలు ఆర్థికంగా స్థిరపడ్డారు. ఒకనాడు ఆయన ఉండటానికి చిన్న ఇల్లుకూడా ఇవ్వడానికి ఇష్టపడని గ్రామస్తులకు ఆయన ఆరాధ్యదైవం అయ్యారు. కురియన్‌ను ఆదర్శంగా తీసుకోవాలి. అంతటి అంకితభావంతో పనిచేయకపోయినా ఆ బాటలో పయనించే దిశగా పాలకులు చర్యలు చేపడితే అవసరం మేరకు పాలఉత్పత్తి పెరిగి కల్తీబెడద తగ్గిపోతుంది.**

దామెర్ల సాయిబాబ

మానవుడికే కాదు పశుపక్ష్యాదుల ఆరోగ్యానికి సంకటంగా మారుతున్న కల్తీని నిరోధించేందుకు పాలకులు చేస్తున్న ప్రయత్నాలు ఏమాత్రం ఫలించడం లేదు. దేశంలో రానురాను కల్తీ పెరిగిపోతున్నది. తాగేనీటిలో కల్తీ, పప్పులో కల్తీ, ప్రాణాపాయం నుండి కాపాడే మందుల్లో కల్తీ, చివరకు పౌష్టికాహారంగా వయస్సుతో ప్రమేయం లేకుండా పసిపిల్లల నుండి వృద్ధుల వరకు సేవించే పాలల్లో కల్తీ. ఇదీఅది అని తేడా లేకుండా మొత్తం కల్తీమయంగా మారిపోతున్నది. అన్నింటికంటే ముఖ్యంగా పాలల్లో కల్తీ రానురాను ప్రమాదకరంగా మారుతున్నది. మనిషి మనుగడనే ప్రశ్నార్థకంగా చేసే సూచనలు కన్పిస్తున్నాయి. ఇంత ప్రమాదకరంగా మారుతున్నా, పొగమంచులా అంతటా విస్తరిస్తున్నా అడిగేవారు, అడ్డగించేవారు కరవైపోతున్నారు. ఒకరకంగా చెప్పాలంటే అవినీతికి, కల్తీకి అవినాభావ సంబంధం ఉంది. పెరుగుతున్న అవినీతికి రెట్టింపుస్థాయిలో కల్తీ జరుగుతున్నది. దీనిని అరికట్టేందుకు చట్టాలున్నాయి. ఆ చట్టాలు అమలు చేసి కల్తీ జరగకుండా నిరోధించేందుకు కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. కానీ నిరోధించలేకపోతున్నారు. భారతదేశంలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా ఈ కల్తీ మానవ జీవనానికి సవాల్‌గా మారుతున్నా భారత్‌లో అత్యంత ప్రమాదకరంగా పరిణమిస్తున్నదనే సంకేతాలు వెలువడు తున్నాయి. ఇదేదో మూడోకంటికి తెలియకుండా జరగడం లేదు. బహిరంగ వ్యాపారమే. యూరియా లాంటి రసాయనిక ఎరు వులను కలిపి తయారు చేసిన పాలను అమ్ముతున్నారు. అసలు స్వచ్ఛమైన పాల లభ్యత అనేది సమస్యగా మారిపోయింది. విచ్చలవిడిగా సాగుతున్న పాలకల్తీ ప్రజారోగ్యానికి సవాల్‌గా పరిణమిస్తున్నది. ప్రపంచ పాలవ్యాపారాన్ని శాసించే న్యూజిలాండ్ దేశపు ముఖ్య కంపెనీ విక్రయించే పాలపొడిలో గతంలో ఒకసారి డిసెండ్‌మైండ్ (డీసీడీ) అనే రసాయనికం కన్పించడంతో నివ్వెర పోయారు. ఆ దేశప్రభుత్వం ఆగమేఘాల మీద నష్టనివారణ చర్యలు తీసుకొని కొంతమేరకు నియంత్రించగలిగారు. ప్రపంచంలో అనేక దేశాలలో పాలల్లో కల్తీ ప్రమాదకర స్థాయికి చేరుకుందనే చెప్పొచ్చు. భారతదేశానికి సంబంధించి ఎన్నో సందర్భాల్లో సర్వోన్నత న్యాయస్థానం కల్పించుకోవాల్సిన పరిస్థితులు కూడా వచ్చాయి. దేశప్రజలకు విక్రయించే పాలల్లో అరవైశాతంపైగా కల్తీయేనన్న వాస్తవాన్ని సాక్ష్యాత్తు జాతీయ ఆహార భద్రతా ప్రమాణాల మండలి ఏనాడో వెల్లడించింది. అప్పట్లో దేశంలో వివిధ ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహిస్తే అధిక శాతం శాంపిల్స్‌లో కల్తీ బయటపడింది. ఇలాంటి సందర్భాల్లో సర్వోన్నత న్యాయ స్థానం కల్పించుకొని ఇంతపెద్ద సమస్యపై పాలకులు ఏం చేస్తు న్నారని చెప్పమంటూ నిగ్గతీసి అడిగింది. ఈ దురాఘాతాలను నిలువరించడంలో విఫలమవుతున్న అధికార గణంపై ఎలాంటి చర్యలు తీసుకున్నారంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సుప్రీంకోర్టు ప్రశ్నించిన సందర్భాలున్నాయి. యేడాదియేడాదికి పాల వినియోగం అంతకంతకు పెరుగుతుంటే ఉత్పత్తులు ఆ స్థాయిలో జరగడం లేదు. ప్రస్తుత లెక్కల ప్రకారం కూడా దేశవ్యాప్తంగా ముప్పైశాతం పైగా లోటు కన్పిస్తున్నట్లు అధికారగణాలే అంగీకరిస్తున్నాయి. హోటళ్లలో విక్రయించే పన్నీర్ బటర్ మసాలా వంటి కూరల్లో సింథటిక్ పాలను అధికంగా వాడుతున్నట్లు బయటపడింది. బీహార్, ఒడిశా, ఉత్తరప్రదేశ్, జార్ఖండ్ లాంటి రాష్ట్రాల్లో తనిఖీలు చేస్తే భారీఎత్తున కల్తీ జరిగినట్లు ఎఫ్ఎస్ఎస్ఎ వెల్లడించింది. తెలుగు రాష్ట్రాల్లో కల్తీ చేస్తున్న వ్యాపారులు ఎన్నోసార్లు పట్టుబడ్డారు. ఒక పాలవ్యాపారి ఇంటిపై దాడిచేసి యూరియా, డిటర్జంట్ వంటి రసాయనికాలతో తయారు చేసిన కృత్రిమ పాలను స్వాధీనం చేసుకున్నారు. గ్రామాల నుంచి వచ్చే పాల అమ్మకందార్లు ఎక్కడపడితే అక్కడ ఏ నీళ్లు అంటే ఆ నీళ్లను పాలల్లో కలుపుతున్నారు. ఫ్లోరైడ్ తదితర రసాయనికాలు ఉన్న నీళ్లను కలపడంతో ప్రజారోగ్యంపై ఎంత ప్రభావం పడుతున్నదో గుర్తించడం లేదు. పాల ఉత్పత్తిని పెంచేందుకు పాలకులు ప్రవేశపెడుతున్న పథకాలు అంతగా సఫలీకృతం కావడం లేదు. భారీఎత్తున చిన్న, సన్నకారు రైతులకు సమృద్ధిగా పాలు ఇచ్చే సంకరజాతి ఆవులను, గేదెలను సరఫరా చేశారు. అందుకు అవసరమైన మౌలిక వసతులు

## ఒక్క మాట

కల్పించకపోవడంతో గిట్టుబాటుకాక ఎనభైశాతం మంది రైతులు పాడిపశువులను అమ్ముకున్నారు. గ్రామాల నుంచి కాకుండా పట్టణాలు, నగరాల నుంచే గ్రామాలకు పాలు సరఫరా అయ్యే దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. ప్రభుత్వ ఆధీనం లో నడుస్తున్న డెయిరీలు నష్టాల బాటలో మూసివేతకు దగ్గరకు చేరుకున్నాయి. ప్రభుత్వం వద్ద ఒక నిర్దిష్టమైన ప్రణాళిక లేకపోవడం, పాల అవసరాలను దృష్టిలో పెట్టుకొని చర్యలు తీసుకోకపోవడం వల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. మహాత్ముడు కూడా వ్యవసాయ అనుబంధ రాబడి పెంచితే తప్ప కోట్లాది గ్రామీణ పేదల పరిస్థితి మెరుగుపడదని ఎన్నోసార్లు వక్కాణించారు. పాల ఉత్పత్తి అందుకు ఒక మార్గం. కానీ పాల నిల్వలకు ఆనాడు దేశంలో సదుపాయం లేకపోవడంతో పాలపొడిని తయారు చేస్తేనే వర్షాకాలంలో మిగులు, ఎండాకాలంలో కొరతను అధిగమించి రైతులకు గిట్టుబాటు ధర కల్పించవచ్చుననే అభిప్రాయాలు ఆనాడే వెల్లడయ్యాయి. నెదర్లాండ్ నుంచి కంపెనీ ప్రతినిధులు మన దేశానికి వచ్చి అప్పటి దేశ పరిస్థితులను పరిశీలించి బహిరంగ మరుగుదొడ్ల వల్ల వాతావరణం అంతా బ్యాక్టీరియాతో కలుషితమైందని, ఆవుపాలు తప్ప గేదె పాలతో కండెన్సీ పాలను తయారు చేయలేమని నిస్సహాయకత వ్యక్తం చేశారు. ఆనాడు సర్దార్‌వల్లభాయ్ పటేల్ జోక్యంతో కురియన్ రంగప్రవేశం చేసి గేదె పాలతో పాశ్చాత్యదేశాలకు దీటుగా కండెన్సీపాలను తయారు చేశారు. నిజం చెప్పాలంటే భారతదేశంలో క్షీర విప్లవానికి నాంది పలికిన వ్యక్తి కురియన్. ఇక్కడ కురియన్ గురించి కొంత ప్రస్తావించాల్సిన అవసరం ఉంది. కేరళ రాష్ట్రానికి చెందిన కురియన్ అమెరికాలో చదువుపూర్తి చేసుకొని గుజరాత్‌లో ఆనంద్ అనే గ్రామంలో ఒక చిన్నపరిశ్రమలో ఉద్యోగిగా చేరారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ సహచరుడు అయిన కేశవ్‌భాయ్‌పటేల్ కురియన్‌లో దాగివున్న అసాధారణ ప్రతిభను గుర్తించి అప్పటికే తమ గ్రామంలో నష్టాల ఊబిలో నడుస్తున్న పాల ఉత్పత్తిదారుల సంఘ నిర్వహణకు సహకరించమని అభ్యర్థించారు. ఆయన ప్రవేశంతో ఆ పాలసంఘాల రైతుల ఆర్థికపరిస్థితి ఒక్కసారిగా మారిపోయింది. ఒక పాల ఉత్పత్తి ఉద్యమంగా గుజరాత్ రాష్ట్రమంతా విస్తరించి ఢిల్లీకి చేరింది. ఆనాటి ప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ కూడా కొంతవరకు ప్రోత్సాహం అందించారు. ఆ తర్వాత ప్రధానిగా వచ్చిన లాల్‌బహదూర్‌శాస్త్రి ఈ విషయం తెలుసుకొని క్షేత్రస్థాయిలో వాస్తవాలను తెలుసుకునేందుకు ఆ గ్రామంలోని రైతు ఇంటికి వెళ్లాడు. కానీ ఆ రైతుకు తనఇంటికి వచ్చింది ఎవరో తెలియదు. ఆ రాత్రి శాస్త్రి రైతు ఇంట్లోనే ఉండి ఆ కుటుంబానికి మొత్తానికి తానే రొట్టెలు చేసి ఇచ్చాడు. అలా వారిని మాటల్లోకి దింపి పాల ఉత్పత్తిలోని సాధకబాధకాలు ఎలావారు విజయపథంలో నడిచింది తెలుసుకున్నారు. మరుసటిరోజు ఉదయం అధికారులువచ్చి శాస్త్రిని కలిసేవరకు తమ ఇంటికి వచ్చింది, తమతో గడిపింది దేశ ప్రధాని అనే విషయం ఆ రైతుకుకానీ, గ్రామ ప్రజలకు తెలియదు. అక్కడ పరిస్థితులు గమనించిన శాస్త్రి జాతీయస్థాయిలో నేషనల్ డెవలప్‌మెంట్ బోర్డును స్థాపిస్తానని, దానికి నేతృత్వం వహించేందుకు ఢిల్లీకి రమ్మని, ఎంత బతిమాలినా కురియన్ మర్యాదపూర్వకంగా తిరస్కరించారు. తాను అక్కడికి రాలేనని, వచ్చినా ఉపయోగం ఉండదని, అక్కడ అధికారులు తప్ప రైతులు ఉండరని కురియన్ శాస్త్రికి సూటిగా చెప్పారు. దాంట్లోని వాస్తవాన్ని గ్రహించి లాల్ బహదూర్‌శాస్త్రి నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డు కేంద్ర కార్యాలయాన్ని ఢిల్లీలో కాకుండా కురియన్ ఉంటున్న ఆ గ్రామంలోనే నెలకొల్పి సారథ్యం ఆయనకు అప్పగించారు. ఒక వ్యక్తి త్రికరణశుద్ధిగా ప్రయత్నం చేస్తే ఎంత మేలు చేయవచ్చో కురియన్ చేతల్లో చూపెట్టారు. గుజరాత్ పాలసహకార సంఘాల ఉత్పత్తి ఆనాడు రెండువందల నలభైఏడు లీటర్లు. ఇప్పుడది దాదాపు నాలుగువందల కోట్ల లీటర్లకు చేరింది. ప్రపంచంలో భారీగా పాల ఉత్పత్తి చేసి భారతదేశానికి ఖ్యాతి గడించింది. అమూల్ బ్రాండ్‌కు విశ్వవ్యాప్తంగా గుర్తింపు లభించింది. కురియన్ సాధించినక్షీర విప్లవం వల్ల దేశంలో కోట్లాది మంది రైతు కుటుంబాలు ఆర్థికంగా స్థిరపడ్డారు. ఒకనాడు ఆయన ఉండటానికి చిన్న ఇల్లు కూడా ఇవ్వడానికి ఇష్టపడని గ్రామస్తులకు ఆయన ఆరాధ్యదైవం అయ్యారు. కురియన్‌ను ఆదర్శంగా తీసుకోవాలి. అంతటి అంకితభావంతో పనిచేయకపోయినా ఆ బాటలో పయనించే దిశగా పాలకులు చర్యలు చేపడితే అవసరం మేరకు పాల ఉత్పత్తి పెరిగి కల్తీ బెడద తగ్గిపోతుంది. ●

# కొత్త శిఖరాలు తాకిన భారత్-బంగ్లా ఒప్పందాలు

ఐ.ప్రసాదరావు

సెప్టెంబర్ ఆరవ తేదీన బంగ్లాదేశ్ ప్రధానమంత్రి షేక్ హసీనా భారత్ పర్యటనలో భాగంగా మనదేశ ప్రధాన మంత్రి నరేంద్రమోడీతో జరిగిన సమావేశంలో ఇరుదేశాలకు ఉపయోగకరమైన అనేక విషయాల్లో కీలక ఒప్పందాలు కుదిరాయి. ముఖ్యంగా కుషియారా నీటి సరఫరా విషయంలో కీలక ఒప్పందం కుదిరింది. ఉమ్మడి దేశాల సరిహద్దుల వెంబడి 54నదులు ప్రవహిస్తున్నాయి. ఇటువంటి విషయాల్లో మరింత చర్చలుజరిగితే ఇరువైపులా ప్రజానీకానికి ప్రయోజనం ఉంటుంది. ఆర్థిక అభివృద్ధి, ఆర్థిక సహకారం, వాణిజ్యం వంటి విషయాలు, ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసేందుకు చర్చలు జరిపారు. వీరి ఇరువురి చర్చలు ఫలవంతమై ముఖ్యంగా ఏడు ఒప్పందాలు కుదుర్చుకొనుట ప్రాధాన్యతను సంతరించుకుంది. ఉమ్మడి సరిహద్దులోని కుషియారా నది నీటి విషయంపై మన జలశక్తి మంత్రిత్వశాఖ, బంగ్లాదేశ్ జలమంత్రిత్వశాఖ మధ్య ఒప్పందం కుదిరింది. దీంతో సదరన అసోం ప్రజలకు, బంగ్లాదేశ్‌లోని షిల్‌హత్ ప్రజలకు ప్రయోజనం ఉంటుంది. బంగ్లాదేశ్ రైల్వే సిబ్బందికి శిక్షణ ఇచ్చుట, రైల్వే టెక్నాలజీలో సహకారం, భారత్‌లో ఉన్న బంగ్లాదేశ్ న్యాయ సిబ్బందికి శిక్షణ ఇచ్చుట. మన సి.యస్.ఐ.ఆర్ బంగ్లాదేశ్ కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రీయల్ రీసెర్చ్ మధ్య శాస్త్ర సాంకేతిక సహకారం అందించుకొనుట. అంతరిక్ష సాంకేతిక రంగంలో సహకారం, ప్రసార సహకారం, మన ప్రసార భారతి, బంగ్లాదేశ్ టెలివిజయన్ మధ్య అవగాహన ఒప్పందం, 1320మెగావాట్స్ మైత్రిథర్మల్ విద్యుత్ కేంద్రం ఆవిష్కరణ, రూప్సా వంతెన ప్రారంభం, 312 మిలియన్ల అమెరికన్ డాలర్లతో బిరోల్-రాధికాపూర్ మధ్య నిర్మించదలచిన ఖుల్నా దర్శన్ రైల్వేలైన్ లింక్ ప్రాజెక్టు మధ్య అవగాహన ఒప్పందాలు కుదుర్చుకొనుట ద్వారా భారత్-బంగ్లా ఒప్పందాలు నూతన శిఖరాలు తాకాయి. ఇంకా ఐ.టి రంగం, అణుఇంధన రంగం, విద్యుత్ ట్రాన్స్ఫర్మేషన్ లైన్లు వేయడం వంటి విషయాల్లో కూడా చర్చలు జరిపారు. వరదల నియంత్రణకు సంబంధించి భారత్ అనేక సూచనలు చేస్తుంది. ముఖ్యంగా ఉమ్మడి శత్రువు ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపాలని నిర్ణయించారు. ఇక వ్యాపారపరం గామరెంతో అభివృద్ధి గతసంవత్సరం నుండి కొత్తపుంతలు తొక్కుతోంది. గత సంవత్సరం 2021లో 18 బిలియన్ల అమెరికన్ డాలర్ల వ్యాపారం జరిగింది. ఇండియా ఇప్పటికే సుమారు 9.5బిలియన్ల అమెరికన్ డాలర్ల రుణం ఇచ్చింది. తీస్తా రివర్ సమస్య కూడా త్వరలోనే పరిష్కారం దొరుకుతుంది అని షేక్‌హసీనా ఆశాభావం వ్యక్తంచేశారు. 1971లో బంగ్లాదేశ్ విముక్తి పోరాటంలో ప్రాణాలు కోల్పోయిన సైనికులు, క్షతగాత్రులైన కుటుంబ సభ్యులకు తన తండ్రి పేరున 'ముజుబ్ స్కాలర్‌షిప్‌లు' మంజూరు చేస్తాం అని తెలిపారు. ముఖ్యంగా ఇటీవల మయన్మార్ నుంచి వస్తున్న రోహ్యాంగీలకు నివాసాలు ఏర్పాటు విషయంలో భారత్ సహాయం చేయాలని షేక్ హసీనా కోరారు. అదే సమయంలో మన ప్రధాని ఢాకాలో హిందువులపై జరుగుతున్న దాడులను అరికట్టాలి అని తెలిపారు. సరిహద్దు దేశాలు మధ్య సత్సంబంధాలే కీలకం అని గ్రహించాలి. ●

# తెలుగు సాహితీ దిగ్గజం విశ్వనాథ



రమాప్రసాద్ ఆదిభట్ల

సంప్రదాయానికి, సనాతన ధర్మానికి, సంస్కృతీ సమున్నతను ఆపాదిస్తూ సాహితీ విలువల ఆలంబనంతో సాహిత్యాన్ని పరిపుష్టం చేసిన సాహితీ విరాణ్మూర్తి కీర్తిశేషులు కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ. 'సుడులు తిరుగు వరద హోరు/ విశ్వనాథ కలం జోరు/ ఎడతెగక ఎగసిపారు/ అతనిలోని కవిత యేరు' అని అనడం ఏమాత్రం అతిశయోక్తికాదు. తెలుగు సాహిత్యం నిలిచి ఉన్నంత కాలం, తెలుగు భాష వెలుగులు జిలుగుతున్నంతకాలం, తెలుగు సాహితీ లతామతల్లి విరబూస్తున్నంతకాలం, తెలుగు సాహితీ సుగంధాలు విరాజిల్లుతున్నంత కాలం, నిలిచి ఉండే సాహితీ మేరునగ శిఖరం కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ. 20వ శతాబ్దంలో ఆంధ్ర సాహిత్యానికి ప్రత్యేకించి సంప్రదాయ సాహిత్యానికి పెద్దదిక్కు విశ్వనాథ సత్యనారాయణ. విశ్వనాథ సత్యనారాయణ గారిని 'దేశమంతా పట్టనంతటి మహాకవి' అంటారో సాహితీ విమర్శకుడు, 'విశ్వనాథ వారి రచనలన్నీ చదివి అర్థం చేసుకునేందుకు, ఓ జీవిత కాలం చాలదంటాడు మరొకాయన. ప్రముఖ సాహితీ విమర్శకులు జి.వి సుబ్రహ్మణ్యం 'ఆధునికాంధ్ర జగత్తులో విశ్వనాథ ఒక విరాణ్మూర్తి. వచన కవిత్వం వినా ఆయన చేపట్టని సాహితీ ప్రక్రియ లేదు'అంటారు. పద్యకావ్యాలు, గేయకావ్యాలు, నవల, నాటకం, చరిత్ర, చిన్న కథలు, విమర్శ, శతకాలు, వ్యంగ రచనలు, తాత్త్విక రహస్యాల రచనలు, సామాజికతత్వ రచనలు వగైరా అన్ని ప్రక్రియల్లో తమ ముద్ర చూపి సాహిత్యాన్ని పరిపుష్టం చేసిన సాహితీ వశిష్టులు విశ్వనాథ సత్యనారాయణ. శతాధిక పుస్తకాలు రాసి తన ప్రత్యేకత చూపిన సాహితీ శ్రేష్టుడు విశ్వనాథ సత్యనారాయణ. పద్యం రాసినా, గేయం రచించినా, నాటకం రాసినా, చరిత్ర ఆధారిత రచనలు చేసినా, శతకాలు రచించినా, మహాకావ్యం విరచించినా తనదైన ఒక వ్యక్తిత్వం విశ్వనాథలో ప్రతిబింబిస్తుంది. శబ్దంలో, సమాసంలో, వాక్కులో, వాక్యంలో, భావనలో, భాషణంలో, భూషణంలో, వ్యక్తీకరణలో, విషయ ఘూడతలో, అభివ్యక్తీకరణలో, భావంలో, భావనలో, భాషలో, శైలిలో, శిల్పనా చాతుర్యంలో, నుడికారంలో, పదప్రయోగంలో, దర్శనంలో, విమర్శనంలో, ఓ విలక్షణత, ఓ ప్రత్యేకత విశ్వనాథలో కనిపిస్తుంది. ఈయనకు పాశ్చాత్య సాహిత్యం అంటే పడదని అనుకుంటారు కొందరు. షేక్స్పియర్, మిల్టన్, షెల్లీ రచనలంటే వల్లమాలిన అభిమానం విశ్వనాథకు. ఆసాంతం పరిశీలించేరు. పఠనాసక్తి పరిశీలనాసక్తి ఆంగ్ల గ్రంథాల మీద. రాసేవి సంస్కృత, ఆంధ్ర గ్రంథాలు. 'విష్ణుశర్మ, ఇంగ్లీష్ చదువులు' వ్యంగ విశ్లేషణా రచన, ఆంగ్ల వ్యాకరణం మీద విశ్వనాథకు ఉన్న పట్టును చెప్పకనే చెబుతుంది. విశ్వనాథ సత్యనారాయణగారి మార్గంఅభేద్యమైనది. ఎవరికీ సాధ్యం కానంతటి దుర్భేద్యమైనది. విశ్వనాథ గారి గురువు చెళ్లపల్లి వెంటకశాస్త్రి గారు విశ్వనాథ వారి మార్గం గురించి 'విశ్వనాథ మార్గం నా మార్గం కాదు. నా తాత ముత్తాతలందే మార్గమూ కాదు. ఇంకేదో మార్గమనాలి. సామాన్యం దనరాదు. అని అంటారు.



విశ్వనాథ సత్యనారాయణ

'దూషణ భూషణ తిరస్కారాలు, తిట్లూ, దీవెనలు, స్తోత్రాలు, పొగడ్తలు, దారిద్ర్యం, ఐశ్వర్యం, కష్టాలు, వినోదం, విషాదం ఇలాంటి వాటికి అతీతుడు విశ్వనాథఅనంటారు చతుర్వేదుల లక్ష్మీనరసింహం. 1895 సెప్టెంబర్ పదిన కృష్ణా జిల్లా నందమూరులో పార్వతి, శోభనాద్రి దంపతులకు జన్మించారు. సాహిత్య ప్రపంచంలో కవిసామ్రాట్ అనే బిరుదు పొందిన ఏకైక వ్యక్తి విశ్వనాథ. ఈయన 1970లో పద్మభూషణ్ పురస్కారం పొందేరు. ఆంధ్ర విశ్వవిద్యాలయం 1964లో కళాప్రపూర్ణ పురస్కారం ప్రదానం చేసింది. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం డి.లిట్ పట్టా ఇచ్చి సత్కరించింది. 1962లో 'విశ్వనాథ మధ్యాక్కరులు'కు కేంద్రసాహిత్య అకాడమీ పురస్కారం లభించింది. 1942 సంక్రాంతినాడు గుడివాడలో గజారోహణ సన్మానం పొందేరు. తపాలాశాఖ విశ్వనాథ వారి పోస్టల్ స్టాంప్ విడుదల చేసింది. విశ్వనాథ సత్యనారాయణగారు రాసిన 'శ్రీ మద్రాయణ కల్పవృక్షం' కావ్యానికి1971లో జ్ఞానపీఠ్ అవార్డు పొందేరు. తెలుగులో మొదటి జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత విశ్వనాథ వారే. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆస్థానకవిగా నియమించి విశ్వనాథవారిని గౌరవించింది. ఈయన రాసిన ఇతర రచనల్లో వేయిపడగలు, ఏకవీర, కిన్నెరసాని పాటలు విశ్వనాథకు బాగా పేరు తెచ్చాయి. మాజీ ప్రధాని పి.వి నరసింహారావు సహస్రఫణ్, పేరిట వేయి పడగలు నవలను హిందీలోకి అనువదించేరు. 'మా గురువుగారిలా (విశ్వనాథవారిలా) ఏ పనినైనా ఓ ఉపాసనలా' చేయాలంటారు స్వర్గీయ ఎన్టీఆర్. విశ్వనాథ బహుచమత్కార సంభాషణా చతురులు. చమక్కులు విసరడంలో అందెవేసిన చేయి. ఓ సందర్భంలో విశ్వనాథ వారికి జ్ఞానపీఠ్ అవార్డు వచ్చినందుకు నేను పొంగిపోవడం లేదు. నోబెల్ బహుమతి విశ్వనాథకు రానందుకు ఏడుస్తున్నాను అని శ్రీశ్రీ అన్నారు. దానికి సమాధానంగా నోబెల్ బహుమతి శ్రీశ్రీ కోసం రిజర్వ్ చేయబడింది అని విశ్వనాథ అనడం, విశ్వనాథ సందర్భ శుద్ధిని తెలియచేస్తుంది. అలాగే ఓ సభలో స్వర్గీయ ఎన్టీఆర్ నేనింతటి వాడిని అవడానికి మా గురువులు విశ్వనాథ వారే కారణం అని అంటే తర్వాత మాట్లాడిన విశ్వనాథ 'మా రామారావు ఎంతో వాడిని అయ్యేనని అంటున్నాడు. ఎంతటి వాడయ్యేడో నాకు తెలీదు. ఎంతో అయ్యేనని అంటున్నాడు కాబట్టి ఒప్పుకుందాం. అని చమత్కరించేరు. అదే సభలో ఘంటసాల గారి గురించి 'ఘంటసాలది అమర గానం అంటారు. నాకు భూ లోకగానమే తెలీదు. మరి అమరగానం గురించి నాకెలా తెలుస్తుంది? అని చమక్కు విసిరేరు. విశ్వనాథ ముక్కుసూటి మనిషి. మనసు నవ్యాతి నవ్య నవనీతం. జాతీయ భావం తీవ్రంగా ఉండేందుకు ఆరోగ్యకరమైన ప్రాంతీయభావం ఎంతోకొంత అవసరం. సాహిత్యం గానీ, శిల్పంకానీ జాతీయమై ఉండాలి. విజాతీయం కారాదు. అనేవారు విశ్వనాథ. తనలాంటి రసావతార ధిషణాహంకార సంభార దోహల బ్రహ్మీమయమూర్తి శిష్యుడు అయినాడనే కీర్తి, నన్నయకు, తిక్కనకు లేదని, ఆ కీర్తి తనగురువు చెళ్లపల్లి వారికే దక్కిందని, అన్యోపదేశంగా తనప్రతిభా విశేషాన్ని తానే చెప్పుకునే సంపూర్ణఆత్మవిశ్వాస మూర్తివిశ్వనాథ. అయితే ఆయనకున్న అహంకారానికి ఇది పరాకాష్ఠ అనేవారూ లేకపోలేదు. విశ్వనాథను సాంప్రదాయవాది, చాంధసుడనీ, గతకాలమే మేలు వచ్చుకాలము కంటెన్' అనేవాడనీ, సిద్ధాంతరీత్యా, విశ్వనాథ దృక్పథాన్ని తీవ్రంగా విమర్శించిన మహాకవి శ్రీశ్రీ కూడా తెలుగు సాహిత్యంలో విశ్వనాథ మహోన్నత స్థానాన్ని కీర్తించేరు. అనంతంగా తన సాహితీ ప్రతిభను అద్వితీయ రీతిన ప్రదర్శించిన విశ్వనాథసత్యనారాయణ 1976 అక్టోబర్ 18 గుంటూరులో సాహితీ సాహితీమాత ఒడిలో సేదతీరేరు. ●

## ప్రజావాక్కు



### ల్యాండ్ లీజింగ్

ల్యాండ్ లీజింగ్ విధానాన్ని సవరించకపోతే రైల్వే భూముల్లో కార్గో టెర్మినల్స్ ఏర్పాటుపై కార్పొరేట్ సంస్థలు పెద్దగా ఆసక్తి చూపలేదు. అందుకే కేంద్ర ప్రభుత్వం పి.యం గతిశక్తి యోజనకు నిధులు సమకూర్చుకునేందుకు రైల్వే వస్తువులను లీజ్‌కు ఇవ్వాలనే నిర్ణయం వెనుక కార్పొరేట్ శక్తుల కుట్ర దాగి ఉంది. ఈ పాలసీ ప్రకారం భూమిలీజు అద్దెను మార్కెట్ విలువలో ఆరుశాతంగానిర్ణయించారు. లీజుఐదుసంవత్సరాలకు మాత్రమే ఇవ్వబడింది. ప్రభుత్వంవారి డిమాండ్‌కు అంగీకరించింది. లీజు అద్దెను మార్కెట్‌విలువలో1.5శాతం తగ్గించింది. ఇది మునుపటి రేటులో నాలుగో వంతు. 2022 సెప్టెంబరు ఏడున ప్రకటించిన సవరించిన పాలసీ ప్రకారం లీజు వ్యవధి ఏడు రెట్లు పెరిగి35ఏళ్లకు పెరిగింది. వచ్చే ఐదేళ్లలో 300 కార్గోటెర్మినళ్లను అభివృద్ధిచేయనున్నట్లుప్రభుత్వం ప్రకటించింది.

–ఆళవందార్ వేణు మాధవ్, హైదరాబాద్

### పోయేది నాయకులే పార్టీ కాదు

రాష్ట్రవిభజన జరిగాక చాలా మంది నాయకులు కాంగ్రెస్‌పార్టీని వీడిపోయారు. వీరిలోచాలామంది మాజీముఖ్యమంత్రి వై.యస్ రాజశేఖరరెడ్డికి అత్యంత సన్నిహితులు. ఆయనకి వీరాభిమానులు. ఆయన ప్రచారం చేయడం వల్ల గెలిచిన వారు ఆయన ఇచ్చిన పదవులను అనుభవించిన వారు, ఇప్పుడు టి.ఆర్.ఎస్, బిజెపిల్లో చేరి ఆపార్టీ నాయకులకు గొడుగులు పడుతున్నారు. వారికి భజన బృందంలా తయారయ్యారు. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు ఉత్తరాది రాష్ట్రాలలోను కాంగ్రెస్ సీనియర్లు పార్టీని వీడిపోతున్నారు. అయితేపార్టీని వీడిపోతున్న ఈ నాయకులకి ఏమాత్రం జనాకర్షణ లేదు. సొంతంగా గెలిచే సత్తా అంతకన్నాలేదు. ఇందిరాగాంధీ రాజీవ్‌గాంధీ, సోనియాగాంధీల దయాదక్షిణ్యాలు వారిపై మెండుగా ఉండేవి. అందువల్లనే ఎమ్మెల్యేను, ఎంపి మంత్రులు కాగలిగారు. కాంగ్రెస్‌పార్టీ ఈ నాయకులకి పార్టీలోను ప్రభుత్వంలోను ఎంతో ప్రాధాన్యతను కల్పించింది. వీరికి ఎన్నో విధాలుగా ఉపయోగపడింది.

–ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### గడప గడపకు వెళ్లి ప్రయోజనం ఏముంది?

గడపగడపకు వెళ్లనిమంత్రులు, ఎమ్మెల్యేలపై ముఖ్యమంత్రి ఆగ్రహంవ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి వెళ్లివారిని ప్రజలు సమస్యల ఏకరువుతో ఉక్కిబిక్కిరి చేస్తున్నారు. అలా వెళ్లిన నేతలు సమాధానం చెప్పకలేక నీళ్ల నములుతున్నారు. అవే పత్రికల్లో పతాక శీర్షికల్లో వస్తున్నాయి. మరల ముఖ్యమంత్రిగారు పత్రికలపై అక్కసు వెళ్లగక్కుతున్నారు. ఏతావాతా వెళ్లినా ప్రభుత్వానికి చెడ్డపేరే వస్తుంది.

–కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### ట్యూటర్లు లేక అవస్థలు

రాష్ట్రవ్యాప్తంగా వేలాది విద్యార్థులు వెనుకబడిన తరగతులు, షెడ్యూల్డ్ తరగతుల వసతి గృహాల్లో ఉంటూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్నారు. విద్యార్థులు పాఠశాలల నుంచి వచ్చిన తర్వాత సాయంత్రం ప్రత్యేకంగా చదువుకుంటారు. ఈ సమయంలో విద్యార్థులకు వచ్చే సందేహాలను ట్యూటర్లు నివృతిచేస్తారు. సాధారణంగా విద్యార్థులు గణితం, భౌతికశాస్త్రం, ఆంగ్లంలో వెనుకబడి ఉంటారు. ఈసబ్జెక్టులపై పట్టు సాధించడానికి, నూరు శాతం ఉత్తీర్ణతకు ట్యూటర్లు ఉపయోగపడతారు. పాఠశాలలు ప్రారంభమై రెండునెలలు దాటినా ట్యూటర్ల నియామకం జరగలేదు. ఇందుకోసం వీరికి గౌరవ వేతనంగా నెలకు రూ.1500 చెల్లిస్తారు. ఈ మొత్తానికి ఎవరూ ముందుకు రావడంలేదు. ట్యూటర్ల గౌరవవేతనంపెంచినియామకాలు చేపట్టాలి.

–చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### బీడు భూములుగా మారే ప్రమాదం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రాజధాని అమరావతి భూములు బీడు భూములుగా మారే అవకాశం ఉంది. రాజధాని రైతులు పొలాలను ప్రభుత్వానికి అప్పగించిఉద్యమాలను చేపడుతుంటే ప్రభుత్వం అభివృద్ధిని చేపట్టక పొలాలను గాలికి వదిలేయడంతో వేలాది ఎకరాల భూములు బీడు భూములుగా మారే ప్రమాదం ఉంది. ఇప్పటికే నిర్మించినభవనాలు ఉపయోగంలో లేక అన్యాక్రాంతంగా ఉండే పొలాలు కంప చెట్లతో నిండిపోతున్నాయి. రైతులకు ప్రభుత్వం కౌలుచెల్లిస్తున్నారు. మరి పొలాల్లో ఎవరూ పండించకబీడు భూములను తలపిస్తున్న ఎవరూపట్టించుకోవడంలేదు. అసెంబ్లీ, హైకోర్టు తప్పనిర్మాణాలు జరగడం లేదు.

–డి.చాంద్‌భాషా, కర్నూలు

### సి.బి.ఐ. విచారణ కోరండి

కుటుంబసభ్యులపై అవినీతి ఆరోపణలు వస్తేముఖ్యమంత్రి గారు మంత్రివర్గ సమావేశం పెట్టి మంత్రులను ఎదురుదాడి చేయమనడం విచిత్రంగా ఉంది. వాస్తవానికి అలాంటి ఆరోపణలు వస్తే సి.బి.ఐ విచారణ కోరి నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవాలి. అదిరాజమార్గం. ఎదురుదాడి చేయడం వలన దోషులు నిర్దోషులు కాలేరు. అసలు మంత్రుల విశ్వసనీయత అంతంత మాత్రం. వారికి తమతమ శాఖలపై పట్టే లేదు. ఇకవారు చేసే ఎదురుదాడి సత్ఫలితాలు ఇవ్వకపోగాప్రజల్లో మరిన్ని అనుమానాలకు తావిస్తుంది. దివంగత రాజశేఖర్‌రెడ్డిగారయితే ఖచ్చితంగా సి.బి.ఐవిచారణ కోరేవారు. సి.బి.ఐ విచారణ తప్పనిసరి చేయాలి.

–జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

10-09Pg5:Layout 1 9/10/22 12:56 AM Page 1



# ఒక్కరోజులో కరోనా కేసులు 6080, మృతులు 18

## దేశంలో మొత్తం బాధితులు 4,44,82,149

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబరు9:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 6080 కేసులు నమోదయ్యాయి. 18మంది మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,44,82,149కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,39,06,972 మంది కోలుకోగా 47,056మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,28,121కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.71 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,08,442కి చేరగా, 79,53,080 మంది వరకు కోలుకున్నారు. 1,48,280మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 67,67,036కి చేరింది. అందులో 66,85,335 మంది కోలుకున్నారు. 70,898మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,56,919కి చేరింది. అందులో 40,12,333మంది కోలుకున్నారు. 40,256మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 35,72,366కి చేరింది. అందులో 35,29,404 మంది కోలుకున్నారు. 38,038మంది మరణించారు.

## పశ్చిమబెంగాల్‌లో ఇద్దరు యువకుల హత్య కేసులో ప్రధాన నిందితుడి అరెస్టు: 14 రోజుల పోలీసు కస్టడీ

**కోల్‌కతా, సెప్టెంబరు 9:** ఇద్దరు యువకులను అపహరించి హత్య చేసిన కేసులో ప్రధాన నిందితుడు సత్యేంద్రచౌదరిని బాగు ఆయిటి వద్ద పశ్చిమబెంగాల్ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. నిందితుడు హౌరా రైల్వేస్టేషన్ సమీపంలో ఉండగా పోలీసులు అరెస్టు చేసి సిటీ కోర్టులో హాజరుపరచగా 14 రోజులపాటు పోలీసు కస్టడీకి రిమాండ్ విధించింది. ఇంతకాలం నిందితుడు రాత్రి వేళల్లో రద్దీగా ఉండే హౌరా స్టేషన్‌లోనే ఉంటూ పోలీసులకు మస్కా కొట్టాడు. ఇద్దరు యువకులన్ని కిడ్నాప్ చేసి హత్య చేస్తే ప్రధాన నిందితుడిని పట్టుకోవడంతో ఇంతకాలం పోలీసులు చేస్తున్నారంటూ వారి తీరుపై జనంలో ఆగ్రహం రేకెత్తింది. అంతేకాకుండా ఈ కేసులో పోలీసుల వైఖరిని తప్పుపడుతూ పోలీసుస్టేషన్ ఇన్‌చార్జి అధికారితోపాటు దర్యాప్తు అధికారిని సస్పెండ్ చేయడమే కాకుండా ఈ హత్య కేసు బాధ్యతలను సిఐడి విభాగానికి అప్పగించారు. గత నెల 22న అతనుడే, అభిషేక్ నస్కర్ అనే ఇద్దరు అదృశ్యం కాగా అదే నెల 24న బాగుఆయిటి పోలీసుస్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు అయింది. ఇద్దరు యువకులు అదృశ్యమైన కేసు నమోదైన తర్వాత కొద్ది రోజులకు రెండు మృతదేహాలను పోలీసులు చేసుకున్నారు. అయితే ఈ నెల 5న ఆ మృతదేహాలను తప్పిపోయిన ఆ ఇద్దరు యువకులవేనని నిర్ధారించిన పోలీసులు మృతుల కుటుంబాలకు తెలియజేశారు. ఆ ఇద్దరు యువకుల మృతదేహాలను ఉత్తర 24 పరగణాల జిల్లాలోని బసీర్హాత్‌లోని ఆస్పత్రిలోని మార్చురీలో భద్రపరిచారు. కాగా, విషయం బయటకు పొక్కగానే పోలీసుల అలసత్వం తీరుపై, ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తీరుపై ప్రతిపక్షాలు విరుచుకుపడ్డాయి. ఇదిలా ఉండగా యువకుల హత్య కేసులో పోలీసుల తీరుపైన ముఖ్యమంత్రి మమతాబెనర్జీ అసంతృప్తి వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఈ కేసులో ప్రధాన నిందితుడిని వారం రోజుల్లో అరెస్టు చేయాలని పోలీసులను ఆదేశించారు. ఇదిలా ఉండగా ఈ హత్యకేసులో మరో ముగ్గురు నిందితులను కూడా పోలీసులు అరెస్టు చేశారు. ప్రధాన నిందితుడిని కఠినంగా శిక్షించాలని మృతుల కుటుంబాల వారు డిమాండ్ చేశారు.

## ఉధృతి తగ్గని కరోనా..రోజురోజుకూ లక్షల్లోనే కేసులు ప్రపంచదేశాల్లో 61.27 కోట్లకుపెరిగిన కరోనా బాధితులు, 65.13 లక్షలకు చేరుకున్న మృతులు



**జెనీవా, సెప్టెంబరు 9:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు పెరుగుతూ పోతున్నాయి. గడచిన 24 గంటల్లో 3.22 లక్షలమంది కరోనాబారినపడ్డారు. ప్రతి పదిలక్షల జనాభాలో 78,613 మందికి వైరస్‌సోకుతుండగా 835.5గురు చనిపోతున్నారు. ప్రపంచదేశాల్లో శుక్రవారం నాటికి మొత్తం 61.27 కోట్లమందికికరోనాసోకి వారిలో 65.13 లక్షలమంది చనిపోయారు. మరో 41,923 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 59.07 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.55 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 22.30 కోట్లమందికి కరోనాసోకి 19.08 లక్షలమంది చనిపోయారు. మరో 9067 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 21.71కోట్లకుపైగా నమోదుకాగా మరో 4కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.50 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.28 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 10.90 కోట్లకుపైగా నమోదుకాగామరో 44.73 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 18.60 కోట్లమందికి కరోనాసోకి వారిలో 14.72 లక్షలమంది చనిపోయారు. మరో 12,116 మంది పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 17.86 కోట్లకుపైగా నమోదుకాగా మరో 58.76లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో 6.38 కోట్లకుపైగా కరోనా కేసులు నమోదుకాగా 13.27 లక్షలమంది చనిపోయారు. మరో 10,415 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంటే రికవరీలు 6.18కోట్లకుపైగా ఉన్నాయి. మరో 6.07 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లమందికిపైగా కరోనా బాధితులుండగావారిలో 2,57,460 మంది చనిపోయారు. రికవరీలు 1.19కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,15,970 మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే వైరస్‌తో పోరాడుతున్నారు. ఇక 19దీవులదేశాల పరంగాచూస్తే మొత్తం 1.22 కోట్లకుపైగా బాధితులున్నారు. వారిలో ఇప్పటివరకు ఈ19,961 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,65,172 మంది ఇప్పటికీ వైరస్‌తో పోరాడుతున్నట్టు ప్రపంచ ఆరోగ్య సంస్థ [illegible].

## జర్నలిస్టు సిద్దిఖ్ కప్పన్‌కు బెయిల్



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:** ఉత్తరప్రదేశ్‌లోని హాథ్రస్‌లో 2020లో సామూహిక అత్యాచారానికి గురై మృతి చెందిన దళిత యువతి ఉదంతాన్ని కవర్ చేసేందుకు వెళ్తూ అరెస్టయిన కేరళ పాత్రికేయుడు సిద్దిఖ్ కప్పన్‌కు ఎట్టకేలకు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. అతడికి బెయిల్ మంజూరు చేసేందుకు సర్వోన్నత న్యాయస్థానం అంగీకరించింది. కప్పన్‌ను మూడు రోజుల్లోపు ట్రయల్ కోర్టులో హాజరుపరిచి, బెయిల్‌పై విడుదల చేయాలని శుక్రవారం ఆదేశాలు జారీచేసింది. అయితే బెయిల్‌పై విడుదలైన తర్వాత కప్పన్ ఆరువారాల పాటు ఢిల్లీలోనే ఉండాలని తెలిపింది. తన పాస్‌పోర్టును పోలీసులకు అప్పగించాలని, ప్రతి సోమ వారం పోలీస్ స్టేషన్‌లో రిపోర్టు చేయాలని షరతులిస్తూ ఆదేశాలిచ్చింది. 2020 సెప్టెంబరు 14న హాథ్రస్‌లో ఓ దళిత యువతిపై ఆమె గ్రామానికే చెందిన నలుగురు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయ పడిన ఆమె ఢిల్లీలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. అయితే ఈ ఘటన తర్వాత అనేక నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. బాధితురాలి మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకొచ్చిన పోలీసులు అర్ధరాత్రి హడావుడిగా దహనసంస్కారాలుచేయడం వివాదాస్పదంగా మారింది. తమ ప్రమేయం లేకుండానే ఆమెకు అంత్యక్రియలు చేశారని, కడసారి చూపు కూడా దక్కలేదని బాధితురాలి తల్లిదండ్రులు వాపోయారు. దీంతో ఈ ఘటనపై పరిశోధనాత్మక కథనాన్ని కవర్ చేసేందుకు కేరళకు చెందిన సిద్దిఖ్ కప్పన్ హాథ్రస్ బయల్దేరగా, మార్గమధ్యంలో యూపీ పోలీసులు చట్టవిరుద్ధ కార్యకలాపాల నిషేధ చట్టం కింద అరెస్టు చేశారు. దీంతో ఆయన బెయిల్ కోసం అలహాబాద్ హై కోర్టు లఖ్‌నవూ ధర్మాసనానికి అప్పీలు చేసుకున్నారు.

# మాజీ సిఎంలు, ఇద్దరు కేంద్రమంత్రులకు పార్టీ బాధ్యతలు
# దేశంలో 15 రాష్ట్రాలకు బిజెపి ఇన్‌ఛార్జిల నియామకం



**న్యూఢిల్లీ,సెప్టెంబరు 9:** దేశంలో రానున్న పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలకుగాను పార్టీపరమైనకసరత్తులు ఇప్పటినుంచే బిజెపి ప్రారంభించింది. గతంలోముఖ్యమంత్రులుగా తప్పించిన వారిని కొన్ని రాష్ట్రాలకు ఇన్‌ఛార్జిలుగా నియమించింది. వీరిలో గుజరాత్ మాజీ సిఎం విజయ్‌భాయ్ రూపాని, త్రిపుర సిఎం బిప్లబ్‌కుమార్‌దేబ్‌లు ఉన్నారు. అలాగే మాజీ కేంద్ర మంత్రులు ప్రకాష్‌జవ్‌దేకర్, మహేశ్‌శర్మలకు కూడా కొన్ని రాష్ట్రాలను కేటాయించింది. హైకమాండ్‌కు సన్నిహితంగా ఉన్న సీనియర్ నేతలు, పార్టీపై మంచి అవగాహన ఉన్న అనుభవజ్ఞులకు రాష్ట్రాల ఇన్‌ఛార్జిల బాధ్యతలు అప్పగించిన భారతీయ జనతాపార్టీ దేశంలోని పలు రాష్ట్రాలు, మూడు కేంద్ర నియమించింది. తెలంగాణ బిజెపి ఇన్చార్జిగా తరున్‌చుగ్ తోపాటు సహ ఇన్‌చార్జిగా అరవింద్‌మీననన్‌ను నియమించారు. మరో ఏడాదిన్నరలో లోక్‌సభ ఎన్నికలు రానుండటం ఆయా రాష్ట్రాల్లో పార్టీ బలోపేతాన్ని దృష్టిలో ఉంచుకుని బిజెపి హైకమాండ్ పార్టీ ఇన్‌ఛార్జిల నియామకం చేపట్టింది. అంతేకాకుండా కొందరు నేతలకు ఒకటికంటే ఎక్కువ రాష్ట్రాలు, కేంద్ర పాలితప్రాంతాల బాధ్యతలు అప్పగించింది. గుజరాత్ మాజీ సిఎం విజయ్‌రూపానీకి పంజాబ్, చండీగఢ బాధ్యతలు అప్పగించారు. రాష్ట్రాలు కేంద్రపాలితప్రాంతాలవారీగా చూస్తే బీహార్‌కు వినోద్ తావ్‌డే, హరీశ్ ద్వివేది, ఛత్తీస్‌ఘడ్ ఓం మాథుర్, నితిన్ నబీన్, దయ్యూడామన్ మరియు దాద్రానాగర్ హవేలి వినోద్‌సోంకర్, హర్యానా బిప్లబ్‌కుమార్‌దేబ్, కేరళకు ప్రకాష్ జవ్‌దేకర్, డాక్టర్ రాధామోహన్ అగర్వాల్, లక్షద్వీప్‌కు డాక్టర్ రాధామోహన్ అగర్వాల్‌లను నియమించిన బిజెపి మరికొన్ని రాష్ట్రాలకు కూడా ఇన్‌ఛార్జిలను నియమించింది. మధ్యప్రదేశ్‌కు పి.మురళీధర్‌రావు,పంకజా ముండే, డాక్టర్ రామ్ శంకర్ కథేరియా,జర్ఖాండ్‌కు లక్ష్మీకాంత్ బాజ్‌పాయి, పంజాబ్‌కు విజయ్‌భాయ్ రూపానీ, డాక్టర్ నరేందర్‌సింగ్ రైనా, చండీఘర్‌కు విజయ్‌భాయ్ రూపానీ, రాజస్థాన్‌కు అరుణ్‌సింగ్, విజయరహత్కార్, త్రిపురకు డాక్టర్ మహేశ్‌శర్మ, పశ్చిమబెంగాల్‌కు మంగళ్‌పాండే, అమిత్ మాలవ్యా, సుశ్రీ ఆశాలక్రా, ఈశాన్య రాష్ట్రాలకు డాక్టర్ సంబిత్‌పాత్రా సమన్వయకర్తగా ఉంటారు. రుతు రాజ్‌సిన్హా సంయుక్త సమన్వయకర్తగా వ్యవహరిస్తారని పార్టీ కేంద్ర కమిటీ అధ్యక్షుడు జెపినడ్డా ఆదేశాలు జారీచేసారు.



# బ్రిటన్ రాజుగా ఛార్లెస్

**లండన్, సెప్టెంబరు 9:** క్వీన్ ఎలిజబెత్ 2 మరణంతో 70 ఏళ్ల సుదీర్ఘపాలన ముగిసింది. దీంతో బ్రిటన్ శోకసంద్రంలో మునిగిపోయింది. ఆమె వారసుడిగా కుమారుడు ప్రిన్స్ చార్లెస్ 111 బాధ్య తలు చేపట్టనున్నారు. ఈ నేపథ్యం లో రాజుగా జాతినుద్దేశించి తొలి ప్రసంగం చేయనున్నారు. ముందుగానే ప్రసంగాన్ని రికార్డ్ చేసి విడుదల చేస్తారు. అయితే దీనికి సంబంధించి వివరాలను ప్యాలెస్ విడుదల చేయలేదు. రాజుగా బాధ్యతలు చేపట్టిన తరువాత ప్రధాని లిజ్ ట్రస్‌తో మొదటి సమావేశం నిర్వహిస్తారని భావిస్తున్నారు. ఎలిజబెత్ మరణానికి రెండు రోజుల ముందే ట్రస్ ప్రధానిగా నియమితులైన విషయం తెలిసిందే. ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత ట్రస్‌ను రాణి ప్రధానిగా నియమించారు. అనంతరం క్వీన్ ఎలిజబెత్ అంత్యక్రియల కోసం విస్తృతమైన ఏర్పాట్లకు సంబంధించి అధికారులతో చర్చించనున్నారు. రాజ కుటుంబం సంతాప కాలవ్యవధిని నిర్ణయిస్తారు. ఇది ఒక నెలపాటు ఉంటుందని భావిస్తున్నారు. ఇప్పటికే యూకె ప్రభుత్వం 10 రోజుల అధికారిక సంతాపదినాలను ప్రకటించింది. క్వీన్ ఎలిజబెత్ 2 తర్వాత ఆమె మొదటి కుమారుడు ప్రిన్స్ చార్లెస్ ప్రొటోకాల్ ప్రకారం కింగ్ అయ్యారు. ప్రిన్స్ చార్లెస్ బ్రిటన్ కింగ్ అయినప్పుడు, ఆయన భార్య కెమిల్లా క్వీన్ కన్సార్ట్ అవుతుందని ఈ ఏడాది ప్రారంభంలో క్వీన్ ఎలిజబెత్ 2 ప్రకటించారు. కింగ్ భార్యను క్వీన్ కన్సార్ట్‌గా పేర్కొంటారు. ప్రిన్స్ చార్లెస్ కింగ్ అవడంతో కోహినూర్ వజ్రం ఉన్న కిరీటాన్ని క్వీన్ కన్సార్ట్‌గా కెమిల్లా అందుకుంటుంది.

# 19న ఎలిజబెత్‌రాణి అంత్యక్రియలు



## వెస్ట్‌మినిస్టర్ అబేలో తుది క్రతువు
## కింగ్‌ఛార్లెస్-3గా ప్రిన్స్ ఛార్లెస్ బాధ్యతలు

**లండన్, సెప్టెంబరు 9:** బ్రిటన్ మహారాణి క్వీన్ ఎలిజబెత్2 అంత్యక్రియలను ఈనెల 19న లండన్‌లో నిర్వహించనున్నట్లు బ్రిటన్ అధికారవర్గాలు తెలిపాయి. దశాబ్దాలుగా రాణిగా కొనసాగిన ఆమెకు అత్యంత ఘనంగా తుదివీడ్కోలు పలికేందుకు బ్రిటన్‌ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. లండన్‌లోని వెస్ట్‌మినిస్టర్‌అబ్బేలో ఎలిజబెత్ అంత్యక్రియలునిర్వహించే అవకాశం ఉంది. ఇందుకు సంబంధించి అధికారవర్గాలు పలు వివరాలుసైతం వెల్లడించాయి. రాణి భౌతికకాయం ఉంచిన పేటికను రాచకుటుంబ సభ్యులు వెంటరాగా వెస్ట్‌మినిస్టర్ అబ్బేకు తరలించారు. అక్కడ అంతా రెండునిమిషాలు మౌనం పాటించి తర్వాత పేటికను విండ్సం కోటకు తీసుకెళతారు. అందులోని సెయింట్ జార్జి చాపెల్(చర్చ్)కు తరలించి క్రైస్తవ సాంప్రదాయాలప్రకారం అంత్యక్రియల క్రతువును పూర్తిచేస్తారు. చివరిగా కింగ్‌జార్జి4 మెమోరియల్‌చాపెల్‌లో ఎలిజబెత్‌భర్త ప్రిన్స్ ఫిలిప్ సమాధి పక్కనే ఆమె శవపేటికను సమాధి చేస్తారు. బకింగ్‌హామ్‌ప్యాలెస్ ఇప్పటికే పదిరోజులపాటు జాతీయ పతాకాన్ని అవనతంచేసి సంతాపదినాలను ప్రకటించింది. ఆమె నలుగురు సంతానం ప్రిన్స్ ఛార్లెస్, ప్రిన్స్‌ఆఫ్ వేల్స్‌లతోపాటు ఇతర కుటుంబసభ్యులు హాజరవుతారు. కింగ్‌ఛార్లెస్3గా ఇపుడు చక్రవర్తి బాధ్యతలను స్వీకరిస్తారు. ఇదిలా ఉంటే ఛార్లెస్ చక్రవర్తిగా బాధ్యతలుస్వీకరించేందుకు సిద్ధం అవుతున్నారు. బకింగ్‌హామ్‌ప్యాలెస్ ఇప్పటికిప్పుడు ప్రకటించకపోయినా కింగ్‌ఛార్లెస్3గా ఆయన బాధ్యతలు చేపడతారు. బ్రిటన్ పార్లమెంటు స్పీకర్ లిండ్సే హోయిల్ ఎలిజెబత్‌రాణికి నివాళులర్పించేందుకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అధికారికంగా ప్రకటించేంతవరకూ ముందు ఛార్లెస్ సేయింట్‌జేమ్స్ ప్యాలెస్‌లో ప్రత్యేక మండలి సమావేశం నిర్వహిస్తారు. ఈ సమావేశంలోనే ఛార్లెస్‌ను కింగ్ ఛార్లెస్3గా ప్రకటిస్తారు. ఛార్లెస్ ఆయన సతీమణి కేమిల్లా ఇరువురూ కూడా ఎలిజబెత్‌రాణి అస్వస్థతకు లోనయినప్పటినుంచి బల్మోరల్ ఎస్టేట్‌లో ఆమెవద్దనే ఉంటున్నారు. ఎలిజబెత్ రాణి కుమార్తె ప్రిన్సెస్ అన్నే కూడా బల్మోరల్ క్యాజిల్‌కు వచ్చారు. ఇతర కుటుంబసభ్యులు కూడా ఆమెవద్దకు వచ్చినావారికి ఆమె చివరి చూపు దక్కలేదు. ఎలిజబెత్‌రాణి మరణానికి సంతాపసూచకంగా 96 తుపాకుల గౌరవవందనం చేస్తుంది. ఆమెజీవితంలో ప్రతి ఒక్క సంవత్సరానికి ఒకటిచొప్పున 96 సార్లు తుపాకులు పేలుస్తారు. లండన్ టవర్‌వద్ద ఉన్న హైడ్‌పార్క్‌కలో ఈ గన్‌సెల్యూట్ జరుగుతుంది. స్కాట్‌ల్యాండ్‌లోని ఎడిన్‌బరో ప్యాలెస్, ఉత్తర ఐర్లాండ్‌లోని హిల్స్‌బరో క్యాజిల్, వేల్స్‌లోని కార్డిఫ్ కేజిల్, జిబ్రాల్టర్‌లోని ఛానెల్ ఐలాండ్స్ లోకూడా ఈ 96 తుపాకుల గౌరవ వందనం జరుగుతుందని బకింగ్‌హామ్ ప్యాలెస్ ప్రకటించింది.

# సుదీర్ఘ విరామం తర్వాత లెఫ్టినెంట్ గవర్నర్‌తో ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ భేటీ



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:** ఢిల్లీ ప్రభుత్వంలో ఎక్సైజ్‌కొత్తపాలసీ విధానంపై సిబిఐ కేసులు నమోదుచేసిన తర్వాత మొట్టమొదటిసారిగా లెఫ్టినెంట్‌గవర్నర్ వినయ్‌కుమార్ సక్సేనాను ముఖ్యమంత్రి అరవింద్‌కేజ్రీవాల్ కలుసుకున్నారు. శుక్రవారం యధావిధిగా ఇరువురూ భేటీ అయ్యారు. గడచిన మూడు శుక్ర వారాలుగా వీరిరువురూ కూడా కలుసుకోలేదు. కేజ్రీవాల్ డిప్యూటి మనీష్ సిసోడియాపై సిబిఐ దాడులు నిర్వహించిన తర్వాత మొట్టమొదటిసారి వీరిరువురు కలయిక ప్రాధాన్యతను సంతరించుకుంది. గత ఆగస్టు 12వ తేదీ మాత్రమే వీరిరువరూ భేటీ అయ్యారు. ఆగస్టు 19వ తేదీ కలుసుకోలేదు. అదేరోజు సిబిఐ సిసోడియా ఇంటిపై దాడులునిర్వహించింది. మద్యం విదానంలో అవినీతి జరిగిందని, లోపాలు చోటుచేసుకున్నాయంటూ సిబిఐకి గవర్నర్ సిఫారసుచేయడంతో వెనువెంటనే సోదాలు దాడులుప్రారంభం అయ్యాయి. సక్సేనా గత జులైలోనే ఈ దర్యాప్తునకు సిఫారసుచేసారు. ఆప్‌మాత్రం ఇదంతా ప్రధాని నరేంద్రమోడీ, బిజెపి ప్రభుత్వంచేస్తున్న కుట్రలేనని, లెఫ్టినెంట్‌గవర్నర్‌ద్వారా తమపై దాడులకు పూనుకుంటున్నదని పేర్కొంది. ఆతర్వాత శుక్రవారం ఆగస్టు 26వ తేదీ ఆప్‌నేత కేజ్రీవాల్ గుజరాత్‌లోఉన్నారు. ఎన్నికలప్రచారంకోసం వెళ్లారు. ఆ తర్వాతశుక్రవారం సెప్టెంబరు రెండోతేదీ ఎలాంటి సమావేశాలుజరగలేదు. ఇక ఈ శుక్రవారం జరిగిన సమావేశం కేవలంపాలనా వ్యవహారాలకు సంబంధించిదిమాత్రమేనని, అజెండాను మీడియాకు పంపించనవసరంలేదని భావించారు. లెఫ్టినెంట్ గవర్నర్‌ను ఢిల్లీమున్సిపల్‌కార్పొరేషన్‌ను పరిశుభ్రనగరంగా ఉంచాలని కోరానని, ఎంసిడి ప్రస్తుతం బిజెపి పరిధిలో ఉందని ఆయన గుర్తుచేసారు. అయితే లెఫ్టినెంట్ గవర్నర్ కార్యాలయం మాత్రం ఈ సమావేశంపై ఎలాంటిప్రకటన విడుదలచేయలేదు. గతంలో జరిగిందంతా దురదృష్టకరమని, పరిస్థితులు మెరుగుపడతాయనే భావిస్తున్నట్లు తెలిపారు. గతంలో గవర్నర్‌తోభేటీ కాకపోవడానికి కారణాలు వివరిస్తూ తాను ఢిల్లీలో లేకపోవడంవల్లనే అలా జరిగిందని, శుక్రవారం ఇద్దరిమధ్య సుహృద్భావ వాతావరణంలో సమావేశం జరిగిందన్నారు.

# కాంగ్రెస్ క్షిపణిప్రయోగిస్తే నేను తుపాకీతోనే జవాబిచ్చా

## కేంద్ర మాజీ మంత్రి గులామ్‌నబీ ఆజాద్



**భదేర్వాహ్(జమ్ముకాశ్మీర్), సెప్టెంబరు 9:** కాంగ్రెస్ పార్టీ తనపై క్షిపణిని ప్రయోగిస్తే తాను కేవలం 303 తుపాకీతో సమాధానం చెప్పానని, పార్టీ ప్రయోగించిన క్షిపణులన్నీ నిర్వీర్యం అయ్యాయని కేంద్ర మాజీ మంత్రి సీనియర్ మాజీ నేత గులాంనబీ ఆజాద్ పేర్కొన్నారు. జమ్ముకాశ్మీర్‌లోని భదేర్వాహ్‌లో ఒక బహిరంగ సభలోప్రసంగించిన ఆజాద్ 50ఏళ్లపాటు కొనసాగిన తనపై పార్టీ క్షిపణులు ప్రయోగించిందని, అయితే తాను మాత్రం కేవలం 303 తుపాకీతోనే సమాధానం చెప్పానన్నారు. అదే తాను ఒక ఖండాంతర క్షిపణిని ప్రయోగిస్తే పార్టీ మొత్తం కనుమ రుగవుతుందని స్పష్టంచేసారు. అయితే దివంగత ప్రధానమంత్రులు ఇందిరా గాంధీ, రాజీవ్‌గాంధీలపై ఎలాంటివ్యాఖ్యలు చేయడానికి ఆయన మనసు అంగీకరించలేదు. 52 ఏళ్లపాటు పార్టీలో సభ్యుడిగా కొనసాగానని, రాజీవ్ గాంధీని తన సోదరుడిగాను, ఇందిరాగాంధీని తన మాతృ సమానురాలిగా భావించానన్నారు. వారిపై పదప్రయోగం చేయడానికి తనకు మాటలు రావని కూడా ఆజాద్ స్పష్టం చేసారు. అంతకుముందువారంలోనే జమ్ములో నిర్వహించిన మొట్టమొదటిర్యాలీలో తాను ఒక ప్రాంతీయ పార్టీని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించి ప్రజలే తన పార్టీపేరును నిర్ణయిస్తారని కూడా వెల్లడించారు. పార్టీపేరు,పతాకాన్ని ప్రజలే నిర్ణయిస్తారన్నారు. అయితే తాను ఒక హిందూస్థానీ పేరును పార్టీకి సూచిస్తానని, దీనివల్లప్రతి ఒక్కరు అర్థంచేసుకోగలుగుతారన్నారు. జమ్ముకాశ్మీర్‌ముఖ్యమంత్రిగా ఆజాద్ 2005నుంచి 2008 వరకూ కొనసాగారు. గత ఆగస్టు 26వ తేదీ పార్టీకి రాజీనామా చేస్తూ రాసిన లేఖలో ప్రత్యేకించి రాహుల్‌గాంధీపై ధ్వజమెత్తారు. పార్టీ అధ్యక్షురాలిగా సోనియా గాంధీ నామమాత్రమేనని చక్కబెట్టేది అంతా రాహుల్ గాంధీ ఆయన కోటరీయేనని ధ్వజమెత్తారు. ఒక దశలో ఆయన సెక్యూరిటీ గార్డులు, వ్యక్తిగత సహాయకులు కూడా నిర్ణయాలు ప్రకటించేవారని అది కాంగ్రెస్‌పార్టీ నేటి దుస్థితి అని దుయ్యబట్టారు.

# బెంగళూరులో వరదల బీభత్సం



**బెంగళూరు, సెప్టెంబరు 9:** బెంగళూరులో వరుసగా నాలుగో రోజు కూడా కుండపోత వర్షాలు కురుస్తుండడంతో వాగులు, నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. వరదలు సాధారణ జనజీవనాన్ని ప్రభావితంచేస్తూ ప్రాణాలకు, ఆస్తులకు నష్టం కలిగిస్తున్నాయి. మరోవైపు ఆకాశం మేఘావృతమై ఉంది. దీంతో మళ్లీ భారీ వర్షం కురుస్తుందేమో అనే ఆందోళనతో బెంగళూరు వాసులున్నారు. కొన్ని గంటల నుంచి వర్షం కొంత విరామం ఇచ్చింది. దీంతో నగర ప్రజలు సాధారణ స్థితికి అలవాటు పడడానికి సిద్ధపడుతున్నారు. వరద ప్రాంతాలలో నీటి మట్టం నెమ్మదిగా తగ్గుతుంది. దీంతో వరద ముంపునకు గురైన ప్రాంతాలు, అపార్ట్‌మెంట్ల నివాసితులు తమ ఇళ్లు, నేలమాళిగల్లోని చేరుకున్న నీటికి బయటకు పంపించడానికి, బురదను తొలగించడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. నగరంలోని చాలా ప్రాంతాల్లో రోడ్లపై నీటి ఎద్దడి చాలా స్పష్టంగా ఉన్నప్పటికీ కొన్ని ప్రాంతాలు ఇప్పటికీ రోడ్లపైనే నీరు ఉండడంతో వాహనాల రాకపోకలకు కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయని బాధితులు చెప్పారు. వరదతాకిడికి గురైన ప్రాంతాలు అపార్ట్‌మెంట్‌ల నివాసితులు, బంధువులు లేదా స్నేహితుల స్థలాలు లేదా హోటళ్లు వంటి సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లిన వారు నష్టాన్ని అంచనా వేయడానికి తమ ఇంటిని శుభ్రపరచుకోవడానికి తిరిగి తమ ఇళ్లకు చేరుకుంటున్నారు. వరదల వంటి పరిస్థితుల మధ్య, ఎప్సిలాన్‌లోని ఉన్నతస్థాయి పరిసరాల్లోని తన విల్లా గది లో ఒకవ్యక్తి ఈత కొడుతున్న వీడియో సోషల్ మీడియాలోచక్కర్లు కొడుతోంది.

# అణ్వాయుధ ప్రయోగంపై తేల్చేసిన కిమ్‌జాంగ్: జో బైడెన్‌కు వార్నింగ్!



**ప్యాంగ్యాంగ్, సెప్టెంబరు 9:** ఆధునిక నియంతగా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న ఉత్తర కొరియా అధినేత కిమ్‌జొంగ్ ఉన్, న్యూక్లియర్ వెపన్స్ మీద స్పందించారు. తరచూ బాలిస్టిక్స్ మిస్సైళ్లను ప్రయోగిస్తూ, పొరుగునే ఉన్న దక్షిణ కొరియా, జపాన్‌కు కంటి మీద కునుకు లేకుండా చేస్తోన్న ఆయన ఈసారి అగ్రరాజ్యం అమెరికాకు హెచ్చరికలు జారీచేశారు. యుద్ధ భయాలు ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో అమెరికా వంటి శక్తివంతమైన దేశాన్ని ఎదుర్కొనడానికి అణ్వాయుధాలను సమకూర్చుకుంటున్నామని స్పష్టం చేశారు. అణ్వాయుధ సంపత్తిని సమకూర్చుకోవడంలో కిమ్ జొంగ్ ఉన్న తన దుందుడుకు వైఖరిని కొనసాగిస్తోన్నారు. దేశ ఆర్థికవ్యవస్థ కుప్పకూలిపోయినప్పటికీ, మొండిపట్టును వీడట్లేదు. న్యూక్లియర్ వెపన్స్‌ను ఎప్పటికప్పుడు బలోపేతం చేసుకుంటోన్నారు. అత్యంత ప్రమాదకరమైన అణ్వాయుధాలతో సరికొత్త ప్రయోగాలను చేస్తోన్నారు. అణ్వస్త్రాల ప్రయోగంపై అమెరికాతో ఒప్పందాన్ని కుదుర్చుకున్న ప్పటికీ, దాన్ని లెక్కచేయట్లేదు. ఉత్తర కొరియా చేపట్టిన అణ్వస్త్రాల పరీక్షలపై ఆ దేశంతో చర్చించడానికి అమెరికా ఇప్పటికే సన్నద్ధమైన విషయం విదితమే. దక్షిణ కొరియాలో అమెరికా రాయబారిగా పనిచేసి, పదవీ విరమణ చేసిన సుంగ్ కిమ్‌ను దూతగా అపాయింట్ చేసింది అమెరికా. ఉత్తర కొరియా ప్రభుత్వ పెద్దలతో చర్చించడానికి ఆయనను రాయబారిగా నియమించింది. ఆ తర్వాత కూడా ఉత్తర కొరియా ఈ బాలిస్టిక్ క్షిపణి ప్రయోగాలను ఫుల్‌స్టాప్ పెట్టలేదు. పైగా దక్షిణ కొరియా సముద్ర జలాలను లక్ష్యంగా చేసుకోవడం ప్రాధాన్యతను సంతరించుకుంది. అణ్వస్త్రాల ప్రయోగాలు, ఆయుధ సంపత్తిని సమకూర్చుకోవడంపై ఇది వరకు అమెరికా- ఉత్తరకొరియా మధ్యచర్చలు సాగాయి. దీనిపై 2018లో అప్పటి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, కిమ్‌జొంగ్ ఉన్ స్వయంగా ఈ చర్చల్లో పాల్గొన్నారు. కొన్ని కీలక విషయాల్లో ఏకాభి ప్రాయం కుదురకపోవడంతో చర్చల్లో ప్రతిష్టంభన నెలకొంది. ఆ తర్వాత అమెరికా కొన్ని ఆంక్షలను విధించి ఉత్తరకొరియాపై. వాటిని పరిగణనలోకి తీసుకోవట్లేదు కిమ్‌జొంగ్. తన ఆయుధ సంపత్తిని పెంచుకుంటూనే ఉన్నారు. న్యూక్లియర్ వెపన్స్‌కు ప్రాధాన్యత ఇస్తోన్నారు. ఈ పరిణామాల మధ్య కిమ్ జొంగ్ ఉన్ తాజాగా మౌనాన్ని వీడారు. తమ దేశాన్ని కాపాడుకునే ప్రయత్నంలో భాగంగా అవసరమైన అణ్వస్త్రాలను ప్రయోగించడానికి ఏ మాత్రం వెనుకాడబోమని తేల్చి చెప్పారు. దీనికి అవసరమైన బిల్లును ఆ దేశ పార్లమెంట్ ఆమోదించింది. యుద్ధం రావడ మంటూ జరిగితే, ఆటోమేటిక్‌గా న్యూక్లియర్స్ వెపన్స్‌ను ప్రయోగించేలా ఈ తీర్మానాన్ని రూపొం దింది ఉత్తర కొరియా ప్రభుత్వం. పార్లమెంట్ ఆమోదం తీసుకోవాల్సిన అవసరం లేదని తేల్చిచెప్పింది.

# చివరి నిమిషంలో హోటల్ కూల్చివేతపై సుప్రీం ఆదేశాలు



**పనాజీ, సెప్టెంబరు 9:** బిజెపి నాయకురాలు, నటి సోనాలీ ఫోగాట్ మరణం తర్వాత గోవాలోని కర్లీ హోటల్ అందరి దృష్టిలో పడింది. తాజాగా ఇప్పుడు దాని కూల్చివేతను సుప్రీంకోర్టు నిలిపివేసింది. కూల్చివేతను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై నిర్ణయం వెలుపడే వరకూ ఆ రెస్టారెంట్‌ను మూసి ఉంచాలని ఆదేశించింది. గోవాలోని అంజునా బీచ్‌లో ఈ కర్లీ రెస్టారెంట్ ఉంది. దీని నిర్మాణంలో యాజమాన్యం కోస్టల్ జోన్ రెగ్యులేషన్ నిబంధలను ఉల్లంఘించింది. దాంతో జాతీయ హరిత ట్రిబ్యునల్ (ఎన్‌జిటి) నుంచి అనుమతి లభించలేదు. అలాగే దీని కూల్చివేతకు గోవా కోస్టల్ జోన్ మేనేజ్‌మెంట్ అథారిటీ ఇదివరకు ఇచ్చిన తీర్పును ఎన్‌జిటి గురువారం సమర్థించింది. ఈ నేపథ్యంలో దాని కూల్చివేతకు ప్రభుత్వం శుక్రవారం నుంచి భారీ ఎత్తున సిబ్బందిని మోహరించింది. బుల్డోజర్లు కూడా దర్శనమిచ్చాయి. అయితే కూల్చివేత జరుగుతున్నప్పుడే దానిని నిలిపివేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. దీనిపై తదుపరి విచారణ సెప్టెంబర్ 16న జరగనుంది. సోనాలీ ఫోగాట్ మృతి పలు అనుమానాలకు తావిచ్చింది. కొత్త కోణాలు వెలుగులోకి వచ్చాయి. ఆమె మరణానికి ముందు ఈ రెస్టారెంట్‌లోని పార్టీలో పాల్గొన్నారని, అక్కడే ఆమెకు డ్రగ్స్ ఇచ్చారని పోలీసులు వెల్లడించారు. ఈ కేసులో అరెస్టయిన వారిలో రెస్టారెంట్ యజమాని ఎడ్విన్ నన్స్ కూడా ఉన్నారు. తర్వాత ఆయన బెయిల్‌పై విడుదలయ్యారు.

# ఎలిజబెత్ 2 అస్తమయంతో మారనున్న జాతీయ గీతం!

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:** ఏడు దశాబ్దాల పాటు యుకెను పాలించిన రాణి ఎలిజబెత్ 2 తుదిశ్వాస విడిచారు. దీంతో ఆమె పెద్ద కుమారుడు ఛార్లెస్ బ్రిటన్ నూతన రాజుగా బాధ్యతలు చేపట్టనున్నారు. అయితే రాణి ఎలిజబెత్ మరణంతో దేశంలో అనేక మార్పులు చోటుచేసుకోనున్నాయి. జాతీయ గీతం దగ్గర్నుంచి దేశ కరెన్సీ, పాస్‌పోర్టు, స్టాంప్‌లు, పోస్ట్‌బాక్స్‌లు మారనున్నాయి. 1952లో రాణిగా ఎలిజబెత్ 2 పట్టాభిషేకం తర్వాత బ్రిటన్, కామన్వెల్త్ దేశాల్లో ఆమె చిత్రంతో రూపొందించిన నాణేలు, కరెన్సీ నోట్లు విడుదల చేశారు. ప్రతి దశాబ్దానికోసారి ఆమె గౌర వార్థం కొత్త నాణేలను రూపొందిస్తూ వచ్చారు. అయితే ఇప్పుడు బ్రిటన్ రాజుగా కింగ్‌ఛార్లెస్ 3కు పట్టాభిషేకం చేయనుండటంతో దేశ కరెన్సీలో మార్పులు జరగనున్నాయి. చార్లస్ ఫొటోతో నాణేలు, కరెన్సీ నోట్లను ముద్రిం చనున్నారు. అంతేగాక దేశ కరెన్సీ నోట్లపై రాణి ఎలిజబెత్ చిత్రం కుడివైపున ఉండగా కొత్తగా ముద్రించే నోట్లపై చార్లెస్ చిత్రం ఎడమవైపున ఉండనుంది. 1956 నుండి బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ విడుదల చేసే కరెన్సీ నోట్లపైనా రాణి ఎలిజబెత్ చిత్రాలను ముద్రిస్తున్నారు. బ్రిటన్‌వాసులు గత 70ఏళ్లుగా 'గాడ్ సేవ్స్ ద క్వీన్' జాతీ య గీతాన్ని ఆలపిస్తున్నారు. ఇప్పుడు ఈ గీతం కూడా మారనుంది. ఛార్లెస్ రాజుగా బాధ్యతలు చేపడుతున్న నేపథ్యంలో రాణి పదం స్థానంలో రాజును చేర్చనున్నారు. కొత్త జాతీయ గీతంలో 'గాడ్ సేవ్ అవర్ గ్రేసియస్ కింగ్! లాంగ్ లైవ్ అవర్ నోబుల్ కింగ్! గాడ్ సేవ్ ద కింగ్! సెండ్ హిమ్ విక్టోరియస్, హ్యాపి అండ్ గ్లోరియస్, లాంగ్ టు రైన్ ఓవర్ అజ్, గాడ్ సేవ్ ద కింగ్' ఇలా ఉండనున్నట్లు తెలుస్తోంది. న్యూజిలాండ్‌కు ఇదే జాతీయగీతంగా ఉండగా ఆస్ట్రేలియా, కెనడాల్లో రాజ గీతంగా ఉంది. ఇప్పుడు ఆ దేశాల్లో కూడా మారనుంది. బ్రిటిష్ పాస్‌పోర్టుల్లోనూ రాణి స్థానంలో రాజు పేరును మార్చనున్నారు. ఆస్ట్రేలియా, కెనడా, న్యూజిలాండ్ పాస్‌పోర్టులు కూడా ఈ విధంగానే మారనున్నాయి. వీటితో పాటు యుకె పోస్టల్ స్టాంప్‌లు, పోలీసులు ధరించే టోపీల్లోను రాణి చిహ్నం మారనుంది.

# వైభవంగా గణనాథుని ధ్వజావరోహణం

# ఘనంగా ఏకాంతసేవ, వడాయత్తు ఉత్సవం



**కాణిపాకం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ది వినాయక స్వామివారి దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాల నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చివరిరోజు శుక్రవారం ధ్వజా వరోహణం, వడాయత్తు ఉత్సవం, ఏకాంతసేవ అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. గతనెల 31 నుండి ఆలయంలో స్వామివారి బ్రహ్మోత్సవాలు జరుగుతున్న విషయం విదితమే. ఇందులో భాగంగా ఈనెల 1న ధ ్వజారోహణంతో ప్రారంభమైన నవరాత్రి బ్రహ్మోత్సవాలు శుక్రవారం జరిగిన ధ్వజావరోహణంతో ముగిసింది. ముందుగా ఉదయం ఆలయంలో త్రిశూల స్నానం, వసంతోత్సవం కార్యక్రమంను కన్నుల పండువగా నిర్వహించారు. అలాగే రాత్రి ధ్వజావరోహణం కార్యక్రమంను నిర్వహించారు. ఈమేరకు నవరాత్రి ఉత్సవాలు దిగ్విజయంగా నిర్వహించేందుకు ముక్కోటి దేవతలను ఆహ్వానిస్తూ ఈనెల 1న ధ్వజారోహణం కార్యక్రమాన్ని నిర్వహించగా, తొమ్మిది రోజులు అనంతరం శుక్రవారం ధ్వజావరోహణం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఉభయదారులచే స్వామివారి మూలవిరాట్‌కు ప్రత్యేక అభిషేకాలను నిర్వహించిన అనంతరం ప్రధాన ఆలయంలోని బంగారు ధ్వజస్థంభంపై ఎగుర వేసిన మూషికపటాన్ని శాస్త్రోక్తంగా పూజల అనంతరం అవతనం గావించారు. ఈసందర్భంగా మూషిక పటానికి పూజలు నిర్వహించారు. అనంతర ం స్వామివారికి వడాయత్తు ఉత్సవంను నిర్వహించారు. ఈసందర్భంగా స్వామివారికి ప్రత్యేకపూజలు నిర్వహించి వడలతో మాలవేసి, పెసరు పప్పు పాయసాన్ని నైవేధ్యంగా సమర్పించారు. అనంతరం వీటిని భక్తులకు ప్రసాదంగా పంపిణీ చేశారు. అనంతరం స్వామివారికి ఏకాంతసేవను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఉత్సవాలను దిగ్విజయంగా నిర్వహించడానికి కంకణదారులైన ఆలయ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ ఎంవి.సురేష్‌బాబు, ప్రధాన అర్చకులు ధర్మేశ్వర్ గురుకుల్ తదితరులు కంకణ విసర్జన గావించారు. ఈకార్యక్రమంలో ఆలయ ఈఈ వెంకట నారాయణ, ఏసీ కస్తూరి, ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డి, సూపరెండెంట్‌లు కోదండపాణి, శ్రీనివాసన్, టెంపుల్ ఇన్స్‌పెక్టర్‌లు బాబు, రమేష్, స్థానిక సర్పంచ్ శాంతిసాగర్‌రెడ్డి, ఉత్సవ ఉభయదారులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఎం నూతన వైస్ చాన్సలర్‌గా మనోజ్ అరోరా

### ఆచార్య విఎస్ రావు నుంచి బాధ్యతలు స్వీకరణ

**మంగళగిరి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :** ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం నూతన వైస్ చాన్సలర్‌గా ఆచార్య మనోజ్ కె ఆరోరా శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఉపకులపతిగా ఉన్న ఆచార్య వజ్జా సాంబశివరావు స్థానంలో ఆచార్య మనోజ్ అరోరా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా శుక్రవారం ఉదయం యూనివర్సిటీ ఉద్యోగుల ఆయనకు స్వాగతం పలి కారు.



అధ్యాపకునిగా రీసెర్చ్, ఉన్నత సాంకేతిక విద్యా విభాగాల్లో పేరున్న మనోజ్ అరోరా 2013 నుంచి 2018వరకు చండీఘర్ లోని పంజాబ్ ఇంజనీరింగ్ కాలేజీ డైరెక్టర్ గాను, ఆ తర్వాత హార్యానాలోని బిఎంఎల్ ముంజాల్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ గాను పనిచేశారు. 2006, 2010సంవత్స రాల్లో ఐఐటి రూర్కి అవుట్ స్టాండింగ్ టీచర్ అవార్డులను దక్కించుకున్నారు. అదేవిధంగా డిఏసీ అందజేసే యంగ్ సైంటిస్ట్ అవార్డును కూడ దక్కించుకుని పలువురి ప్రశంసలు అందుకున్నారు. శుక్రవారం ఎస్ఆర్ఎం యూనివర్సిటీ వైస్ చాన్సలర్ బాధ్యతలు చేపట్టిన ఆచార్య మనోజ్ అరోరాను యూనివర్సిటీ ప్రెసిడెంట్ డాక్టర్ సత్యనారాయణన్ ఓ ప్రకటనలో స్వాగతించారు.



## అనంతపద్మనాభవ్రతానంతరం శాస్త్రోక్తంగా చక్రస్నానమహోత్సవం

**తిరుమల,సెప్టెంబర్ 9ప్రభాతవార్తప్రతినిధి:** భాద్రపద శుక్ల చతుర్ధశిన శుక్రవారం ఉదయం శ్రీవేంకటేశ్వరస్వామి చెంత అనంతపద్మనాభవ్రతం పురస్కరించుకుని చక్రస్నానమహోత్సవం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక కార్యక్రమలు జరిపించారు. భాద్రపద శుక్లచతుర్ధశిన శ్రీవారి ఆలయంలో శుక్రవారం ఉదయం పూజలు నిర్వహించిన అనంతరం శ్రీసుదర్శనచక్రత్తాళ్వారును ఆలయం నుంచి ఊరేగింపుగా తీసుకెళ్ళి వరాహస్వామి ఆలయం చెంత ఉన్న స్వామి పుష్కరిణిలో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు, చందనంతో విశేషంగా అభిషేకం నిర్వహించారు. అనంతరం చక్రస్నాన మహోత్సవం వైభవంగా నిర్వహించారు. శ్రీమహావిష్ణువు అనంతకోటి రూపాలలో కలియుగప్రత్యక్షదైవమైన శ్రీవేంకటేశ్వరస్వామికి ఎంత ప్రాశస్త్యం ఉంది. అలాగే శయనమూర్తి అనంతపద్మనాభస్వామికి అంతే ప్రత్యేకత ఉంది. ప్రతి ఏటా ఈ పర్వదినాన 108 శ్రీవైష్ణవ దివ్యక్షేత్రాలలో అనంతపద్మనాభవ్రతాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. తిరుమలలో వైకుంఠద్వాదశి, రథసప్తమి, అనంతపద్మనాభవ్రతం, బ్రహ్మోత్సవాలలో చివరిఘట్టంగా ఈ చక్రస్నానమహోత్సవం జరిపిస్తారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఛైర్మన్ సతీమణి స్వర్ణలతరెడ్డి, ఇఓ సతీమణి, ఆలయ పేష్కార్ శ్రీహరి, విజిఓ బాలిరెడ్డి, అర్చకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం మెడలు వంచి రైతులకు భూములు ఇప్పిస్తాం

## – రైతుల అఖిల పక్ష పార్టీలతో కమిటీ ఏర్పాటు

## – రైతుల తరపున పోరాటం చేస్తాం

**పెనుకొండ, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :** లేపాక్షి నాలెడ్జ్ హబ్ భూములను ప్రభుత్వ మెడలు వంచి రైతులకు ఇప్పిస్తామని ఉమ్మడి అనంతపురంజిల్లా తెలుగు దేశం పార్టీ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ బిటి నాయుడు, శ్రీ సత్యసాయి జిల్లా తెలుగు దేశం



పార్టీ అధ్యక్షులు బికె.పార్థసారధి పేర్కొన్నారు. తెలుగు దేశం పార్టీ ఉమ్మడి జిల్లా సమన్వయ కమిటీ పెనుకొండ పట్టణం ఆర్ అండ్ బి అతిథి గృహంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. లేపాక్షి నాలెడ్జ్ అభివృద్ధి చేస్తామని, రైతుల దగ్గర భూములు తీసుకుని రైతులకు అన్యాయం చేశారన్నారు. రైతుల నుంచి అన్యాయంగా భూములు లేపాక్షి నాలెడ్జ్ సంస్థ తీసుకుంటే హిందూ సంస్థ ఆ భూములపై అప్పు తీసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. రైతుల భూములు రైతులకే తిరిగి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. రైతుల భూములను తిరిగి ఇప్పించేందుకు రైతుతో కలిసి పోరాటాలు చేస్తామన్నారు. అదే విధంగా రైతులతోపాటు అన్ని రాజకీయ పార్టీలను కలుపుకుని రైతుల పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేసి పోరాటాలు ఉధృతం చేస్తామన్నారు. సుప్రీం కోర్టులలో పిటీషన్లు వేస్తామని వారన్నారు. రైతుల భూములు వారికి దక్కేవరకు పోరాటాలు ఆగవని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో అనంతపురం జిల్లా పార్టీ అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు, ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలుకందికుంట వెంకట ప్రసాద్, ప్రభాకర్‌చౌదరి, ఈరన్న, ఉన్నం హణుమంతరాయ చౌదరి, అంబికా లక్ష్మినారాయణ, శ్రీధర్‌చౌదరి, పూలనాగరాజు, కేశవరెడ్డి, ఆలం నరసనాయుడు, కమతం కాటమయ్య, రామమోహన్‌చౌదరి, బుగ్గయ్యచౌదరి, ఆదినారాయణ, వెంకటశివుడు యాదవ్, కొల్లకుంట అంజినప్ప, సవితమ్మ, రామాంజినమ్మ, శ్రీనివాసమూర్తి, జెఎల్ మురళీ, గంగులకుంట రమణ, వడ్డే వెంకట్, గాండ్ల విశాలాక్షి, పాండురంగప్పవ, పోతులయ్య, గౌస్, రొద్దం నరసింహులు, చిన్నప్పయ్య, రామకృష్ణ, కృష్ణమూర్తి, రంగారెడ్డి, స్థానిక నాయకులు మండల పార్టీ కన్వీనర్ సిద్దయ్య, రఘువీరా చౌదరి, రామలింగ భూములు కోల్పోయిన రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అరకులోయలో ఎసిబి దాడులు

## 35వేలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా దొరికిన ఆర్ఐ అర్జున్

**అరకులోయ (విశాఖపట్నం), సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:** అరకులోయ తహాశీల్దార్ కార్యాలయంలో ఆర్ఐగా పనిచేస్తున్న మజ్జి అర్జున్ శుక్రవారం 35 వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా విశాఖ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. భూమి కోల్పోయిన లబ్ధిదారునికి సర్వే రిపోర్ట్ ఇచ్చేందుకు గాను, లంచం డిమాండ్ చేసిన ఆర్ఐ మజ్జి అర్జున్ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. దీనికి సంబంధించి విశాఖ ఏసీబీ డిఎస్పీ రమణమూర్తి విలేకరులకు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. అరకులోయ మండలం పానిరంగిని గ్రామానికి చెందిన కె.రమాచందర్ విశాఖపట్నం రైల్వేలో పనిచేస్తున్నారు.

ఈయనకు పానిరంగిని సమీపంలో ఉన్న 20 సెంట్లు భూమిని, ఎన్‌హెచ్ 516 ఈ నిర్మాణంలో కోల్పోయారు. అయితే నష్ట పరిహారం కొరకు తహాశీల్దార్ కార్యాలయం నుంచి సర్వే రిపోర్టును తీసుకురావాలని ఎన్‌హెచ్516 ఈ నిర్వాహకులు రామచందర్‌కు తెలియజేశారు. దీంతో రామచందర్ తహాశీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసి సర్వే రిపోర్ట్ ఇమ్మని కోరారు. దరఖాస్తు ను పరిశీలించిన తహాశీల్దారు, ఆర్ఐ ఆర్జున్‌కు పనిని అప్పగించి, సర్వే రిపోర్టు ఇవ్వాలన్నారు. అయితే ఆర్ఐ అర్జున్ రిపోర్ట్‌ను ఇవ్వాలంటే తనకు 50వేలు రూపాయలను లంచం ఇవ్వాలని రామచందర్‌ను డిమాండ్ చేశారు. దీనికి రామచందర్ అంత డబ్బులు ఇచ్చుకోలేనని చెప్పడంతో ముందుగా పది వేల రూపాయలు అడ్వాన్స్ ఇచ్చి రిపోర్ట్ ఇచ్చినప్పుడు తప్పనిసరిగా 35వేల రూపాయలు ఇవ్వాలని ఖరాఖండీగా చెప్పారు దీంతో లంచం ఇవ్వడానికి ఇష్టపడని రామ్‌చందర్ విశాఖలో ఏసీబీని ఆశ్రయించినట్లు తెలిపారు. రామ్‌చందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విశాఖపట్నం ఏసీబీ అడిషనల్ ఎస్పీ కె.శ్రావణి ఆదేశాల మేరకు అరకులోయలో తమ బృందంతో దాడులు నిర్వహించి, స్థానిక గృహ నిర్మాణ శాఖ కార్యాలయం సమీపంలో ఆర్ఐ అర్జున్‌ను 35 వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా పట్టుకోవడం జరిగిందని తెలియజేశారు.



ఈ మేరకు ఆర్ఐ అర్జున్‌పై కేసు నమోదు చేసి విశాఖ ఏసీబీ కోర్టుకు తరలిస్తున్నట్లు ఏసిబిడిఎస్పి తెలిపారు. ఏసీబీ దాడుల్లో ఏసీబీసీఐలు సతీష్ కుమార్, కిషోర్‌కుమార్, ప్రేమ్‌కుమార్, రమేష్ శ్రీనివాస్, రామకృష్ణ సిబ్బంది పాల్గొన్నారు.

కాగా అరకులోయ తహాశీల్దార్ కార్యాలయంలో ఏసీబీ అధికారులకు ఆర్ఐ అర్జున్ లంచం తీసుకుంటూ పట్టుపడ్డారన్న విషయం స్థానికులకు తెలియడంతో ఇదే విషయంపై చర్చించుకోవడం స్పష్టంగా కనిపించింద. ఇ ఏసీబీకి పట్టుబడిన అర్జున్ గతంలో అనంతగిరి మండలం తహాశీల్దార్ కార్యాలయంలో పనిచేశారు.

# చినుకు పడితే తిప్పలు: పెచ్చులూడుతున్న పోటు

## ఐఐటి నిపుణులతో కలసి ఎమ్మెల్యే పరిశీలన



**శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం కప్పు భాగం బాగా దెబ్బతిన్నది, గతంలో మరమ్మత్తులు చేసినా ప్రయోజనం లేకుండా పోయింది. దాంతో ఇటీవల కురుస్తున్న వర్షాలకు ఆలయం బాగా ఉరుస్తుంది. దాంతో స్పందించిన ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సమస్యను శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి దృష్టికి తెచ్చారు. ఆయన అధికారులతో చర్చించి ఐఐటి విభాగం, పురావస్తుశాఖతో కలసి శుక్రవారం పరిశీలించారు.

**వేయి సంవత్సరాల నాటి ఆలయం . . .** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయం పదవ శతాబ్దానికి పూర్వం నాటిది. ఆ ఆలయాన్ని 1905లో తమిళనాడుకు చెందిన నాటుకోటుచెట్టియార్లు జీర్ణోద్ధారణ గావించారు. పలు కట్టడాలను పునరుద్దరించినట్లు చారిత్రక ఆధారాలున్నాయి. అయితే గత కొన్ని సంవత్సరాలుగా ఆలయం చిన్నపాటి వర్షానికే ఉరుస్తుంది. ఇక పెద్ద వర్షం అయితే ఆలయం గొడుగులా మారుతుంది. అంతేకాక తూర్పు వైపు గోడల నుంచి నీళ్ల ఊటలా ఊరుతుంది. ఈ సమస్యకు సంబంధించి ఎన్నో సార్లు లక్షలు వెచ్చించి మరమ్మత్తులు చేపట్టారు. కానీ ప్రయోజనం లేకపోయింది. ప్రతి సారి నిపుణులని కోట్లు వెచ్చిస్తున్నారు. కానీ లీకేజీలు మాత్రం సమసి పోవటం లేదు. వేయి సంవత్సరాల నాటి ఆలయాన్ని కాపాడుకోవాల్సిన అవసరాన్ని గుర్తించి ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ఆలయ ఇఓ సాగర్‌బాబుతో చర్చించారు. తరువాత ఐఐటి నిపుణులను, పురావస్తుశాఖ అధికారులను రప్పించారు. వారు పరిశీలించి ఆలయ పైభాగాన వేసిన శ్లాబు నుంచి రెండు అడుగుల వరకు నమూనాలను సేకరించారు. వాటి జీవిత కాలంను పరిశీలించుటకు లాబ్‌కు పంపారు.

**ఆలయ మనుగడ ఎంతో అవసరం:** శ్రీకాళహస్తీశ్వరాలయం అతి పురాతన మైనది. దీనిని పూర్వీకులు ఎంతో జాగ్రత్తగా కాపాడుకుంటూ వచ్చారని దానిని పది కాలాల తరాలకు అందించాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. అందుకే వర్షాకాలంలో ఉరుస్తున్న ఆలయాన్ని వదలి పెడితే కూలిపోయే ప్రమాదం ఉంటుందని భావించి మరమ్మత్తులు చేయటానికి నిర్ణయించినట్లు వివరించారు. ఆలయంపై భాగంలో ఏర్పడిన చీలికలను గుర్తించి పరిశీలించినట్లు వివరించారు. కాంటాక్టు రంగంలో అనుభవం ఉన్న శాసనసభ్యుడు ఐఐటి అధికారులు, నిపుణులతో కలసి చర్చించి పలు సూచనలు చేసినట్లు తెలిపారు. నిపుణులను రప్పించటంలో నంద మెడికల్స్ అధినేత నరసింహులు, మాజీ ధర్మకర్తల మండలి సభ్యుడు మునిచంద్రలు సహాకరించినట్లు వివరించారు. నిపుణుల నివేదికలను త్వరగా తెప్పించుకొని శాశ్వత మరమ్మత్తులు చేయాలని అంచనాలు తయారు చేయిస్తున్నట్లు వివరించారు. ఈ పరిశీలనల్లో ఆలయ ఇఓ వికెసాగర్‌బాబు, డిఇఇ మురళీధర్‌రెడ్డి ఇసి మల్లికార్జున్ ప్రసాద్, వర్క్ ఇన్స్‌పెక్టర్ ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

పెచ్చులూడుతున్న పోటు: శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రసాదాలను తయారు చేసే పోటును చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఇది ప్రమాదకరంగా ఉందని గుర్తించారు. ఇక్కడే లడ్డు, పులిహోర, జిలేజీలను తయారు చేస్తున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయ అధికారుల తీరు ఆలయానికి వచ్చే ఆదాయాలు తప్ప సదుపాయాలు కల్పించటానికి పట్టించుకోవటం లేదు. ముఖ్యంగా ఇంజనీరింగ్ విభాగం తీరు తీసి కట్టుగా మారింది. ఈ శాఖ పరిశీలన పూర్తిగా కొరవడింది. పాలకులు ఏప్రతిపాదనలు పెడితే వాటినే అమలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇంజనీరింగ్ శాఖలో జరుగుతున్న పనులకు సంబంధించి జనంలో చర్చనీయాంశంగా మారింది. గురువారం ధర్మకర్తల మండలి చైర్మెన్ వివిధ పోటులను పరిశీలించుకుంటూ ప్రధాన పోటును పరిశీలించారు. ఇక్కడ వంట తయారు గదిలో నూనె ఎగిరి గోడ మీద పడిపడీ చివరకు గోడ పెచ్చులూడే పరిస్తితికి వచ్చింది, దీనిని చూసిన చైర్మెన్ వెంటనే సంబంధిత ఇంజనీరింగ్ విభాగాన్ని అక్కడకు పిలిపించారు. ఇక పోటులో పరిస్థితి వాంతి వచ్చే విధంగా అపరిశుభ్రంగా ఉండటం గమనించారు. దాంతో శానిటరి విభాగాన్ని పిలిపించి మీ ఇంట్లో అయితే ఇలాగే ఉంచుకుంటారా? అని నిలదీశారు. స్పెషల్ డ్రైవ్ కింద చర్యలు తీసుకోవాలని సూచించారు. చైర్మెన్‌తో పాటు పసల సుమతి. కొండూరు సునీత, రమాప్రభ ఉన్నారు. ఇంజనీరింగ్ విభాగానికి వేడి వెలువడుతున్న గోడలకు వెంటనే స్టేయిన్ లెస్ స్టీల్‌తో ప్లేట్లను అమర్చాలని ఎఇఇ వేణు, వర్క్ ఇన్స్‌పెక్టర్ ప్రతాప్‌లకు ఆదేశించారు.

# లోన్ యాప్‌ల పట్ల అప్రమత్తంగా ఉండండి : ఎస్పీ

## గోప్యమైన సమాచారాన్ని తస్కరిస్తున్న సైబర్ నేరగాళ్లు

## ఏలూరులో లోన్‌యాప్‌లపై అవగాహన పోస్టర్ విడుదల

**ప్రభాతవార్త-ఏలూరు:** ఆన్‌లైన్‌లో ఫేక్ లోన్ యాప్‌ల పట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలని, స్వల్పమైన రుణాల కోసం లోన్‌యాప్‌లను ఆశ్రయించి ఇబ్బందులకు గురికావద్దని ఏలూరు జిల్లా ఎస్పీ ఎం.రాహుల్‌దేవ్ శర్మ హితవు పలికారు. ఈ ఫేక్ లోన్ యాప్‌లను తమ ఫోన్లలో డౌన్‌లోడ్ చేసుకునే సమయంలో సైబర్ నేరగాళ్ళు తమ గోప్యమైన సమాచారాన్ని తస్కరించి అనంతరం వేధింపులకు పాల్పడతారని స్పష్టం చేశారు. శుక్రవారం రాత్రి ఏలూరులోని డిపిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ లోన్ యాప్‌లపై అవగాహన కోసం ముద్రించిన వాల్‌పోస్టర్‌ను



ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కుటుంబ అవసరాల నిమిత్తం, వ్యక్తిగత అవసరాల నిమిత్తం, సామాజిక అవసరాల నిమిత్తం రుణం పొందడానికి ప్రజలు లోన్ యాప్‌లను ఆశ్రయిస్తున్నారన్నారు. ప్రస్తుతం లోన్ యాప్‌ల ద్వారా గంటల వ్యవధిలో సొమ్ములు తమ బ్యాంకు అక్కౌంట్లలో పడుతున్న తరుణంలో సొమ్ము అవసరమైన వ్యక్తులు ఈ లోన్ యాప్‌లపై అత్యధిక ఆసక్తి కనబరుస్తున్నారన్నారు. అయితే కొంత మంది సైబర్ నేరగాళ్ళు దీనిని ఆసరాగా చేసుకుని ఫేక్ లోన్ యాప్‌లు సృష్టించి తమ ఫోన్లలో వుండే విలువైన డేటాను, ఫోన్ నెంబర్లు, ఇతరత్రా ఫోటోలు, వీడియోలు తస్కరించి అనంతరం వేధింపులకు, బెదిరింపులకు పాల్పడుతుంటారని వివరించారు. ఇంకొన్ని లోన్ యాప్‌ల ద్వారా తీసుకున్న సొమ్ములు పూర్తిగా తిరిగి చెల్లించినప్పటికీ మరింత సొమ్ము చెల్లించాలని బెదిరింపులకు పాల్పడుతుంటారని, మాట వినని పక్షంలో ఫోటోలు, వీడియోలు మార్ఫింగ్ చేసి వేధింపులకు పాల్పడుతుంటారన్నారు. అందువల్ల ఈ లోన్ యాప్‌ల పట్ల ప్రజలు అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ఇటువంటి సైబర్ నేరాలు అదుపు చేసేందుకు పోలీసు శాఖ ప్రత్యేకంగా సైబర్ వింగ్‌ను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు సైబర్ నేరాలను అదుపు చేస్తుందన్నారు. ఇటీవల కాలంలో ఫేక్ లోన్ యాప్‌ల ద్వారా3
1 జరుగుతున్న దురదృష్టకరమైన సంఘటనల నేపథ్యంలో ఎంతో మంది తమ ప్రాణాలను కోల్పోయారని, అందువల్ల ప్రజలకు ఈ ఫేక్ లోన్ యాప్‌లపై అవగాహన కలిగించే విధంగా కరపత్రాలు, వాల్ పోస్టర్లు ద్వారా ప్రచారం చేస్తున్నామన్నారు. లోన్ యాప్‌లకు ఆర్‌బిఐ నుండి ఎటువంటి అనుమతులు లేవని, ఫేక్ లోన్ యాప్‌లు అన్ని కూడా నాన్ ఫైనాన్షియల్ సంస్థలుగా ప్రజలు గుర్తించాలని ఎస్పీ శర్మ సూచించారు. లోన్ యాప్‌ల ద్వారా ప్రజలు డబ్బు తీసుకుని నిర్వాహకుల ద్వారా వేధింపులకు గురైతే బాధితులు అధైర్యపడకుండా డయల్ 100, లేదా 8332959175 నెంబర్లకు లేదా జిల్లా వాట్సాప్ నెంబర్ 9550351100 కు సమాచారం అందిస్తే బాధితులకు సత్వరమే న్యాయం చేసేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే ఎవరైనా ఫేక్ లోన్ యాప్‌ల పట్ల ప్రచారాలు చేస్తే సంబంధిత వ్యక్తులు, లోన్‌యాప్ నిర్వాహకులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ రంగ సంస్థలు, బ్యాంకులు, ఆర్‌బిఐ గుర్తింపు సంస్థల ద్వారా రుణలు పొందడం వల్ల ప్రజలకు నష్టం వాటిల్లదన్నారు. ఎవరైనా జిల్లాలో ఆ లోన్ యాప్‌ల వల్ల బాధింపబడుతుంటే వెంటనే పైన తెలిపిన నెంబర్లకు సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు. ఇప్పటికే ఏలూరు జిల్లాలో లోన్ యాప్‌ల మోసాలపై ప్రజలకు అవగాహన కలిగించే విధంగా ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో ఫ్లెక్సీలు, కరపత్రాలు, వీడియోలు, సోషల్ మీడియా, సచివాలయ మహిళా పోలీసులు, వాలంటీర్ల ద్వారా విస్తృతమైన ప్రచార కార్యక్రమాలు చేపట్టామన్నారు. అందువల్ల ప్రజలు కూడా ఈ ఆన్‌లైన్ మోసాలు, లోన్ యాప్‌ల మాయలోపడి ఇబ్బందులకు గురికావద్దని ఎస్పీ శర్మ సూచించారు. ఈ సమావేశంలో ఏఆర్ ఏఎస్పీ శేఖర్, ఏలూరు డిఎస్పీ జివి.పైడేశ్వరరావు, నూజివీడు డిఎస్పీ బి.శ్రీనివాసులు, డిటిసి డిఎస్పీ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సులో రూ.30 లక్షలు మాయం!

**గుంటూరు క్రైం, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** తాను ప్రయాణిస్తున్న ఆర్టీసీ బస్సులో తన సూట్‌కేసులో ఉన్న నగదు మటుమాయమైనట్లు బాధితుడు పాతగుంటూరు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. గుంటూరు జిల్లా పిడుగురాళ్లకు చెందిన సున్నం వ్యాపారి బుధవారం చెన్నైలో నిర్వహించిన వేలంలో పాల్గొన్నాడు. మరళా అతను నగదు సూటికేసుతో రైలు ఎక్కి విజయవాడలో దిగాడు. అక్కడ నుంచి ఆర్టీసీ బస్టాండ్‌కు వెళ్లి గుంటూరు బస్సు ఎక్కాడు. సూట్ కేసును తలపై ఉన్న స్టాండ్ మీద పెట్టాడు. గుంటూరు వచ్చిన తరువాత సూట్ కేసును పరిశీలించడంతో దానిలో నగదు కన్పించలేదు. ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు నగదు కాజేశారంటూ పాతగుంటూరు పోలీసులకు బాధితుడు ఫిర్యాదు చేశాడు. సూట్ కేసుకు నెంబర్ల విధానంలో లాకింగ్ ఉంది. లాకింగ్ సూట్ కేసులో నగదు ఎలా మటుమాయం అయింది అనే కోణంలో కేసు దర్యాప్తుచేస్తున్నట్లు సీఐ వాసు తెలిపారు. అతను రూ.30లక్షలు పోయినట్లు చెపుతున్నాడు నిజమా? కాదా?, ఒక వేళ విజయవాడలో రైలు దిగే సమయానికే నగదు కాజేశారా తదితర అంశాలపై ఆరా తీస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు. నగదు పోయిన విష



ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

## సొంత ఇంటికల నెరవేరుస్తున్న గొప్ప మనిషి సిఎం జగన్

### ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

**అనంతపురం , సెప్టెంబర్ 9 ప్రభాతవార్త బ్యూరో:** పేదవాడి సొంత ఇంటి కల నిజం చేసిన గొప్ప మనస్సు వ్యక్తి మన జగనన్న అని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పుట్లూరు మండలం గరుగు చింతలపల్లి గ్రామంలో పర్యటించారు. ఈ సమయంలో ఒక చంటి పిల్లాడిని బుజాలపై వేసుకొని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ఎత్తుకోవడంతో ఆ గ్రామ ప్రజల ఆనందానికి హద్దులు లేవు. ఎమ్మెల్యే జొన్నలగడ్డ గ్రామస్తులతో సంతోషంగా గడిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికీ తమకంటూ ఒక సొంత ఇల్లుఉండాలని అనుకుంటారని, అందుకోసం వాళ్ళ జీవిత కాలం శ్రమిస్తూ ఉంటారని అన్నారు. ఇక పేదవాడి విషయంలో ఆ కల కలగానే ఉంటుందని అన్నారు. ఇవన్నీ చూసి జగనన్న ఆ పేద వాళ్ళ కోసం ఇంటి స్థలం ఇవ్వడమేకాదు. ఇల్లు కట్టుకోవడానికి డబ్బులు కూడా ఇచ్చి వాళ్ళ జీవితకాల కలని నెరవేరుస్తున్నారని, ఇన్ని సంక్షేమ పథకాలు ఇంత మంది పేద వాళ్లకి అందుతుంటే ఎల్లో మీడియా పిచ్చి రాతలన్ని రాస్తున్నారని విమర్శించారు.



## టీడీపీ అధ్యక్షులు నారా చంద్రబాబుతో గండి బాబ్జీ భేటీ


అల్లిపురం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం జాతీయ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని విశాఖ దక్షిణ నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జ్ గండి బాబ్జీ భేటీ అయ్యారు. అనంతరం వారు ఇరువురు నియోజకవర్గంలోని పార్టీ పరిస్థితులపైన, పలు అంశాలపైన చర్చించారు. ఈ నేపథ్యంలో చంద్రబాబునాయుడు మెంబర్షిప్ ఇంకా వేగవంతం చేయాలని ఓటర్ వెరిఫికేషన్స్ అన్ని బూత్‌లలో త్వరగా పూర్తి చేయాలని కోరారు. నియోజకవర్గంలో బాగా పని చేస్తున్నారా అని ఈ సందర్భంగా గండి బాబ్జీని బాబు అడిగి తెలుసుకున్నారు.

## ఏపీకి ఇన్ఫ్రా ఫోకస్ అవార్డు

### ఎంపి విజయసాయిరెడ్డి

ప్రభాతవార్త, విశాఖపట్నం



పోర్టు ఆధారిత మౌలిక వసతుల అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. దేశీయ ఇన్ఫ్రారంగంపై ప్రఖ్యాత వాణిజ్య దినపత్రిక ఎకనామిక్ టైమ్స్ ఏటా ప్రకటించే 'ఇన్ఫ్రాఫోకస్' అవార్డుకు ఈ ఏడాది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎంపిక చేసిందని అన్నారు. ఈమేరకు ట్విట్టర్ వేదికగా శుక్రవారం పలు అంశాలు వెల్లడించారు. రాష్ట్రంలో తీర ప్రాంత అభివృద్ధికి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం చేస్తున్న కృషికి జాతీయ స్థాయిలో గుర్తింపు లభించిందని అన్నారు. కెనడా, అమెరికా వంటి దేశాలకు చెందిన ప్రఖ్యాత విద్యాసంస్థల్లో అడ్మిషన్లకు అర్హత పొందిన భారతీయ విద్యార్థులు వీసాలు లభించకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విజయసాయిరెడ్డి తెలిపారు. వీసా మంజూరులో ఆలస్య కారణంగా విలువైన సంవత్సర కాలం వృధా అయ్యే ప్రమాదం ఉందని అన్నారు. విద్యార్థులు త్వరితగతిన వీసాలు పొందేవిధంగా భారత విదేశీ మంత్రిత్వ శాఖ చొరవ తీసుకోవాలని కోరారు. కెనడా దేశపు స్టూడెంట్ వీసా మంజూరులో విలువైన మూడు నెలల కాలం వృధా కావడం ఆందోళన కలిగించే అంశమని, ఆ ప్రభావం విదేశాల్లో చదువుకోవడాలనుకునే లక్షలాది మంది విద్యార్థులపై పడుతుందని అన్నారు. కెనడా దేశం జీడీపీలో 4 బిలియన్ డాలర్లు కేవలం భారతీయ విద్యార్థుల ద్వారా సమకూరుతుందన్నారు. కొన్ని రాష్ట్రాల్లో తక్కువ వర్షపాతం కారణంగా ఈ ఏడాది ధాన్యం ఉత్పత్తి తగ్గిపోయిందని విజయసాయిరెడ్డి అన్నారు. ప్రస్తుత సీజన్లో ఉత్పత్తి 12శాతం పడిపోయిందని ఇటువంటి సందర్భంలో ముక్క బియ్యం (నూకలు) ఎగుమతులపై నిషేధం విధిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరైనదేనని అన్నారు.

# మూడు రాజధానులకు కట్టుబడి ఉన్నాం

**అసెంబ్లీలో మళ్లీ బిల్లుపెడతాం - అమరావతి రైతుల పాదయాత్ర... - ఉత్తరాంధ్రపై దండయాత్ర - ఈ ప్రాంత ఆత్మాభిమానంపై దాడి - ప్రజలు తిరగబడితే అందుకు బాధ్యుడు చంద్రబాబే - విశాఖ నుంచి ఎప్పుడైనా పాలన ప్రారంభం కావచ్చు : మీడియాతో మంత్రి గుడివాడ అమర్‌నాథ్**

ప్రభాతవార్త, విశాఖపట్నం



మూడు రాజధానులకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, దీనికి సంబంధించి స్పష్టమైన బిల్లును అసెంబ్లీలో మళ్లీ ప్రవేశపెడతామని రాష్ట్ర భారీపరిశ్రమలు, ఐటీశాఖ మాంత్రి గుడివాడ అమర్‌నాథ్ స్పష్టం చేశారు. శుక్రవారం నగరంలోని ప్రభుత్వ అతిధిగృహంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆమట్లాడుతూ గతంలో రాజధానిపై అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బిల్లును సవరించి కొత్త బిల్లు పెట్టాలనే ఆలోచన చేశామని, అయితే కోవిడ్ కారణంగా ఇది ఆలస్యం అయ్యిందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఏక్షణంనుంచైనా విశాఖ నుంచి పాలన ఆరంభించవచ్చున్నారు. అమరావతి రైతులు చేస్తున్న పాదయాత్ర బాబు చేయిస్తున్న రాజకీయ దండ యాత్ర అని, ఇదే జరిగితే ఉత్తరాంధ్ర ప్రజలు చూస్తూ ఊరుకోరని, ఇది ఉద్రిక్తతల్ని రెచ్చగొట్టడానికి చేస్తున్న యాత్రని, ప్రజలు తిరగబడితే జరగబోయే పరిణామాలకు చంద్రబాబుదే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. అమరావతి రైతుల ముసుగులో చంద్రబాబు ఉత్తరాంధ్రకు తీరని ద్రోహానికి తలపెట్టారని ఆరోపించారు. అమరావతి రైతులు పాదయాత్ర పేరిట ఉత్తరాంధ్ర ప్రజలపై దండ్రయాత్ర కు సిద్ధమయ్యారని ఆరోపించారు. ఉద్రిక్తతల్ని రెచ్చగొట్టడానికి చేస్తున్న యాత్రగా అభివర్ణించారు. అమరావతితో పాటు విశాఖను కూడా రాజధాని చేయాలని తాము కోరుతున్నామని విశాఖను ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ చేయాలన్నదే తమ విధానమని స్పష్టం చేశారు. చంద్రబాబుకు అమరావతిపై ఉన్న ప్రేమా.. లేక రియల్ ఎస్టేట్‌పై మమకారమా అని ప్రశ్నించారు. పేదవాడిని చంపి ధనికులకు దోచి పెట్టాలన్నదే చంద్రబాబు దురాలోచన అని ఆరోపించారు. గతంలో విశాఖ ఎయిర్‌పోర్టునుంచి ప్రజలు వెళ్ళగొట్టింది మరిచిపోయావా బాబూ అని గుర్తు చేశారు. చంద్రబాబు తన జీవితంలో పూర్తిచేసిన ఏకైక ప్రాజెక్టు హెరిటేజ్ ఒక్కటే అని ఎద్దేవా చేశారు. ఉత్తరాంధ్రను అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అడుగులు ముందుకు వేస్తుంటే, దానిని అడ్డుకునేందుకు చంద్రబాబునాయుడు అమరావతి ప్రాంత ప్రజలను రెచ్చగొట్టి అమరావతి నుంచి అరసవెల్లి యాత్రకు ఉసిగొల్పారని, ఈ యాత్రను ఉత్తరాంధ్రప్రజలపై చేస్తున్న దండయాత్రగా భావిస్తున్నామని అమర్నాథ్ అన్నారు. అమరావతిలో జరిగిన పుస్తకావిష్కరణ సభలో ప్రతిపక్ష నేత చంద్రబాబు సహా ఇతర పార్టీ నేతలు ముఖ్యమంత్రి గురించి చులకనగా, అవహేళనగా మాట్లాడడం సరికాదన్నారు. సభలో చంద్రబాబుతో పాటు ఉత్తరాంధ్ర ప్రాంత నాయకులుచేసిన వ్యాఖ్యలను బట్టి చూస్తుంటే వారు కూడా విశాఖ ప్రాంత వ్యతిరేకులుగా భావించవలసి వస్తోందని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రాంతాలను సమానంగా చూడాలని, అభివృద్ధి అనేది అంతటా జరగాలని ఆలోచించి మూడు రాజధానులప్రకటన చేస్తే దానికి ఉత్తరాంధ్రకు చెందిన ప్రతిపక్షనేతలు వ్యతిరేకించడం అన్యాయమన్నారు. అమరావతిలోని 29 గ్రామాలు మాత్రమే అభివృద్ధి చెందాలను కోవడం ఈ సభను ఏర్పాటు చేసినట్టు అర్థం అవుతోందన్నారు. తాము అమరావతి వద్దు అని చెప్పలేదని, అమరావతిని కూడా కలుపుకుని మూడు రాజధానులు చేసి చూపిస్తామని, అందులో వెనకడుగు వేసే ప్రసక్తే లేదని అమర్నాద్ స్పష్టంచేశారు. ఉత్తరాంధ్ర ప్రజజలు సౌమ్యులని అలా అని పాదయాత్రల పేరుతో దండ్రయాత్రలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని ఆయన హెచ్చరించారు. ప్రతీ సారీ హైదరాబాద్‌ను అభివృద్ధి చేసింది తానే అని చెప్పుకునే చంద్రబాబు గడచిన ఎన్నికల్లో హైదరాబాద్‌లో ఒక్క మిగతా 11లో

## అరకులోయలో ఏసీబీ దాడులు

**35వేలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా దొరికిన ఆర్ఐ అర్జున్ -భూమిని కోల్పోయిన లబ్ధిదారునికి సర్వే రిపోర్ట్ ఇవ్వడానికి లంచం డిమాండ్**

అరకులోయ, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త



అరకులోయ తహశీల్దార్ కార్యాలయంలో ఆర్ఐగా పనిచేస్తున్న మజ్జి అర్జున్ శుక్రవారం 35 వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా విశాఖ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. భూమి కోల్పోయిన లబ్ధిదారునికి సర్వే రిపోర్ట్ ఇచ్చేందుకు గాను, లంచం డిమాండ్ చేసిన ఆర్ఐ మజ్జి అర్జున్ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. దీనికి సంబంధించి విశాఖ ఏసీబీ డిఎస్పీ రమణమూర్తి విలేకరులకు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. అరకులోయ మండలం పానిరంగిని గ్రామానికి చెందిన కె.రమాచందర్ విశాఖపట్నం రైల్వేలో పనిచేస్తున్నారు. ఈయనకు పానిరంగిని సమీపంలో ఉన్న 20 సెంట్లు భూమిని, ఎన్‌హెచ్ 516 ఈ నిర్మాణంలో కోల్పోయారు. నష్టపరిహారం కొరకు తహశీల్దార్ కార్యాలయం నుంచి సర్వే రిపోర్టును తీసుకురావాలని మిగతా 11లో

## సిగినాపల్లి క్వారీలో భారీగా రంగురాళ్లు తవ్వకాలు

**లక్షల్లో వ్యాపారం జరిగినట్టు సమాచారం - బడా వ్యాపారుల ప్రోద్భలంతో తవ్వకాలు జరుపుతున్న గిరిజనులు- తవ్వకాల వైపు కన్నెత్తి చూడని ఫారెస్ట్ అధికారులు**




11లో

## అల్పపీడన ప్రభావం

### మూడు రోజుల పాటు భారీ వర్షాలు

ప్రభాతవార్త, విశాఖపట్నం



బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రస్తుతం పశ్చిమ మధ్య బంగాళాఖాతం, వాయువ్య బంగాళాఖాతాన్ని అనుకుని కొనసాగుతోందని ఇది మరింత బలపడుతుందని దీని ప్రభావంతో రాగల 36 గంటల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే ప్రమాదం ఉందని విశాఖ తుఫాన్ హెచ్చరికల కేంద్రం డైరెక్టర్ సునంద తెలిపారు. శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ అప్పపీడనం రాగల 36 గంటల్లో మరింత బలపడుతుందన్నారు. దీని ప్రభావంతో రాగల మూడు రోజుల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. భీమిలో 21 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు అయ్యిందన్నారు. కోస్తా, ఉత్తర కోస్తా జిల్లాల్లో కొన్ని చోట్ల భారీ వర్షాలు కురుస్తాయన్నారు. విశాఖ, తూర్పు గోదావరి జిల్లాల్లో అతిభారీ వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. తీరం వెంబడి గంటకు 45 కిలోమీటర్ల నుంచి 55 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉందన్నారు. మత్స్యకారులు మరో మూడు రోజులు పాటు సముద్రంలో చేపల వేటకు వెళ్ళకూడదని సునంద సూచించారు.

# సెటిల్మెంట్లకు అడ్డాగా పోలీస్‌స్టేషన్లు..!

**- ఠాణాల్లో హడావిడంతా మధ్యవర్తులు, నకిలీ రిపోర్టర్లదే - జోరుగా సివిల్ దందాలు.. ప్రతి పనికి స్టేషన్ ఖర్చుల పేరిట లంచాలు..! - నేరస్తులు, అక్రమ వ్యాపారస్తులతో ఖాకీల చెట్టాపట్టాల్ - ప్రజల నమ్మకాన్ని కోల్పోతున్న పోలీసులు - కనీసం దృష్టి సారించని ఉన్నతాధికారులు**

*విశాఖ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో గల పోలీస్ స్టేషన్లు సెటిల్మెంట్స్ కేంద్రాలుగా మారుతున్నాయి. బాధితులకు న్యాయం చేయాల్సిన పోలీసులే భక్షిస్తున్నారు. కేసుల నమోదు, స్టేషన్ బెయిల్, భూవివాదాలతో పాటుగా పోలీసుల అవసరం ఉన్న ప్రతీచోట వసూళ్లకు పాల్పడుతున్నారు. మధ్యవర్తులతో చేతులు కలిపి జనం జేబులకు చిల్లు పెడుతున్నారు. ప్రతీ సమస్యకు చేతులు తడపనిదే లాఠీ ఝుళిపించని పరిస్థితి నెలకొంది. కొందరు ఖాకీలైతే అక్రమ వ్యాపారస్తులతోనూ, నేరస్తులతోను జత కట్టడంతో పోలీసులపై ప్రజలకున్న నమ్మకం పోయిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా మీడియా ముసుగులో హడావిడి చేసి నకిలీలు పోలీస్ స్టేషన్లనే సెటిల్మెంట్స్ కేంద్రాలుగా మార్చుకొని దందా చేస్తున్నారనే ఆరోపణలు ఎక్కువగానే వినిపిస్తున్నాయి.*

(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)



క్రమశిక్షణకు మారుపేరైనా పోలీసులు గాడి తప్పుతున్నారు. నిబంధనలు విస్మరించి ఇష్టారాజ్యాంగా వ్యవహరిస్తున్నారు. మధ్యవర్తులతో చేతులు కలిసి జనం జేబులకు చిల్లు పెడుతున్నారు..? నేరస్తులతో కుమ్మక్కై శాంతి భద్రతల విఘాతానికి, నేరాలకు పెరగడానికి ఆస్కారంగా నిలుస్తున్నారు. విశాఖ నగరంలో పలు పోలీస్ స్టేషన్లను సెటిల్ మెంట్స్ కేంద్రాలుగా మార్చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా ఉన్నతాధికారులు దృష్టిసారించకపోవడం వలన అవినీతి ఖాకీలు మధ్యవర్తులతో కలిసి రెచ్చిపోతున్నారు. న్యాయం కోసం స్టేషన్లకు వస్తే ముందుగా కలవాల్సింది మధ్యవర్తులనీ లేదా సంబంధిత పోలీస్‌స్టేషన్లో చక్రం తిప్పే విలేకరులనే (నకిలీ విలేకరులు కూడా) లేకపోతే పని జరగదని పలువురు ఆరోపిస్తూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పైసా వసూల్‌కి అలవాటు పడిన ఖాకీలు ఠాణాల్లోనే పంచాయితీలు నడిపిస్తున్నారు...? పోలీస్ స్టేషన్లలో జరిగే వ్యవహారాల్లో ఆయా ప్రాంతాల్లో న్యాయకులో, పెద్దమనుషులో జోక్యం చేసుకుంటారని, వారు మాట చెప్పనిదే కేసు ముందుకు నడిచే పరిస్థితి చాలా చోట్ల లేదని తెలుస్తోంది. విశాఖనగరంలో పలు స్టేషన్ల అధికారులు, సిబ్బంది మధ్యవర్తులు, మీడియా పేరుతో హడావిడి చేసి వాళ్ళతో సంబంధాలు ఏర్పర్చుకొని, వారు ఎంత చెబితే అంత అన్నట్టు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. చీటింగ్‌పై ఫిర్యాదులు వస్తున్నా కేసులు నమోదు చేయడంలో పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలుస్తోంది. కొన్ని సందర్భాల్లో కేసులు నమోదు చేయకుండా సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తున్నారనే విమర్శలు లేకపోలేదు. కొన్ని కేసులు ఠాణాలలోనూ, మరికొన్ని పోలీస్‌స్టేషన్ బయటే సెటిల్ అవుతున్నట్టు తెలుస్తోంది. మధ్యవర్తులు లేకుండా ఏ ఒక్క కేసూ నమోదు కావడం లేదనే విమర్శలు ఎక్కువ ఉన్నాయి. పోలీస్ స్టేషన్ల ఎదుట దళారులు, కొందరు నకిలీ రిపోర్టర్లు మాటు వేసి, అధికారులతో కుమ్మక్కై ఫిర్యాదు దారులతో బేరసారాలు కుదర్చుకుంటున్నారని, వారికి నచ్చితే ఒక తీరుగా, లేకుండా మరో రకంగా కేసు నమోదయ్యేలా చూస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. కొన్ని పోలీస్ స్టేషన్లలో అయితే రాజకీయ పార్టీ నాయకులు స్టేషన్‌లో కేసులు నమోదు కాకుండా పోలీసులపై ఒత్తిడి తీసుకొస్తు న్నారని, అక్కడ వారే పెత్తనం చెలాయిస్తున్నారనే ఆరోపణలున్నాయి.

**ఠాణాల్లో హడావిడంతా మధ్యవర్తులు, నకిలీ రిపోర్టర్లదే**

విశాఖ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పలు పోలీస్ స్టేషన్లలో హడావిడంతా మధ్యవర్తులది. మీడియా పేరిట హల్చల్ చేసే నకిలీ రిపోర్టర్స్‌దే.. ప్రతీరోజు పోలీసులు స్టేషన్‌కు వచ్చి హాజరవుతారో లేదో తెలియదు కానీ వీళ్ళు మాత్రం హాజరవ్వడం తప్పనిసరి.. ఏదో కేసు తీసుకొని రావడం స్టేషన్ బయటే తమకు తెలిసిన పోలీస్ సిబ్బంది చేత పంచాయితీ చేయించి సెటిల్ చేయడం నిత్యకృత్యంగా చెప్పొచ్చు. కేసు తీవ్రతను బట్టి సిఐ తోనా లేదా ఎస్ఐ తోనా లేదా రైటర్ తోనా నిర్ణయించుకొంటారు. వాళ్ళ సాయికి తగినది కాకపోతే హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ లేదా హోమ్‌గార్డ్‌తో పంచాయితీ నడిపించి కేసు క్లోజ్ చేయిస్తారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా ఈ తరహా సెటిల్మెంట్స్ పిఎంపాలెం, కంచరపాలెం, ఆరిలోవ, ఎంవిపి, టూటౌన్, త్రీటౌన్, ఎమ్మార్‌పేట, పోర్ట్ టౌన్, ద్వారకా, ఆనందపురం పోలీస్‌స్టేషన్లలో జరుగుతున్నట్టు తెలుస్తోంది.

**అధికారులంటే భయం లేని సిబ్బంది**

అధికారులంటే కిందిస్థాయి సిబ్బందికి భయం లేకుండా పోయింది. దీంతో ఖాకీల ఇష్టారాజ్యం ప్రజలకు శాపంగా మారుతో ంది. సివిల్ పంచాయితీల్లో ఖాకీలు తల దూర్చవద్దని స్వయంగా ఉన్నతాధికారులు చెబుతున్నా కిందిస్థాయిలో అది అమలు కావడం మిగతా 11లో

## ఉత్తరాంధ్ర ప్రజలపై బాబు దండయాత్ర

### డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు

(కోటపాడు - ప్రభాతవార్త)



చంద్రబాబు విధివిధానాలు, చిత్తశుద్ధిలేని వాడని అలాగే గత రాష్ట్ర ప్రభుత్వం ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని మోసం చేసిందని ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు. తారువలోని క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో మాట్లాడిన ఉపముఖ్యమంత్రి చంద్రబాబు హయాంలో ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయకపోగా జగన్ ప్రభుత్వం చేపట్టిన నిర్మాణాలకు అడ్డుపడడం సబబు కాదని, అనూహ్య రీతిలో 151 స్థానాల్లో జగన్ ప్రభుత్వం ఏర్పాటు చేసి అనతికాలంలోనే రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపించిందని, జగన్‌కు చంబ్రాబుకు నక్కకి నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని, పార్టీ జెండా మోసే వారికి లబ్ధి చేసే ప్రభుత్వం నుంచి అర్హతే ప్రమాణికంగా మార్చే ప్రభుత్వం ఏర్పడిందని, ఎక్కడ అవినీతి లేకుండా సంక్షేమ పథకాలు నేరుగా అందిస్తున్న ప్రభుత్వం మాదేనని ఉప ముఖ్యమంత్రి అన్నారు. చిన్నారుల పౌష్టికాహారం నుంచి పాఠశాలలో నాడు నేడు కార్యక్రమాలు గాని అక్క చెల్లెమ్మలకు దివ్యాంగులకు వృద్ధులకు దీర్ఘకాలిక రోగులకు ఏ ఒక్కరిని వైసీపీ ప్రభుత్వం విమర్శించలేదని విస్మరించలేదని, అందరి కళ్ళల్లోనూ ఆనందం ముఖంలో చిరునవ్వు చూడాలని జగన్ ఆశయమని అన్నారు. మేము గ్రామాలకు వెళ్లిన సమయంలో జగన్ దయ వల్లే కరోనా లాంటి కష్టకాలం నుంచి కోలుకొని ప్రస్తుతం కూడా వారి దయవల్ల సుఖంగా జీవనం సాగిస్తున్నామని ప్రతి ఇంటి వారు చెబుతున్నారని మంత్రి అన్నారు. ప్రస్తుతం ప్రతి గడియ ప్రజలకు ఏవిధంగా మంచి చేయాలని తపిస్తుందని మంత్రి వెల్లడించారు.

## కులం.. మతం చూడం.. అర్హతే ప్రామాణికం.. అదే రాజన్న రాజ్యం

### విశాఖ పశ్చిమ నియోజక వర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్

(విశాఖపట్నం - ప్రభాతవార్త)



కులం.. మతం చూడం.. అర్హతే ప్రామాణికం అదే రాజన్న రాజ్యమని విశాఖ పశ్చిమ నియోజక వర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ అన్నారు. 400 గడపలను సందర్శించి వారికి అందుతున్న ప్రభుత్వ పథకాల గురించి, వారి సమస్యలను ఆడారి ఆనంద్‌కుమార్ అడిగి తెలుసుకొని వాటికి పరిష్కారాల కోసం సంబంధిత సిబ్బందికి తగు సూచనలు చేశారు. శుక్రవారం 62వ వార్డు నందు వార్డు కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు ఆధ్వర్యంలో త్రినాధపురం సచివాలయం నెంబర్ 1086347 పరిధిలో 28వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు. ముందుగా డ్వాక్రా మిగతా 11లో



# సంక్షేమానికి చెదరని చిరునామా వైసీపీ ప్రభుత్వం

### ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడుతో సర్పంచ్ దొరబాబు



కోటపాడు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

సంక్షేమానికి చెదరని చిరునామ వైసీపీ ప్రభుత్వం అని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు. ప్రజల అవసరాలు బాధలు తెలిసిన ప్రభుత్వం కాబట్టే ప్రతి గడపకు మేలు చేశామని, ప్రజల వద్దకు ధైర్యంగా వెళ్లగలుగుతున్నామని పంచాయితీరాజ్ మంత్రి ముత్యాల నాయుడు అన్నారు. ఆయనతోపాటు లంకవానిపాలెం సర్పంచ్ దొరబాబు తో కలిసి పర్యటించారు. గవరపాలెం గ్రామం, కె కోటపాడు మండలంలో రెండువ రోజు జోరు వానలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం అట్టహాసం జరిగింది. తొలుత ప్రాథమిక పాఠశాల మన బడి నాడు (నేడు ఫేజ్-1) 18, 11 లక్షల రూపాయలుతో ఆధునీకరించిన పాఠశాల భవనాన్ని ప్రారంభించిన మంత్రి అనంతరం గ్రామంలోని పలు అభివృద్ధి పనులు నిమిత్తం 20 లక్షల రూపాయల మంజూరు చేసారు.



దీర్ఘకాలిక రోగులను పరామర్శించి వారికి భరోసా అందించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలో ఉపముఖ్యమంత్రి ముత్యాలనాయుడు ప్రతి గడపకు వెళ్ళి ప్రజలను పలకరించారు. గ్రామస్తులు సైతం వర్షాన్ని లెక్కచేయకుండా మంత్రి కి బ్రహ్మరథం పట్టారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అనురాధ, ఎంపిపి రెడ్డి జగన్‌మోహన్, ఎమ్మార్వో ఎంపిడిఒ మండల, గ్రామ స్థాయి అధికారులు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## 87వ వార్డులో వినాయక నవరాత్రి మహోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నాగిరెడ్డి

గాజువాక, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త



జీవీఎంసీ 87వ వార్డు పరిధిలో గల లక్ష్మీపురం కాపు వీధిలో శ్రీ గణపతి యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ వరసిద్ధి వినాయక నవరాత్రుల మహోత్సవాలు సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ అన్నసామారధనకు ముఖ్యఅతిధిగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పాల్గొని వినాయక పూజలు చేసి అనంతరం అన్నసామారధనను ప్రారంభించారు. కార్యక్రమంలో కోమటి శ్రీనివాస్, బొడ్డ గోవింద్, దుగ్గపు దానప్పలు, చిత్రాడ వెంకటరమణ, బొండా గోవిందరాజు, కోమటి రమాదేవి, జెర్రిపోతుల ఈశ్వరరావు, సాయి, శ్రీగణపతి యువజన సేవా సంఘం కమిటీ సభ్యులు, కాలనీ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## త్వరలో షిప్‌యార్డు సందర్శన : ఎంపీ ఎంవీవీ



గాజువాక, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

విశాఖ పశ్చిమనియోజకవర్గం వైసీపీ ఇంచార్జి ఆడారి ఆనంద్‌కుమార్‌తో కలిసి హిందూస్తాన్ షిప్‌యార్డు గుర్తింపు యూనియన్ నాయకులు స్థానిక ఎంపీ ఎంవీవీ సత్యనారాయణని శుక్రవారం కలిసి షిప్‌యార్డు సమస్యలు విన్నవించారు. షిప్‌యార్డు యాజమాన్యం కార్మికుల సమస్యలు పరిష్కరించడకుండా మొండిగా వ్యవహరిస్తుందని తెలిపారు. సమస్యలను విన్న ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ త్వరలోనే షిప్‌యార్డు సందర్శిస్తామని యాజమాన్యం పై ఒత్తిడి తెచ్చి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఎంపీని కలిసిన వారిలో కలిదిండి బద్రీనాథ్, కార్పొరేటర్ పీవీ సురేష్, గుర్తింపు యూనియన్ నాయకులు చంటిబాబు, రాజాన అప్పారావు, సత్యనారాయణ, నూకరాజు, గోపాల్, రామచంద్ర, సోమేశ్, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## జవహర్‌నగర్‌లో అన్నసమారాధన

గాజువాక, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త.



పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం 60వ వార్డులో జవహర్‌నగర్ ఆర్జున్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ వరసిద్ధి వినాయక పూజా మహోత్సవం సందర్భంగా శుక్రవారం భారీ అన్నసమారాధన జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వార్డు కార్పొరేటర్ డాక్టర్ పీవీ సురేష్ పాల్గొన్నారు. ఆయన చేతుల మీదుగా అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కలిదిండి బద్రీనాథ్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా అన్నసమారాధన కార్యక్రమాలు

### పాల్గొన్న కార్పొరేటర్ బొండా జగన్



గాజువాక, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త.

జీవీఎంసీ 87వ వార్డు పరిధిలో వినాయక చతుర్థి మహోత్సవాల్లో భాగంగా అన్నసమారాధన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. స్థానిక ఎన్టీఆర్ నగర్, కణితి ఉడపల వీధి, లక్ష్మీపురంలో జరిగిన అన్నసమారాధన కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా వార్డు కార్పొరేటర్, టీడీపీ రాష్ట్రకార్యదర్శి బొండా జగన్ పాల్గొని ప్రారంభించారు. భక్తులకి ఆయనే ప్రసాదాన్ని వడ్డించారు. కార్యక్రమంలో విజయరామరాజు, మల్లిబాబు, క్రి నాగేశ్వరరావు, బొండా శ్రీను, కె.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మల్కాపురం సీఐని కలిసిన బహుజన్ సమాజ్‌పార్టీ ముఖ్య నాయకులు

గాజువాక, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త



మల్కాపురం శాంతి భద్రతల విభాగ సీఐగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన లూథర్‌బాబును పశ్చిమనియోజకవర్గం బహుజన సమాజ్ పార్టీ ముఖ్య నాయకులు అనపర్తి సైదా సుదర్శన్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్చాలు అందజేశారు. అనంతరం పారిశ్రామిక ప్రాంత బుద్ధ విహార్ సంస్థ ఆర్గనైజింగ్ కార్యదర్శి పెయ్యల సిద్దార్థ డాక్టర్ అంబేద్కర్ శిలాశికరం అనే పుస్తకాన్ని ఆయనకు బహుకరించారు. వీరితో పాటూ జైభీమ్ యూత్ సభ్యులు మర్రి సాయి, వికాస్, రామయ్య, దొక్కదహరి, ప్రదీప్, జైభీమ్ బాక్సింగ్ క్లబ్ నుంచి గుర్రాల రామారావు, గణేష్‌లు పాల్గొని సత్కరించారు.

## వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ చేయాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా నిరసన



గాజువాక, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

బీహెచ్‌ఈఎల్ నేషనల్ ఎంప్లాయిన్(గుర్తింపు) యూనియన్ ఆధ్వర్యంలో భెల్ మెయిన్ గేటు ఎదురుగా యూనియన్ ప్రధాన కార్యదర్శి ఉరుకూటి బాబూరావు అధ్యక్షతన నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ముఖ్య అతిధిగా ఇంటక్ ప్రధానకార్యదర్శి బి.నాగభూషణం హాజరయి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ తీసుకున్న నిర్ణయాలను తప్పు పట్టడంతో పాటు వెంటనే ఆ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని లేనిపక్షంలో రానున్న ఎన్నికల్లో ప్రజలు, కార్మికులు గట్టి గుణపాఠం నేర్పుతారని డిమాండ్ చేశారు. స్టీల్‌ప్లాంట్ అఖిలపక్ష నాయకులు అయోధ్యరాం, రామ్మోహన్‌రావు, సన్యాసిరావు, కెస్ఎన్‌రావు, అవతారం, వరసాల శ్రీనివాస్‌రావు, సురేష్, దొమ్మేటి అప్పారావు తదితరులు మాట్లాడుతూ ప్రభుత్వరంగ సంస్థలను విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేసే నిర్ణయాన్ని ఉపసంహరణ జరిగే వరుకు ఉక్కు పరిరక్షణ ఫ్రంట్ ఆధ్వర్యంలో తీవ్ర ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు వారాడ ఆనందరావు, ఉపాధ్యక్షులు మురళీశ్వరరావు, సీతంనాయుడు, మిత్రపక్షాల నుంచి సీహెచ్ అప్పలనాయుడు పాల్గొన్నారు.

## మెగా విక్టరీబాయ్స్ ఆధ్వర్యంలో ఘనంగా వినాయక ఉత్సవాలు

### అన్నసమారాధన కార్యక్రమం

గాజువాక, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త



జీవీఎంసీ 68వ వార్డు మింది గ్రామంలో మెగా విక్టరీబాయ్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రుల మహోత్సవాలో భాగంగా అన్నసామారధన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 68వ వార్డు వైసీపీ ఇంచార్జి గుడివాడ లతీష్ పాల్గొని పూజా కార్యక్రమాల్లో పాల్గొని అనంతరం అన్నసామారధనను ప్రారంభించారు. ఈ సందర్భంగా లతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లో కన్నా అన్నదానం గొప్పదని గణపతి నవరాత్రులను ఎంతో మంది పేదవారికి స్వామి వారి ప్రసాదం ద్వారా ఆకలి తీరుతుందన్నారు. ఇటువటంఇ మహత్ కార్యక్రమాలను నిర్వహిస్తున్న నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో కమిటీ మెంబర్స్, స్థానిక కాలనీల పెద్దలు తదితరులు పాల్గొన్నారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు.

## అన్నప్రసాదం పంపిణీ చేసిన కెఎన్‌ఆర్



గాజువాక, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

జీవీఎంసీ 72వ వార్డు పాత కర్ణవానిపాలెంలో కెఎన్‌వీపీ యంగ్ స్టార్స్ ఆధ్వర్యంలో, 70వ వార్డు ఎల్జీ నగర్‌లో లిటిల్‌స్టార్స్ యూత్ ఆధ్వర్యంలో వినాయక ఉత్సవాల్లో భాగంగా భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా గాజువాక బిజెపి కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నర్సింగరావు హాజరయి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని యువకులు గణేష్ మండపం ముందు భక్తులకు అన్నదానం చేసి పేదల ఆకలి తీర్చారని అన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, దీనంకొండ కృష్ణంరాజు, సిరసపల్లి అప్పారావు, మడగల కన్నయ్య, సాలాపు నూకరాజు, అప్పలరాజు, శ్రీను, జనపరెడ్డి సురేష్, కరణం సూర్యాభాయి, రాజశేఖర్, శివ, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ వెల్డింగ్ ఇన్‌స్టిట్యూట్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

గాజువాక, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ వెల్డింగ్ ఇన్‌స్టి ట్యూట్ ఓనర్స్ అసోసియేషన్, మదర్ బ్లడ్ బ్యాంక్ సంయుక్తంగా ఆటోనగర్‌లో శుక్రవారం మెగా రక్తదానం శిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి, మాజీ శాసన సభ్యులు పల్లా శ్రీనివాస్, తిప్పల గురుమూర్తిరెడ్డి, చింతలపూడి వెంకటరామయ్యలు హాజరయి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం రక్తదాతలకు సర్టిఫికేట్‌లు అందజేశారు. ఈ సందర్భంగా అతిధులు మాట్లాడుతూ మెగా రకతదాన శిబిరం ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందించారు. ఒకరు రక్తదానం చేయడం ద్వారా మరో ముగ్గురుకు ప్రాణదానం చేసినట్లు అవుతుందని ఇటువంటి రక్తదాన శిబిరాల పైన ప్రజల్లో మరింత అవగాహన రావాలని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు కోన తాతారావు, రాజాన రామారవు, ఉరుకూటి బచందు, పీవీఎస్ రాజు, తిప్పల రమణారెడ్డి, లంక



భాస్కర్‌రావు (గాజువాక సీఐ), సతీష్(గాజువాక ఎసై), కృష్ణంరాజు, చట్టి గోపి, దుల్ల రామునాయుడు, చట్టి వెంకటరమణ, చట్టి బాబు, సీహెచ్ ప్రసాద్, కరణం కనకరావు, బొండా అచ్చిబాబు, ఎల్‌జీ శ్రీహరి, రమణ, సురేష్, సతీష్, గిరి, అంజి, తేజ, బాబూరావు, దాడిబాబు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచులు డిమాండ్ల పరిష్కరించకపోతే పార్టీలకు అతీతంగా సర్పంచులతో ఉద్యమం

పాడేరు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త



ఉమ్మడి కర్నూల్ జిల్లా టౌన్‌లో జిల్లా సర్పంచులు అవగాహన సదస్సు పంచాయితీరాజ్ చాంబర్ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ వైవిబి రాజేంద్రప్రసాద్ సారధ్యంలో శుక్రవారం టిడిపి కార్యాలయంలో జరిగింది. కర్నూల్ జిల్లా సర్పంచుల అవగాహన సదస్సుకు హాజరైన పంచాయితీరాజ్ చాంబర్ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ వైవిబి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ గ్రామాల ప్రజల సంక్షేమ, అభివృద్ధి కోసం, మహాత్మాగాంధీ కలలు గన్న గ్రామ స్వారాజ్య సాధన కోసం పంచాయితీరాజ్ చాంబర్ డిమాండ్ చేస్తున్న 12 డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని లేని యెడల న్యాయవ బద్ధమైన డిమాండ్ల సాధనకై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని రాజేంద్రప్రసాద్ హెచ్చరించారు. గ్రామీణ ప్రజల సంక్షేమ కోసం రాష్ట్రంలో ఉన్న 12918 మంది సర్పంచులు



రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలకు చెందిన సర్పంచులు ఐక్యమూ ఉద్యమిస్తామని పంచాయితీరాజ్ చాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వైవిబి రాజేంద్రప్రసాద్ హెచ్చరించారు. ఈ సదస్సులో పంచాయితీరాజ్ చాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొర్రా నాగరాజు మాట్లాడుతూ గ్రామ పంచాయితీలకు ఇవ్వవలసిన 7660కోట్ల ఆర్ధిక సంఘం నిధులను దారి మళ్లించి గ్రామ సచివాలయాల ద్వారా వైసిపి ఎమ్మెల్యేలకు ఇచ్చి గ్రామాల్లో పట్టణాల్లోవారితో పనులు చేయించి రాజకీయ అనుచిత లబ్ధిపొందాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించడం దారుణమని బొర్రా నాగరాజు అన్నారు. ఈ సమావేశంలో జిల్లా టిడిపి అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, నంధ్యాల జిల్లా అధ్యక్షులు గౌరు వెంకటరెడ్డి, చాంబర్ రాష్ట్ర అధ్యక్షులు, సర్పంచుల సంఘం నాయకులు బిర్రు ప్రతాప్‌రెడ్డి, కె.శ్రీనివాస్‌యాదవ్, మీనాక్షినాయుడు, యాజర్ల వినోద్‌రాజు. సింగంశెట్టి సుబ్బరామయ్య, ముల్లంగి రామకృష్ణారెడ్డి, కొత్తపుమునికెడ్డి, చుక్కధనుంజయ్‌యాధవ్, అనేపు రామకృష్ణ నాయుడు, వానపల్లి ముత్యాలరావు, వీరేస్, లాయర్ ప్రతాప్‌నాయుడు, సర్పంచులు పాల్గొన్నారు.

## రోడ్డెక్కిన పాడేరు కస్తూర్బా గాంధీ విద్యాలయం విద్యార్ధినులు

### మెను సక్రమంగా అమలు చేయని ప్రత్యేక అధికారిని తొలగించాలి - జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడి

పాడేరు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త



పాడేరు కస్తూర్బా గాంధీ విద్యాలయంలో విద్య నభ్యసిస్తున్న గిరిజన విద్యార్ధినులు భోజనం సక్రమంగా పెట్టటంలేదని మెనూ అమలు చేయకుండా కస్తూర్బాగాంధీ ప్రత్యేక అధికారిని తొలగించాలని డిమాండ్ చేస్తూ కస్తూర్బాగాంధీ విద్యార్ధినులు తరగతులను బహిష్కరించి స్కూల్ బ్యాగులతో, క్యాంప్ బ్యాగులతో కస్తూర్బా పాఠశాల నుంచి నడుచుకుంటూ అల్లూరి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్దకు వచ్చి కలక్టరేట్‌ను విద్యార్ధినులు ముట్టడించారు. ప్రత్యేక అధికారిని తొలగిస్తేనే పాఠశాలకు తిరిగివెళతామని అలాగే పాఠశాలలో త్రాగునీటి సమస్యతో పాటు పలు మౌళిక సమస్యలు పరిష్కరించాలని విద్యార్ధినులు డిమాండ్ చేస్తూ నినాదాలు చేసారు. మెను సక్రమంగా అమలు చేయాలని విద్యార్ధినులు నినాదాలు చేశారు. విద్యార్ధులతో జిల్లా కలెక్టర్ మాట్లాడ కుండా స్పందన కార్యక్రమానికి వెళ్లిపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. దీంతో పాడేరు ఎటిడబ్ల్యుఒ రజని కస్తూర్బా ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కెజిబివి పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి డా.రమేష్ సందరి ్శంచారు. ప్రత్యేక అధికారితో డిఈఒ రమేష్ ప్రధానసమస్యలను అడిగితెలుసుకున్నారు. శుక్రవారం తయారు చేసిన అల్పాహారాన్ని పరిశీలించారు. నాణ్యమైనఅల్పాహారాన్ని అందించాలని డిఈఒ ప్రత్యేక అధికారిని ఆదేశించారు. ఇకపై ఇటువంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని అలాగే పాఠశాలలో మెనూ సక్రమంగా అమలు చేయాలని, మరుగుదొడ్లు, త్రాగునీటి సమస్యలు పరిష్కరించాలని ప్రత్యేక అధికారిని డిఈఒ రమేష్ ఆదేశించారు. కస్తూర్బా పాఠశాల నుంచి నాలుగు కిలోమీటర్లు దూరంలో ఉన్న కలెక్టర్ కార్యాలయానికి విద్యార్ధినులు ఆందోళనచేయడానికి కాలినడక రావడంతో వారందరినీ అధికారులు పాఠశాలకు తరలించారు. ఈ సంఘటనపై ధర్యాప్తు జరిపి నివేదిక ఇవ్వాలని ఎటిడబ్ల్యుఒను డిఈఒ డా.రమేష్ ఆదేశించారు.

## సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి : పీలా జగన్నాథరావు



నక్కపల్లి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

ఎపిటిఎఫ్ సభ్యత్వ క్యాంపెయిన్‌లో భాగంగా నక్కపల్లి మండలంలో పలు పాఠశాలలను ఉపాధ్యాయ పత్రిక సంపాదకులు పీలా జగన్నాథరావు సందర్శించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలుపాఠశాలలో సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారాల కోసం ప్రయత్నిస్థామని అన్నారు. ప్రభుత్వం ఏకపక్షంగా సిపిఎస్ విధానాన్ని ఈ రాష్ట్రంలో అమలుచేయాలని చూస్తుందని దీనివల్ల వేలాది ఉద్యోగ ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోతున్నారని విమర్శించారు. తక్షణం సిపిఎస్ విధానాన్ని రద్దుచేయాలని డిమాండ్‌చేసారు. పాఠశాలలో ప్రతి ఉపాధ్యాయుడు భోదనకంటే ఎక్కువ సమయాన్ని వివిధ యాప్‌లు వాడడం పట్ల కేటాయిస్తున్నారని దీనివలన భోదనకు ఆటంకం కలుగుతుందన్నారు. తక్షణం అనవసర యాప్‌లను రద్దుచేసి తరగతులను పరిమితం చేయాలని డిమాండ్‌చేసారు. ప్రాధమిక పాఠశాలల విలీనాన్ని తక్షణమే నిలిపివేసి పాఠశాలలు మూతపడకుండా చేయాలని డిమాండ్‌చేసారు. ఉన్నతపాఠశాలల్లో తెలుగు మీడియం కూడా కొనసాగించాలని డిమాండ్‌చేసారు. ఈ కార్యక్రమంలో డి కొండలరావు, సిహెచ్ అప్పలరాజు, బిశ్రీనివాసరావు, బిఆర్అప్పారావు, బిజగదీష్, కెనాగేశ్వరరావు, కెరంగబాబు, కళ్యాణ్‌నాయుడు, సతీష్‌కుమార్, విజయ్, కిరణ్, సతీష్, యల్లయ్య, బిలక్ష్మణరావు, బిసింహాచలం, కృష్ణ, ఎవివిరమణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు

నక్కపల్లి, సెప్టెంబర్9, ప్రభాతవార్త



జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు మండలంలోని నక్కపల్లి 50 పడకల ఆస్పత్రిలో డాక్టర్ రవి కిరణ్ ప్రారంభించారు. కంటి వైద్యనిపుణులు మజ్జి గణపతిరావు ఆధ్వర్యంలో ర్యాలీనిర్వహించారు. ప్రస్తుతం సమాజంలో నేత్రదానంపై చైతన్యం పెరిగిందని, ఇటువంటి అవగాహణ కార్యక్రమాల ద్వారా ప్రతీ ఒక్కరూ ప్రేరణ పొంది నేత్ర దానం చేయుటకు స్వచ్ఛందంగా ముందుకు రావాలని, మరణించిన జీవించే స్థితి నేత్ర దానం వలనమాత్రమేనని అన్నారు. అనంతరం నేత్ర శిభిరం నుండి 41మంది కంట్రి శస్త్ర చికిత్స కొరకు శంకర్ ఫౌండేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి వైద్యులు కె.సంతోష్, హెడ్‌నర్ ్స బి. వరలక్ష్మి, ఫార్మసిస్టు ఇమామ్, చంటి ఉన్నారు.

## ఘనంగా పోషకాహార వారోత్సవాలు



నక్కపల్లి, సెప్టెంబర్9, ప్రభాతవార్త:

స్వచ్ఛమైన ఆహారం తింటే ఎంత ఆరోగ్యంగా ఉంటారో అనే విషయాన్ని పూర్తిస్థాయిలో విపులకరించే కార్యక్రమంలో భాగంగా మండలంలోని చందనాడ అంగన్వాడీ కేంద్రంలో వరలక్ష్మి ఆధ్వర్యంలో పోషకాహార వారోత్స వాలు నిర్వాహించారు. గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు అవగాహణ కల్పించారు. ఏఎన్ఎం సింహాచలం, సాయి పద్మ, ఉన్నారు.

## రాష్ట్రంలో నడుస్తున్నది తుగ్లక్ రెడ్డి పరిపాలన

### అస్తవ్యస్త విధానాలతో వ్యవస్థలు నిర్వీర్యం-అయ్యన్న ధ్వజం

నర్సీపట్నం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త



రాష్ట్రంలో ప్రస్తుతం సాగుతున్నది తుగ్లక్ జగన్‌రెడ్డి పాలననీ, తుగ్లక్‌రెడ్డి ఎప్పుడే నిర్ణయాలు తీసుకుంటాడో అతనికే తెలియదని దీనివలన రాష్ట్రంలో వ్యవస్థలన్నీ నిర్వీర్యం అవుతున్నాయని మాజీమంత్రి టిడిపిపొలిట్ బ్యూరో సభ్యుడు అయ్యన్నపాత్రుడు ధ్వజమెత్తారు. శుక్రవారం స్థానిక విలేకరులకు పంపిన ఒకప్రకటనలో ఇలా ఆరోపించారు. విజయవంతంగా నడుస్తున్న వ్యవస్థలకు పోటీగా మరొకవ్యవస్థను అమల్లోనికి తీసుకువస్తాడని విమర్శించారు. పంచాయితీ వ్యవస్థకు పోటీగా గ్రామసచివాలయ, వాలంటీర్ వ్యవస్థ తీసుకురావడంతో ఎవరి విధులేమిటో వారికే తెలియడంలేదన్నారు. రేషన్‌డీలర్ల వ్యవస్థ ఉండగా ఇంటింటికీ రేషన్‌వ్యవస్థ దండగన్నారు. రాజధాని అమరావతి ఉండగా మూడురాజధానులు, అలాగే 104 వాహనాలు ఉండగా ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం అవసరమా? అని ఆయన ప్రశ్నించారు. ఉన్న వ్యవస్థలను వదిలేసి కొత్త వ్యవస్థలను తీసుకురావడంతో రూ.వేలకోట్ల ప్రజాధనం వృధా అవుతుందన్నారు. పారిశ్రామికాభివృద్ధిచేతకాక, ఆదాయం సృష్టించలేక ప్రజలపై భారంమోపుతూ తుగ్లక్‌పాలన చేస్తున్నారని ఫైర్ అయ్యారు. అంతేగాక ఇంటిపన్నులు, చెత్తపై పన్నులు, నిత్యావసరధరలు, పెట్రోలు, డీజిల్, గ్యాస్‌ధరలు ఇలా అన్ని బాదుడేబాదుడు అంటూ ప్రజలపై తీరనిభారం మోపుతున్నారన్నారు. ఇంత తుగ్లక్‌పాలన చేస్తున్నా ప్రతిపక్షాలు, ప్రజలు నోరుపెదపకూడదనీ, ఒకవేళ ఎవరైనా అడిగితే వారిపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని అయ్యన్నపాత్రుడు ఆరోపించారు. అర్ధరాత్రిపూట కూడా అరెస్టులు చేయడానికి వెనకాడటంలేదని అన్నారు. టిడిపిపార్టీ డబ్బులతో అన్నక్యాంటీన్లు పెడితే వాటిపై కక్ష ఎందుకని, వాటిపై దాడులుచేస్తే పోలీసులు సహకరించడమేమిటని? అయ్యన్న ఆవేదన వ్యక్తం చేసారు. తుగ్లక్‌పాలన అంతమయ్యే రోజుకోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని అయ్యన్నపాత్రుడు తెలిపారు.

## భారత్ అభియాన్ వర్చువల్ లాంచ్‌లో ఎంపి మాధవి



కొయ్యూరు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

ప్రధానమంత్రి క్షయవ్యాధి ముక్త్ భారత్ అభియాన్ వర్చువల్ లాంచ్ కార్యక్రమంలో అరకుఎంపి గొడ్డేటిమాధవి పాల్గొన్నారు. శుక్రవారం భారతరాష్ట్రపతి శ్రీమతి ద్రౌపదిముర్మ ప్రారంభించిన ప్రధానమంత్రి క్షయవ్యాధి ముక్త్‌భారత్ అభియాన్ వర్చువల్‌లో పాల్గొన్న ఎంపిమాధవి అటుపై విలేకరులకు పంపించిన ఒక సందేశంలో ఇలా పేర్కొన్నారు. దేశంలోనూ, రాష్ట్రంలోనూ ప్రస్తుతం క్షయవ్యాధి నివారణకు ప్రభుత్వాలు చేపడుతున్న చర్యలు అభినందనీయమన్నారు. క్షయవ్యాధి నివారణకు ముఖ్యంగా ప్రజలకు వ్యాధిపై అవగాహన తప్పనిసరి అని అభిప్రాయపడ్డారు.

## పేదవాడికి కూడులేదు, గూడులేదు.. ఇదేనా అభివృద్ధి?

### అన్నక్యాంటీన్లు, ఎన్టీఆర్ గృహాలపై కక్ష- జిసిసి మాజీ చైర్మన్ 'ఎంవివి'ఫైర్

కొయ్యూరు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త



వైసిపిప్రభుత్వ హయాంలో గత మూడేళ్లుగా రాష్ట్రంలో పేదవాడికి తినడానికి కూడులేదు, ఉండటానికి గూడులేదు, ఇదేనా అభివృద్ధి? అంటూ టిడిపిఎస్టీసెల్‌నేత, జిసిసి మాజీచైర్మన్ ఎంవివిప్రసాద్ ధ్వజమెత్తారు. శుక్రవారం ఆయన స్థానిక టిడిపి నేతలతో కలిసి మండలంలోని రావణాపల్లి, తోటలూరు గ్రామాల్లో 'బాదుడే బాదుడు'కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీవెళ్లి ప్రజాసమస్యలను అడిగి తెలుసుకున్నారు. టిడిపిహయాంలో నిర్మించుకున్న ఎన్టీఆర్‌గృహాలకు నేటికీ బిల్లులులేవని లబ్ధిదారులు వాపోవడంతో ఆయనిలా స్పందించారు. రాష్ట్రంలో వైసిపి అధికారంలోనికి వచ్చినాటినుండి సిఎంజగన్ కక్షసాధింపుచర్యలకు పాల్పడుతున్నారన్నారు. కేవలం కక్షపూరితంగా ఎన్టీ ఆర్ గృహాలకు బిల్లులులేవని, అన్నక్యాంటీన్లను మూసేశారని ఆరోపించారు. దీనివలన నిరుపేదలు కూడు, గూడుకు నోచుకోలేక పోతున్నారన్నారు. కాని రాష్ట్రంలో అభివృద్ధి పరుగులుపెడుతుందంటూ వైసిపినేతలు ప్రగల్భాలు పలుకుతున్నారని దుయ్యబట్టారు. నిత్యావసరసరుకులు, పెట్రోలు, గ్యాస్, బస్, విద్యుత్ ఛార్జీలు ఇలా అన్నిధరలతో పేదలపై 'బాదుడేబాదుడు'గా వ్యవహరిస్తూ నూటికి అయిదారుగురికి మాత్రం సంక్షేమంపేరుతో అకౌంట్లలో డబ్బులువేయడమా అభివృద్ధి? అని నిలదీసారు. ఎన్నికలముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో సిఎంజగన్ విఫలమయ్యారని, రానున్న ఎన్నికల్లో ప్రజలేతగిన గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు. వైసిపిప్రభుత్వతీరుపై టిడిపినేతలు, కార్యకర్తలు ఎదురుతిరిగి పార్టీకి పూర్వవైభవం తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీజెడ్పీటిసి గాడి శ్రీరామ్మూర్తి, స్థానికసర్పంచ్ కాకూరిచిట్టమ్మ, రాజేంద్రపాలెంసర్పంచ్ పీటాసింహాచల ం, టిడిపినేతలు అనిశెట్టిచిరంజీవి, ఉండానాగేశ్వరావు, కురుజుశ్రీనుబాబు, అప్పన ఆనంద్, కాకూరి చంద్రరావు, ఖాన్, బాచి, వాసంరాంబాబు, చెన్నారెడ్డి, కనకారావు పాల్గొన్నారు.

## గో ఆధారిత ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ

కొయ్యూరు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

గో ఆధారిత ప్రకృతి వ్యవసాయంపై శిక్షణనివ్వనున్నట్టు బిసిటి కృషివిజ్ఞానకేంద్రం సస్యరక్షణ శాస్త్రవేత్త బండి నాగేంద్రప్రసాద్ గురువారం ఒకప్రకటనలో తెలిపారు. ఈనెల12వ తేదీనుండి 14వతేదీవరకు మూడురోజులపాటు ఉచిత వసతి సౌకర్యాలతో శిక్షణనిస్తున్నట్టు వివరించారు. గిరిజన ఉపప్రణాళికలో భాగంగా ప్రత్యేకించి గిరిజన రైతులకు గోవు ఆధారంగా ప్రతిరైతు పొలంలోనే ఎరువులు తయారుచేసుకునే విధానాలను, కషాయాలు తయారుచేసుకుని చీడపీడలను నియంత్రించుకునే పద్ధతులను వివరించ నున్నట్టు తెలిపారు. అనకాపల్లిజిల్లా, రాంబిల్లిమండలం, హరిపురంగ్రామంలోని బిసిటి కృషివిజ్ఞానకేంద్రంలో నిర్వహించనున్న ఈ శిక్షణ తరగతులను గిరిజన రైతులు సద్వినియోగపర్చుకోవాలని, మరిన్ని వివరాలకు 9440567379 సెల్‌నెంబర్‌ను సంప్రదించాలని ఆయన కోరారు.

## మావోయిస్టు ఇలాకాలో పోలీసు అవగాహనా సమావేశాలు

కొయ్యూరు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త



సంఘవిద్రోహశక్తులకు దూరంగా ఉంటూ సన్మార్గాలకు దగ్గరవుతూ తద్వారా జీవితాలను చక్కగా మలచుకోవాలని మంప ఎస్ఐ లోకేష్‌కుమార్ మారుమూలప్రాంత గిరిజనులకు హితబోధచేసారు. గురువారం మండలంలోని మంప పోలీసుస్టేషన్ పరిధిలోని ఎం.భీమవరం, యు.చీడిపాలెం పంచాయితీల పరిధిలోని దేవుళ్లబంద, పరమశింగవరం, పుట్టకోట, పిఎల్‌కొత్తూరు, జ్యోతులమామిడి, కాకులమామిడి, కంటారం, తోటచిలక, బిల్లుపాలెం తదితర మావోయిస్టు ప్రభావిత గ్రామాలను మంప ఎస్ఐ లోకేష్‌కుమార్ సందర్శించారు. ఈ సంధర్భంగా ఆయన ఆయా గ్రామాల గిరిజనులతో మాట్లాడుతూ ముందుగా సమస్యలను అడిగితెలుసుకున్నారు. అటుపై సంఘవిద్రోహశక్తులకు ఎటువంటి సహాయాన్ని, సహకారాన్ని అందించవద్దనీ హితబోధ చేసారు. అభివృద్ధినిరోధకులైన మావోయిస్టులకు సహకరించిన జీవితాలను పాడుచేసుకోవద్దని కోరారు. గంజాయి పంటకూ దూరంగా ఉండాలని కోరారు. అటుపై గిరిజనులకు కావాల్సిన మందులను, యువతకు వాలీబాల్‌కిట్లను, పిల్లలకు స్వీట్లు పంపిణీచేసారు.

## 'ఉత్తమ' ఉపాధ్యాయుడు భరత్‌కు ఘనసన్మానం



కొయ్యూరు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

గురుపూజోత్సవం సంధర్భంగా జిల్లాలో ఉత్తమ పురస్కారాలు అందుకున్న 106 మంది ఉపాధ్యాయుల్లో ఒకరైన మండలంలోని రత్నంపేట ఎంపిపి పాఠశాల ఉపాధ్యాయుడు ఎస్.భరత్ కుమార్‌ను గురువారం తోటిఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. రత్నంపేట పాఠశాల హెచ్ఎం నానిబాబు ఆధ్వర్యంలో తోటిఉపాధ్యాయులు, గ్రామపెద్దలు, విద్యార్ధుల తల్లిదండ్రులు, స్థానికగ్రామ యువత దుశ్శాలువాలుకప్పి ఉత్తమ ఉపాధ్యాయుడు భరత్‌ను సన్మానించి అభినందించారు. ఇటువంటి ఉత్తమ ఉపాధ్యాయుడు విద్యార్ధులకు ఒక వరమని, విద్యార్ధుల తల్లిదండ్రులకు ఒక అదృష్టమనీ విద్యార్ధుల తల్లిదండ్రులూ, గ్రామపెద్దలు కొనియాడారు.

## ఆత్మహత్యలు నివారించి బతుకుపై ఆశ కలుగచెయ్యాలి

నక్కపల్లి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త



సమాజంలో పెడదారిన పడుతున్న యువతరాన్ని ఆత్మహత్యలను నివారించి వారికి జీవితం పట్ల సానుకూల దృక్పదం జీవితంపట్ల ఆశ కలగచేయడంపై విద్యార్థులకు అవగాహన కలిగించేలా వ్యాసరచన పోటీలను నిర్వహిం చినట్లు స్థానిక ఎస్సై డివెంకన్న తెలియచేసారు. నక్కపల్లి హైస్కూలులో ఈపోటీలను హైస్కూలు తెలుగు ఉపాధ్యాయుడు ఆచార్యులు, సుమబిందు పోలీస్‌అధికారులు వెంకటరావు, బివిరమణ పర్యవేక్షణలో నిర్వహించారు. ముందుగా ఉపాధ్యాయుడు ఆచార్యులు మాట్లాడుతూ ఆత్యహత్యల నివారణ దినోత్సవంపై అవగాహన కల్పించారు. ఒక కుటుంభంలో ఒకరు ఆత్యహత్య చేసుకుంటే ఆప్రభావం వారి పిల్లలు తల్లిదండ్రులు జీవితభాగస్వామి మీద పడుతుందని కుటుంబాలు అనాధలుగా అవుతారని దీనివలన ఎన్నోకుటుంబాలు రోడ్డున పడతాయన్నారు. తొందరపాటు నిర్ణయాలవల్ల అన్నీ అనర్ధాలే కలుగుతాయని అన్నారు. దీనిపై కళాశాల పాఠశాల స్థాయిలో ఎప్పటికప్పుడు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించి చైతన్యం కలిగించాల్సిన భాధ్యత అవసరం ముఖ్యంగా ఉందన్నారు.

## 11వ వార్డు రాజీవ్‌నగర్‌లో మహాఅన్నదానం

### ముఖ్యఅతిథులుగా మేయర్ దంపతులు



ఆరిలోవ, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

జీవీయంసీ 11వ వార్డు పరిధిలోగల రాజీవ్‌నగర్ లో సిద్ది వినాయకుని నవరాత్రులు ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం రాజీవ్‌నగర్ యూత్ బాయ్స్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి శ్రీనివాస్ దంపతులు హాజరై వాళ్ళ చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. చుట్టు ప్రక్కల ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో అన్నదాన కార్యక్రమానికి హాజరై స్వామి వారి ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రాజీవ్‌నగర్ యూత్ బాయ్స్, గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## జూ పార్కులో బిగ్ బటర్ ఫ్లై

ఆరిలోవ, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

బిగ్ బటర్ ఫ్లై మంత్ 2022 సందర్భంగా ఈ నెల 14 నుంచి 18వ తేది వరకు ఇందిరా గాంధీ జంతు ప్రదర్శనశాలలో అయిదు రోజుల పాటు వరుసగా వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జూ క్యూరేటర్ డా॥ నందిని సలారియా తెలిపారు. సీతకోక చిలుక ఆహారం కోసం, నివాసం కోసం ఎలాంటి రకాల మొక్కలపై ఆధారపడతాయి, సీతాకోక చిలుకల సంరక్షణ, తోటల నిర్వహణతో పాటు వాట్కిఇ ఏ విధంగా ఇల్లును ఏర్పాటు చేయాలో లాంటి ఎన్నో ఆసక్తికర విషయాలు ఈ ఐదు రోజుల కార్యక్రమంలో వివరిస్తారు. వీటితో పాటు ఫోటో గ్రఫీ పోటీ, బటర్ ఫ్లై క్రాఫ్ట్ డిజైనింగ్ లాంటి పోటీలు నిర్వహించనున్నారు. ఏ వయస్సు వారైనా ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చునని, ముఖ్యంగా యువతరం, పిల్లల దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ఒక్కో కార్యక్రమానికి విడిగా పేరు నమోదు చేసుకోవడానికి రూ.100 అదే విధంగా ఐదు రోజులు కార్యక్రమాలకు పేరు నమోదు చేసుకోవడానికి రూ.400 రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ సర్టిఫికెట్లు, విజేతలకు బహుమతులు అందజేయనన్నారు. వివరాలకు ఈ నెంబర్లుకు 9441130894, 9440810213 సంప్రదించగలరని తెలిపారు.

## వివిధ ప్రాంతాల వినాయక చవితి ఉత్సవాలను పరిశీలించిన దామా

అల్లిపురం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త



వినాయక చవితి పండుగలో భాగంగా అన్నసమారాధన సందర్భంగా రాష్ట్ర అదనపు కార్యదర్శి, 86వ వార్డు వైసీపీ ఇన్‌చార్జి దామా సుబ్బారావు కూర్మనపాలెం, రాసాలమ్మ కాలనీ, ఎన్టీఆర్ కాలనీ, శివసాయినగర్, దువ్వాడ సెక్టర్ 2 కాలనీలలో జరుపుతున్న వినాయక ఉత్సవాలను తిలకించి శ్రీ వినాయక స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం జరిగిన అన్నసమారాధన లో పాల్గొనడం జరిగింది. ఈకార్యక్రమంలో వార్డు ప్రెసిడెంట్ మెడికల్ బాబు, చేగొండి శ్రీను, పట్నాయక్, మేస్త్రి శ్రీను, యోహాన్, రెడ్డివర్మ, పరదేశి, చిట్టి దేవుడు, గుండాసు రాజు, దేవా, పండు, బాల, కాసిం, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



## వినాయక చవితి నవరాత్రి మహోత్సవంలో పాల్గొన్న కెకె రాజు

అల్లిపురం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త



వినాయక చవితి నవరాత్రి మహోత్సవంలో భాగంగా ఉత్తర నియోజకవర్గం లో పలు మండపాలు సందర్శించి శ్రీ వినాయక స్వామివారిని దర్శించుకొని అన్నసమారాధన కార్యక్రమంలో ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు పాల్గొన్నారు. 55వ వార్డు తాటిచెట్లపాలెం శ్రీ సాక్షి గణపతి ఆలయం వద్ద ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. 55వ వార్డు తాటిచెట్ల పాలెం రెడ్డిలవీధి ట్రాన్స్ఫర్మర్ కింగ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న శ్రీ వరసిద్ది వినాయక నవరాత్రి మహోత్సవంలో పాల్గొన్నారు. 26వ వార్డు రామక్రిష్ణ నగర్ చాకలిపేట న్యూ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో జరిగిన అన్నసమారాదన నిర్వహించారు. 25వ వార్డు సీతంపేట, శ్రీహరివీధిలో మువ్వల సంతోష్ ఆధ్వర్యంలో జరిగిన అన్నసమారాధన ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్లు ఆళ్ల లీలావతి, శ్రీనివాస్, కె వి యస్ శశికళ, వార్డు మాజీ కార్పొరేటర్ పోతు సత్యనారాయణ, 45వార్డు అధ్యక్షులు పైడి రమణ, సింహాచలం దేవస్థానం బోర్డు సభ్యులు సంపంగి శ్రీను, డైరెక్టర్లు ఆళ్ళ శివ గణేష్, ప్రసాద్ సీనియర్ నాయకులు అండటి శైలేష్, తిరుపతిరావు, యడ్ల శ్రీనివాస్‌రెడ్డి, గణేష్, గాలి ప్రసాద్, యన్ కుమార్, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## కొప్పరపు కవులకు ఘన నివాళులు

### వారి సేవలు అజరామరం

అల్లిపురం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త



ఆశుకవి పద్య పితామహులు, కొప్పరపు కవుల కళాపీఠం 20వ వార్షికోత్సవం శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా బీచ్ రోడ్డులో ఉన్న కొప్పరపు కవుల విగ్రహాలకు అధికార భాషా సంఘం అధ్యక్షుడు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, జస్టిస్ కేజీ శంకర్, కొప్పరపు కవుల కళా పీఠం వ్యవస్థాపక అధ్యక్షుడు మాశర్మ, అప్పన్న ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు తదితరులంతా పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వీరంతా మాట్లాడుతూ కొప్పరపు కవుల గొప్పతనాన్ని తెలియజేశారు. గంటలకు 500కు పైగా పద్యాలను ఆలపించిన గొప్ప మహోన్నతులని అన్నారు. అటువంటి వ్యక్తుల పేరిట క్రమం తప్పకుండా అన్ని వేడుకలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ముందుగా ఆయన వారి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు.

## దివి గ్రాండ్ బే హోటల్ ఘనంగా ఓనమ్ ఫెస్టివల్

అల్లిపురం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త



వెల్‌కమ్ హోటల్ బై ఐటిసి హోటల్స్, దివీ గ్రాండ్ బే హోటల్ నందు శుక్రవారం ఓనమ్ ఫెస్టివల్ ఘనంగా నిర్వహించారు. కేరళలలో అతిపెద్ద పండుగలలో ఓనమ్ పండుగ ఒకటి, సంప్రదాయ పద్ధతిలో హార్వెస్ట్ గా పిలుస్తారు. ఓనమ్ ఫెస్టివల్ కి కింగ్ మహాబలి ఓనమ్ రోజు కేరళా రాష్ట్రాన్ని సందర్శించారని నమ్ముతారు. కేరళాలలో క్యాలెండర్‌లో సింగమ్ నెలలో ఓనమ్ అనే పండుగను నిర్వహిస్తారు. సాధారణంగా ఆగస్టు, సెప్టెంబర్ నెలలో ఓనమ్ ని జరుపుకుంటారు. ఈకార్యక్రమాలు 10రోజులు వుంటుంది మొదటిరోజు ఆతమ్ అని, ఆఖరి రోజు తిరునమ్ లు బాగా చేసుకుంటారు. దివి గ్రాండ్ బే హోటల్ నుందు ఓనమ్ సంధ్యా కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం 10రకాల వంటకాలతో విశాఖ ప్రజలను ఆనందింపచేసారు. ఇందులో అలియాన్, కూట్ కర్రి, వలన్, ఆతమ్, కాలమ్, పంపికిన్ ఎలసరీ వంటి కేరళా వంటకాలతో , చట్నీలు పైనాఫిల్ చట్నీ, పులియింజి వంటి వాటితో ఓనమ్ పండుగను నిర్వహించారు. ఈకార్యక్రమంలో చేసిన వంటకాలు అన్ని కేరళా ఫీస్ట్‌కి ఛెఫ్ షెఫ్ హమీద్, ఎన్ మురళీ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల తిరుపతి వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న ముత్తంశెట్టి



భీమునిపట్నం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

భవాని మాల విరమణ చేసిన తరువాత శుక్రవారం ఉదయం తిరుమల తిరుపతి దేవస్థానంలో కొలువైన శ్రీ వెంకటేశ్వరస్వామిని భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు, మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, వారి తనయుడు అవంతి విద్యాసంస్థలు వైస్ చైర్మన్ శివనందీష్‌దర్శించుకున్నారు. ముందుగా శ్రీ వెంకటేశ్వరస్వామి వారికి విశేష పూజలు నిర్వహించి అనంతరం వేద పండితులు మద్య ఆ దేవదేవుని ఆశ్వీర్వాదాలు పొందారు. ఆ దేవదేవుని దయ, కృప వలన 2024లో తిరిగి రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం రావాలని కోరుకున్నారు.

## గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కన్నబాబు

యలమంచిలి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త



యలమంచిలి నియోజకవర్గం అచ్యుతాపురం మండల నరేంద్రపురం, మల్లవరం, పుప్పవరం గ్రామంలో ఎలమంచిలి శాసన సభ్యులు యు.వి.రమణమూర్తి రాజు (కన్నబాబు), మాజీ డిసిసిబి చైర్మన్ యు.సుకుమార్ వర్మ (తేజ) కలిసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఇంటికీ తిరుగుతూ జగనన్న మూడేళ్ల పాలనలో వారి కుటుంబాలకి అందిన లబ్ధి గురించి వివరించారు. గ్రామ ప్రజలు ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పధకాల ద్వారా సంతృప్తి గా ఉన్నామని తెలిపారు. గ్రామంలో కొంతమంది ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చిన పలు సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.



వుప్పవరం గ్రామంలో అంగన్వాడీ స్కూల్ నందు చిన్నపిల్లలకు ఎమ్మెల్యే కన్నబాబు చేతుల మీదుగా భోజనం ప్లేట్లు మంచినీటి గ్లాసులు అందించారు. అదే విధంగా ఉప్పవరం గ్రామంలో ఇటీవల ప్రారంభోత్సవం అయిన సాయిబాబా ఆలయాన్ని సందర్శించి శిలాఫలకాన్ని ప్రారంత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ బాబా కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన సందర్భంగా ఎమె మ్మెల్యే కన్నబాబు కి తేజ ని శాలువాతోను పూల గుచ్ఛంతోను , జ్ఞాపికను ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ నూతన విక్రేతల అమ్మకాల రుసుములో యాభైశాతం రాయితీ

### 28 నుంచి అక్టోబర్ 26 వరకు రిజిస్టర్ అవకాశం



అల్లిపురం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

రాష్ట్రంలో కొత్త విక్రేతలు తమ ప్రయాణాన్ని ప్రారంభించడానికి అమెజాన్ ఇండియా ద్వారా తాము జరిపిన అమ్మకాల రుసుములో యాభైశాతం రాయితీ పొందేందుకు అవకాశం కల్పిస్తున్నట్టు అమెజాన్ ఇండియా ఫుల్‌ఫిల్ మెంట్ ఛానల్స్ డైరెక్టర్ వివేక్‌సోమారెడ్డి చెప్పారు. నగరంలోని ఒక ప్రముఖ హోటల్ నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈనేపధ్యంలో ఆయన మాట్లాడుతూ తమ వ్యాపారాన్ని విస్తరించడానికి సహాయపడటానికి ఆగస్టు 28నుంచి అక్టోబర్ 26 వరకు అమెజాన్ డాట్ ఇన్ లో రిజిస్టర్ చేసుకొని, 90రోజుల్లోపు లాంఛ్ చేసే కొత్త విక్రేతలు అందరూ కూడా అన్ని కేటగిరిల్లో అమ్మకపు రుసుముపై 50శాతం మినాహాయింపు పొందడానికి అర్హులని తెలిపారు.ఇది మొత్తం అమ్మకాల్లో ఒక శాతమని కొనుగోలుదారుడు చెల్లించే ధరపైనే ఉంటుందన్నారు. ఏపీ కు చెందిన 15వేల మందికి పైగా అమ్మకందారులు, భారతదేశానికి చెందిన ఇతర విక్రేతలు ఈ పండుగ సీజన్‌తో ప్రయోజన పొందుతారన్నారు.

## వేడుకగా ముగిసిన నవరాత్రి మహోత్సవాలు

అల్లిపురం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త



జాతీయ రహదారి ఆంధ్రజ్యోతి కార్యాలయం ప్రక్కన గల శ్రీ లక్ష్మీ వినాయకస్వామివారి ఆలయంలో వినాయక చవితి నవరాత్రి మహోత్స వాలు మహా పూర్ణాహుతితో ఘనంగా ముగిశాయి. ఈసందర్భంగా ఆలయ అర్చకులు గురుపాద సేవా సమితి గురుదేవులు శైవాగమ పండితులు బాలానంద శివాచార్యర్ జగదాంబ దంపతులను ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు అందజేశారు. తొమ్మిదిరోజులపాటు సాంస్కృతిక కార్యక్రమాలకు వ్యాఖ్యాతగా వ్యవహరించిన ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ వ్యవహరించారు. ముగింపు ఉత్సవానికి ముఖ్యఅతిధిగా వంకాయల సన్యాసిరాజు హాజరైయారు. వీరితోపాటు యూఎస్ శర్మ, డివి వర్మ, పి వేణుగోపాల్ రాయల్, మహిళా సభ్యులు గురుపాద సేవా సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు వేదికపై నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అందర్నీ అలరించాయి.

## ఉడాన్ వేదికపై చేరుతున్న సుప్రసిద్ధ ఎఫ్‌ఎంసీజీలు

అల్లిపురం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

భారతదేశంలో అతిపెద్ద బీ 2 బీ ఈకామర్స్ వేదిక ఉడాన్ గత ఆరు నెలల కాలంలో తమ ప్లాట్‌ఫామ్‌పై 150కు పైగా సుప్రసిద్ధ ఎఫ్‌ఎంసీజీ బ్రాండ్ల చేరాయని వెల్లడించింది. ఈ బ్రాండ్లు చేరడంతో ఉడాన్ వేదికపై ఎఫ్‌ఎంసీజీ విభాగంలో ఉన్న బ్రాండ్ల సంఖ్య 250కు చేరుకుందని ఉడాన్ ఎఫ్‌ఎంసీజీ బిజినెస్ హెడ్ ఎఫ్‌ఎంసీజీ బిజినెస్ వినయ్ శ్రీవాస్తవ చెప్పారు. భారత్‌లోని చిరు వ్యాపారులు కిరణా స్టోర్లకు ఇవి తమ సేవలను అందించనున్నాయన్నారు. గత ఆరునెలల కాలంలో ఈ వేదికపై చేరిన ఎఫ్‌ఎంసీజీ బ్రాండ్ల లో సిప్లా హెల్త్, పెర్‌ఫెట్టీ వాన్ మిల్లీ, రేనాల్డ్స్ పిడిలైట్ మొదలైనవి ఉన్నాయన్నారు. ఈ ఎఫ్‌సీఎంజీ విభాగం ప్రస్తుతం 1200 నగరాలలో సేవలందిస్తుంటే దానిని 1500నగరాలకు త్వరలోనే విస్తరించనున్నామని చెప్పారు.

## ఈ-ప్రొక్యూర్‌మెంటు, సీల్డ్ టెండర్ పిలిచిన శ్రీకనకమహాలక్ష్మీ దేవస్థానం

అల్లిపురం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త



శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానంకు అవసరమగు రసవర్గములు 6నెలలకు గాను అక్టోబర్ 1వ తారీఖు నుంచి మార్చి 31 2023 వరకు సప్లై పొందుటకు ఈ-ప్రొక్యూర్‌మెంటు, సీల్డ్ టెండర్‌లు పిలిచి శుక్రవారం సాయంత్రం టెండర్లు 3ధాఖలు అయినవి అని ఈ టెండర్లు ఆలయ కార్యనిర్వహాణాధికారిణి కె శిరీషా, విశాఖపట్నం దేవదాయ ధర్మదాయ శాఖ నుంచి డిప్యూట్ చేయబడిన గ్రేడ్-1 కార్యనిర్వహాణాధికారిణి నీలిమా, వారి పరివేక్షణలో, ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ కె సింహాచలం, ధర్మకర్తలు బొదిలపాటి సత్యరూపవాణి, ఏం ధనలత, బి వెంకటరత్నం,ఎస్ సతీస్, వి.మారుతి ప్రసాద్, ఎన్ఎస్ఎస్ సుబ్రహ్మణ్యం, ఎస్ సురేష్ ప్రత్యేక ఆహ్వానితులు ఏ వి రామకృష్ణరావు, ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి వి.రాంబాబు సమక్ష ంలో నిర్వహించుట జరిగింది.

## ఫిర్యాదుపై విచారణ

నక్కపల్లి,సెప్టెంబర్9, ప్రభాతవార్త



మండల కేంద్రమైన ఎఫ్‌సి గోదాములో బియ్యం పక్కదారి పట్టిందని, రికార్డులు తారుమారు చేశారని స్పందనలో అందిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టారు. శుక్రవారం ఎస్పీ గోదాము వద్ద సివిల్ సప్లై జిల్లా మేనేజర్ శ్రీలత విచారణ చేపట్టారు. ఈ అక్రమాలపై స్పందనలో ఫిర్యాదు చేసిన మండల ఆర్టీఐ కన్వీనర్ పోలినాటి వీరబాబు సమక్షంలో విచారణ చేపట్టారు. ఆ సరుకుల తరలింపుపై జేసి కల్పన కుమారి ఆదేశాల మేరకు విచారణ చేపట్టడం జరిగిందని ఆ మేరకు నివేదికను రికార్డులు పరిశీలించిన మీదట అందించడం జరుగుతుందని ఫిర్యాదు చేశారు. ప్రధానంగా ఈ సివిల్ సప్లయ్ గోదాములో ఎఫ్‌సి మేనేజర్ శ్రీలత, డీలర్లు, అధికారుల సమక్షంలో ఈ విచారణ నిర్వహించారు. విలేఖరులతో ఆమె మాట్లాడుతూ, ఈ విచారణ నివేదికను జాయింట్ కలెక్టర్‌కు అందజేస్తామని స్థానిక విలేఖరులకు తెలిపారు.

## ర్యాగింగ్‌పై విద్యాసంస్థలు అప్రమత్తంగా ఉండాలి

### గీతం దంత కళాశాలలో డిసిఐ సభ్యుడు

రుషికొండ, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త



విద్యార్థులను శారీరకంగా మానసికంగా కుంగి పోయే స్థితికి తీసుకు వెళ్ళి భవిష్యత్తున నాశనం చేసేందుకు దారితీస్తున్న ర్యాగింగ్ సంస్కృతి పెరగకుండా విద్యాసంస్థలు అప్రమత్తంగా ఉండాలని భారత దంత వైద్య మండలి (డిసిఐ) సభ్యుడు డాక్టర్ మహబూబ్ షేక్ సూచించారు. గీతం దంత వైద్య కళాశాల మరియు ఆసుపత్రిలో ర్యాగింగ్ చట్లాపై శుక్రవారం నిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. 1970సంవత్సరంలో సుప్రీం కోర్టు ప్రత్యేక చట్టాన్ని తీసుకువచ్చింద న్నారు. ఇప్పటి వరకు దేశంలో 2700రా ్యగింగ్ కేసులు నమోదు కాగా 1300 మంది విద్యార్థులు శిక్షకు గురయ్యారని ఆయన తెలిపారు. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి) డెంటల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (డిసిఐ) తదితర సంస్థలో ర్యాగింగ్ నిరోధానికి ప్రత్యేక ఫిర్యాదు విభాగాన్ని వెబ్‌సైట్‌ను మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చాయన్నారు. కళాశాలలో చేరే జూనియర్‌లకు సీనియర్ విద్యార్థులు మార్గదర్శకంగా ఉండాలి తప్ప ర్యాగింగ్ ద్వారా చదువు మానే స్థితికి తీసుకువెళ్ళ కూడదన్నారు. విద్యా సంస్థలు జూనియర్ విద్యార్థులతో నిరంతరం సమావేశాలు నిర్వహణతో పాటు సీనియర్ విద్యార్థులతో సాంస్కృతిక క్రీడా కార్యక్రమాలు నిర్వహించి స్నేహపూర్వక సంబంధాలు నెలకొనేలా చేయాలన్నారు. గీతం దంత వైద్య కళాశాల ఆసుపత్రి ప్రిన్సిపాల్ డాక్టర్ డి ఎస్ రాజు మాట్లాడుతూ విద్యార్థుల మద్య సంబంధాలు జీవితాంత గుర్తుంచుకునేలా భవిష్యత్తు ఎదుగుదలకు దోహదపడేలా ఉండాలన్నారు. గీతం స్కూల్ ఆఫ్ లా నిపుణునడు ఆస్టిల్ ర్యాగింగ్ చట్టాలను వివరించారు. కార్యక్రమంలో గీతం దంత కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ వై.రవిశంకర్, డాక్టర్ కె వి ప్రభాకర్, సీనియర్ డాక్టర్‌లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గీతంలో విదేశీ వర్సిటీల అవగాహన సదస్సు

రుషికొండ, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త



అమెరికా, యుకేలలోని ప్రముఖ విశ్వవిద్యాలయాలు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో శుక్రవా రం సంయుక్తంగా అవగాహన సదస్సును నిర్వహించారు. గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ ఏర్పాటు చేసిన ఇంటర్నేషనల్ కేంపస్ కనెక్ట్ కార్యక్రమంలో భాగంగా విదేశీ విద్యాలయాల ప్రతినిధులు, పాల్గొని తాము అందిస్తున్న కోర్సుల వివరాలను తెలియజేశారు. అమెరికా కు చెందిన నార్త్ ఈస్టన్ యూనివర్సిటీ జార్జి మాసెన్ యూనివర్సిటీ, శాన్‌జోన్ స్టేట్ యూనివర్సిటీ, సెంయిట్ లూయిస్ యూనివర్సిటీ, యూనివర్సిటీ ఆఫ్ న్యూ హ్యాంప్ షైర్‌లతో పాటు యు కె కు చెందిన యూనివర్సిటీ ఆఫ్ చెస్టర్, యూనివర్సిటీ ఆఫ్ పోర్ట్స్‌మౌత్, ఇటలీ విశ్వవిద్యాలయాలు ఈ సదస్సులో పాల్గొన్నాయని గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ రవికాంత్ తెలిపారు. త్వరలో కెనడా, ఐర్లాండ్ విశ్వవిద్యాలయాలతో సదస్సు ఏర్పాటు చేస్తామన్నారు.

## ఎన్ఎస్ఎస్‌పై గీతం నర్సింగ్ విద్యార్థులకు అవగాహన

రుషికొండ, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త



జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ప్రపంచంలోనే అతి పెద్ద యువ సేవా విభాగంగా పేరు పొందిందని, విద్యార్థి దశలో యువతకు దేశం పట్ల సమాజం పట్ల బాధ్యతను గుర్తు చేయడంలో ఎన్ఎస్ఎస్ కీలక పాత్ర పోషిస్తోందని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎ శ్రీనివాస్ పేర్కొన్నారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ నర్సింగ్ లో నూతన విద్యార్థులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో శుక్రవారం ఆయన పాల్గొని ప్రసంగించారు. సమాజ సేవకు పరిధులు లేవని గీతం విద్యార్థులు పల్స్ పోలియో, స్వచ్ఛభారత్, అటవి సంరక్షణ, గ్రామాలను పాఠశాలలను దత్తతకు స్వీకరించడం వంటి కార్యక్రమాల ద్వారా ప్రత్యేకగుర్తింపు పొందారని ఆయన తెలిపారు. ఇంజనీరింగ్, లా, ఆర్కిటెక్చర్, ఎంబిబిఎస్,ఫార్మశీ వంటి కోర్సులు అభ్యసిస్తున్న విద్యార్థులు ఎన్ఎస్ఎస్ వలంటీర్లుగా తమ పేర్లను నమోదు చేసుకోవడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ప్రస్తుతం గీతంలో వెయ్యి మంది ఎన్ఎస్ఎస్ వలంటీర్లు వివిధ సమాజ సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటున్నారని తెలిపారు. గీతం నర్సింగ్ విద్యార్థులు ఎన ఎస్ఎస్ ద్వారా సేవా కార్యక్రమాలకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. గీతం స్కూల్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి లక్ష్మమ్మ మాట్లాడుతూ గ్రామాలలో వైద్య శిభిరాల నిర్వహణ, డెంగ్యు వంటి వ్యాధులపై అవగాహన, తల్లిపాల ప్రాధాన్యత, నేత్రదానం ప్రాధాన్యతపై పలు కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు కార్యక్రమంలో నర్సింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ టి మాలతి తదితరులు పాల్గొన్నారు.


APGVB

**ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్**

రిటైల్ అస్సెట్స్, స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ సెంట్రలైజ్డ్ క్రెడిట్ సెంటర్, విశాఖపట్నం.
ఫోన్ : 8331019298. ఇ-మెయిల్ : rasmec9906@apgvbank.in

**ముందస్తు అమ్మకం ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్స్ లోని రూల్ 8(5) & (6) నిబంధనల అనుసరించి జారీ చేయడమైనది. సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ నిబంధనలు), 2002 యొక్క రూలు 3 తో కలిపి చదవబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొంటూ జారీ చేయబడినది.

ఈ దిగువ చెప్పబడిన ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) మా బ్రాంచీల నుండి ఈ దిగువ చెప్పబడిన ఋణసౌకర్యములను వినియోగించుకొన్నారు. వారిచే బకాయి మొత్తములను మరియు వడ్డీతో కలిపి తిరిగి చెల్లింపులో విఫలమైనారు. వారిచే తనఖా ఉంచబడిన హామీ ఆస్తులను ఈ దిగువ చెప్పబడిన తేదీల యందు సంబంధిత అధీకృత అధికారి స్వాధీనత చేసికొనియున్నారు. ఋణసౌకర్యములు, ఖాతా సంఖ్య, బకాయిలు మొత్తములు, హామీ ఆస్తులు మరియు స్వాధీనత తేదీల యొక్క వివరములు ఈ దిగువ చెప్పబడినవి.

| | |
|---|---|
| 1) | **ఋణగ్రహీత / హామీదారు పేర్లు మరియు చిరునామా : 1) శ్రీ ముల్లపూడి రమేష్, తండ్రి. ఎమ్. రుద్రయ్య,** డి.నెం.1-55, బురుగుపల్లి పోస్ట్, యలమంచిలి, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-534266. **మరియు :** ఫ్లాట్ నెం.1, ఫ్లాట్ నెం.జి-4, క్రింది అంతస్తు, జ్యోతి ఎన్‌క్లేవ్, దుప్పితుర్రు గ్రామం, అచ్యుతాపురం మండలం, యలమంచిలి, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్. **మరియు :** డి.నెం.2-1-736/బి, షంషిగూడ, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072 **(దరఖాస్తుదారు)** <br> **2) శ్రీ బండారు వి.వి.ఎస్ గుప్త కుమార్, తండ్రి. బండారు త్రినాథ్ రావు,** ఇ.నెం.4-50/ఎ, వైశ్యా వీధి, లాలం కోడూరు, రాంబిల్లి మండలం, విశాఖపట్నం-531011. **(హామీదారు)** <br> **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, కూర్మన్నపాలెం బ్రాంచి, విశాఖపట్నం యొక్క అధీకృత అధికారి డిమాండ్ నోటీసు తేది.09.08.2021** న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా **ఋణసౌకర్యములు & ఖాతా నెంబర్లు :** హెచ్.ఎల్ - ఖాతా నెం. **73161635967 చెల్లించవలసిన బకాయి మొత్తం : తేది.06.08.2021** నాటికి **రూ.13,05,118/- (అక్షరాల పదమూడు లక్షల ఐదు వేల నూట పద్దెనిమిది రూపాయలు మాత్రమే) + తేది.07.08.2021** నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో కలిపి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది. <br> **స్వాధీనత తేది & పేపర్ ప్రచురణ తేది : స్వాధీనత తేది.19.05.2022 మరియు తేది.22.05.2022 న (ది టైమ్స్ ఆఫ్ ఇండియా మరియు వార్త దినపత్రికలో)** ప్రచురించడమైనది. <br> తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తిపై గల **తేది.09.08.2021** న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తి విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును. <br> **తనఖా పెట్టిన స్థిరాస్తి వివరములు :** విశాఖపట్నం, యలమంచిలి, అచ్యుతాపురం మండలం, దుప్పితుర్రు గ్రామం, సర్వే నెం.42 మరియు 51-1 నందు ఉన్న 833 చ॥గ॥లు విస్తీర్ణం గల జ్యోతి ఎన్‌క్లేవ్ అను పిలవబడే భవనం నందు ఫ్లాట్ నెం.1 తో నిర్మించబడినది మరియు 41.65 చ॥గ॥లు విస్తీర్ణం అనుభోక్త వాటాతో కలదు (833.0 చ॥గ॥లు విస్తీర్ణంలో) మరియు కార్ పార్కింగ్ ఏరియాతో (అన్ని కామన్ ఏరియాలతో కలిపి) 1000 చ॥అ॥లు బిల్టప్ ఏరియాతో, గ్రౌండ్ ఫ్లోర్‌లో ఫ్లాట్ నెం.జి-2 తో ఉన్న సెమీ-ఫినీషడ్ ఆస్తి **మొత్తం భూమి హద్దులు : తూర్పు :** ఫ్లాట్ నెం.2, **పడమర :** టి.నాగమణి యొక్క భూమి, **ఉత్తరం :** ఇతరుల భూమి, **దక్షిణం :** 40'-0" అ॥ల వెడల్పు రోడ్డు. **గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న ఫ్లాట్ నెం.జి-2 యొక్క హద్దులు : తూర్పు :** ఓపెన్ టు స్కై, **పడమర :** మెట్లు & కారిడార్, **ఉత్తరం :** ఓపెన్ టు స్కై, **దక్షిణం :** ఓపెన్ టు స్కై |
| 2) | **ఋణగ్రహీత / హామీదారు పేర్లు మరియు చిరునామా : 1) శ్రీ వాసంశెట్టి శ్రీనివాస్, తండ్రి. వి. సాయిబాబు.** డి.నెం.16-301/1, చిన్న గుల్లపాలెం, కొత్తపేట మండలం, తూర్పు గోదావరి జిల్లా-533223. **మరియు :** C/o. సోని ఫుడ్ వర్క్స్, ఇంటి నెం. 2-23/522/47, తులసి నగర్, హెచ్.ఎమ్.టి కాలనీ, కూకట్‌పల్లి, మేడ్చల్, హైదరాబాద్-500072 **(ధరఖాస్తుదారు).** <br> **2) శ్రీ బండారు వి.వి.ఎస్. గుప్త కుమార్, తండ్రి. బండారు త్రినాథ రావు,** హెచ్.నెం.4-50/ఎ, వైశ్యా వీధి, లాలం కోడూరు, రాంబిల్లి మండలం, విశాఖపట్నం-531011 **(హామీదారు)** <br> **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, కూర్మన్నపాలెం బ్రాంచి, విశాఖపట్నం యొక్క అధీకృత అధికారి డిమాండ్ నోటీసు తేది.08.07.2021** న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా **ఋణసౌకర్యములు & ఖాతా నెంబర్లు :** హెచ్.ఎల్ - ఖాతా నెం. **73161631032 చెల్లించవలసిన బకాయి మొత్తం : తేది.07.07.2021** నాటికి **రూ.14,14,039/- (అక్షరాల పద్నాలుగు లక్షల పద్నాలుగు వేల ముప్పై తొమ్మిది రూపాయలు మాత్రమే) + తేది.08.07.2021** నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో కలిపి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది. <br> **స్వాధీనత తేది & పేపర్ ప్రచురణ తేది : స్వాధీనత తేది.21.01.2022 మరియు తేది.25.01.2022 న (ది టైమ్స్ ఆఫ్ ఇండియా మరియు వార్త దినపత్రికలో)** ప్రచురించడమైనది. <br> తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తిపై గల **తేది.08.07.2021** న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తి విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును. <br> **తనఖా పెట్టిన స్థిరాస్తి వివరములు :** విశాఖపట్నం, యలమంచిలి, అచ్యుతాపురం మండలం, దుప్పితుర్రు గ్రామం, సర్వే నెం.42 మరియు 51-1 నందు ఉన్న 833 చ॥గ॥లు విస్తీర్ణం గల జ్యోతి ఎన్‌క్లేవ్ అను పిలవబడే భవనం నందు ఫ్లాట్ నెం.1 తో నిర్మించబడినది మరియు 41.65 చ॥గ॥లు విస్తీర్ణం అనుభోక్త వాటాతో కలదు (833.0 చ॥గ॥లు విస్తీర్ణంలో) మరియు కార్ పార్కింగ్ ఏరియాతో (అన్ని కామన్ ఏరియాలతో కలిపి) 1000 చ॥అ॥లు బిల్టప్ ఏరియాతో, నాల్గవ అంతస్తులో ఫ్లాట్ నెం.402 తో ఉన్న సెమీ-ఫినీషడ్ ఆస్తి **మొత్తం భూమి హద్దులు : తూర్పు :** ఫ్లాట్ నెం.2, **పడమర :** టి.నాగమణి యొక్క భూమి, **ఉత్తరం :** ఇతరుల భూమి, **దక్షిణం :** 40'-0" వెడల్పు గల రోడ్డు. **నాల్గవ అంతస్తులో ఉన్న ఫ్లాట్ నెం.402 హద్దులు : తూర్పు :** ఓపెన్ టు స్కై, **పడమర :** కారిడార్, **ఉత్తరం :** ఓపెన్ టు స్కై, **దక్షిణం :** ఓపెన్ టు స్కై |

తేది : 09.09.2022, ప్రదేశం : విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్

## ఈ క్రాప్ నమోదు పరిశీలించిన అధికారులు



ఎస్.రాయవరం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పంట నమోదు కార్యక్రమ తీరును పరిశీలించేందుకు తహశీల్దార్, మండల వ్యవసాయాధికారి లింగరాజుపాలెం, పెద ఉప్పలం గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఈ పంట నమోదు, తద్వారా పనితీరు. నమెదు చేసిన వివరాలు పరిశీలించారు. పంట వేసిన ప్రతి ఒక్క రైతు వివరాలను సక్రమంగా నమోదు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. మండల వ్యవసాయాధికారిణి సౌజన్య మాట్లాడుతూ ఈ క్రాప్ నమోదుని స్థానిక గ్రామ రైతు భరోసా కేంద్రంలో నమోదు చేసుకోవాలని అలా నమోదు చేసుకోవడం వల్ల రైతులకు ఉచిత పంటల బీమా సున్నా వడ్డీకే రుణాలు తదితర ప్రయోజనాలు కలుగుతాయని తెలిపారు. ఇప్పటి వరకు మండల పరిధిలో 9600 మంది రైతులకు అలాగే ప్రత్యేకంగా వరి పంటకు గాను 8300 ఎకరాలు, అన్ని పంటలకు కలిపి 13500 ఎకరాల నమోదు జరిగిందని ఆమె తెలిపారు. వీరి వెంట రెవెన్యూ, వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్య నివారణపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ఎస్.రాయవరం సెప్టెంబర్ 9 ప్రభాతవార్త



ఇటీవల ప్రపంచ వ్యాప్తంగా ఆత్మహత్యలపై జరుగుతున్న సర్వేల్లో యువత పలు కారణాలతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తెలిపారు. ఈ అంశం మీద స్థానిక ఎస్.రాయవరం మండల పోలీసులు అడ్డరోడ్డులో గల ఎస్‌వివిఎస్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ ప్రసాదరావు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణాలు వాటి నివారణకు చేపట్టే చర్యలపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ రాము, అధ్యాపకులుపోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంఇవోను సత్కరించిన ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు



నక్కపల్లి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

జిల్లా ఉత్తమ విద్యాశాఖాదికారిగా ఉపాధ్యాయ దినోత్సవము సందర్భంగా అవార్డు అందుకున్న ఎంఇవో డివిడి ప్రసాదును ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యే గొల్లబాబూరావులు ఘనంగా సత్కరించారు. నక్కపల్లి హైస్కూల్ లో జరిగిన సన్మాన కార్యక్రమంలో డివిడి ప్రసాదును ఎమ్మెల్యేఓ పాటు ఎంపిపి రత్నం, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, నాయకులు జనపరెడ్డి శేషారత్నం, ఉపసర్పంచ్ వీసంరాజు, వైకాపీ నాయకులు శీరం నరసింహామూర్తి, చైర్మన్ కర్రి పద్మ, నవరవవాడ రాజుశర్మ లు ఉన్నారు.

## ఉత్తమ వైద్యుడుగా అవార్డు అందుకున్న మజ్జి

నక్కపల్లి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర జిల్లాలో అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం గొడిచెర్ల కంటి వైద్య నిపుణులు కంటి వూద శిబిరాలతో పాటు శస్త్ర చికిత్సల్లో ఉత్తమ ప్రతిభ చూపించడం పట్ల కంటి వైద్య నిపుణులు మజ్జి గణపతిరావుకు ఉత్తరాంధ్రలో బాగంగా అవార్డు లభించింది, 37 వ జాతీయ నేత్రోదాన పక్షోత్సవాల్లో భాగంగా గురువారం జిల్లా అంధత్వ నివారణ అధికారి డా॥రమణకుమార్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ మేరకు మజ్జి గణపతిరావు నే గొడిచెర్ల వైద్యాధికారి డా॥ కిషోర్ కుమార్, సూపర్నెండింట్ డా॥ రవికిరణ్ అభినందించారు.

## ఘనంగా వినాయక నిమజ్జనం



ముంచంగిపుట్టు సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

ముంచంగిపుట్టు మండల కేంద్రంలోని ఏనుగురాయి పంచాయతీ జంగం సరియా గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయకుని నవరాత్రులు పూజలు నిర్వహించి, శుక్రవారం గ్రామం నుంచి మండల కేంద్రం మీదుగా విగ్రహానికి బాజా భజంత్రీలతో , దింసా నృత్యాలు, టపాసుల మోతతో ఊరేగింపు నిర్వహించారు. సర్పంచ్ నరసింగరావు ఎంపీటీసీ సుబ్బలక్ష్మీ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో లడ్డు వేలం పాట నిర్వహించారు. అనంతరం సుజన కోట మత్స్య గెడ్డ ఒడ్డున విగ్రమాన్ని నిమజ్జనం చేసారు. ఎటువంటి సంఘటనలు జరగకుండా పోలీసులు అడుగు అడుగునా గస్తీ నిర్వహించారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్‌మేళా

యలమంచిలి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త



యలమంచిలి పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో జాబ్ మేళాను స్థానిక ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు, అనకాపల్లి జిల్లా పార్లమెంటు సభ్యురాలు సత్యవతి మాజీ డీసీసీబి చైర్మన్ సుకుమార్ వర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కన్నబాబు రాజు మాట్లాడుతూ మహానేత రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అచ్చుతాపురం ఎస్‌సిజెడ్‌లో పరిశ్రమలను ప్రారంభించారు. ఆ మహానేత పుణ్యమా అంటూ ఇప్పటి వరకు సుమారు 15 వేల మందికి ఉపాధి కలిగిందని పరిశ్రమలు స్థాపించే ముందు అగ్రిమెంట్ ప్రకారం మొత్తం 55 వేల మందికి ఉపాధి అవకాశాలు కల్పించాలి ఆ ఉపాధి అవకాశాలు కూడా స్థానికంగా ఉండే వారికి కల్పించాలని ప్రస్తుతం 21 వేల మందికి ఉపాధి అవకాశాలు కల్పించారు. ఇంకా 34 వేల మందికి ఉపాధి అవకాశాలు కల్పించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిరుద్యోగ సమస్య లేకుండా ఎక్కడ అవకాశాలు ఉంటే అక్కడ వెంటనే భర్తీ చేసే విధంగా నిరుద్యోగ సమస్య పూర్తిగా తొలగించాలనే సంకల్పంతో ప్రతీ నియోజకవర్గంలో జాబ్‌మేళాను నిర్వహిస్తున్నారు. ఇక్కడ పరిశ్రమల వారు ఎక్కడ నిర్వహిస్తున్న జాబ్ మేళాను అభ్యర్థులు ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు. ప్రస్తుతం అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గంలో పలు కంపెనీలు ప్రారంభం అవుతున్నాయని దీని వల్ల ఈ జిల్లాలోనే ఆ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని దీని ద్వారా నిరుద్యోగ సమస్య తీరుతుందని తెలిపారు. అనంతరం మాజీ డీసీసీబీ చైర్మన్ మాట్లాడుతూ యువత ఇలాంటి జాబ్ మేళాను ఉపయోగించుకోవాలని ప్రతీ నిరుద్యోగుల అవకాశాలను పెంపొందించుకోవాలంటే ఇలాంటి జాబ్ మేళాలోని తన నైపుణ్యాన్ని ప్రదర్శించి మంచి ఉద్యోగం సంపాదించుకునే అవకాశం కలుగుతుందని దీనిని ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయ్‌మెంట్ అధికారి జిల్లా ఎంప్లాయ్‌మెంట్ అధికారి ఉమాదేవి, కళ్యాణి, చాముండేశ్వరరావు సిఐ గఫూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు గుప్త యలమంచిలి వైసీపీ టౌన్ అధ్యక్షులు దొర, కౌన్సిలర్లు, జాబ్‌మేళ ఎమ్మెల్యే ఎంపీ వివిధ కంపెనీలకు చెందిన ప్రతినిధులు, అభ్యర్థులు పాల్గొన్నారు. యలమంచిలి పట్టణంలో గురజాడ అప్పారావు డిగ్రీ కళాశాల ఆవరణలో జరిగిన జాబ్ మేళాలో 14 కంపెనీలకు చెందిన ప్రతినిధుల ఇంటర్వ్యూస్ నిర్వహించారు. ఈ జాబ్‌మేళకు మొత్తం 850మంది నిరుద్యోగులు ఇంటర్వ్యూలకు హాజరు కాగా అందులో 268 మందిని ఎంపిక చేసినట్లు జిల్లా అధికారి చాముండేశ్వరరావు తెలిపారు. ఈ జాబ్ మేళా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జరిగిందని తెలియజేశారు.

## గడప గడపలోను సంక్షేమం : ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి

జి.మాడుగుల, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త



వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన ఈ మూడేళ్ల కాలంలో గడప గడపకు తలుపు తట్టి ఈ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తుందని పాడేరు శాసన సభ్యులు శ్రీమతి కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఇలాంటి అత్యుత్తమ విలువలు కలిగిన ప్రభుత్వాన్ని ఇంతకుముందెన్నడూ చూడలేదని ఆమె పేర్కొన్నారు. జి.మాడుగుల మండలం ఉరుము, గుపిగెడ్డ పెదలంక గ్రామాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ గ్రామాల్లో శాసన సభ్యులు కొట్టగుల్లి 116 గడపలను సందర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సంక్షేమంతో పాటు అభివృద్ధిని కూడా సమప్రాధాన్యమిస్తూ రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కిముడు రాంబాబు, వైస్ ఎంపీపీ కె.సత్యనారాయణ, పీఏసీఎస్ చైర్మన్ నుర్మని మత్స్యకొండం నాయుడు, లువ్వాసింగి ఎంపీటీసీ జి. సన్యాసిదొర, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మత్స్యరాస గాయత్రి, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు నాగూర్ బాబు, వైఎస్సార్‌సీపీ నాయకులు కొరాబు కొండబాబు, కొక్కిరాపల్లి సర్పంచ్ సురాభాంగి, రామకృష్ణ, సొలభం ఎంపీటీసీ చిన్నారావు, మండల అధికారులు, గ్రామ సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాడేరు కస్తూర్బా సమస్యను అధికారులు పరిష్కరించాలి : ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రభు

పాడేరు, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

అల్లూరి జిల్లాలో ప్రభుత్వ రంగ విద్యా శాఖ అధికారుల యంత్రం ఉన్న కూడా ఏ చోట విద్యార్థుల సమస్యలు పరిష్కారం కాకపోవడంతో విద్యాశాఖ అధికారులు సిగ్గుపడాలని అందుకు కారణమే నేడు జరిగిన కస్తూర్బా విద్యార్థులు సంఘటనని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రభు అధికారులపై మండిపడ్డారు. గిరిజన ప్రాంతమైన అల్లూరి జిల్లాలో 11 మండలాల్లో పూర్తిస్థాయి ఉపాధ్యాయులు, పాఠ్యపుస్తకాలు వర్కర్స్, కనీస సదుపా యాలు లేకపోవడం వల్లనే అల్లూరి జిల్లాలో విద్యార్థులకు విద్య పూర్తిగా అందని ద్రాక్షగా మారిపోయిం దన్నారు. విద్యాశాఖ అధికారులు కూడా ఏ రోజు పర్యవేక్షణ లోపమే కారణమని చెప్పారు. దీనంతటికి కారణంగా ప్రభుత్వ రంగమే బాధ్యత అని చెప్పారు. కస్తూరిబా సమస్యలు వెంటనే పరిష్కారం చేయకపోతే భవిష్యత్తులో విద్యార్థులో, తల్లిదండ్రులతో పోరాడం నడపటానికి ఎస్ఎఫ్ఐగా సిద్ధంగా ఉంటామని చెప్పారు.

## ప్రధానమంత్రి టీబీ ముక్త భారత్ అభియాన్ కార్యక్రమం

పాడేరు, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

శుక్రవారం ప్రధానమంత్రి టీబీ ముక్త భారత్ అభియాన్ కార్యక్రమాన్ని భారతదేశ ప్రధాన పౌరురాలు, మర్మోజి భారత దేశ వ్యాప్తంగా 2.0ను వీడియో కాన్ఫరెన్స్ సందేశం ద్వారా లాంఛనంగా ప్రారంభించడం జరిగిందని ఈ కార్యక్రమానికి అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టరేట్ నందు హాజరై వీక్షించడం జరిగిందని పాడేరు అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.కె.లీలాప్రసాద్ తెలియజేశారు. ఇందులో భాగంగా దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాలకు సంబంధించి రాష్ట్ర గవర్నర్లు అన్ని రాష్ట్రాలకు సంబంధించిన ఉన్నత అధికారులు, జిల్లా కలెక్టర్లు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, అదనపు జిల్లా వైద్యాధికారులు, ఇతర వైద్య సిబ్బంది హాజరై వీక్షించడం జరిగిందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ పూర్తి సందేశాన్ని ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా ముర్మోజి దేశ వ్యాప్తంగా సందేశాన్ని పంపుతూ 2025 నాటికల్లా టీబీని అంతమొందించే దిశగా ప్రణాళికలు రూపొందించి అన్ని విధాలుగా జాగ్రత్తలు పాటించి టీబీని పూర్తిగా నివారించే దిశగా వైద్యాధికారులు ముందుకు అడుగులు వేయాలని ఆమె సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో భారతదేశంలో మరణాల శాతం చాలా ఎక్కువగా ఉన్నందువలన వారికి ప్రత్యేక సిబ్బంది పరిరక్షణలో మాత్రమే టీబీ మందులు వాడే విధంగా ప్రణాళికలను రూపకల్పన చేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారి డా.కె.లీలాప్రసాద్, ఎపిడమిక్ సెల్ ఆరోగ్య విస్తరణాధికారి గుల్లేలి సింహాద్రి, బి.లక్ష్మణ్, ఎస్‌బిసిసి జిల్లా కో ఆర్డినేటర్ ఎం.సంతోష్ నాయుడు, అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధి డిస్ట్రిక్ట్ టీబీ కంట్రోల్ ఆఫీస్‌లో పనిచేస్తున్న ఎంపిహెచ్ఎస్ఎస్, ఎస్టీటిఎస్ఎస్, ఎస్‌టిఎల్ఎస్, హెల్త్ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

## చింతలవీధిలో డెంగ్యూ వ్యాధిపై అవగాహన

పాడేరు, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త



శుక్రవారం పాడేరు మండలం చింతలవీధి ఆరోగ్య ఉప కే ంద్రం పరిధిలోని చింతలవీధి కాలనీలో జిల్లా మలేరియా ఆరోగ్య కేంద్రం సబ్ యూనిట్ ఆఫీసర్ ధనుంజయ్ ఆధ్వర్యంలో డ్రైడే ఫ్రైడే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి ధనుంజయ ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ఇంటి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వాటర్ బాటిల్‌లు నీటి తొట్టెలు నీరు నిల్వ ఉంచే డ్రమ్ములలో నీరు నిల్వలేకుండా చూసుకోవాలని లేకుంటే తద్వారా నీటిలో దోమలు గుడ్లు లార్వాగా మారి దోమలుగా తయారై డెంగ్యూ మలేరియా లాంటి ప్రాణాంతక వ్యాధులు వ్యాపిస్తాయని అన్నారు. ఎవరికైనా అనారోగ్యం సంభవిస్తే ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లకుండా స్థానికంగా ఉన్న ఆశ కార్యకర్తల ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి ఉచితంగా మందులు తీసుకుని ఆరోగ్య సేవలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్లు ధనుంజయ్ మలేరియా సబ్యుని టి ఆఫీస్ నుంచి ప్రసాద్ ఆరోగ్య సిబ్బంది శెట్టి నాగరాజు కృష్ణవేణి ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు అమానుషం : పడాల చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి రాజ్యలక్ష్మి



పాడేరు, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

బాల్య వివాహాలు అమానుషమని, బాల్య వివాహాలను మహిళలు ఆడపిల్లలు వ్యతిరేకించాలని, అలాగే బాలికల ఋతు స్రావం విషయంలో ఉన్న పలు మూఢ నమ్మకాలు వదిలి పెట్టాలని పడాల ట్రస్ట్ ప్రతినిధి రాజ్యలక్ష్మి పిలుపునిచ్చారు. శుక్రవారం పాడేరు మండలం గుత్తుల పాడు ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాలలో జిల్లా యంత్రాంగం సహకారంతో పడాల ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఒక ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో రాజ్యలక్ష్మి, ట్రస్ట్ ఇతర సభ్యులు మాట్లాడుతూ యుక్త వయసు రాని ఆడపిల్లల్లో మానసిక పరిపక్వత ఉండదని, పిల్లల్ని కనడానికి వారి శరీరం సహకరించదని, తద్వారా అనారోగ్య సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశం ఉన్నదున బాల్య వివాహాలకు అందరూ దూరంగా ఉండాలని సూచించారు. ఈ నెల 6 నుంచి 9 వరకు కేర్ ఇండియా సంస్థ ఆర్థిక సహకారంతో జిల్లా యంత్రాంగం సహకారంతో పడాల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు బాలిక ఆశ్రమ పాఠశాలల్లో అనేక ర్యాక్రమాలు నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమాల్లో ట్రస్ట్ రిసోర్స్ పర్సన్ పద్మావతి, వంశీకృష్ణ, సూర్యప్రసాద్, ఆయా పాఠశాల ప్రిన్సిపల్స్, కేర్ ఇండియా ప్రతినిధి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

పాడేరు, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త




పాడేరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం బ్యాంకు మేనేజర్ పివిఎస్ రాజు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిధులుగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ పూర్ణిమ సహాయ అధికారి రవితేజ విశాఖపట్నం ఆరోవ డీజీఎం నటరాజన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూర్ణిమ మాట్లాడుతూ డ్వాక్రా గ్రూపులు వారి పొదుపులు సక్రమంగా కట్టుకున్నట్లయితే ఎక్కువ రుణాలను పొందవచ్చునని మైదాన ప్రాంతం పంట ఇక్కడ గిరిజన ప్రాంతం బాగా వెనుకబడి ఉందని స్త్రీలు అందరూ బాగా వెనుకబడి ఉన్నారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో అల్లూరి జిల్లాకు చెందిన డ్వాక్రా గ్రూపులు ప్రజలు పాల్గొన్నారు.

## ఫిర్యాదులపై సమాధానం పంపండి.. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశం



పాడేరు, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

గిరిజన సమస్యలు పరిష్కారానికి అధికారులు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. ఫిర్యాదుదారులకు సమాధానం పంపించాలన్నారు. స్పందన వినతుల పరిష్కారంలో నాణ్యత ముఖ్యమని అన్నారు. జాయింట్ కలెక్టర్ జె.శివశ్రీనివాసు, ఐటిడిఏ పిఓ రోణంకి గోపాలకృష్ణ, డిఆర్ఓ బి.దయానిధితో కలిసి ఐటిడిఏ సమావేశ మందిరంలో శుక్రవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏజెన్సీలోని వివిధ మండలాల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి 105 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ ఆర్థికేతర సమస్యలను జాప్యం చేయకుండా త్వరితగతిన పరిష్కరించాలన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో శాసన సభ్యులు సూచించిన పనులు నెరవేర్చడానికి అధికారులు శ్రద్ధ తీసుకోవాలన్నారు. పాడేరు మండలం సలుగు పంచాయితీ బూరుగు చట్టు గ్రామంలో నిర్మిస్తున్న జియో టవర్ స్థలాన్ని వేరే ప్రాంతానికి మార్చి టవరు నిర్మించాలని గ్రామస్తులు జి. సత్యారావు, పి.రంగారావు తదితరులు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు ఐ.కొండలరావు, ఈఈ డివిఆర్ఎం రాజు, పంచాయితీ రాజు ఇఇ కొండయ్యపడాల్, పిఐయు ఇఇ కె.లావణ్య కుమార్, రహదారులు భవనాల శాఖ ఇఇ బాల సుందరబాబు, డిఎల్‌పిఓపిఎస్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బాడ్మింటన్ క్రీడాకారుడికి జిల్లా కలెక్టర్ అభినందనలు

పాడేరు, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త



రెండు బంగారు పతకాలు, రెండు వెడి పతకాలను సాధించిన అరుకువ్యాలి క్రీడా పాఠశాల విద్యార్థి బాడ్మింటన్ క్రీడాకారుడు కమిడి సూర్యను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాసు, ఐటిడిఎ పిఓ రోణంకి గోపాల కృష్ణ అభినందనలు తెలియజేశారు. శుక్రవారం ఐటిడిఏ పీఓ రోణంకి గోపాలకృష్ణ అభినందనలు తెలియజేశారు. శుక్రవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పతకాలు స్వీకరించాడు. అనంతగిరి మండలానికి చెందిన సూర్య అరకువ్యాలీ క్రీడా పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్నాడు. అండర్ 14 విభాగంలో జాతీయ క్రీడల్లో పాల్గొని సత్తా చాటుతున్నాడు. బ్యాడ్మింటన్ క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరచి పతకాలు సాధించి మన్యానికి గిరిజన సంక్షేమ క్రీడా పాఠశాలకు మంచి పేరు తెస్తున్నాడు. ఇటీవల నేపాల్ రాజధాని ఖాడ్మండ్‌లో జరిగిన జాతీయ క్రీడల్లో పాల్గొని చక్కని ప్రతిభ కనబరచి బంగారు పతకాన్ని, వెండి పతకాలను సాధించారు. గోవాల్లో జరిగిన క్రీడల్లో పాల్గొని బంగారు, వెండి పతకాలను కైవశం చేసుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన తండ్రి రాజ్‌కుమార్ తన కుమారుడిని రాష్ట్ర బ్యాడ్మింటన్ అకాడమీ లో చేర్పించాలని జిల్లా కలెక్టర్ ను కోరాడు.

## రైతులకు రాజ్‌మా చిక్కుళ్లు పంపిణీ



జి.మాడుగుల, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

వంతాల గ్రామ సచివాలయంలో రైతులకు రాజ్‌మా చిక్కుళ్లు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జి.పద్మ ఎంపీటీసీ (వైస్ ఎంపీపీ)ని కళ్యాణి, అగ్రికల్చర్ అసిస్టెంట్ కామేశ్వరి, వార్డు మెంబర్స్ వైస్ సర్పంచ్ తిరుపతమ్మ వాలంటీర్స్ గ్రామస్తులు మాజీ సర్పంచ్ జి.కొండబాబు, ఎల్. కళ్యాణ్ వి.కృష్ణమూర్తి పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ బాదుడే బాదుడు

జి.మాడుగుల, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త



జి.మాడుగుల మండలం పెదలువ్వాసింగి పంచాయితీలో తెలుగుదేశం పార్టీ బాదుడే బాదుడు కార్యక్రమంలో భాగంగా పార్టీ మండల అధ్యక్షులు వి.కొండలరావు అధ్యక్షత వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇన్‌చార్జి గిడ్డి ఈశ్వరి పాల్గొని మాట్లాడుతూ ఈ రోజు వైఎస్సార్ ప్రభుత్వం ప్రజలకు అన్ని రకాల నిత్యావసర సరుకుల ధరలను అదుపు లేకుండా పెంచి ప్రజల నడ్డి విరిచి మోయలేని భారాన్ని మోపిందని విమర్శించారు. అలాగే గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి లేకుండా చేసి అన్యాయం చేసిందని తెలిపారు. కాబట్టి రాబోయే కాలంలో వైఎస్సార్ ప్రభుత్వానికి ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీసెల్ ఉపాధ్యక్షులు ఎస్.చిట్టిబాబు ప్రధాన కార్యదర్శి కె.కళ్యాణం, ఉపాధ్యక్షులు పి.భీంబాబు, కె.పిన్నయ్య, ఎల్.రామకృష్ణ, జి.వెంకటరమణ, ఆర్.కొండబాబు, సతీష్, వినోద్, సన్యాసినాయుడు, రామూర్తి నాయుడు మచ్చన్నాయుడు మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీజు చేయబడిన వాహనాలను వెంటనే విడుదల చేసుకోండి

మాధవధార, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

జిల్లా వ్యాప్తంగా తనికీల్లో పట్టుబడి సీజు చేయబడిన వాహనాలను సంబంధిత యజమానులు వెంటనే విడుదల చేసుకోవాల్సిందిగా తెలియజేయడమైందని ఉప రవాణా కమిషనర్ రాజారత్నం తెలిపారు. సకాలంలోపన్నులు చెల్లించకుండా తిరుగుతున్న కారణంగా ఇతర కారణాల వలన వాహనాలు తనిఖీ అధికారులకు తనిఖీ చేసినప్పుడు పట్టుబడిన వాహనాలు వివిధ ఆర్టీసీ, పోలీస్ స్టేషన్లు, రవాణా శాఖ కార్యాలయంలో ఉంచడం జరిగింది. వాహనాల యజమానులు తగిన పన్నులు, అపరాధ రుసుము చెల్లించి వెంటనే విడుదల చేసుకోవలసినట్టుగా తెలియజేయడమైంది. త్వరలో ఆ వాహనాలను వేలం వేసి విక్రయిస్తామని కావున వాహనసంబంధిత యజమాని ఫైనాన్షియర్ ఉపరవాణా కమిషనర్ వారి కార్యాలయంలో సంప్రదించి వారి వాహనాలను ముందుగానే విడుదల చేసుకోవలసిందిగా కోరడమైందన్నారు.

## సీతం ఇంజనీరింగ్ కళాశాలలో ముగిసిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



మాధవధార, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

సీతం ఇంజనీరింగ్ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను 5వ తేదిన ప్రారంభించడం జరిగింది. జెఎన్‌టియు విశ్వవిద్యాలయం పరిధిలో ఉన్న కళాశాలలో సెప్టెంబర్ 5 నుంచి 9 వరకు వివిధ కాంపిటేషన్‌లు పోస్టర్ ప్రెజెంటేషన్ డిబెట్, పేపర్ పబ్లికేషన్‌లు వంటి అంశ్యాలతో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకకు ముఖ్య అతిధిగా విచ్చేసిన విశ్రాంత రాష్ట్ర అధికార భాషా సంఘం సభ్యులు డా.అయల సోమయాజుల గోపాలరావుని సన్మానం చేసి సత్కరించారు. ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఒక గొప్పతనాన్ని తెలియజేస్తూ తెలుగు భాష సాహిత్యం ఒక గౌరవాన్ని ప్రతి ఒక్క విద్యార్థి తెలుసుకోవాలని ఆకాంక్షించారు. వీరితోపాటు కళాశాల డా.మజ్జి శశిభూషణ్, డైరెక్టర్ ప్రిన్సిపాల్ డా.డి.వి.రామ్మూర్తి, మెరానికల్ విభాగ అధిపతి శ్రీమతి వెంకటలక్ష్మి, విభాగ అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ వేడుకల్లో భాగంగా వివిధ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు పేపర్లు ప్రచురించిన అధ్యాపకులకు బహుమతులను ప్రదానం చేశారు.

## ఉషారాణికి బెస్ట్ టీచర్ అవార్డు

మాధవధార, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త



జీవీఎంసీ కార్యాలయంలో శుక్రవారం దండు బజార్‌లో ఎంవిడిఎం దండుబజార్ స్కూల్లో ఇంగ్లీషు టీచరుగా పనిచేస్తున్న జి.ఉషారాణి వైఫ్ ఆఫ్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ (సీనియర్)కు బెస్ట్ టీచర్ అవార్డును జీవీఎంసీ కమిషనర్ లక్ష్మీశా ప్రదానం చేశారు.

## కల్వర్టు నిర్మాణంపై కనికరించని గుత్తేదారు

### బురదమయంగా మారడంతో రాకపోకలకు అంతరాయం

గూడెం కొత్తవీధి (నర్సీపట్నం) సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

గూడెంకొత్తవీధి మండలంలో తీముల బంధ గ్రామానికి అతిసమీపంలో కుంకుంపూడి వెళ్లే రహదారిలో గుత్తేదారు నిర్లక్ష్యంతో కల్వర్టు పనులు చేపట్టకపోవడంతో చినుకు పడితే చాలు చిత్తడిగా మారి రహదారంతా పూర్తి బురదమయంగా మారుతుంది. కనీసం కాలినడకన వెళ్లడానికి కూడా అవకాశం లేని విధంగా అక్కడ రహదారి పరిస్థితి ఉంది. గతంలో గర్భిణిని ఆసుపత్రికి తరలించే విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవలసిన పరిస్థితి వచ్చినప్పటికి స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అశోక్ కుమార్ చొరవతో ఆసుపత్రికి తరలించడం జరిగింది. ఎన్నిసార్లు ప్రకటనలు చేసిన నిమ్మకు నీరెత్తినట్టు గుత్తేదారు వ్యవహరిస్తున్న తీరును స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు పనులు ప్రారంభించక పోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని చుట్టుపక్కల గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఒక్క పూట అన్నా క్యాంటీన్లను నిర్వహణ


చింతపల్లి (నర్సీపట్నం) సెప్టెంబర్ 9 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతీ నియోజకవర్గంలోని ప్రతీ మండలంలో అన్నా క్యాంటీన్లు ఒక్క రోజు చొప్పున నిర్వహించాలని పార్టీ పిలుపు మేరకు నిర్వహించడం జరుగుతుందని పాడేరు మాజీ శాసన సభ్యురాలు గిడ్డి ఈశ్వరి అన్నారు. శుక్రవారం స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో ఒక్క పూట అన్నా క్యాంటీన్లను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదంటారు అలాంటి అన్న దానం చేయాలన్న గొప్ప సంకల్పంతో చంద్రబాబు నాయుడు గత ప్రభుత్వంలో అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల తర్వాత వైఎస్సార్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అన్నా క్యాంటీన్లును నిర్వీర్యం చేశారన్నారు. తమిళనాడు రాష్ట్రంలో కూడా నిర్వహించిన అమ్మ క్యాంటీన్లను నేడు అక్కడి ముఖ్యమంత్రి స్టాలిన్ కొనసాగిస్తున్నారు. ముఖ్యమంత్రి అయినా సరే ప్రజా సంక్షేమం కోసం ప్రజల కోసం నిర్వహిస్తున్న కార్యక్రమాల్ని కొనసాగిస్తున్నారు. కానీ ఆంధ్రప్రదేశ్‌లో ఒక దుర్మార్గమైనటువంటి పాలనలో ఉన్న జగన్ కనీసం పేదలకు పట్టెడన్నం పెట్టేటటువంటి అన్న క్యాంటీన్లను నిర్వీర్యం చేయడం దారుణమన్నారు. ఇప్పటికైనా ఇలాంటి క్రూరమైన పాలనను వదిలి అన్నా క్యాంటీన్లను తెరవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ కార్యనిర్వహక కార్యదర్శి చల్లంగి జ్ఞానేశ్వరి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు పోలిపర్తి గోవిందు మాస్టరు, ఆ పార్టీ సీనియర్ నాయకులు చల్లంగి లక్ష్మణరావు, దేవూరి వెంగళయ్య తమ్మంగుల ఎంపీటీసీ కిల్లో అప్పారావు, మండల ప్రధాన కార్యదర్శి శెట్టి నాగేశ్వరరావు, పట్టణ గ్రామ కమిటీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు ఆనంద్, ఖాసిం వల్లి, సరమండ శ్రీధర్, పాంగి రాము, సోమేష్, భూషణం సాగిన శాంతికుమారి, పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## నాడు నేడు పనులను త్వరితగతిని పూర్తి చెయ్యాలి


చింతపల్లి (నర్సీపట్నం) సెప్టెంబర్ 9 ప్రభాతవార్త



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన నాడు నేడు పనులను త్వరితగతిని పూర్తి చెయ్యాలని చింతపల్లి జెడ్‌పీటీసీ పోతురాజు బాలయ్య అన్నారు. స్థానిక సర్పంచ్ దురియా పుష్పలతతో కలిసి జిల్లా పరిషత్తు హైస్కూల్‌ను సందర్శించారు. జెడ్పీటీసీ బాలయ్య, సర్పంచ్ మాట్లాడుతూ వేగవంతంగా నాణ్యతతో నాడు నేడు పనులను సకాలంలో పూర్తిచేసి ఇవ్వాలన్నారు. విద్యార్థులు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చూడాలని వారు ఉపాధ్యాయులను కోరారు. అనంతరం భోజనంను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల మైనార్టీ అధ్యక్షులు పెదనాగూర్, ఎంపీటీసీ జయలక్ష్మి హైస్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మండల వ్యవసాయ సలహా మండలి సమావేశం

గూడెం కొత్తవీధి (నర్సీపట్నం) సెప్టెంబర్ 9 ప్రభాతవార్త



గూడెంకొత్తవీధి మండలంలో రైతు భరోసా కేంద్రం వద్ద శుక్రవారం మండల స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి మధుసూదన్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు రాజ్మా విత్తనాలు పంపిణీ వివరాలు గూర్చి ఈకేవైసీ నమోదు గురించి చర్చించుకోవడం జరిగిందని, రైతులకు ఈకైవైసీ చేసుకొనుటకు 12వరకు పొడిగించడం జరిగిందని, దీన్ని రైతులందరు సద్వినియోగం చేసుకొని త్వరగా ఈకైవైసీ చేసుకొని ఈక్రాప్ బుకింగ్ నమోదు చేసుకోవాలని తెలిపారు. ఆర్‌ఓఎఫ్ఆర్ పట్టాలు కలిగిన ప్రతీ రైతుకు బ్యాంకు రుణాలు ఇప్పించుటకు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జీకే వీధి ఎంపీపీ బోయిన కుమారి, వైసీపీ మండల అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



చింతపల్లి (నర్సీపట్నం) సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

ప్రభుత్వం అందించే అన్ని పథకాలను గిరిజన రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ వంతల బాబూరావు అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వ్యవసాయ సలహా మండలి సర్వసభ్య సమావేశం జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ రైతు ఈ క్రాప్ నమోదు చేసుకోవాలని ఈ క్రాప్ చేయడం వలన కలిగే ప్రయోజనాలను తెలియజేశారు. జెడ్పీటీసీ బాలయ్య మాట్లాడుతూ పరివర్తనలో భాగంగా రైతులకు రాజ్మాచిక్కుళ్ల విత్తనాలు వ్యవసాయ రెవెన్యూ పోలీస్ శాఖల వారు మండల, గ్రామ స్థాయి ప్రజా ప్రతినిధుల సమక్షంలో విత్తన పంపిణీ కార్యక్రమం జరిగిందన్నారు.

# భారీ వర్షాలకు ఇళ్లల్లోకి వరద నీరు



గూడెం కొత్తవీధి (నర్సీపట్నం) సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

గూడెం కొత్తవీధి మండలంలో ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు వరద నీరు ఇళ్లలోకి చేరుతున్న పరిస్థితి వివరాల్లోకి వెళితే పూజారి పాకలు గ్రామంలో అవగడ్డ పుష్ప (గ్రామ వాలంటీర్) అనే మహిళ ఇంట్లో భారీ వరద నీరు చేరడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

# కె.కోటపాడులో ఒకరోజు అన్న క్యాంటీన్



మాడుగుల సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబు నాయుడు పిలుపు మేరకు శుక్రవారం మాడుగుల నియోజకవర్గం కె.కోటపాడు మండల కేంద్రంలో నియోజక వర్గ ఇన్‌ఛార్జి పి.వి.జి.కుమార్ ఆధ్వర్యంలో ఒకరోజు అన్నా క్యాంటీన్ నిర్వహించి సుమారు 600 మందికి భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముందుగా నాయకులు కార్యకర్తలతో మెయిన్‌రోడ్డులో నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించి అన్నా క్యాంటీన్ ప్రదేశానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా పివిజి మాట్లాడుతూ చంద్రబాబు ఆదేశమే శిరోధార్యంగా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం స్థానిక మాజీ సర్పంచ్ దోకాల నరసింహమూర్తి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కన్నూరు నాగభూషణం ఆధ్వర్యంలో జరిగింది. ఇంకా కొరెడ్డి అప్పలనాయుడు, జూరెడ్డి రాము, సబ్బవరపు రాములనాయుడు, లెక్కల అవతారమూర్తి, వీపురుపల్లి ఇ.రామారావు, కన్నూరు సూర్యనారాయణ, బత్తి వెంకటరమణ, గొల్లపల్లి శ్రీరామమూర్తి, పైల గోపి, బోలెం అక్కన్న పాత్రుడు, వేదలపు సింహాద్రప్పడు, కొరెడ్డి దేముడుబాబు, రొంగలి నారాయణమూర్తి, కర్రినాయుడు, కొల్లాన రాము, సిమహరి పైడిరాజు, రెడ్డి రామస్వామి, బొడ్డేటి సన్నిబాబు, భూపతి అప్పలరాజు, గెద్దం బ్రహ్మాజీ రెడ్డి అప్పారావు, నారాయణమూర్తి, లెక్కల శ్రీధర్, దెక్క అప్పలనాయుడు, రావడ వెంకట రమణ, లెక్కల అబ్బిబాబు, రాళ్లపల్లి శ్రీరామమూర్తి, రాళ్లపల్లి దేముడు బాబు, వాకడ చిన్న లెక్కల దేముడుబాబు, జూరెడ్డి సన్యాసి నాయుడు, దొగ్గ నర్సింహమూర్తి, బిట్టిబాబు పాల్గొన్నారు.

# పలు వినాయక ఉత్సవాలలో పైలా

మాడుగుల సెప్టెంబర్ 9 ప్రభాతవార్త



మాడుగుల నియోజకవర్గంలో జరుగుతున్న గణపతి ఉత్సవాలలో మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాడుగుల మండలం కేజే పురం గ్రామంలో జరిగిన వినాయక ఉత్సవాల కార్యక్రమంలో ఆయన పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఎంపిటిసి భోట్టి శ్రీనివాసరావు, ఎల్లపురాజు, ఆదారి నర్సింగరావు, డి.రామలక్ష్మణ, జి.గోవింద్, ఎస్.ఆదిబాబు తదితరులు పాల్గొన్నారు. అలాగే చీడికాడ మండలం అర్జునగిరి గ్రామంలో వినాయక ఉత్సవాల్లో భాగంగా జరిగిన పూజా కార్యక్రమంలో పైలా ప్రసాదరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు పెంటకోట అమ్మ తల్లినాయుడు, మాజీ ఎంపిటిసి కొనెడ్డి గణపతి, టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు జాజిమొగ్గల ప్రసాద్, మాజీ సర్పంచ్ కొల్లి శ్రీను, పాల సంఘం మాజీ అధ్యక్షులు పెంటకోట ఈశ్వరరావు, వార్డు మెంబర్ పరవాద సత్యనారాయణ, మాజీ సర్పంచ్ యామల లక్ష్మణ, పెంటకోట నాయుడు, జాజిమొగ్గల సత్యనారాయణ, కోటకల సత్యనారాయణ, దొక్కాకుల సాయి పాల్గొన్నారు.

# ఘనంగా అన్నదాన కార్యక్రమాలు



మాడుగుల, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

మాడుగుల మండలంలో జరుగుతున్న గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం పలు చోట్ల అన్నదాన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. మాడుగుల షిరిడి సాయిబాబా ఆలయంలో సమీపంలో గల బాలసాయిరాం వినాయక ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ ఎడ్ల కళావతి ఉపసర్పంచ్ ఎస్.శ్రీనివాసరావు తదితరులు ప్రారంభించారు. సుమారు 1500 మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. అలాగే హైస్కూల్ కాలనీ తుడుం వీధి కాలనీలో కూడా పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు జరిగాయి. మండలంలో పొంగలిపాకలో జరుగుతున్న సిద్ధి వినాయక ఉత్సవాల్లో భాగంగా పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సుమారు 1500 మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. అలాగే కెజె పురంలో పాటు వివిధ గ్రామాల్లో శుక్రవారం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

# ఘనంగా వరసిద్ధి వినాయక మహోత్సవాలు

భీమునిపట్నం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త



శ్రీ వరసిద్ధి వినాయక మహోత్సవాలు సందర్భంగా శుక్రవారం భీమిలి జోన్ జీవీఎంసీ 2వ వార్డు స్థానిక చిల్లపేట గ్రామంలో ఎన్‌విఎన్‌ఎంఎల్‌సి యూత్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నసంతర్పణకి దాదాపు 3000 మంది భక్తులు విచ్చేసి గణనాథుని ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో చిల్లపేట గ్రామ పెద్దలు, యువత, మహిళలు భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతంగా చేశారు.

# భారీ వర్షాలకు తగరపువలసలో పలు రోడ్లు జలమయం




భీమునిపట్నం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు తగరపువలసలో పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. సంగివలస, సబ్బివాని పేట, ఆదర్శనగర్ శ్రీగిరి, కొండపేట తదితర ప్రాంతాలు నీటిమయిందాయి. దీంతో ఈ ప్రాంత తల్లో నివసించే వారు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా రోడ్డు, కాలువలు కలసి పోవడంతో ఇంటి నుంచి బయటకు రాలేని పరిస్థితులు నెలకొన్నాయి. చాలా మంది బైకులను నుంచి పడి గాయాలు అయ్యాయి. జీవీఎం గడపనపడక వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పర్యటనలో స్థానిక ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఈ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# ప్రధానోపాధ్యాయులకు సన్మానం

భీమునిపట్నం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త



స్థానిక మున్సిపల్ హైస్కూల్ 18వ వార్డు భీమునిపట్నం పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులను సన్మానించారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులని అవార్డు అందుకున్న తిరుమల శ్రీదేవి, రాష్ట్ర స్వచ్ఛ విద్యాలయ పురస్కారం అందుకున్న జయపద్మ, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అందుకున్న నయిమ్ అన్సారి, వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సొంతం చేసుకున్న వంకీపటి ప్రధానోపాధ్యాయుల చిట్టి సింహాచలం సత్కరించారు. ఈ సందర్భంగా గ్రేసీ నయిమ్ అన్సారి మాట్లాడుతూ ఈ సన్మానం ఉపాధ్యాయునిగా నాయొక్క బాధ్యతను మరింత పెంచిందని తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమానికి ఉపాధ్యాయులు సుజాత కుమారి, అల్లాడ శ్రీనివాసరావు, వెంకట్రావు, అల్తి రామకృష్ణ, కెబివి లక్ష్మి రవికుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

# గోపాలపట్నంలో గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమం

పాయకరావుపేట రూరల్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

పాయకరావుపేట మండలం గోపాలపట్నంగ్రామంలో శుక్రవారం గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే గొల్లబాబూరావు ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజల సమస్యలను నేరుగా అడిగితెలుసుకున్నారు. ప్రభుత్వపథకాలు సక్రమంగా అందుతున్న విషయం తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓజల వ్యవసాయసలహామండలిచైర్మన్ చిక్కాలరామారావు, జెడ్పీటీసీ లంకాసూరిబాబు, ధనిశెట్టిబాబూరావు, గ్రామసర్పంచ్ బాబ్జీ, వంగలపూడిరమణ, ఎంపీటీసీ సతీష్‌రాజు, ఐదరపుతాతారావు, లోడగలదుర్గారావు, అన్నవరం తదితరులు పాల్గొన్నారు.

# మూడు రాజధానులకు కట్టుబడి ఉన్నాం

7వ పేజీ తరువాయి

సీటునూ ఎందుకు గెలుచుకోలేకపోయారని ప్రశ్నించారు. ఆ రాష్ట్రంలో టీడీపీ కనుమరుగు ఎందుకు అయిందని నిలదీశారు. చంద్రబాబు హయాంలో విజయవంతంగా పూర్తి చేసిన ప్రాజెక్టు హెరిటేజ్ అక్కటేనని అమర్నాథ్ ఎద్దేవా చేశారు. పేదవాడికి సైతం ఉన్నత విద్య, వైద్యం అందించాలన్న మంచి ఆలోచన చంద్రబాబుకి ఎప్పుడైనా వచ్చిందా అని ప్రశ్నించారు. అమరావతిలో పేద వారిని చంపి, ధనవంతులని బతికించాలన్న దురాలోచన కలిగి చంద్రబాబు స్వలాభాలను ప్రజలు గమనిస్తున్నారని, అతనికి తగిన బుద్ధి చెబుతారని అన్నారు. సిపిఐ రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ తులసిరెడ్డి వంటి డస్ట్ బిన్ నేతలను పక్కన పెట్టుకుని ఇష్టారాజ్యంగా ప్రసంగాలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. యాత్రల పేరుతో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని అమర్‌నాథ్ అన్నారు. ఒకప్పుడు అమరావతి దేవతల రాజధాని, చంద్రబాబు నిర్మించాలనుకున్నది దెయ్యాల, రాక్షసుల రాజధాని అని అమర్‌నాథ్ అన్నారు. బిజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు మూడు రాజధానులు గురించి వ్యాఖ్యలపై అమర్‌నాథ్ స్పందిస్తూ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణపై ఆయన స్పష్టమైన వివరణ ఇచ్చిన తర్వాతే ఈ విషయం గురించి మాట్లాడాలని ఆయన డిమాండ్ చేశారు. అసెంబ్లీ సమావేశాల అనంతరం భోగాపురం ఎయిర్‌పోర్టుకు శంకుస్థాపన చేయనున్నామని మంత్రి అమర్‌నాథ్ స్పష్టం చేశారు.

# సెటిల్మెంట్లకు అడ్డాగా పోలీస్‌స్టేషన్లు..!

7వ పేజీ తరువాయి

లేదు. పోలీస్‌స్టేషన్లు సివిల్ పంచాయతీలకు అడ్డాలుగా మారుతున్నాయి. జేబులు నింపుకొనేందుకు, చేతులు తడుపుకొనేందుకు సివిల్ పంచాయతీలు ఖాకీలకు కల్పతరువుగా మారుతున్నాయి. ఏసీబీ దాడులలో సిఐ స్థాయి అధికారులు మొదలుకొని ఎస్ఐల వరకు పట్టుబడుతున్నా.. అక్రమ వసూళ్లలో ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది సస్పెన్షన్ వేటుకు గురవుతున్నా వారి తీరు మాత్రం మారడం లేదు.

## పోలీసుల చేతివాటం

పిఎంపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో కొన్ని నెలల క్రితం ఓ రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఓ వ్యక్తి స్వల్ప గాయమైంది. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు కూడా నమోదైంది. ఈ కేసులో ప్రమాదానికి కారణమైన వ్యక్తి బైకును పోలీసులు సీజ్ చేశారు. ఇది పక్కన పెడితే రోడ్డు ప్రమాదానికి గురైన వ్యక్తికి మెడికల్ ఖర్చులతో పాటుగా మరికొంత నగదును ప్రమాదానికి కారకుడైన వ్యక్తి అందించాడు. ఆ తర్వాత వాహనం విడుదల నిమిత్తం ఆర్టీఓ కార్యాలయం నుంచి రిలీజ్ ఆర్డర్ తీసుకొన్నాడు. తర్వాత ఆ కాపీని పిఎంపాలెం పోలీస్ స్టేషన్‌కు సబ్మిట్ చేశాడు. రిలీజ్ ఆర్డర్ తీసుకొని సీజ్ చేసిన బైక్‌ను ఇవ్వాల్సిన సదరు స్టేషన్ రైటర్‌తో పాటుగా మరో ఖాకీ (త్రినాద్) డబ్బులు డిమాండ్ చేసినట్టు తెలిసింది. రూ. 4 వేలు ఇచ్చి వాహనం తీసుకొని వెళ్ళు లేదంటే కుదరదని ఖరాకండిగా చెప్పినట్టు తెలిసింది. దీంతో వాహనందారుడు తన బైక్‌ను రిలీజ్ చేయించుకోవడానికి సుమారు 10 రోజులు పైనే స్టేషన్‌కు చెప్పులరిగేలా తిరిగినట్టు తెలుస్తోంది. తర్వాత పలువురిని రికమండేషన్స్ చేయించిన సదరు ఖాకీలు బైక్ ఇవ్వకపోవడంతో ఈ వ్యవహారం స్టేషన్ హౌస్ ఆఫీసర్ వద్దకు వెళ్లినట్టు సమాచారం. వెంటనే అధికారి సదరు ఖాకీలను చివాట్లు పెట్టి బైక్‌ను రిలీజ్ చేయించినట్టు తెలిసింది. ఈ వ్యవహారం బయటకు రాలేదు. పైస్థాయి అధికారికి తెలిసిన ఉన్నతాధికారులకు తెలియజేయకుండా సైలెన్స్‌గా మందలించి విడిచిపెట్టేసినట్టు సమాచారం. ఇది కేవలం ఒక ఉదాహరణ మాత్రమే. ఇలాంటివి దాదాపు అన్ని పోలీస్‌స్టేషన్లలో లెక్కలేనన్ని జరుగుతూనే ఉన్నా అధికారులు మాత్రం కనీసం స్పందించరు. తర్వాత అవినీతి ఖాకీలు పెట్రేగిపోయి అమాయకులను జలగల్లా పీల్చిపడేస్తున్నారు.

## పోలీస్ కమిషనర్ శ్రీకాంత్ దృష్టి సారించాల్సిందే

విశాఖనగరంలోని పలు పోలీస్ స్టేషన్లలో జరుగుతున్న సెటిల్‌మెంట్స్, మధ్యవర్తులు, నకిలీ విలేకర్ల హడావిడి, సిబ్బంది చేతివాటం, అక్రమ వ్యాపారుల నుంచి ఖాకీల నెలవారీ మామూళ్లు, నేరస్తులతో చెట్టాపట్టాల్ తదితర అంశాలపై దృష్టిసాంచాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. వీటిని తేలికగా తీసుకొని వదిలేస్తే పోలీస్ స్టేషన్లన్నీ పూర్తిస్థాయిలో సెటిల్ మెంట్స్‌కి నిలయాలుగా మారుతాయని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# అరకులోయలో ఏసీబీ దాడులు

7వ పేజీ తరువాయి

ఎన్‌హెచ్516 ఈ నిర్వాహకులు రామచందర్‌కు తెలియజేశారు. దీంతో రామచందర్ తహశీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసి సర్వే రిపోర్ట్ ఇమ్మని కోరారు. దరఖాస్తును పరిశీలించిన తహశీల్దారు, ఆర్ఐ అర్బన్‌కు పనిని అప్పగించి, సర్వే రిపోర్టు ఇవ్వాలన్నారు. ఆర్ఐ అర్జున్ రిపోర్ట్‌ను ఇవ్వాలంటే తనకు 50వేలు రూపాయలను లంచం ఇవ్వాలని రామచందర్‌ను డిమాండ్ చేశారు. దీనికి రామచందర్ అంత డబ్బులు ఇచ్చుకోలేనని చెప్పడంతో ముందుగా పది వేల రూపాయలు అడ్వాన్స్ ఇచ్చి రిపోర్ట్ ఇచ్చినప్పుడు తప్పనిసరిగా 35వేల రూపాయలు ఇవ్వాలని ఖరాఖండీగా చెప్పారు దీంతో లంచం ఇవ్వడానికి ఇష్టపడని రామ్‌చందర్ విశాఖలో ఏసీబీని ఆశ్రయించినట్టు తెలిపారు. రామ్‌చందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విశాఖపట్నం ఏసీబీ అడిషనల్ ఎస్పీ కె.శ్రావణి ఆదేశాల మేరకు అరకులోయలో తమ బృందంతో దాడులు నిర్వహించి, స్థానిక గృహ నిర్మాణ శాఖ కార్యాలయం సమీపంలో ఆర్ఐ అర్జున్‌ను 35 వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా పట్టుకోవడం జరిగిందని తెలియజేశారు. ఈమేరకు ఆర్ఐ అర్జున్‌పై కేసు నమోదు చేసి విశాఖ ఏసీబీ కోర్టుకు తరలిస్తున్నట్టు ఏసిబిడిఎస్పి తెలిపారు. ఏసీబీ దాడుల్లో ఏసీబీసీఐలు సతీష్ కుమార్, కిషోర్‌కుమార్, ప్రేమ్‌కుమార్, రమేష్ శ్రీనివాస్, రామకృష్ణ సిబ్బంది పాల్గొన్నారు. అరకులోయ తహశీల్దార్ కార్యాలయంలో ఏసీబీ అధికారులకు ఆర్ఐ అర్జున్ లంచం తీసుకుంటూ పట్టుపడ్డారన్న విషయం స్థానికులకు తెలియడంతో ఇదే విషయంపై చర్చించుకోవడం స్పష్టంగా కనిపించింది. ఏసీబీకి పట్టుబడిన అర్జున్ గతంలో అనంతగిరి మండలం తహశీల్దార్ కార్యాలయంలో పనిచేశారు.

# సిగినాపల్లి క్వారీలో భారీగా రంగురాళ్లు తవ్వకాలు

గూడెంకొత్తవీధి (నర్సీపట్నం) సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

గూడెం కొత్తవీధి మండలం దామనపల్లి పంచాయితీ పరిధిలో సిగినాపల్లి గ్రామానికి ఆనుకుని ఉన్న ఎత్తైన కొండల్లో దాగి ఉన్న ఖనిజ సంపద (రంగురాళ్లు)ను దోచుకోవడానికి బడా వ్యాపారులు కంకణం కట్టుకున్నారు. అమాయక గిరిజనుల చేత డబ్బు ఆశ చూపించి, డబ్బును ఎరగా వేస్తూ తవ్వకాలు జరిపిస్తున్న ఉదాంతం వెలుగులోకి వచ్చింది. అమాయక గిరిజనులకు వంట సామగ్రిలతో సహా అక్కడకు తరలించి అక్కడే వంటావార్పు నిర్వహించి తవ్వకాలు జరిపిస్తున్నారు. అనుకోకుండా జరగరాని ప్రమాదం జరిగితే ప్రాణాలు గాలిలో కలిసిపోయే ప్రమాదం ఉంది అక్కడ. గతంలో రంగురాళ్లు తవ్వకాల్లో ముగ్గురు ప్రాణాలు పోతే ఎవరిది బాధ్యత. లక్షల్లో వ్యాపారం జరిగినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఇంత జరుగుతున్నా అటువైపు కన్నెత్తి కూడా చూడని ఫారెస్ట్ అధికారులు, ఫారెస్ట్ అధికారుల నిర్లక్ష్యానికి కారణమేంటి? అని తెలిసి కూడా సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారనరి అనేక అనుమానాలు తావిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తవ్వకాలను నిలుపుదల చేసి క్వారీలో ఉన్న సొరంగాలను మూసివేయుటకుచర్యలు తీసుకోవాలని స్థానిక గ్రామస్తులు కోరుతున్నారు.

# కులం.. మతం చూడం.. అర్హతే ప్రామాణికం.. అదే రాజన్న రాజ్యం

7వ పేజీ తరువాయి

అక్కచెల్లెమ్మలతో సమావేశమై వారి ఆర్థిక పరిపుష్టికి జగనన్న ప్రభుత్వం సున్నా వడ్డీ పథకాలు వలన మహిళా కుటుంబాలకు సంఘాలకు ఏవిధమైన లబ్ధి కలిగింది. తెలియజేసి భవిష్యత్‌లో జగనన్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు, వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కలిదిండి బద్రీనాథ్, 60వ వార్డు కార్పొరేటర్ పివి సురేష్, 40వ వార్డు కార్పొరేటర్ నాగేశ్వరరావు, 61వ వార్డు కార్పొరేర్ కొణతాల సుధా, మాజీ కార్పొరేటర్ పిల్లా కన్నబాబు, 90వ వార్డు నాయకులు నమ్మి శ్రీను, వార్డునాయకులు బీశెట్టి గణేష్, సింగవరపు సత్యనారాయణ చంటి స్థానిక నాయకులు సచివాలయ సిబ్బంది, ఆర్పీలు, వాలంటీర్లు, యువత,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# లోన్ యాప్ రుణాలు తీసుకోవద్దు.. వేధింపులకు గురికావొద్దు

## మోసపూరిత రుణ యాప్‌ల పట్ల ప్రజలు జాగ్రత్త వహించాలి : అనకాపల్లి జిల్లా ఎస్పీ గౌతమి శాలి

(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)



మోసపూరిత రుణ యాప్‌ల పట్ల ప్రజలు జాగ్రత్త వహించాలని, లోన్‌యాప్ రుణాలు తీసుకొని వేధింపులకు గురికావొద్దని అనకాపల్లి జిల్లా ఎస్పీ గౌతమి శాలి విజ్ఞప్తి చేశారు. ఇటీవలికాలంలో వినిపిస్తున్న ఆన్‌లైన్ లోన్ యాప్ మోసాలపై జిల్లా ఎస్పీ మాట్లాడుతూ లోన్ యాప్స్ అనేక దారుణాలకు కూడా కారణం అవుతున్నాయన్నారు. లోన్ యాప్స్‌లో రుణాలు తీసుకొనేవారి స్మార్ట్ ఫోన్లలోని కాంటాక్ట్స్, ఇతర వ్యక్తిగత సమాచారం యాప్ నిర్వహించేవారికి అనుసందానించబడి ఉంటుందన్నారు. రుణం తీసుకున్నవారు ఈఎంఐ చెల్లించడంలో విఫలం అయితే మానసికంగా వేధించడంతో పాటు, వారి కాంటాక్ట్ లిస్ట్‌లో ఉన్న వారికి చెబుతామని, పరువు తీస్తామని బెదిరింపులు, అసభ్య పదజాలంతో దూషించడంతో పాటు, డిఫాల్టర్ల చిత్రాలను రేపిస్ట్ లేదా భికారీ నెంబర్ 1 దొంగ వంటి ట్యాగ్‌తో మార్ఫింగ్ చేస్తూ చనిపోయినట్టు ప్రకటిస్తుంటారని పేర్కొన్నారు. రుణాలు తీసుకొనే వారి వ్యక్తిగత, కుటుంబ సభ్యుల ఫొటోలను అశ్లీలంగా మార్చి వారి కుటుంబ సభ్యులకు లేదా తమ ఫోన్ కాంటాక్ట్ లిస్ట్‌లో ఉన్న నెంబర్‌లకు లేదా ఇంటర్నెట్‌లో పెట్టి తమను మానసిక ఆందోళనకు గురిచేసి మీ ప్రతిష్టకు భంగం కలిగించడం వంటివి చేస్తున్నారన్నారు. రుణాలు ఇచ్చే యాప్‌ల ప్రతినిధులు ఎవరైనా అసభ్యకరంగా మాట్లాడి, వేధింపులు, బెదిరింపులకు పాల్పడితే, ఎటువంటి అఘాయిత్యాలకు పాల్పడకుండా ధైర్యంగా వ్యవహరించి తక్షణమే జిల్లా పోలీస్ డయల్ 100, వాట్సాప్ నెంబర్ 9505200100కి సమాచారం అందజేయాలని సూచించారు. ప్రజలు ముఖ్యంగా చదువుకుంటున్న యువత, మహిళలు ఈ ఆన్‌లైన్ ఇన్‌స్టెంట్ లోన్ యాప్‌ల పట్ల ఆకర్షితులు కాకుండా అప్రమత్తంగా ఉండాలని, అనధికార లోన్ యాప్‌లను ఇన్‌స్టాల్ చేసేటప్పుడు తమ కాంటాక్ట్స్, మీడియా, గ్యాలరీ, కెమెరాలకు సంబంధించి ఎటువంటి పర్మిషన్స్ ఇవ్వొద్దని, రుణాలు తీసుకునే విషయంలో బ్యాంకుల్ని, ప్రముఖ ఫైనాన్సింగ్ సంస్థల్ని ఆశ్రయించడమే శ్రేయస్కరమని జిల్లా ఎస్పీ ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు.

# ఎఎల్‌పురం కళాశాల ప్రహరీనిర్మాణానికి శంకుస్థాన

గొలుగొండ సెప్టెంబర్ 9, ప్రభాతవార్త



మండలంలో ఎఎల్‌పురం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రహరీ నిర్మాణ పనులకు నర్సీపట్నం మార్కెట్ కమిటీ చైర్మెన్ చిటికెట భాస్కరనాయుడు శుక్రవారం శుంకుస్థాపన చేసారు. ఎంపిపి గజ్జలపు మణికుమారి, సర్పంచ్ లోచుల సుజాతతో కలసి పనులను ప్రారంభించారు. కళాశాలల్లో మరామత్తుతో పాటు ప్రహరీ నిర్మాణంకు నాడు-నేడులో నిధులు మంజూరైనట్లు తెలిపారు. కళాశాలలో భవనాలకు తెలెత్తిన కొన్ని మరామత్తులు చేపట్టడమే కాకుండా కళాశాల మెత్తం స్థలానికి ప్రహరి నిర్మాణం చేస్తున్నామని అన్నారు. కొత్త ప్రభుత్వం మెదట విడతలో కొన్ని పాఠశాలను అదునీకరించగా రెండవ దఫాలో మరికొన్ని ప్రధాన పాఠశాలలు, కళాశాలను ఏంపిక చేయడం జరిగిందని వీరు తెలిపారు. నిర్మాణ పనులు వేగవంతం చేయాలని అలాగే మరామత్తులు పూర్తి స్థాయితో చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గంగరాజు,ఇంజనీర్ సత్య నారాయణ,ఎంపిటీసి బుల్లిప్రసాద్, కళాశాల సిబ్బంది, సచివాలయం సిబ్బంది పాల్గోన్నారు.

# అభివృద్ధి పనులపై ప్రత్యేకాధికారి సమీక్ష


నక్కపల్లి,సెప్టెంబర్9, ప్రభాతవార్త

మండలంలోని పలు సచివాలయాల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులపై మండల ప్రత్యేకాధికారి శ్రీలత సమీక్ష నిర్వహించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎండిఓ దెందుకూరి సీతారామరాజు ఆధ్వర్యంలో జగనన్న గృహనిర్మాణాల వేగవంతంపైన మండలానికి సంబంధించిన పలు విషయాలపై చర్చించారు. ఏ ఒక్క గ్రామంలో కూడా ఏ పని నేర్చుకోకుండా అన్ని సక్రమంగా జరిగేటట్లు కృషి చేయాలని సూచించారు. ఈఓఆర్డి వెంకట నారాయణ, కార్యదర్శులు శ్రీనివాసరావు, సత్యనారాయణ ఉన్నారు.

# ఘనంగా విజయదుర్గాదేవి ఆలయ శరన్నవరాత్రి ఉడుపురాట మహోత్సవం

## 26 నుంచి అక్టోబర్ 5 వరకు ఉత్సవాలు ఆలయ ధర్మకర్త బంగారు లక్ష్మి

పిఎం పాలెం సెప్టెంబర్ 9 ప్రభాతవార్త



టైలర్స్ కాలనీ శ్రీ విజయదుర్గాదేవి ఆలయ శరన్నవరాత్రి ఉడుపు రాట మహోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. టైలర్స్ కాలనీ, శ్రీ విజయదుర్గా దేవి ఆలయ ధర్మకర్తలు బంగారు సుబ్బారావు, లక్ష్మీదంపతుల ఆధ్వర్యంలో ఆలయ ప్రధానార్చకులు శ్రీకాంత్ శర్మ శాస్త్రోక్తంగా ఆలయ ప్రాంగణంలో ధర్మకర్త మండలి సభ్యులు బంగారు అశోక్ కుమార్, ఝాన్సీ దంపతులచే పూజలు జరిపించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త బంగారు లక్ష్మి మాట్లాడుతూ మధురవాడ పరిసర ప్రాంతాల ప్రజలు సుభిక్షంగా ఉండాలని అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవాలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది కూడా ఉత్సవాలను ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని అన్నారు. ప్రతీ రోజు అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు సహస్ర కుంకుమార్చన పంచామృత అభిషేకాలు హోమాలతో పాటుగా కలశయాత్ర గోపూజ వసంతోత్సవం అన్నసమారాధన, అఖండ దీపారాధన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ 7వ వార్డు అధ్యక్షులు పోతిన శ్రీనివాసరావు మాట్లాడుతూ అమ్మవారి కరుణా కటాక్షాలతో రాష్ట్రాభివృద్ధి ఆటంకాలు లేకుండా ముందుకు సాగాలని జగన్మాతను ప్రార్థించినట్లు పేర్కొన్నారు. ఈ ఉడుపు రాట మహోత్సవంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# పాఠశాలను సందర్శించిన టాటా ఇనిస్టిట్యూట్ సోషల్ సైన్సెస్ సంస్థ ప్రతినిధులు

పిఎం పాలెం సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

వసతుల కల్పించి ప్రభుత్వం ఏ కార్యక్రమాన్ని అమలు చేయమని అప్పగించినా అమలు చేయడానికి ఉపాధ్యాయులు సిద్ధంగా ఉన్నారని సునీల్ శర్మ కాలనీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.సన్యాసిరావు అభిప్రాయ పడ్డారు. ప్రభుత్వ కార్యక్రమాలు అమలులో ఎదురవుతున్న సమస్యలు అనే అంశంపై పరిశోధన నిర్వహిస్తున్న శుక్రవారం టాటా ఇనిస్టిట్యూట్ సోషల్ సైన్సెస్ సంస్థ ప్రతినిధులు ఆ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా హెచ్ఎం సన్యాసిరావు నాడు నేడు పనులను గురించి పాఠశాలల్లో వచ్చిన సరికొత్త వసతులను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో టాటా ఇనిస్టిట్యూట్ రీసెర్చ్ స్కాలర్స్ ఇ.చంద్రశేఖర్, నితింకుమార్, పి.వెంకటేష్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జాతరగట్టు దుర్గాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

పిఎం పాలెం సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

మధురవాడ చంద్రంపాలెం జాతరగట్టు మీద కొలువై ఉన్న శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయంలో శుక్రవారం సందర్భంగా అమ్మవారికి నిత్యార్చనతో పూజలు ప్రారంభించి, ప్రత్యేక కుంకుమార్చన పుష్పార్చన, మొదలగు పూజ కార్యక్రమాలు ఆలయ అర్చకులు పట్నాల హరి ప్రసాద్ శర్మ మూర్తి శర్మ, హరిచరణ్ తదితరులుజరిపించారు. సాయంత్రం అమ్మవారికి ప్రత్యే క పంచామృతాభిషేకం జరిగింది. భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు ప్రసాదాన్ని పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు పిల్లా సూరిబాబు సెక్రటరీ నాగోతి తాతారావు, కోశాధికారి పిల్లా శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు పిల్లా వెంకటరమణ, పోతిన పైడిరాజు, పిల్లా మోహన్ శివ కృష్ణ, కేశనకుర్తి అప్పారావు, ముఖ్య సభ్యులు పిల్లా అప్పన్న, పి.రాజు, పిల్లా లక్ష్మణ్ పాత్రుడు, ఎస్.రమేష్, పి.తమ్మునాయుడు తదితరలు పాల్గొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చేయడం జరిగింది. ఈ రోజు ప్రసాదంను మధురవాడ వాస్తవ్యులు జోగిరాజు, సృజన దంపతులు ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసి ప్రసాదంను భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు పంపిణీ చేయడం జరిగింది.

# నావద్ద ఆధారాలున్నాయి - న్యాయం చేయండి

అనకాపల్లి,సెప్టెంబర్9,ప్రభాతవార్త

ఏపీ ఐఐసి ఇండస్ట్రీయల్ కారిడార్ భూ సేకరణ కోసం తీసుకున్న తమ భూములకు సంబంధించి ఆధారాలున్నాయని, మాకు న్యాయం చేయాలని కోరుతూ, స్టీల్‌ప్లాంట్ ల్యాండ్ డిప్యూటీ కలెక్టర్‌కు విన్నవించుకున్నారు. ఈ మేరకు మండలంలోని వేంపాడు రెవెన్యూ పరిధిలో ఉన్న మూలపర్రకు చెందిన సూరకాసుల చంటమ్మ,గోవిందు, సత్తిబాబు డిప్యూటీ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. తమకు వేంపాడురెవెన్యూ పరిధిలో జిరాయితీ భూమి ఉందని అందులో జీడి,మామిడి, కొబ్బరిపంటలు పండించే వారిమని, ఈ ఉన్న భూమి ఏపిఐఐసిలో భాగంగా నియమించిన అధికారులు సర్వే చేసి ఈ పూర్వాజితమని, వారసత్వం ద్వారా వచ్చిందని, ఆ ఆధారాల మేరకు అకౌంట్‌లలో పరిహారం అందజేసారని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. మాకు రావాల్సిన మొత్తం పరిహారం వచ్చిందని, ఏవిధమైన అదనపు పరిహారం రాలేదని, రెవెన్యూ అధికారులకు ఈ భూములకు సంబంధించిన రికార్డులు సమర్పించడం జరిగిందని, అటువంటిది లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని అధికారులు ఎదుట వాపోయారు. వేంపాడు గ్రామరెవెన్యూ మూలపర్ర గ్రామపరిధిలో ఏపీ ఐఐసి భూ సేకరణలో రైతులకు రావాల్సిన నష్టపరిహారం అందడం జరిగిందని చంటమ్మ, గోవిందు, సత్తిబాబులు వివరించారు. రైతులకు రావాల్సిన పరిహారం ఇప్పించారని, రైతులందర సమక్షంలో వాగ్మూలం కూడా ఇవ్వడం జరిగిందని, కానీ ఇందులో అక్రమాలు జరిగాయని, ఐదు సంవత్సరాల అనంతరం తప్పుడు ఆరోపణలు చేసి అభియోగాలు చేయడం సరైనది కాదని, ఈ ఆరోపణలు నమ్మవద్దని ఇచ్చిన వినతిపత్రంలో వారు పేర్కొన్నారు. ఈమేరకు సూరకాసుల గోవిందు మాట్లాడుతూ, ఎక్కడా తప్పుచేయాల్సిన అవసరం లేదని, సర్వేనెంబరు 384లో 6-బి,6-సి, 6-డి కు సంబంధించి పూర్తి వివరాలు ఉన్నాయని గోవిందు తెలిపారు. ఎస్‌డిసి సమాచారం ఇచ్చిన సమాచారం అందజేసిన మేరకు కలవడం జరిగిందని, ఆమేరకు వివరాలు అందజేయడం జరిగిందని చెప్పారు.

# విజేతలకు బహుమతులు పంపిణీ



నక్కపల్లి,సెప్టెంబర్9,ప్రభాతవార్త:

వినాయక నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా మండలంలోని వెదుర్లపాలెం గ్రామంలో సర్పంచ్ వెదుర్ల వరలక్ష్మి, వెదుర్ల వెంకటరమణ, మాజీ సర్పంచ్ వెదుర్ల పాపారావుల ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి రాష్ట్ర కాపుకార్పోరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, బహుమతులు అందజేశారు. ఇంటువంటి పోటీల వలన గ్రామీణ ప్రాంత వాతావరణాన్ని ప్రజల్లో కల్పించిన వారిమవుతామని అన్నారు. గ్రామాభివృద్ధికి పాటుపడుతున్న సర్పంచ్ వరలక్ష్మి, భర్త వెంకటరమణలను వీసంరామకృష్ణ అభినందించారు.

# ఎక్కిన కొబ్బరి చెట్టే విరిగింది .. మృత్యువాత పడిన వ్యాపారి


నక్కపల్లి,సెప్టెంబర్9, ప్రభాతవార్త:





తన వృత్తి కొబ్బరి కాయల వ్యాపారం. నిత్యం కొబ్బరి కాయలు ఉన్న కొబ్బరిచెట్ల నుండి తీయిస్తూ తనూ కూడా చెట్లు ఎక్కుతుంటాడు. ఆ కొబ్బరి చెట్టే ఆ వ్యాపారి మృతికి కారణమైన సంఘటన. మండలంలోని రాజయ్యపేటలో శుక్రవారం ఈ సంఘటన చోటు చేసుకుంది. ఎస్.రాయవరం మండలం ఎస్.రాయవరానికి చెందిన వీర్ల చినబాబ్జీ (65) కొబ్బరి కాయల వ్యాపారం చేస్తుంటాడు. ఎప్పటిలాగానే శుక్రవారం కొబ్బరి కాయల వ్యాపారం కోసం తను కొనుగోలు చేసిన కొబ్బరి చెట్ల కాయలను తీసేందుకు ఎక్కాడు. ఈ సమయంలో కొబ్బరి చెట్టు క్రింది భాగంగా తెగుళుతో కుల్లిపోయి ఉండటం వల్ల ఒకేసారి నేలకొరిగింది. ఆ సమయంలో చినబాబ్జీ చెట్టుపై ఉండటంతో తీవ్రంగా గాయపడ్డాడు. హుటాహుటిన అనకాపల్లి ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గంలో మధ్యలో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న వెంటనే సంఘటన స్థలాన్ని జెడ్పీటిసి గోసల కాసులమ్మ పరిశీలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు నక్కపల్లి పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అభివృద్ధి పనులు పరిశీలన - రికార్డులు తనిఖీ



నక్కపల్లి,సెప్టెంబర్9, ప్రభాతవార్త:

మండలంలోని చినతీనార్ల, ఉపమాక సచివాలయాల పరిధిలో చేపడుతున్న పలు నిర్మాణ పనులను మండల ప్రత్యేకాధికారి శ్రీలత శుక్రవారం పరిశీలించారు. త్వరిత గతంగా జగనన్న గృహ నిర్మాణాలు, సచివాలయ భవన నిర్మాణాలు పూర్తి చేయాలని సూచించారు. ఈమేరకు చినతీనార్లలో పంచాయితీ రికార్డులను తనిఖీ చేశారు. అన్ని సక్రమంగా ఉండటంతో సంతృప్తి వ్యక్తం చేశారు. ఆమెతోపాటు ఎండిఓ దెందుకూరి సీతారామరాజు, ఈఓపిఆర్ఆర్డి వెంకట నారాయణ, హౌసింగ్ ఏ.ఈ, కార్యదర్శి శ్రీనివాసరావు, సర్పంచ్ ఎరిపల్లి ముసలయ్య ఉన్నారు.

# అభ్యర్ధుల ఎంపిక తాత్కాలికంగా నిలుపుదల

పాడేరు,సెప్టెంబర్ 9,ప్రభాతవార్త:

పై అధికారును ఉత్తర్వులు మేరకు పాడేరు ఐటిడిఎ పరిధిలో గల 11ఈఎంఆర్ స్కూల్స్‌ల్లో 2022-23 విద్యా సంవత్సరం నకు గెస్ట్ టీచర్ ప్రాతిపధికన టిజిటి మరియు పిజిటిగా పనిచేయుటకు ధరఖాస్తు చేసుకున్న అభ్యర్ధుల ఎంపిక ప్రకృయతాత్కాలికంగా నిలుపుదలచేస్తున్నామని తదుపరి ఆదేశాలు వచ్చిన తర్వాత మిగిలిన ఎంపిక ప్రకృయ సమాచారం పత్రికా ముఖంగా తెలియజేయనున్నామని పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి రోణంకి గోపాలకృష్ణ శుక్రవారం విడుదల చేసినొక ప్రకటనలో పేర్కొన్నారు.

# గర్భిణులకు అల్పాహారం పంపిణీ

గొలుగొండ సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

సత్యసాయి సేవాధళ్ భజన మండలి అధ్వర్యంలో గర్భినీలకు అల్పిహారంను ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో డాక్టర్లు మరి ప్రవీణ్, ప్రణతిచే పంపిణీ చేయించారు. కొంగ కొంగసింగి సాయిరాం బజనమండలి సభ్యులు సుంకరి మంగరాజు, ఈశ్వరమ్మ దంపతలు సమకూర్చిన అల్పాహారం పులిహోర, అరటిపళ్ళు, మంచినీరు డాక్టర్ చేతులు మీధిగా గిరిజన గర్భినీలకు అందించారు. ప్రతీ వారం సాయిరాం సేవా ట్రస్టు చేపడుతున్న సేవా కార్యక్రమంలో భాగంగానే నేడు తమ వంతు సాయింగా 80మందికి అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణాదేవిపేట సేవాధళ్ సభ్యులు, సిబ్బంది పాల్గోన్నారు.

# గర్భిణీమహిళలకు పౌష్టికాహారం పంపిణీ

పాయకరావుపేట, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

పాయకరావుపేట మండలం శ్రీరామపురం ప్రాధమికవైద్యఆరోగ్యకేంద్రం వద్ద శుకృవారం 72మంది గర్భిణీ మహిళలకు పౌష్టికాహారం పంపిణీ కార్యక్రమం డాక్టర్ పికావ్య చేతులమీదుగా అందచేసారు. శ్రీసరస్వతీ విద్యాసేవాసమితి పేరిట ప్రతినెలా 9వతేదిన గర్భిణీ మహిళలకు సంస్థ అధ్యక్షుడు శివరామకృష్ణ పౌష్టికాహారం పంపిణీచేస్తున్న సంగతి తెలిసిందే.

10-9Pg7exHMNWJQE:Layout 1 9/10/22 1:06 AM Page 1





# గిరిజనుల సమస్యల పరిష్కారానికై స్పెషల్‌డ్రైవ్

## – రాష్ట్ర ఎస్టీ కమీషన్ ఛైర్మన్ కుంబా హరిబాబు

**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబరు 9 ప్రభాతవార్త:** జిల్లాలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికై స్పెషల్‌డ్రైవ్ నిర్వహించాలని రాష్ట్ర ఎస్టీ కమీషన్ ఛైర్మన్ డాక్టర్ కుంబా రవిబాబు జిల్లా అధికారులను ఆదేశించారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం జిల్లాకు వచ్చిన ఆయన రెండవరోజైన శుక్రవారం సాయంత్రం జిల్లాపరిషత్ కార్యాలయ సమావేశమందిరంలో జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వాడిగా వేడిగా జరిగిన ఈ సమావేశంలో కుంభా హరిబాబు జిల్లా పర్యటనలో తన దృష్టికి వచ్చిన గిరిజనుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. సమావేశానికి కొందరు అధికారులు పూర్తి సమాచారంతో హాజరుకాకపోవడంపై ఆయన అసంతృప్తి వ్యక్తపరిచారు. సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ జిల్లాలోని అనేక ప్రాంతాలలో గిరిజనుల పిల్లలకు కనీసం ఆధార్‌కార్డులు లేవన్నారు. ఇక అనేక గిరిజన ప్రాంతాలలో రోడ్లు తదితర మౌళిక సదుపాయాలు లేవన్న ఆయన ఇందుకు కారణం జిల్లాస్థాయిలోని పాలనాపరమైన లోపాలేనన్నారు. ప్రభుత్వస్థాయిలో గిరిజనుల సంక్షేమానికి రూ. కోట్ల రూపాయలు కేటాయిస్తున్నా క్షేత్రస్థాయికి ఆ నిదులు చేరడం లేదన్న ఎస్టీ కమీషన్ ఛైర్మన్ పాలనాపరమైన లోపాలే ఇందుకు కారణాలుగా కనిపిస్తున్నాయన్నారు. అదేవిధంగా బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ విషయంలోనూ జిల్లాలో అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనపడుతోందన్న ఆయన జిల్లా పర్యటనలో తన దృష్టికి వచ్చిన ఇటువంటి సమస్యలన్నీ రెండు నెలల్లో పరిష్కరించాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. అదేవిధంగా గిరిజనులపై జరుగుతున్న దాడులపై కఠినంగా వ్యవహరించాలని పోలీస్ అధికారులను ఆదేశించామన్న కుంభా హరిబాబు కావలిలో భూములు లేని నిరుపేద గిరిజనులకు భూములు పంపిణీ చేయాలని కలెక్టర్‌కు సూచించామన్నారు. కాగా ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కేవీఎన్‌చక్రధర్‌బాబు, జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్, నెల్లూరు నగరపాలకసంస్థ కమీషనర్ హరిత, ఏఎస్పీ హిమవతి, ఐటిడిఏ పీఓ మందరాణి, ఎస్టీ కమీషన్ సభ్యులయిన మురళి, శంకర్, రామలక్ష్మి, లీలాసురేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జీవిత చలనశీలి కాళోజి

## త్వరలోనే టిఎస్‌ఆర్టీసిలో మరిన్ని సంక్షేమ పథకాలు: ఛైర్మన్ బాజిరెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** పుట్టుక చావులు కాకుండా బతుకంతా తెలంగాణకు అంకితం చేసిన మహనీయుడు కాళోజి అని టిఎస్‌ఆర్టీసి ఛైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. నిజాం దమననీతికి, నిరంకుశత్వానికి వ్యతిరేకంగా హక్కుల కోసం పోరాడిన ప్రజలమనిషి కాళోజి అని కొని యాడారు. శుక్రవారం బస్‌భవన్‌లో ప్రజాకవి కాళోజి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల విమోచన కోసం గళమెత్తిన కాళోజి జన్మదినాన్ని సీఎం కేసీఆర్ తెలంగాణ భాషా దినోత్సవంగా ప్రకటించి గౌరవించారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వరంగల్‌లో నెలకొన్న ఆరోగ్య విశ్వవిద్యాలయానికి ఆయన పేరు పెట్టడమే కాకుండా హన్మకొండ పట్టణంలో కాళోజి కళాక్షేత్రం నిర్మిస్తున్నారని తెలిపారు. ఒక గొప్ప వ్యక్తి ఆచరణలో ప్రతి ఒక్కరూ నడవాలని సూచించారు. అతి త్వరలోనే టీఎస్ ఆర్టీసిలో మరిన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెడతామనీ, సీఎం కేసీఆర్ సహకారంతో ఆర్టీసీని నష్టాల నుంచి లాభాల బాటలోకి తీసుకు వెళతామని చెప్పారు. టీఎస్ ఆర్టీసి ఇప్పుడిప్పుడే నష్టాల నుంచి బయటికి వస్తున్నదనీ, దీనికోసం ఆర్టీసిలోని ప్రతీ ఉద్యోగి సైనికుడిలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సంస్థ అభివృద్ధికి కృషి చేస్తున్న విసి, ఎండి విసి సజ్జనార్, ఇడిలు, ఇతర అధికారులను అభినందించారు.

# వారంలో నీట్ రాష్ట్ర స్థాయి ర్యాంకుల ప్రకటన!

## 33 కాలేజీల్లో 5,965 ఎంబిబిఎస్ సీట్లు

**హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** వైద్య విద్య ప్రవేశాల కోసం నిర్వహించిన నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్(నీట్)-2022 ఫలితాలు బుధవారం వెలువడిన నేపథ్యంలో వారంలో రాష్ట్ర ర్యాంకులను విడుదల చేయడానికి కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ కసరత్తు ప్రారంభించింది. ఆలిండియా ర్యాంకులను ప్రకటించిన నేపథ్యంలో వారం రోజుల్లోనే రాష్ట్రస్థాయి ర్యాంకులను ప్రకటించడానికి చర్యలు చేపట్టినట్టు యూనివర్సిటీ అధికారులు తెలిపారు. ఈ ఏడాది రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు, మైనారిటీ కాలేజీల్లో కలిపి ఇప్పటి వరకు 5,965 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులో ఉన్నాయి. మరో మూడు ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు కూడా మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా(ఎంసీఐ)అనుమతిస్తే మరో 300 సీట్లు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. రాష్ట్రంలోని 33 ప్రభుత్వ, ప్రైవేటు, మైనారిటీ కాలేజీల్లో మొత్తం 5,965 సీట్లు అందుబాటులో ఉన్నాయి. గత ఏడాది వరకు 10 ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 1765 సీట్లు అందుబాటులో ఉండగా.. 23 ప్రైవేటు, మైనారిటీ మెడికల్ కాలేజీల్లో 3,600 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఇటీవల 3 ప్రైవేటు మెడికల్ కాలేజీలకు సంబంధించిన అడ్మిషన్లను రద్దు చేసిన నేపథ్యంలో 3600 సీట్లలో 450 సీట్లు తగ్గే అవకాశం ఉంది. వాటిని తీసేస్తే 3150 సీట్లు అందుబాటులో ఉంటాయి. వీటిలో ఒక ప్రైవేటు కాలేజీకి అడ్మిషన్ల ప్రక్రియ కంటే ముందే అనుమతి వచ్చే అవకాశం ఉంటుందని హెల్త్ యూనివర్సిటీ వర్గాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో అడ్మిషన్ల ప్రక్రియ నాటికి ప్రైవేటు మెడికల్ కాలేజీల్లో 3,300 సీట్లు అందుబాటులో ఉండే అవకాశం ఉంది. రాష్ట్రంలో ఈ ఏడాది 8 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రారంభించాలని నిర్ణయించింది. వాటిలో సంగారెడ్డి, జగిత్యాల, నాగర్‌కర్నూల్, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, వనపర్తి మెడికల్ కాలేజీలకు ఇప్పటికే అనుమతులు వచ్చాయి. దీంతో 8 కాలేజీల్లో 900 సీట్లు అందుబాటులో రానున్నాయి. వీటితో కలిపితే మొత్తం 16 ప్రభుత్వ కాలేజీల్లో 2,665 సీట్లు అందుబాటులో ఉంటాయి. రామగుండం, మంచిర్యాల మెడికల్ కాలేజీలకు కూడా అనుమతులు వస్తే మరో 300 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంటుందని హెల్త్ యూనివర్సిటీ ఉన్నతాధికారులు చెబుతున్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 85 శాతం సీట్లను కన్వీనర్ కోటాలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన విద్యార్థులతో భర్తీ చేయనుండగా.. మరో 15 శాతం సీట్లను నేషనల్ పూల్‌లో భాగంగా దేశంలోని ఇతర రాష్ట్రాల విద్యార్థులతో కన్వీనర్ కోటాలోనే సీట్లను భర్తీ చేయనున్నారు. ఇక రాష్ట్రంలోని ప్రైవేటు, మైనారిటీ కాలేజీల్లోని ఎంబీబీఎస్ సీట్లలో 50 శాతం సీట్లను కన్వీనర్ కోటాలోనూ.. మరో 50 శాతం సీట్లను మేనేజ్‌మెంట్, ఎన్‌ఆర్‌ఐ కోటాలను భర్తీ చేయనున్నారు. ఈ ఏడాది నీట్ పరీక్షకు తెలంగాణ రాష్ట్రం నుంచి 61,207 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 59,296 మంది పరీక్షకు హాజరయ్యారు. పరీక్ష రాసిన వారిలో 35,148 మంది(59.27 శాతం) మంది అర్హత సాధించారు. రాష్ట్రంలో నీట్ పరీక్ష రాసిన విద్యార్థులు తమకు వచ్చిన ఆలిండియా ర్యాంకులను చూసుకొని ఆందోళన చెందుతున్నారు. అయితే ఆలిండియా ర్యాంకులతో పోల్చితే రాష్ట్ర ర్యాంకులు చాలా తక్కువగా ఉంటాయన్నారు.

# తెనాలి నుండే పోటీచేస్తా.. అభివృద్ధి చేసి చూపిస్తా..

## జనసేన రాష్ట్ర పిఎసి ఛైర్మన్, మాజీ స్పీకర్ నాదెండ్ల మనోహార్

**కొల్లిపర,సెప్టెంబరు 9 ప్రభాతవార్త:** రానున్న రోజుల్లో మరలా తెనాలి నియోజకవర్గం నుంచి పోటీ చేసి ప్రజల అదరాభిమానాలతో మంచి మెజార్టీతో గెలిచి చూపిస్తానని జనసేన రాష్ట్ర పీఏసీ ఛైర్మన్,మాజీ స్పీకర్ నాదెండ్ల మనోహార్ పేర్కొన్నారు.శుక్రవారం మండల కేంద్రం కొల్లిపరలో సినీ నిర్మాత,జనసేన నాయకుడు వీఎస్.రామిరెడ్డి స్వగృహంలో జరిగిన సమావేశంలో నాదెండ్ల మాట్లాడుతూ అభివృద్ధి చేయటానికి చిత్తశుద్ధి ఉండాలే గాని ఉపన్యాసాలతో కాదన్నారు.గతంలో తాను ఈ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా గెలుపొంది నియోకవర్గాన్ని రూ.1200 కోట్లతో అభివృద్ధి చేసానని..దానిలో ఒక్క కొల్లిపర మండలంలోనే రూ.600 కోట్లు ఖర్చు చేసి రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేసానని చెప్పారు.రాష్ట్రంలోనే కొల్లిపర మండలాన్ని అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దటమే లక్ష్యంగా పెట్టుకున్నానని స్పష్టం చేసారు.మండలాన్ని మరింత అభివృద్ధి బాటలో నడిపించటానికి తనవంతు కృషి చేస్తానన్నారు.చాలా రోజులు తర్వాత కొల్లిపర మండలం రావటం జరిగిందని..తనపై కొల్లిపర మండల ప్రజలు చూపిన అభిమానాన్ని ఎప్పటికీ మరువనన్నారు.గతంలో కొల్లిపర మండలంలో ఎక్కడ ఏ కార్యక్రమం జరిగినా ప్రజల ఆనందోత్సహాల మధ్య జరిగేదని..మరలా ఆ రోజులు తిరిగి వస్తాయన్నారు.నిధులు సమీకరణ ఒక ఎత్తయితే అభివృద్ధి చేయటం మరొక ఎత్తన్నారు.రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని రానున్న రోజుల్లో ఈ ప్రాంతంలో భూగర్భజలాలు మెరుగుపర్చేందుకు చెడ్‌డ్యామ్ నిర్మించటానికి తనవంతు కృషి చేస్తానన్నారు.సమావేశంలో జనసేన రాష్ట్ర జాయింట్ కార్యదర్శి బండారు రవికాంత్,మండల పార్టీ అద్యక్షుడు యర్రు వెంకయ్యానాయుడు, మాజీ మార్కెట్ యార్డు ఛైర్మన్ తోటకూర వెంకటరమణారావు,జిల్లా కార్యదర్శి పెరికల రాంబాబు,మండల ప్రధాన కార్యదర్శి పోసా చౌడేశ్వరరావు,వివిధ గ్రామాల జనసేన నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# రైల్వే కార్మికుల సంక్షేమమే ధ్యేయం

## - గుంతకల్లు సీనియర్ డిపిఓ బాధ్యతలు చేపట్టిన చౌహాన్



**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త** రైల్వే కార్మికుల సమస్యలను సానుకూల వాతావరణంలో, దృక్పథంతో పరిష్కరించడంతోపాటు, వారి సంక్షేమంకై కృషి చేయవలసిన బాధ్యత తమపై ఉందని గుంతకల్లు సీనియర్ డిపిఓ జయశంకర్‌చౌహాన్ పేర్కొన్నారు. దక్షిణ మధ్య రైల్వేజోన్ పరిధిలో సిబ్బంది వ్యవహారాల విభాగంలో పనిచేస్తున్న పలువురు అధికారులకు పదోన్నతులు కల్పించడంతోపాటు ఇంకొందరికి ఖాళీల ప్రాతిపదికన స్థాన చలనం కల్పిస్తూ సంబంధిత ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేసిన విషయం విధితమే. ఇక్కడ సీనియర్ డిపిఓగా పనిచేస్తున్న అనురాగ్ వాధ్వను భారతీయ రైల్వే అనుబంధ సంస్థ క్రిస్, హెచ్‌ఆర్ విభాగం అధికారిగా డిప్యూటేషన్ మంజూరు చేసిన విషయం తెలిసిందే. దీంతో ఆయన స్థానంలో, జయశంకర్ చౌహాన్‌ను సీనియర్ డిపిఓగా పదోన్నతి కల్పించి గుంతకల్లు డివిజన్‌కు బదిలీ చేశారు. గతంలో చౌహాన్, గ్రూప్ బి అధికారిగా ఎంపికై, గుంతకల్లు, విజయవాడ డివిజన్లలో ఎపిఓగా, సీనియర్‌స్కేల్ పదోన్నతిపై సికింద్రాబాద్‌లోని లాలాగూడ వర్క్‌షాప్ డబ్ల్యూపిఓగా, నాందేడ్ డివిజన్ డిపిఓ (కోఆర్డినేటర్)గా విధులు నిర్వర్తిస్తూ, ప్రస్తుతం జెఎ పదోన్నతిపై గుంతకల్లు డివిజన్ సీనియర్ డిపిఓగా నియమితులైన గురువారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆయన డిఆర్ఎం కె.వెంకటరమణారెడ్డి, అదనపు డిఆర్ఎం సూర్యనారాయణ, మురళీకృష్ణ, ఆయా విభాగాల సంబంధిత ఉన్నతాధికారులను గౌరవ పూర్వకంగా కలిశారు. అలాగే తన విభాగం అధికారులు కిశోర్‌కుమార్, బరొసీ, ఆయా విభాగాల సీనియర్ సబార్డినేటర్లతో సమావేశమై రైల్వే కార్మికుల సమస్యలను సాధ్యమైనంత మేరకు సానుకూలంగా పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా పలువురు కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గిన్నెస్ బుక్ విజేత దీపక్ రెడ్డికి సీఎం జగన్ అభినందనలు



**విజయవాడ,సెప్టెంబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రతిరంగంలోని తెలుగువారే విశ్వకీర్తిని సాధించాలనే ఆకాంక్షను ఏపీ సీఎం జగన్ వ్యక్తం చేసారు.ఫిలం డైరెక్టర్ దీపక్‌రెడ్డి "మనసా నమహః" అనూ లఘుచిత్రం ద్వారా జాతీయ,.అంతర్జాతీయ స్థాయిలో 513 అవార్డులను అందుకున్నారు. ప్రపంచంలో మరే లఘుచిత్రానికి ఇన్ని అవార్డులు లభించలేదు.దాంతో దీపక్‌రెడ్డికి విశ్వవ్యాప్త గుర్తింపు లభించింది.ఆయనకు గిన్నెస్‌బుక్ ఆఫ్ రికార్డులో స్థానం లభించింది.ఈ సందర్భంగా శుక్రవారం దీపక్‌రెడ్డి శుక్రవారం సీఎం జగన్‌ను ఆయన వ్యక్తిగత కార్యాలయంలో కలుసుకున్నారు.ఈ సందర్భంగా సీఎం జగన్ దీపక్‌రెడ్డిని అభినందించారు.గిన్నెస్ బుక్ ఆఫ్ రికార్డుల సంస్థ అందించిన పత్రాన్ని,పుస్తకంలో తన పేరు నమోదు జరిగిన అంశాన్ని దీపక్‌రెడ్డి సీఎం జగన్‌కు చూపించారు.దీపక్ సాధించిన విజయాల పట్ల సీఎం జగన్ సంతోషపడ్డారు.ఈ క్రేడిట్ సాధించినందుకు దీపక్‌ను అభినందించారు.ఇంకా సృజనాత్మకతతో మంచి చిత్రాలను నిర్మించాలని ఆకాంక్షించారు.

# కంబదూరు చెరువును పరిశీలించి.. గంగమ్మ తల్లికి జలహారతి ఇచ్చిన మంత్రి ఉషాశ్రీ చరణ్



**అనంతపురం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త బ్యూరో** ఇటీవల కురిసిన భారీ వర్షానికి కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని కంబదూరు చెరువు పూర్తి స్థాయిలో నిండి మరువ పారడంతో శుక్రవారం స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్ కంబదూరు వద్దకు చేరుకుని చెరువునుపరిశీలించి అండేపల్లి గ్రామ సమీపంలోని మరువ దగ్గర గంగపూజ చేసి గంగమ్మ తల్లికి జలహారతి ఇచ్చారు. ఈ కార్య క్రమంలో పలువురు అధికారులు, పార్టీ నేతలు పాల్గొన్నారు.

# సోమశిల జలాశయానికి భారీగా వరదనీరు



**అనంతసాగరం(నెల్లూరు) సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:** రాయలసీమ ప్రాంతాలైన కర్నూలు,అనంతపురం జిల్లాలో కురుస్తున్న వర్షాలతోపాటు కర్నాటకలో కురుస్తున్న వర్షాలతో సోమశిల జలాశయానికి భారీగా వరదనీరు వచ్చి చేరుతుంది. గురువారం నాటికి 40 వేల క్యూసిక్కుల వరదనీరు వచ్చి చేరుతుండగా శుక్రవారం 51 వేల క్యూసిక్కులపైగా వరదనీరు వచ్చి చేరుతోంది.ప్రస్తుతం జలాశయంలో 72 టిఎంసిలు నీటి నిలువ వుండగా 5,6,7,8,11,12 క్రష్టగేట్లు ద్వారా 52 వేల 5 వందల క్యూసిక్కులు వరదనీటిని డెల్టాకు విడుదల చేస్తున్నారు.కండలేరు వరద కాలువద్వారా 7 వేల 9 వందలు,పవర్‌ప్లాంట్ ద్వారా 2 వేల 5 వందల క్యూసిక్కులు దిగువకు విడుదల చేస్తున్నారు.

# హైటెక్ భద్రత మధ్య సాఫీగా గణేశ నిమజ్జనం

- అడుగడుగునా పోలీసు పహారా, ఎక్కడికక్కడ సిసి కెమెరాల ఏర్పాటు
- ఏరియల్ సర్వే ద్వారా నిమజ్జన దృశ్యాలను పరిశీలించిన మంత్రులు మహమూద్ అలీ, తలసాని, డిజిపి, సిటీ కొత్వాల్



**హైదరాబాద్, సెప్టెంబరు 9 ప్రభాతవార్త:** జంట నగరాలతోపాటు రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం జరిగిన సామూహిక వినాయక నిమజ్జనం హైటెక్ భద్రత, అధునాతన సాంకేతిక పరిజ్ఞానం వినియోగం మధ్య సాఫీగా సాగింది. హైదరాబాద్ చరిత్రలో అంతర్భాగంగా మారిన గణేష్ నిమజ్జనం వేడుకలకు పోలీసు శాఖ ఏర్పాటు చేసిన భారీ భద్రత, లక్షలాది సిసి కెమెరాల పర్యవేక్షణ, జియో టాగింగ్ పూర్తి స్థాయిలో ఫలితాలను ఇవ్వడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. ఓవైపు భారీ పోలీసు పహారా మరోవైపు అడుగడుగునా సిసి కెమెరాల పర్యవేక్షణ వున్నా ఏ విగ్రహం ఎక్కడ వుందీ...? ఏ ప్రాంతాల పోలీ సులు ఎక్కడ వున్నారు...? అనే అంశాలను తెలు సుకునేందుకు వాడిన జియో టాగింగ్‌తో పాటు కీలక విగ్రహాల కోసం రూపొందించిన యాప్ వల్ల భద్రతా ఏర్పాట్ల పర్యవేక్షణ పోలీసులకు మరింత సులభమైంది. జంట నగరాల విషయం ఇలావుంచితే రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన నిమజ్జన దృశ్యాలను ఆయా ప్రాంతాలలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాల ద్వారా డిజిపి కంట్రోల్ రూంలోని అధునాతన వ్యవస్థ ద్వారా డిజిపి మహేందర్‌రెడ్డి సహా ఇతర ఉన్నతాధికారులు పర్యవేక్షించి స్థానిక అధికారులకు సూచనలు చేశారు. కాగా నిమజ్జన దృశ్యాలను హోంమంత్రి మహమూద్ అలీ, పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్, డిజిపి మహేందర్ రెడ్డి, సిటీ పోలీసు కమిషనర్ ఆనంద్, శాంతి భద్రతల అదనపు డిజి జితేందర్ హెలికాప్టర్ ద్వారా వీక్షించారు.

శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నివారణ, క్రౌడ్ కంట్రోల్ (మూకుమ్మడిగా ప్రజలు తకలి వచ్చినపుడు పరిస్థితులను అదుపులో వుంచడం) వంటి అంశాలలో టెక్నా లజిని వాడుతూ పరిస్థితులను చక్కదిద్దడంలో దేశంలోనే నంబర్ వన్‌గా వున్న తెలంగాణ పోలీసు శాఖ గణేష్ నిమజ్జనోత్సవాలు సాఫీగా సాగే విషయంలో మరోమా రు దీనిని నమ్ముకుని మెరుగైన ఫలితాలను సాధించింది. జంట నగరాలలో ఏర్పాటు చేసిన ఐదు లక్షలకు పైగా సిసి టివిలు, సాంకేతిక పరిజ్ఞానం వల్ల పోలీసుల విధి నిర్వహణ ఎంత సులభమవుతుందో ఈ ఉత్సవాలు తేటతెల్లం చేశాయి. ఐదేళ్ల క్రితం వినాయక చవితి ఉత్సవాలకు పోలీసు శాఖ తొలిసారిగా టెక్నాలజిని, జియోట్యా గింగ్‌ను వాడడం వల్ల మంచి ఫలితాలను సాధించింది. ఆ తరువాత ఇదే పద్ధతిని మరింత విస్తరించడంతో ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడడంలో వి జయం సాధించసాగారు. ఈ ఏడాది కూడా అదే పంథాను పోలీసులు ఎంచుకుని మరోమారు మెరుగైన ఫలితాలు అందుకున్నారు. జియో టాగింగ్ వల్ల విగ్రహం ప్రతిష్టించింది మొదలు ఆ ప్రాంతంలో ఏ నిమిషం ఏం జరుగుతుందనే దానిని కొత్తగా అందుబాటులోకి వచ్చిన కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో పాటు డిజిపి కంట్రోల్ రూంల లో వున్న సిబ్బంది అనుక్షణం తెలుసుకునేందుకు అవకాశం ఏర్పడింది. ఆదివారం నాటి నిమజ్జనంలో జియో టాగింగ్ మరింత ఉపయోగపడడంతో పాటు పోలీసుల వి ధి నిర్వహణ మరింత సులభతరం చేసింది. గతంలో ఒక వినాయక విగ్రహం ఎక్కడ వుందనే విషయాన్ని తెలుసుకునేందుకు పోలీసులు నానా తంటాలు పడడం తెలిసి ందే. అయితే జియో ట్యాగింగ్ వల్ల కంట్రోల్ రూంలలోని టివి తెరలపై గణేష్ విగ్రహాల కదలికలను, పోలీసుల పనితీరును వీక్షించేందుకు వీలు కలిగింది. ఇదే సమయ ంలో పోలీసు అధికారుల కోసం ఏర్పాటు చేసిన యాప్ వల్ల తమ సెల్‌ఫోన్లలో కూడా నిమజ్జనానికి వచ్చిన వినాయక విగ్రహాల కదలికలు నిరంతరం పర్యవేక్షించే అవ కాశం కలిగింది. ఇతర ప్రాంతాల విషయం అలావుంచితే పాతబస్తీ పోలీసులకు జియో టాగింగ్ చాలా వరకు మేలు చేసిందని చెప్పాలి. వినాయక నిమజ్జనంలో పాత బస్తీ కీలకంగా వుండడం విదితమే. దక్షిణ మండల పరిధిలోని అన్ని ప్రాంతాల విగ్రహాలు మొదటగా నిమజ్జనం అయ్యేందుకు అధికారులు ప్రాధాన్యం ఇస్తారు. అయితే జియో టాగింగ్ వల్ల పాతబస్తీ పోలీసులు నిమజ్జనానికి వచ్చిన విగ్రహాలను వెంటవెంటనే ట్యాంక్‌బండ్ వైపుకు తరలించేందుకు అవకాశం కలిగింది. జియో టాగింగ్ వల్ల వినాయక నిమజ్జనంపై పట్టు సాధించిన పోలీసు అధికారులు ఇదే సమయంలో ఆయా ప్రాంతాల సిబ్బంది సరిగ్గా విధులు నిర్వహించారా...? లేదా...? అనే దానిపై నా దృష్టి సారించకలిగారు. ప్రతీ మండపం వద్ద కేటాయించినంత సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారా...? లేదా...? అనే అంశాన్ని కూడా దీని ద్వారా తెలుసుకోగలిగా రు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో ఏర్పాటు చేసిన విగ్రహాలకు కూడా ఇదే పద్ధతిని ఎంచుకుని వాటిని డిజి కంట్రోల్ రూం నుంచి అజమాయిషీ చేశారు. కాగా రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు పది లక్షలకు పైగా సిసి కెమెరాల ద్వారా గణేష్ ఉత్సవాలను ఆయా ప్రాంతాలలోని కమాండ్ కంట్రల్‌ల నుంచి అక్కడి అధికారులు పర్యవే క్షించారు.

**అడుగడుగునా పోలీసుల మొహరింపు**

**కమాండ్ కంట్రోల్ రూం నుంచి నిరంతర పర్యవేక్షణ**

ఇదిలావుండగా జంట నగరాలలో గణేష్ ఉత్సవాలు సాఫీగా సాగేందుకు నగర వ్యాప్తంగా అడుగడుగునా పోలీసులను మొహరించారు. 25 వేల మందికి పైగా పోలీ సు బలగాలను రంగంలో దించగా ఇందులో ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన ఐదు వేల మంది కూడా వున్నారు. పాతబస్తీలో నాలుగు వేల మంది పోలీసులను మొహరించారు.

# రాష్ట్రవ్యాప్తంగా సిఎం ఫ్లెక్సీలకు వినతిపత్రాలు

## విఆర్ఎల వినూత్న నిరసన

**హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త :** న్యాయపరమైన డిమాండ్ల సాధన కోసం సమ్మె బాట పట్టిన వీఆర్ఏలు వినూత్న రీతిలో ప్రభుత్వానికి తమ నిరసనను తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా సీఎం ఫ్లెక్సీలకు వినతి పత్రాలు అందజేసి తమ సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. వీఆర్ఏ జెఏసి పిలుపులో భాగంగా శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా వీఆర్ఏలు వీఆర్ఏలు అందరికీ పే స్కేల్ అమలు చేస్తామని రెండేళ్ల క్రితం అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీని గుర్తు చేస్తూ వినతి పత్రాలు ఇచ్చారు. వీఆర్ఏల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా జూలై 25 నుంచి విధులు బహిష్కరించి సమ్మె బాట పట్టిన విషయం తెలిసిందే. ఇంటర్మీడియట్ విద్యార్హతతో పదోన్నతి అవకాశం ఉన్నప్పటికీ వీఆర్వో వ్యవస్థ రద్దు వల్ల పదోన్నతి లేకుండా పోయిందనీ, దీంతో వీఆర్ఏల భవిష్యత్తు అంధకార బంధురమైందని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త జిల్లాల పెంపు వల్ల పెరిగిన ఖాళీలు పెంచని కారణంగా రద్దయిన విఆర్వో విధులు తామే నిర్వహిస్తు న్నామనీ పేర్కొన్నారు.

# టాలీవుడ్ హబ్‌ను ఏర్పాటు చేయాలి

## రాజసభసభ్యుడు ప్రసాద్‌కు ప్రొడ్యూసర్స్ గిల్డ్ సన్మానం

**హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త :** తెలుగు చలనచిత్ర పరిశ్రమ (టాలీవుడ్) హబ్‌ను ఏర్పాటు చేయాలని రాజ్యసభ సభ్యులు, చినీ రచయిత, దర్శకులు రాజమౌళి తండ్రి కెవి విజయేంద్ర ప్రసాద్ సూచించారు. హైదరాబాద్ తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి (ప్రొడ్యూసర్స్ గిల్డ్) కార్యాలయంలో విజయేంద్ర ప్రసాద్‌కు ఘనంగా సన్మానం జరిగింది. ఈ సందర్భంగా ప్రొడ్యూసర్స్ గిల్డ్ గౌరవ కార్యదర్శులు టి ప్రసన్న కుమార్, వడ్లపట్ల మోహన్ ఆయన్ని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ తెలుగు చలన చిత్ర పరిశ్రమకు సంబంధించిన హబ్‌ను ఏర్పాటు చేయాల్సి న అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇందుకుగాను దక్షిణ భారత చలన చిత్ర ప్రముఖ నిర్మాతలు, దర్శకులు, ఇతర సాంకేతిక నిపుణులను అహ్వానించి ఒక మహత్తరమైన సభను నిర్వహించాలని చెప్పారు.

# మానవతా దృక్పధాన్ని చాటుకున్న ఎస్ఐ హరిక్రిష్ణ



## అత్యవసర రోగికి రక్తదానమిచ్చిన వైనం

వీరఘట్టం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

ఓ అత్యవసర రోగికి తన మానవతా ధృక్పధంతో రక్తాన్ని అందించి తన మానవతా హృదయాన్ని చాటుకున్నారు అధికారి. విధినిర్వహణలో వుంటూ తనకు తోచిన సహాయాన్ని అందించి ఓ ప్రాణాన్ని నిలబెట్టారు. అతనే పార్వతీపురం మన్యం జిల్లా వీరఘట్టం మండలంలో స్టేషన్ హౌస్ అధికారిగా పనిచేస్తున్న మరడాన హరిక్రిష్ణ. కొమరాడ మండలం దలాయిపేట గ్రామానికి చెందిన నిండు గర్భిణి మంతిని దుర్గా అలియాస్ కె.త్రిలోచనకు ఆపరేషన్ నిర్వహించగా బిడ్డ చనిపోవడంతో పాటు గర్భసంచిన కూడా తొలగించాల్సి వచ్చింది. జిల్లా వైద్యబృందం,వైద్యసిబ్బంది ఆమె ప్రాణాన్ని కాపాడారు. ఆమెకు గురువారం ఓ నెగిటివ్ బ్లడ్ మూడు యూనిట్లను వాడగా శుక్రవారం మరో యూనిట్ ఓ నెగిటివ్ బ్లడ్ అత్యవసరమైంది. దీంతో పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు సూచనల మేరకు వీరఘట్టం సబ్ఇన్‌స్పెక్టర్ మరడాన హరిక్రిష్ణ వెంటనే స్పందించారు. తనది ఓ నెగిటివ్ బ్లడ్ అని తెలిపి శుక్రవారం పార్వతీపురం వచ్చి బ్లండ్ బా ్యంక్ ఇన్‌చార్జి డాక్టర్ జి.స్వరూప ఆధ్వర్యంలో రక్తదానం చేశారు. అనంతరం రోగి వద్దకు వెల్లి పరిస్థితిన తెలుసుకుని ఆమె కుటుంభసభ్యులకు ధైర్యాన్ని నింపారు. దీంతో త్రిలోచన ఆరోగ్య పరిస్థితికి ఇబ్బంది లేదని వైద్యసిబ్బంది చెప్పి రక్తాన్ని ఎక్కించారు. దీంతో చివరినిముషంలో రక్తాన్ని అందించి ఆమె ప్రాణాలకు ముప్పువాటిల్లకుండా స్పందించిన హరిక్రిష్ణ ఇటు పోలీస్ అధికారులతో పాటు వైద్యాధికారులు అభినందనలు తెలిపారు. అలాగే త్రిలోచన కుటుంబీకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అయితే హరిక్రిష్ణ తాను రక్తదానం చేయడం ఇది నాలుగోసారి అని ఎన్నిమార్లు అయినా ఆపదలో ఉన్నవారికి అందించేందుకు సిద్ధమని నవ్వుతూ బదులిచ్చారు.

# బూర్జ పోలీస్‌స్టేషన్ ఘటనలో ముగ్గురి సస్పెన్షన్ : జిల్లా ఎస్పీ నుండి ఆదేశాలు

పాలకొండ, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస నియోజకవర్గం బూర్జ పోలీస్‌స్టేషన్‌లో అనుమానస్పద మృతి ఘటనలో ఎస్ఐతో పాటు మరో ఇద్దరిని సస్పెండ్ చేస్తూ శుక్రవారం జిల్లా ఎస్పీ జిఆర్.రాధిక ఆదేశాలు జారీ చేశారు. మెజిస్టీరియల్ విచారణ తరువాత ఈ కేసులో సంబంధం ఉందని బాధ్యులను చేస్తే స్టేషన్ హౌస్ అధికారి మహమ్మద్ యాసిన్, హెచ్‌సి పి.లక్ష్మణరావు(రైటర్), మహిళా కానిస్టేబుల్ రాజేశ్వరమ్మలపై సస్పెన్షన్ వేటు వేసినట్టు అధికార వర్గాల ద్వారా తెలిసింది. ఈనెల 6వ తేదీన మురపాక మహేష్ అనే దళిత వ్యక్తి బూర్జ పోలీస్‌స్టేషన్‌లో ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన తెలిసిందే. అయితే ఈ సంఘటన జిల్లాలో తీవ్ర సంచలనమైంది. గతంలో మహేష్ భార్య బూర్జమండలం సుంకరి పేట గ్రామానికి చెందిన శ్రీదేవి ఆత్మహత్యకు పాల్పడిన కేసులో పోలీసులు మహేష్‌ను విచారణ చేస్తున్న సమయంలో. మహేష్ పోలీస్‌స్టేషన్‌లో, పోలీసుల ముందే ఆత్మహత్యకు పాల్పడడం మరణించడం జరిగింది. దీన్ని కప్పిపుచ్చుకునేందుకు పోలీస్‌శాఖ నానా అగచాట్లు పడడం, రెండు జిల్లాల్లో వున్న పోలీస్ బలగాలను మొత్తం రప్పించి కావలా కాయించడం, చివరకు మెజిస్టీరియల్ విచారణలో కూడా మహేష్ ఆత్మహత్యకు పాల్పడినట్టు ఎసీ ్సఎస్టీ సెల్ డిఎస్‌పి బాలరాజు ధృవీకరించారు. అయితే కేసు విచారణ అనంతరం శుక్రవారం జిల్లా ఎస్పీ ఈ ఘటనను బాద్యులను చేస్తూ ఎస్ఐతో పాటు హెచ్‌సి, కానిస్టేబుళ్లను సస్పెండ్ చేస్తూ తీసుకున్న నిర్ణయంతో ఆత్మహత్య ఘటనపై అనుమానాలు,సందేహాలకు నివృతి తీరినట్టు అయింది. ఏది ఏమైనా చట్టం తన పని తాను చేసుకుపోతుంది అనడానికి ఈ ఘటన ఒక ఉదాహరణగా చెప్పుకోవచ్చు.

# కిరాణాషాపులపై విజిలెన్స్ ఆకస్మిక దాడులు

## పరుగులంకించుకున్న వ్యాపారస్తులు -పలు షాపులపై కేసులు నమోదు

పాలకొండ, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త



పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ పట్టణంలో కిరాణాషాపులను విజిలెన్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు సంయుక్త దాడులు నిర్వహించారు. శుక్రవారం పట్టణంలో తూనికలు కొలతలు శాఖ, ఆహార భద్రత శాఖ, రెవెన్యూ, పోలీస్ శాఖలు సంయుక్తంగా పలు కిరాణాషాపులను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. అయితే అధికారుల సోదాల విషయం తెలుసుకున్న పలు షాపుల యాజమానులు షాపులు కట్టి పరుగులం కించుకున్నారు. పట్టణంలో స్థానిక పోస్టాఫీసు రోడ్డులో సుమారు 15 షాపులను సందర్శించి అక్కడి షాపు యాజమాన్యం అమ్మకాలు చేస్తున్న విధివిధానాలు, ధరల పట్టిక, షాపుల లైసెన్సుల వివరాలు తదితర అంశాలను నిశితంగా పరిశీలించారు. శ్రీకాకుళం యూనిట్ విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిఐ బి.సింహాచలం, పార్వతీపురం జిల్లా తూనికలు కొలతలు శాఖ ఇన్‌స్పెక్టర్ రత్నరాజు, పార్వతీపురం జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి రమణ తమతమ సిబ్బందితో వచ్చి పలు షాపులను సోదాలు చేపట్టారు. ముఖ్యంగా ధరల పట్టికలు లేకపోవడం, వాటిప్రకారం ఎంఆర్‌పి ధరలకు విక్రయిస్తున్నవి లేనివి కనుగొన్నారు. ఈ దాడుల్లో మూడు షాపులపై కేసులు నమోదు చేశారు. మార్కెట్‌లోని అనంతరామ కిరాణా జనరల్‌స్టోర్స్, శ్రీ కోడుర్ల కిరాణా, సిద్ధిసాయి దుర్గా ట్రేడర్స్ షాపులపై కేసు నమోదు చేశారు. కందిపప్పు, మినపప్పు, పామాయిల్ రేట్లపై తేడా వున్నట్టు గుర్తించి కేసు నమోదు చేశామన్నారు. ఈ దాడుల్లో ఆయా శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# డెంగ్యూ మరణాలు సంభవించకుండా జాగ్రత్తలు తీసుకోండి : జిల్లా మలేరియా అధికారి పైడిరాజు



పాలకొండ, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

పాలకొండ మండలంలో డెంగ్యూ జ్వరాలు ఎక్కువగా వున్నాయని, డెంగ్యూ జ్వరాలు సోకిన వెంటనే నయం అయ్యేలా, మరణాలు సంభవించకుండా తగు ముందు జాగ్రత్తలు పాటించే విధా నా చర్యలు తీసుకోవాలని జిల్లా మలేరియా అధికారి పైడిరాజు తెలిపారు. శుక్రవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయ సమావేశ మందిరంలో డెంగ్యూ వ్యాధి నిర్మూలనకు మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, మహిళాపోలీస్, ఎఎన్ఎంలతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ముఖ్యంగా పట్టణంలోనే ఎక్కువ డెంగ్యూ కేసులు ఉన్నట్లు గుర్తించామన్నారు. గ్రామాలల్లో ఆరోగ్యసిబ్బంది డెంగ్యూ, మలేరియా జ్వరాలు సోకకుండా ప్రజలకు అవగాహన చేయడం మంచిదన్నారు. ఎంపిడిఓ డి.త్రినాధులు మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు గ్రామీణ ప్రాంతాల్లో శానిటేషన్, మంచినీటి కలుషితం కాకుండా ఎప్పటికప్పుడు బ్లీచింగ్, క్లోరినేషన్ వంటి కార్యక్రమాలు చేపడితే జ్వరాలను అరికట్టవచ్చన్నారు. ఎం.సింగుపురం, వట్టిగుడ పిహెచ్‌సి వైద్యాధికారులు మాట్లాడుతూ జ్వరపీడితులను వెంటనే గుర్తించి ఆసుపత్రులకు వస్తే తగిన వైద్యసేవలు అందించేందుకు వీలుంటుంద న్నారు. తహశీల్దార్ పి.సోమేశ్వరరావు, మలేరియా సబ్‌యూనిట్ అధికారి మోహనరావు, ఇఒ మల్లేశ్వర రావు, సీతంపేట వైద్యులు డాక్టర్ శ్రీనివాస్, వైసీపీ ఎంపిపి కనపాక సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిని ఆత్మహత్య

పాతపట్నం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని బాలాజీ నగర్2 లో విషాదం చోటు చేసుకుంది. విద్యార్థిని సారా (25) ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. వివరాల్లోకి వెళితే సిసెట్ పరీక్షలో ఫెయిల్యవడంతో యువతి సారా ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది. ఇటీవల విడుదలైన సి-సెట్ ఫలితాల్లో తోటి స్నేహితులు అర్హత సాధించి, సారా క్వాలిఫై కాకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురై బెడ్‌రూంలో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరి వేసుకుందని తల్లిదండ్రులు తెలిపారు. సారా ఎప్పటికీ తలుపు తీయకపోవడంతో కుటుంబ సభ్యులు కిటికీలోంచి గమనించగా సారా విగతజీవిగా కనిపించడంతో తలుపులు పగలగొట్టి సారాను బయటకు తీశారు. సారా ఎమ్మెస్సీ, బిఇడి పూర్తి చేసింది. ఆమె తండ్రి డమ్మార్ బహదూర్ స్థానిక అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో రికార్డ్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నారు. సారాకు అమ్మ, ఇద్దరు వివాహిత అక్కలు, తమ్ముడు ఉన్నారు. ఎస్సై ఎస్.కామేశ్వరరావు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పారిశుధ్యం మెరుగుకే అధిక ప్రాధాన్యత

కోటబొమ్మాళి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త



మండలంలోని కురుడు పంచాయతీ పరిధిలోని అన్ని గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుకే అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు సర్పంచ్ కోత చిన్నారావు, వార్డు సభ్యులు రొక్కం ఆదిబాబులు అన్నారు. గురువారం బాలాజీపేట, శుక్రవారం కురుడు గ్రామంలో మురికి కాలువల్లోని చెత్తను తొలగించి పారిశుధ్య కార్యక్రమం చేపట్టారు. గత కొన్ని నెలలుగా పేరుకుపోయిన చెత్తను జంగిల్‌ను తొలగించారు. అలాగే శానిటేషన్ కూడా చేయించారు. మండల అభివృద్ధి అధికారికి, ఆర్‌డబ్ల్యుఎస్ జెఇకి విషయాన్ని తెలియజేశారు. ఈ గ్రామంలో ఈ పనులు చేపట్టినందుకు గాను గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

# నెట్‌వర్క్‌ను రెట్టింపు చేయనున్న ఇన్సూర్ టెక్ రెన్యూబై

శ్రీకాకుళం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

భారతదేశంలోని ప్రముఖ భీమా సలహాదారుల నెట్‌వర్క్ ఇన్సూర్ టెక్ రెన్యూబై 2023 చివరి నాటికి భీమా సలహాదారుల వర్క్‌ఫోర్స్ బలాన్ని రెట్టింపు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు రెన్యూబై సిఇఒ బాలచందర్ శేఖర్ తెలిపారు. శుక్రవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ సలహాదారుల బేస్‌ను లక్షకు పెంచుకోవాలని యోచిస్తోందన్నారు. గుర్గావ్ ప్రధాన కార్యాలయం గల సంస్థ దేశవ్యాప్తంగా సుమారు 70 శాఖలకు కలిగి వుందన్నారు. కంపెనీ ప్రారంభించిన ఆరు సంవత్సరాల్లో రెన్యూబై 780 జిల్లాల్లో సుమారు 95వేల మంది సలహాదారులతో కూడిన జాతీయ భీమా సలహాదారుల నెట్‌వర్క్‌ను నిర్మించిందని పేర్కొన్నారు. టెక్ డెవలప్‌మెంట్, ప్రొడక్ట్ ఆఫర్‌లు, యాక్సిలరేటెడ్ కన్స్యూమర్ ఔట్రీచ్ దేశవ్యాప్తంగా భీమా సలహాదారుల సముపార్జన పరంగా కంపెనీ తన సాంకేతికతను పెంచడానికి కృషిచేస్తుందని స్పష్టం చేశారు.



# జనావాసాల్లోకి అలుగు

## -స్వాధీనం చేసుకున్న అటవీశాఖ అధికారులు

పాతపట్నం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

అడవుల్లో ఉండాల్సిన అలుగు జంతువు జన సంద్రంలోకి వచ్చింది. హిరమండలం మండలం రుగడ గ్రామ పొలాల్లో చిప్పల అలుగు దర్శన మిచ్చింది. జీవిని చూసిన స్థానికులు అటవీ అధికారులకు సమాచారం ఇవ్వగా అటవీశాఖ అధికారులు వచ్చి అలుగును పాతపట్నం ఫారెస్ట్ ఆఫీసుకు తీసుకువెళ్లారు. దాన్ని సమీపంలోని అడవిలో వదిలిపెడతామని సెక్షన్ ఆఫీసర్ ఎస్.ఎస్.వి. బీట్ ఆఫీసర్ ఉమామహేశ్వరరావు మీడియాకు తెలిపారు.

# సారూ.. నీరు వృధా కాకుండా చూడరూ!

రేగిడి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త



మండలంలోని మజ్జి రాముదుపేట, చిన్నయ్యపేట సమీపంలో ఉదయం 11 గంటల సమయంలో పైప్‌లైన్ ద్వారా నీరు పైకి చిమ్మడంతో ఆ నీరు రోడ్డుపైకి రావడంతో వాహనదారులు, పాదచారులు ఇతరులు తడిచి ముద్దయిన సందర్భం శుక్రవారం ఉదయం ఎదురైంది. తాగడానికి నీటి కోసం ప్రజలు అలమటిస్తుంటే ఇలా నీరు వృధా కాకుండా చూడకుండా అధికారులు నిర్లక్ష్యం నిలువెత్తు నిదర్శనంగా కనిపిస్తుందని వాహనదారులు, పాదచారులు, స్థానికులు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకుని నీరు వృధా కాకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# మండపల్లిలో లడ్డు వేలం

కంచిలి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

కంచిలి మండలం మండపల్లి పంచాయతీ ఒరియా నారాయణపురం గ్రామంలో లడ్డు వేలంపాట జరిగింది. వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం వినాయక విగ్రహం వద్ద లడ్డు పాట పెట్టారు. గ్రామానికి చెందిన పుడియా పున్ని అనే మహిళ 30,300కు వేలంపాట ద్వారా దక్కించుకున్నారు. ఆమెను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.

## బల్యాపుట్టుగ కాలనీలో అన్నదానం

బల్యాపుట్టుగ కాలనీలో అన్నదాన కార్యక్రమం జరిగింది. శుక్రవారం వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కమిటీ సభ్యులు భారీస్థాయిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి పిఎసిఎస్ అధ్యక్షులు గమ్మిడి రాందాసు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో ఎంపిపి పైల దేవదాసురెడ్డి, కొత్తకోట చంద్రశేఖరం, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎంపిపి ప్రతినిధిని ఎమ్మెల్సీ దువ్వాడ పరామర్శ

కోటబొమ్మాళి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త



స్థానిక ఎంపిపి ప్రతినిధి రోణంకి మల్లేశ్వర రావు ఇటీవల అనారోగ్యానికి గురై శ్రీకాకుళంలో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొంది తన స్వగృహం గంగరాంను చేరుకున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ గురువారం సాయంకాలం మల్లేశ్వరరావును పరామర్శించి అనారోగ్యానికి కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఎంపిపి రోణంకి ఉమా, వైసిపి నాయకులు పేడాడ వెంకటరావు ఉన్నారు.

# రూ.39 కోట్లతో 2856 పనులు

## -కొనసాగుతున్న ప్రజావేదిక -3 సంవత్సరాల పనులకు ఒకేసారి తనిఖీలు



వీరఘట్టం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

మండలంలోని ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పథకంలో చేపట్టిన పనులకు సంబంధించి ప్రజావేదికపై చర్చ కొనసాగుతూనే ఉంది. శుక్రవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో గత మూడేళ్లుగా చేపట్టిన పనులపై చర్చ జరుగుతూనే ఉంది. మండలంలో గతంలో ఉన్న 26 పంచాయతీలలో జరిగిన ఉపాధిహామీ పథకం పనులను 16 మంది డిఆర్‌పిలు 14 రోజుల పాటు గ్రామాల్లో తిరిగి తనిఖీలు చేపట్టిన అనంతరం మండలస్థాయిలో జరిగిన పనుల తీరుపై సమీక్ష జరిపారు. 2856 పనులకు 38,88,24,221 రూపాయలు వెచ్చించి ఉపాధిహామీ పనులను చేపట్టారు. వీటికి మూడేళ్ల అనంతరం తనిఖీలు చేపట్టారు. ఈ ప్రజావేదికకు హాజరైన ఎంపిపి దమలపాటి వెంకటరమణ నాయుడు మాట్లాడుతూ ఉపాధిహామీ పథకం పనులు తనిఖీలు పారదర్శకంగా కొనసాగాలని, తప్పులుంటే ఎత్తి చూపాలని అన్నారు. జరిగిన పనులకు ప్రతి ఏడాది తనిఖీలు జరిగితే నిజనిజాలు నిగ్గు తేలుతాయని అన్నారు. ప్రతి ఒక్కరికి పని కల్పించే దిశగా అధికారులు కార్యాచరణ ప్రణాళికలతో ముందుకెల్లాన్నారు.జెడ్పీటిసి జంపు కన్నతల్లి, పిడి కె.రామచంద్రరావు, ఎపిడిలు చంద్రమ్మ, జి.శ్రీహరిరావు, ఎంపిడిఓ ఎ.ప్రభాకరరావు, ఎపిఓ జి.సత్యంనాయుడు, ఎస్‌టిఎం కె.సత్యన్నారాయణ, ఎస్ఆర్‌పి ఎస్.మీరావతి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు మరింత చేరువలో వ్యవసాయం

వీరఘట్టం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త



రైతులకు మరింత చేరువలో వ్యవసాయ రంగం పరుగులు పెట్టాలని, ఇందుకు వ్యవ సాయ సలహా మండళ్లు చురుగ్గా పని చేయాలని వ్యవసాయశాఖ ఎడి కె.రత్నకుమారి అన్నారు. శుక్రవారం స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణలో వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు కర్రి లీలాప్రసాదరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం వారి అభ్యున్నతి కోసం ఎన్నో సరికొత్త పథకాలను తీసుకు వచ్చిందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సలహా మండళ్లు రైతులకు మేలు చేకూరే ్చ సలహాలను అందివ్వాలన్నారు. ఎంపిపి దమలపాటి వెంకటరమణ నాయుడు, జెడ్పీటిసి జంపు కన్నతల్లి వ్యవసాయాధికారి కె.మన్మధరావు, ఎఇఓ బి.కృష్ణకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలు అరచేతిలో పట్టుకుని ప్రయాణాలు సాగిస్తున్న గిరిజనం

కొత్తూరు, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త



ప్రాణాలు అరచేతిలో పట్టుకుని గిరిజనులు ప్రయాణాలు సాగిస్తున్నా ప్రభుత్వం, అధికారులు పట్టించుకునే పరిస్థితులు లేకపోవడం శోచనీయమని గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు నిమ్మక అప్పన్న ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. గొట్టిపల్లి పంచాయతీ పరిధిలో గల చిన్నరాజపురం గిరిజన గ్రామానికి సరైన రోడ్డు సౌకర్యం లేక ప్రయాణ సమయాల్లో గిరిజనుల అవస్థలు వర్ణణాతీతమన్నారు. రహదారి మార్గంలో రాళ్లు తేలిపోయి ఉండడంతో ప్రయాణాలు ఎలా చేయాలో తెలియక గిరిజనులు తలలు పట్టుకుంటూ ప్రయాణ సమయంలో నరకాన్ని చూస్తున్నారని ఆయన తెలిపారు. ప్రధానంగా అనారోగ్య, అత్యవసర పరిస్థితుల్లో పైనుంచి దిగువ ప్రాంతానికి రావాలన్నా, కింద నుంచి పైకి వెళ్లాలన్నా ప్రమాదాలతో పోటీ పడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని ఆ ప్రాంత వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రహదారి మార్గ మరమ్మతులకు ఎవరూ స్పందించకపోవడంతో స్వయంగా గ్రామస్తులే రంగంలోకి దిగి ప్రయాణానికి వీలుగా రాళ్లు తొలగించడం విశేషం. కావున తక్షణమే చిన్నరాజపురం గిరిజన గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించి గిరిజనులకు మేలు చేయవల్సిందిగా గిరిజన సంఘం (కొత్తూరు మండల కమిటీ) తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. లేని యెడల ప్రత్యక్ష పోరాటానికి వెనుకాడబోమని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు. సవర రామకృష్ణ, సవర ప్రభాస్, సవర చిరంజీవి, తదితర గిరిజన యువకులు, చిన్నరాజపురం గిరిజన గ్రామస్తులు పాల్గొన్నారు.

# వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్నదానం

రాజాం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

రాజాం బుక్కావీధిలో వినాయక చవితి సందర్భంగా భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గత నెల ఆగస్టు 31న వినాయక చవితి సందర్భంగా గణేష్ మండపాలను ఏర్పాటు చేసి గణనాధుని భక్తిశ్రద్ధలతో పూజించి తదుపరి నిమజ్జనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి అదే మండపం వద్ద ఈ శుక్రవారం భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో సుమారు 4వేల మంది పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పాలవలస శ్రీను, వాకచర్ల రాజా, బెజ్జి గౌరీనాయుడు, షన్ముఖ నారాయణ, వెంకటేష్, నవీన్ మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మడ్డువలస ప్రాజెక్టును సందర్శించిన ఎమ్మెల్యే జోగులు

వంగర, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

వంగర మండలం మడ్డువలస గొర్ల శ్రీరాములునాయుడు ప్రాజెక్టును రాజాం నియోజకవర్గం శాసనసభ్యులు కంబాల జోగులు శుక్రవారం సందర్శించారు. ఇటీవల కురుస్తున్న వర్షాలు కారణంగా మడ్డువలస జలాశయం నీటిమట్టం పెరగడంతో ఆయన ఆకిస్మకంగా ప్రాజెక్టును సందర్శించి ప్రాజెక్టు పరిస్థితులు పట్ల సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో చర్చించారు. ప్రాజెక్టు పరిసర ప్రాంత గ్రామాల భూములకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రాజెక్టు వలన ఇబ్బందులు ఏమైనా ఉన్నట్లయితే వెనువెంటనే ఎప్పటికప్పుడు తెలియజేయాలని సంబంధిత యంత్రాంగానికి, మండలస్థాయి అధికారులకు, మండల నాయకులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ డి.ఐజాక్, ఎంపిడిఓ బిహెచ్.శంకరరావు, పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పార్టీనాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



శ్రీకాకుళం వార్త

25

# ఎమ్మెల్యే రెడ్డి శాంతికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన సారిపల్లి

కొత్తూరు, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త



మండలంలో పార్టీ బలోపేతానికి అహర్నిశలు పాటు పడుతున్న ప్రస్తుత బలద ఎంపిటిసి సారిపల్లి ప్రసాదరావు ఇది వరకు పార్టీ మండల అధ్యక్షులుగా కొనసాగిన సంగతి తెల్సిందే. గురువారం ఎమ్మెల్యే రెడ్డి శాంతి క్యాంపు కార్యాలయం పాతపట్నంలో జరిగిన కొత్తూరు మండల వైకాపా నాయకులతో జరిగిన ప్రత్యేక సమావేశంలో మండల వైకాపా నాయకులంతా కలిసి ఏకగ్రీవంగా సారిపల్లి ప్రసాదరావును పార్టీమండల అధ్యక్షులుగా ఎన్నుకోవడంతో మండలంలో సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ఈ సందర్భంగా సారిపల్లి ప్రసాదరావు మాట్లాడుతూ ముఖ్యంగా మండలంలోఉన్న వైకాపా నాయకులందరి నమ్మకాన్ని వమ్ము చేయకుండా కార్యకర్తలందరికీ నిత్యం అందుబాటులో ఉంటూ పార్టీ అభివృద్ధికి అవిశ్రాంతంగా పని చేస్తానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. గత ఎన్నికల మాదిరిగానే రానున్న ఎన్నికల్లో పార్టీ జెండా రెపరెపలాడేలా పాటుపడుతూ పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతమ్మ అఖండ గెలుపునకు కృషి చేస్తూ మండలంలోపార్టీ సత్తా ఏమిటో చూపిస్తానని ఈ సందర్భంగా ప్రభాతవార్తకు తెలిపారు. అలాగే నాపై నమ్మకంతో తిరిగి పార్టీ మండల అధ్యక్ష పగ్గాలు అప్పగించినందుకు స్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాంతమ్మకు సారపల్లి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మరో ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు.

# డిగ్రీ కాలేజీలో సైన్స్ గ్రూపు ఏర్పాటు చేయాలి



ఆమదాలవలస, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

విద్యావ్యవస్థపై చర్చలో భాగంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ సువ్వారి సువర్ణ మాట్లాడుతూ 25 ఏళ్ల క్రితం ఆమదాలవసలో డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేశారన్నారు. కానీ ఇప్పటి వరకు ఆర్ట్స్ గ్రూపులు తప్ప సైన్స్ గ్రూపులు లేక పేద విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. దీనిపై ముఖ్యమంత్రి, విద్యాశాఖామంత్రి స్పందించి ఆమదాలవలస డిగ్రీ కాలేజీలో సైన్స్ గ్రూపులు ఏర్పాటు చేసే దిశగా చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే జిల్లాలో గల అన్ని గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వం నుంచి అన్ని విధాలా సహకరించాలని కోరారు.

# కొన్ని గంటల పాటు వాహనదారులకు ఇక్కట్లు

రేగిడి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త



మండలంలోని సిర్లాం గ్రామం వద్ద వీచిన గాలి వానకు భారీ వృక్షం ప్రధాన రహదారి మార్గంపై నేలకొరగడంతో వందలాది మంది వాహనదారులకు అంతరాయం ఏర్పడింది. వాహనదారులు స్థానిక ఎస్సై ఈ.శ్రీనివాసరావుకు సమాచారం అందించగా సిఐ నవీన్‌కుమార్, స్థానిక ఎస్సై తమ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పొక్లినర్ తీసుకు వచ్చి ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చెట్లు తీయించారు. వాహనదారులు కొన్ని గంటల పాటు ఇబ్బందికి గురయ్యారు. పోలీస్‌సిబ్బంది స్పందించి అంతరాయం లేకుండా చూసినందుకు వారికి వాహనదారులు ధన్యవాదాలు తెలిపారు.

# రైతులకు సంఘాల ద్వారా పరపతి : ఎపిఎం పైడి కూర్మారావు

ఆమదాలవలస, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతాల్లో చిన్న, సన్నకారు రైతులను ఆదుకోవడానికి వారి సంఘాలుగా ఏర్పాటు చేసి వారి అవసరాలను తీర్చుకోవడానికి ప్రభుత్వ రంగ సంస్థలు బ్యాంకుల ద్వారా పరపతిని కల్పించి ఆదుకోవడమే ప్రభుత్వ ధ్యేయమని వైఎస్సార్ క్రాంతిపథం అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు వివరించారు. కలివరం పంచాయతీలో మహిళా రైతులతో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతు ఉత్పత్తిదారులను సంఘాలుగా ఏర్పాటు చేసి రైతాంగానికి అధునాతన, నూతన పోకడలు తెలియపర్చడం, వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడం, ఆధునిక వ్యవసాయ పద్ధతులపై నిపుణులతో శిక్షణ ఇప్పించడం, రైతులకు అవసరమైన విజ్ఞాన యాత్రల ద్వారా అవగాహన కల్పించడం, అవసరమైన పనిముట్లు సమకూర్చుకోవడానికి వ్యవసాయ యాంత్రీకరణ, వారి వ్యవసాయ ఉత్పత్తుల సమకూర్పులో ఖర్చులను తగ్గించడంతో పాటు వారి ఆస్తులను ఇన్సురెన్స్ చేయించడం తదితర సేవలను ఉమ్మడిగా పొందడానికి అర్హత గల ప్రతి మహిళా రైతు కూడా ఈ రైతు ఉత్పత్తిదారుల సంఘాలలో సభ్యులుగా చేరాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ కోఆర్డినేటర్లు చంద్రరావు, రమణ, గ్రామ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మడ్డువలస ప్రాజెక్టు నీటిమట్టం పెరుగుదల

వంగర,సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

మడ్డువలస గొర్లెశ్రీరాములునాయుడు ప్రాజెక్టులు నీటి మట్టం పెరిగింది. ఇటీవల కురుస్తున్న వర్షాలు కారణంగా నీటిమట్టం పెరగడంతో మూడు ప్రధాన గేట్లు ఎత్తి 39,600 క్యూసెక్కుల నీటిని నాగావళి నదిలోకి విడిచిపెడుతున్నట్లు సంబంధిత ప్రాజెక్టు ఇంజనీర్లు శుక్రవారం తెలిపారు. ప్రాజెక్టు షిండే ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల కారణంగా సువర్ణముఖి, వేగవతి నదుల గుండా 40,360 క్యూసెక్కుల నీరు ప్రాజెక్టులోకి ఇన్‌ఫ్లో రూపంలో వచ్చి చేరుతున్నట్లు ప్రాజెక్ట్ ఎఇ నితిన్‌కుమార్ తెలిపారు. ప్రాజెక్ట్ నీటిమట్టం మరింత పెరిగే అవకాశాలు ఉన్నందున్న మరిన్ని ప్రధాన గేట్లు ఎత్తి నీటిని విడుదల చేయడం కొరకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. ప్రాజెక్ట్ పరిస్థితులు వంగర ఎంపిపి సురేష్‌ముఖర్జీ, తహశీల్దార్ డి.ఐజాక్, ఎంపిడిఓ బిహెచ్ శంకరరావు, ఎస్సై లోకేశ్వరరావు ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు. మడ్డువలస ఎగువ ప్రాంతాలైన కొప్పర, కొండచాకరాపల్లి, గీతనాపల్లి, కొత్తవలస, తదితర గ్రామాల్లో పర్యటించి ప్రజలను అప్రమత్తం చేయడానికి ఏర్పాట్లు చేశారు.

# వడ్డితాండ్రలో మెగా పారిశుధ్య కార్యక్రమం

సంతబొమ్మాళి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం వడ్డితాండ్ర గ్రామ పంచాయతీపరిధిలో శుక్రవారం జగనన్న స్వచ్ఛ సంకల్పంలో భాగంగా మెగా పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు పారిశుధ్యంపై అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు. అలాగే రహదారులు, వీధుల్లో పేరుకుపోయిన తడి,పొడి చెత్తలను తొలగించారు. ఈ సందర్భంగా స్వచ్ఛ సంకల్పంపై పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వడ్డితాండ్ర, కోటపాడు సర్పంచ్‌లు అట్టాడ రమణమ్మ, కోత ఇందిర, వైస్ ఎంపిపి ప్రతినిధి పొందల రామకృష్ణ, సర్పంచ్ ప్రతినిధి అట్టాడ తిరుపతిరావు, ఉపాధి ఎపిఓ వాసునాయుడు, వడ్డితాండ్ర కార్యదర్శి జి.తులసి,కోటపాడు కార్యదర్శి కె.వాసవి, చిన్నతుంగం కార్యదర్శి డి.శ్రీను, తాళ్లవలస కార్యదర్శి జి.విజయ్‌కుమార్, యమాలపేట కార్యదర్శి బి.కేశవ దండుగోపాలపురం బి.సాయి సిద్దార్ధ, సచివాలయం సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, సచివాలయం వాలంటీర్లు పాల్గొన్నారు.

# అధికారులు సమయపాలన పాటించాలి

జలుమూరు, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

మండలంలోని వెలుగు కార్యాలయంలో శుక్రవారం వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించినట్లు ఎఓ కె.సరేష్ తెలిపారు. ఎంపిపి వాన గోపి అధ్యక్షత వహిస్తూ రైతులకు విత్తనము నుంచి విక్రయం వరకు అన్ని రైతు భరోసా కేంద్రాల వద్ద లభ్యమగునని తెలిపారు. ప్రతి వ్యవసాయ సహాయకులు ఈక్రాప్ తప్పులు లేకుండా చేసి ధాన్యం కొనుగోలు సమయంలో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. అదే విధంగా అధికారులు సమయ పాలన పాటించాలని తెలిపారు. ఈ సమావేశానికి నరసన్నపేట సబ్ డివిజన్ సహాయకురాలు కె.రవీంద్రభారతి, సర్పంచ్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు మన్మధరావు, ఎంపిడిఓ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఈక్రాప్ కోసం నేడే చివరి అవకాశం

సంతబొమ్మాళి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండల పరిధిలో వరిసాగు చేస్తున్న రైతులందరూ వేసిన పంటను ఈక్రాప్ చేసుకోవడానికి శనివారంతో ముగుస్తుందని మండల వ్యవసాయ అధికారి శ్రీలక్ష్మి తెలిపారు. ఇంత వరకు ఈక్రాప్ చేయని రైతులు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని ఆమె సూచించారు. రైతులు తమ పంటపై ఈక్రాప్ నమోదు చేసుకోవడం వలన, పండించే పంటను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని లేని యెడల అమ్ముకోవడం కుదరదని ఏఓ అన్నారు. కావున రైతులందరూ చివరి రోజున ఈక్రాప్ నమోదు అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# ఆడిట్‌ను పరిశీలించిన ఎఓ కామేశ్వరరావు

జలుమూరు/నరసన్నపేట, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

నరసన్నపేట, పోలాకి మండలంలోని ప్రభుత్వ పాఠశాల 2021-22 విద్యా సంవత్సరంనకు గల ఆడిట్‌ను తనిఖీ చేసినట్లు నరసన్నపేట మండల విద్యాశాఖాధికారి ఉప్పాడ శాంతారావు తెలిపారు. ఆడిట్‌ను సమగ్ర శిక్షా ఎఓ కామేశ్వరరావు వచ్చి పరిశీలించారు. ఆడిట్ చేసేవారికి కొన్నిసూచనలు ఇచ్చారు. నరసన్నపేట 36, పోలాకి 20 స్కూల్స్ యొక్క ఆడిట్ చేసినట్లు ఆడిట్ అధికారి కె.సతీష్ తెలిపారు. ఈ ఆడిట్ ప్రధాన అంశాలు స్కూల్ గ్రాంట్స్ (నిధులు) రికార్డులు, బిల్లుల తనిఖీ చేశారు. నిధులు ఖర్చు పెట్టినవి సక్రమంగా ఉన్నట్లు తెలిపారు. పలు పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు, ఆడిట్ వారికి సహకరించిన సత్యం, పాల్గొన్నారు.

# భారీ యాక్షన్‌తో పవర్‌ఫుల్‌గా..

బాలీవుడ్ స్టార్ హీరోలు హృతిక్ రోషన్, సైఫ్ ఆలీ ఖాన్ హీరోలుగా పుష్కర్ గాయత్రీ దర్శకత్వంలో తెరకెక్కిన తాజా చిత్రం 'విక్రమ్ వేద'.. ఇటీవల తమిళంలో రిలీజ్ అయిన సూపర్‌హిట్ మూవీ విక్రమ్ వేదకు రీమేక్‌గా తెరకెక్కిన ఈచిత్రాన్ని ఎస్.శశికాంత్, చక్రవర్తి, రామచంద్ర, వివేక్ అగర్వాల్, భూషణ్ కుమార్ సంయుక్తంగా నిర్మించారు. మొదటి నుంచి అందరిలో ఈచిత్రంపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి.. ఈ మూవీ ఫస్ట్‌లుక్ టీజర్‌కు ఇప్పటికే విడుదలై మంచి స్పందన రాబట్టాయి.. గురు




వారం అధికారికంగా థియేట్రికల్ ట్రైలర్‌ను యూనిట్ విడుదలచేసింది.. ఇక ఎంతో పవర్‌ఫుల్‌గా ఇంటెన్స్‌గా భారీ యాక్షన్ అంశలతోసాగిన ఈట్రైలర్‌లోహృతిక్ రోషన్, సైఫ్ ఆలీఖాన్ ఇద్దరూ కూడ అద్భుతంగా ఆకట్టుకున్నారు. ముఖ్యంగా సామ్ సిఎస్ అందించిన బ్యాగ్రౌండ్ స్కోర్ ట్రైలర్‌లో ఎంతో బాగుండటంతోపాటుయాక్షన్, ఫైట్స్, ఛేజింగ్ సన్నివేశాలు అద్భుతంగా ఉన్నాయి.. సిఎస్ వినోద్ ఫొటోగ్రఫీ అందించిన ఈ మూవీ యొక్క ఒరిజినల్ వెర్షన్‌ను తెరకెక్కించిన దర్శక ద్వయం పుష్కర్ గాయత్రీ, దీన్ని బాలీవుడ్ ఆడియెన్స్‌ను ఆకట్టుకునేలా కొద్దిపాటి మార్పులతో తెరకెక్కించినట్టు తెలిసింది.. ప్రస్తుతం యూట్యూబ్‌లోమంచి వ్యూస్‌తో దూసుకెళుతున్న విక్రమ్ వేద ట్రైలర్, మూవీపై ఒక్కసారిఅంచనాలు పెంచేసింది.. ఈచిత్రం సెప్టెంబర్ 30న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# స్టార్ హీరో సూర్య ..42 విశేషాలు



తమిళస్టార్ హీరో సూర్య తెలుగులోకూడ అపారమైన అభిమానులను సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే.. రీసెంట్‌గా వచ్చిన విక్రమ్ మూవీలో సాలిడ్ క్యామియోతో తెలుగులో కూడ మంచి స్పందన రాబట్టుకున్నారు.. ఆయన హీరోగా పలు క్రేజీ ప్రాజెక్టులు ఒకదాని తర్వాత ఒకటి చేయగా, రీసెంట్‌గా దర్శకుడు శివతో తన 42వ ప్రాజెక్టును అనౌన్స్ చేశారు.. ఇపుడు ఈక్రేజీ ప్రాజెక్టునుంచి మేకర్స్ ఆసక్తికరమైన అప్‌డేట్ అందించారు. శుక్రవారం ఈసినిమాకు సంబంధించి సాలిడ్‌మోషన్ పోస్టర్ టీజర్‌ను రిలీజ్ చేస్తున్నట్టు ప్రకటించారు. అభిమానుల్లో ఈ అప్‌డేట్ మరింత ఆసక్తిని రేపుతోంది.. చాలా కాలం తర్వాత దేవిశ్రీ ప్రసాద్ సూర్యకు ఈచిత్రంతో సంగీతం అందించబోతున్నారు.

# ట్రైలర్ రిలీజ్ డేట్ ఫిక్స్....



నాగశౌర్య హీరోగా ఐరా క్రియేషన్స్ బ్యానర్‌పై ఉషా మూల్పూరి నిర్మాతగా అనీష్ కృష్ణ దర్శకత్వంలో తెరకెక్కుతున్నతాజా చిత్రం 'కృష్ణ వ్రింద విహారి'.. షేర్లి సెటియా హీరోయిన్‌గా నటిస్తోంది. ఈమూవీకి మహతి స్వరసాగర్ సంగీతం అందిస్తున్నారు.. రాహుల్ రామకృష్ణ, సత్య, వెన్నెల కిశోర్, రాధికా శరత్‌కుమార్ తదితరులు నటిస్తున్నారు. రొమాంటిక్ కామెడీ యాక్షన్ ఫిల్మ్‌గా రూపొందుతున్న ఈచిత్రం ఫస్ట్‌లుక్ టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. మూవీపై ఆసక్తి పెంచింది.. కాగా ఈమూవీ థియేట్రికల్ ట్రైలర్‌ను సెప్టెంబర్ 10న విడుదల చేయనున్నట్టు మేకర్స్ తెలిపారు..సాయి శ్రీరామ్ సినిమాటోగ్రాఫర్‌గాపనిచేస్తున్నారు. మూవీ హీరోగా నాగశౌర్యకు మరింత పేరు తెచ్చిపెడుతుందని యూనిట్ అంటోంది.. ఈచిత్రాన్ని సెప్టెంబర్ 23న భారీస్తాయిలోథియేటర్లలోరిలీజ్ చేయనున్నట్టు మేకర్స్ తెలిపారు.



# 'అజయ్‌గాడు' ఫస్ట్ లుక్ రిలీజ్



ఇటీవల విశ్వక్‌తోముద్ర వేసిన అజయ్ కతుర్వార్ తన రాబోయే చిత్రంతో ప్రేక్షకులను ఉత్తేజపరి చేందుకు సిద్ధమయ్యారు.. ఆయన ఇటీవల తనరాబోయే చిత్రానికి సంబందించిన సమాచారానిన సోషల్‌మీడియాలో పంచుకున్న సంగతి తెలిసిందే.. ప్రేక్షకులు ఎంతగానో ఎదురు చూస్తున్న ఫస్ట్ లుక్‌ను గురువారం రిలీజ్ చేశారు. టాలెంటెడ్ యంగ్ హీరోసత్యదేవ్ ఫస్ట్ లుక్ , టైటిల్‌ను ఆవిష్కరించారు. అనంతరం టీంకు శుభాకాంక్షలు తెలిపారు. అజయ్‌గాడు అనే టైటిల్ అందరినీ ఆకట్టుకుంటోంది.. అజయ్ కతుర్వార్ ఇపుడు తన ఫస్ట్ లుక్‌తో అందరి దృష్టిని ఆకర్షించారు. త్వర లోనే ఫైర్ టీజర్‌ను కూడ విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఈ ఉత్తేజకరమైన ప్రాజెక్టుకు అజయ్ కుతుర్వార్ దర్శకత్వం వహించారు.. చందనా కొప్పిశెట్టి సహకారంతో అజయ్ కుమార్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై స్వయంగానిర్మించారు. అందాల భామలు భానుశ్రీ, శ్వేతా మెహతా హీరోయిన్లుగా నటిస్తున్నారు. అజయ్ నాగ్, హర్ష హరి జాస్తి సినిమాటో గ్రఫీ అందిస్తున్నారు.. రాగాల 24 గంటల్లో, అలాంటి సిత్రాలు..వంటి అనేక ఇతర చిత్రాల్లో ముఖ్యపాత్రల్లో కన్పించిన తర్వాత ఆయన తిరిగి ఈచిత్రంతో ప్రేక్షకుల మందుకు రాబోతున్నారు.



# 'గాడ్‌ఫాదర్' నుంచి నయన్ లుక్

మెగాస్టార్ చిరంజీవి క్రేజీ ప్రాజెక్టు 'గాడ్‌ఫాదర్' కోసం ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. బాలీవుడ్ సూపర్‌స్టార్ సల్మాన్‌ఖాన్ ఈ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో పవర్‌ఫుల్ రోల్ పోషిస్తు న్నారు. అలాగే చాలా మంది ప్రముఖ నటీనటులు కీలకపాత్రల్లో నటిస్తున్నారు. మెగాస్టార్ చిరంజీవి తొలిసారి ఈచిత్రంలో సాల్ట్ అండ పెప్పర్ లుక్‌లో కన్పిస్తున్నారు.. చిరంజీవి పాత్రను పరిచయం చేస్తూ ఇటీవల విడుదలైన గ్లింప్స్, టీజర్‌కు మంచి స ్పందన వచ్చింది.. కాగా గురువారం ఈసినిమాలో నయనతార పాత్ర ఫస్ట్‌లుక్‌ను రివీల్ చేశారు. ఇందులో ఆమె సత్యప్రియ జైదేవ్ పాత్రను పోషిస్తున్నారు.. నయనతార కాటన్ లినెన్ చెకర్డ్ చీరలో సాంప్రదాయకంగా కన్పిస్తోంది.. టైప్‌రైటర్‌లో లెటర్‌ను రెడీచేస్తూ ఇంటెన్స్‌లుక్‌లో కన్పించింది.. త్వరలోనే చిత్ర యూనిట్ మ్యూజికల్ ప్రమోషన్స్‌ను స్టార్ట్ చేయనున్నారు. పూరి జగన్నాథ్, సత్యదేవ్ ఇతర ముఖ్యపాత్రలు పోషిస్తున్నారు. ఈచిత్రానికి మోహన్‌రాజా దర్శకత్వం వహిస్తుం డగా, ఆర్‌బి చౌదరి, ఎన్‌వి ప్రసాద్ నిర్మిస్తున్నారు. కొణిదెల సురేఖ సమర్పిస్తున్నారు. భారీ స్థాయిలో ఈచిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈచిత్రం ఈ ఏడాది అక్టోబర్ 5న దసరా కానుకగా విడుదల కానుంది.



న్యూ ఫొటోషూట్: ఆలియాభట్

# ఫ్యాన్స్‌కు గ్లామర్ ట్రీట్



మంచి క్యారెక్టర్లతోమలయాళంలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు ఐశ్వర్యలక్ష్మి.. హీరోయిన్‌గానే కాకుం డా చాలా సినిమాల్లో మంచి బలమైన పాత్రల్లో ఆమె మెప్పిం చారు.. భాషతో సం బంధం లేకుండా దక్షిణాదిన బిజీగా మారారామె.. మలయా ళంలో ఏడాదిలో ఏకాఎకిన నాలుగు సినిమాలు చేస్తున్నారు.. ఇపుడు తెలుగు, తమిళంలో కూడ బిజీ అయ్యారామె.. ప్రస్తుతం పొన్నియన్ సెల్వన్ అనే సినిమాలో ప్రత్యేక పాత్రలో ప్రేక్షకులను మెప్పించ నున్నారు.. కాగా సోషల్‌మీడియాలో ఈ బ్యూటీ పోస్ట్‌చేస్తున్న గ్లామరస్ ఫొటోలు నెటిజన్లకు ఆకట్టుకుం టున్నాయి..తాజాగా ఈ భామ చీరలోగ్లామర్ ట్రీట్‌ను అభిమానులకు అందించింది..

# హాలీవుడ్ ప్రముఖ ఫెస్ట్‌లో దర్శకధీరుని సినిమాలు

దర్శకధీరుడు ఎస్ఎస్ రాజమౌళి ఇండియన్ సినిమా రూపు రేఖలను మార్చివేసిన ఘనత దక్కించుకున్న సంగతి తెలిసిందే.. తన సినిమాలో రానున్న రోజుల్లో భారీ మొత్తంలో సీక్వెన్స్‌ను అలాగే ఎన్నో పాన్‌ఇండియా సిని మాలు ప్రంచ వ్యాప్తంగా గుర్తింపుతెచ్చుకునే దర్శకునిగా నిలిచారాయన.. ఆయన



స్ఫూర్తితో ఎంతోమంది యువ దర్శకులతోపాటు సీనియర్ దర్శకులు కూడ సీక్వెల్స్‌ను చేస్తున్నామని బహిరంగంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. కాగా రాజమౌళి తాజాగా తెరకెక్కించిన బ్లాక్ బస్టర్ మూవీ ఆర్‌ఆర్‌ఆర్ హాలీవుడ్ స్థాయిలో భారీఎత్తున గుర్తింపు తెచ్చుకుంది కూడ .. తాజాగా యుఎస్‌లో జరగబోయే హాలీవుడ్ ప్రముఖ ఫిల్మ్ ఫెస్టివల్ బియాండ్ ఫెస్ట్‌లో మన రాజమౌళి చేసిన సినిమాల్లో కొన్ని ప్రదర్శించబోతు న్నారు.. భారీసంఖ్యలో ఆడియెన్స్ పాల్గొననున్న ఈ ఫెస్ట్‌లో ఈనెల 30న ఆర్‌ఆర్‌ఆర్ థియేటర్ ఐమ్యాక్స్‌లో ప్రదర్శించనున్నారు. తదుపరి మూవీగా అక్టోబర్ 1న ఈగ, బాహుబలి పార్ట్ 1,2 , అక్టోబర్ 21న మగధీర, 23న మర్యాదరామన్న చిత్రాలు అక్కడే ప్రదర్శించనున్నారని తెలిసింది.

# సూపర్‌గుడ్ ఫిల్మ్స్ 'టాప్ గేర్'



పవర్‌హౌస్ ఆఫ్ టాలెంట్ ఫహద్ ఫాసిల్ 'పుష్ప'తో టాలీవుడ్‌లో గ్రాండ్ ఎంట్రీ ఇచ్చారు.. ఫహాద్ తన తదుపరి చిత్రం కోసం ప్రముఖ నిర్మాణ సంస్థ సూపర్ గుడ్ ఫిల్మ్స్‌తో పనిచేయటానికి సిద్ధంగా ఉన్నారు.. ప్రొడక్షన్ హౌస్‌లో వస్తున్న 96వ చిత్రమిది.. సుదీప్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈచిత్రానికి టాప్ గేర్ అనే టైటిల్ ను క్రటించారు.. టైటిల్ పోస్టర్‌లో లుంగీ కట్టుకున్న ఫహాద్ జీపుపై నిలబడి ప్రజలకు అభివాదంచేస్తూ కన్పించారు. పోస్టర్‌లో సూచించినట్టుగా టాప్ గేర్ మాస్ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఉండబోతోంది.. కాగా శుక్రవారం నుంచి కసినిమా రెగ్యులర్ షూటింగ్‌ను ప్రారంభించనున్నట్టు మేకర్స్ తెలిపారు. ఆర్‌బిచౌదరి సమర్పణలో అత్యంత భారీ బడ్జెట్ నిర్మాణ విలువతో రూపొందనుంది.. ఈచిత్రానికి సంబంధించిన ఇతర నటీనటులు., సాంకేతిక నిపుణుల వివరాలనుత్వరలో ప్రకటించనున్నారు.

# బ్యూటీకి లక్కీ ఛాన్స్!



రొమాంటిక్ లవ్‌స్టోరీగా ఆషికీ, ఆషికీ2 ఎంతటి సంచలన విజయాలు సాధించాయో తెలిసిందే.. ఇపుడు ఆషికీ3 చిత్రీకరణకు రంగం సిద్ధమవుతోంది.. ఈచిత్రంలోనటించే హీరోయిన్ ఎవరనేదానిపై చాలా రోజులుగా ఆసక్తిగా మారింది.. తాజా సమాచారం ప్రకారం ఈచిత్రంలో బిగ్‌బాస్ ఫేం షెహనాజ్ గిల్ హీరోయిన్‌గా నటించనుందనే ప్రచారం సాగుతోంది.. కాగా దేశంలో ఎక్కువమంది ఫాలోవర్స్ ఉన్న నటిగా ఆమెపేర్కొంది ప్రస్తుతం ఈ భామ సల్మాన్ ఖాన్‌తో 'భాయిజాన్' అనే చిత్రంలో నటించటంతో హాట్ టాపిక్ అయ్యింది.. కాగా ఆషికీ3 భామగా షెహనాజ్ ఎంపికైందనే టాక్ విన్పిస్తోంది. .పూర్తి వివరాలు తెలియాలంటే కొద్దిరోజులు వెయిట్ చేయాల్సిందే మరి.

# 'అలిపిరికి అల్లంత దూరంలో..'

కాస్కేడ్‌పిక్చర్స్‌పతాకంపై నూతన నటుడు రావణ్ నిట్టూరు హీరోగా రమేష్ డబ్బుగొట్టు, రెడ్డి రాజేంద్ర.పి నిర్మిస్తున్న చిత్రం 'అలిపిరికి అల్లంత దూరాన'.. స్టార్ డైరెక్టర్ నందిని రెడ్డి వద్ద సహాయ దర్శకుడిగా పనిచేసిన ఆనంద్.జె ఈచిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. రాబర్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈచిత్రం టీజర్‌నువిడుదలచేశారు.. నిముషం 50 సెకన్ల నిడివిగల టీజర్ ఆద్యంతం ఆకట్టుకుంది.. టీజర్‌లో కథా నేపథ్యాన్నిచాలా ఆసక్తికరంగా రివీల్ చేశారు. తిరుపతిలో ఫొటోల షాపు పెట్టుకోవాలని తపించే హీరో, అతనికి ఒక అందమైన ప్రేమకథ, సరదాగా సాగిపోతునన అతని జీవితాన్ని ఒక మనీబాగ్ ఊహించని మలుపు తిప్పుతుంది.. ఈ క్రమంలో వచ్చిన సంఘటనలు కథపైచాలా క్యూరియా సిటీని పెంచాయి.. రావణ్ అద్భుతమైన నటన కనబరిచారు.. టీజర్‌లో కన్పిం చిన మిగతా నటీనటులంతా చక్కని అభినయం కనబరిచారు. టీజర్ ఫణి కళ్యాణ్ అందించిన నేపథ్య సంగీతం బ్రిలియంట్‌గా ఉంది.. డిజికె కెమెరా పనితనం డీసెంట్‌గా ఉంది.. తిరుపతి నేపథ్యంలో వస్తున్న ఈచిత్రంపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి... ఇప్పటికే విడుదలైన మా తిరుపతి ..పాటకు అన్ని వర్గాల ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తోంది. మా తిరుపతి పాట రిలీజ్ అయిన రోజు నుంచి వరుసగా12 రోజులుటాప్ ట్రెండింగ్‌లో ఉంటూ 30లక్షలు పైగా వ్యూస్‌ను సాధించి చార్ట్‌బస్టర్ హిట్‌గా నిలిచింది.. నూతన దర్శకుడు ఆనంద్ తన తొలి సినిమాతోనే తనకంటూ ప్రత్యేక మార్క్ చూపించబోతున్నారని ప్రమోషనల్ మెటీరియల్ చూస్తే అర్థమవుతోంది.. నూతన నటీనటులతో నిర్మిస్తున్న చిత్రంలో శ్రీ వికిత, అంతకృతషా, బొమ్మకంటి రవీందర్, అమృత వర్షిణి లహరి గుడివాడ కీలకపాత్రల్లో నటిస్తున్నారు..



## నీట్‌లో జ్యోతిర్మయి ప్రతిభ



గజపతినగరం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

నీట్ ఫలితాల్లో స్థానిక పురిటిపెంట న్యూకాలనీకి చెందిన చందక జ్యోతిర్మయి తన ప్రతిభ చూపారు. జాతీయ స్థాయిలో 45, 263వ ర్యాంకు సాదించారు. జ్యోతిర్మయి 720 మార్కులకు గాను 555 మార్కులు సాదించారు. సెంట్రల్ జాబితాలో 20,077 ర్యాంకులో నిలబడ్డారు. విజయనగరం శ్రీ చైతన్య జూనియర్ కళాశాల డేస్ స్కాలర్‌గా చదివిన జ్యోతిర్మయి మంచి ర్యాంకు సాదించడం పట్ల యాజమాన్యం శుక్రవారం సత్కరించింది. జ్యోతిర్మయి తండ్రి రామకృష్ణ ప్రైవేటు ఉద్యోగి కాగా తల్లి బాగ్యలక్ష్మి కుమారి పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్నారు. తమ కుమార్తె సాదించిన ర్యాంకు పట్ల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వైద్యురాలుగా పేద ప్రజలకు ఉత్తమ సేవలు అందించడమే తన లక్ష్యమని జ్యోతిర్మయి ఈ సందర్భంగా విలేకర్లకు తెలిపారు.

## రోటరీక్లబ్ నేషన్ బిల్డర్ అవార్డుకు రవిబాబు ఎంపిక



బాడంగి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

విద్యారంగంలో చేస్తున్న విశేష సేవలకు గాను బాడంగి మండలం పిండ్రంగివలస పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా పనిచేస్తున్న వై.రవిబాబును ఉత్తమ ఉపాధ్యాయునిగా గుర్తించి రోటరీ ఇంటర్నేషనల్ సంస్థ వారు ప్రతిష్టాత్మక నేషన్ బిల్డర్ అవార్డుకు ఎంపిక చేశారు. ఈ అవార్డును రోటరీ ఇంటర్నేషనల్‌కు అనుబంద సంస్థ అయిన రోటరీక్లబ్ బొబ్బిలిలో ఈ నెల 10వ తేదీన శనివారం ఉదయం లోకబందు రెసిడెన్సీలో ఏర్పాటు చేస్తున్న అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో అందుకోనున్నారు. రోటరీ ఇంటర్నేషనల్ సంస్థ 209 దేశాల్లో ఏడు విభాగాల్లో విశేష సేవలు అందించిన వ్యక్తులకు అవార్డులు ప్రదానం చేస్తుంది. ఏడు విభాగాల్లో విద్యారంగం ఒకటి. ప్రతీ సంవత్సరం సెప్టెంబర్ నెలలో విద్యారంగంలో విశేష సేవలు అందిస్తున్న ప్రతిభ కలిగిన ఉపాధ్యాయులను గుర్తించి అవార్డులను అందిస్తోంది. దానిలో భాగంగానే పిండ్రంగి వలస ప్రదానోపాధ్యాయులు రవిబాబుకు ఎంపిక చేశారు. ఈ అవార్డుకు ఎంపికైన రవిబాబుకు కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు ఉపాధ్యాయులు అబినందనలు తెలిపారు.

## పంచాయతీ కార్యాలయం ముందే కానరాని పారిశుద్ధ్య పనులు



శృంగవరపుకోట, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

గ్రామాభివృద్ధికి, ప్రజల సమస్యలు పరిష్కారానికి పాటుపడాల్సిన గ్రామ పంచాయతీ పెద్దలే తమ గ్రామ పంచాయతీ కార్యాలయం ముందే పెద్ద సమస్య భూత అద్దంలో కనబడినా పట్టించుకోకపోవడం విశేషం. ఎస్.కోట నియోజకవర్గంలోని నియోజకవర్గ కేంద్ర బిందువైన ఎస్.కోట మేజర్ పంచాయతీ కార్యాలయం ముందే ఈ సమస్య చోటు చేసుకుంది. పంచాయతీ కార్యాలయం ముందే పెద్ద మురుగు నీటి కాలువ, అందులో పెద్దఎత్తున పేరుకుపోయిన చెత్తచెదారం, దీంతో పూడికతీతలు ఎప్పటికప్పుడు చేపట్టక పోవడంతో నిండుకుండలా మురుగునీటి కాలువ దర్శనమిస్తుంది. ఇక కాలువ నుంచి పెద్దఎత్తున దుర్వాసన రావడంతో చుట్టు పక్కల ఉన్న స్థానిక ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారు. అంతేకాకుండా అంటు వ్యాధులు ప్రబలే అవకాశం లేకపోలేదని స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. మరి పంచాయతీ కార్యాలయంలో ముందుఏ ఇలా అపారిశుద్ధ్యం నెలకున్నా పంచాయతీ పెద్దలే పట్టించుకోకపోతే మరి ఇక పట్టణ వీధుల్లో అపారిశుద్ధ్యం ఏ మేరకు తాండవిస్తుందో ఆలోచించాల్సిందే. అందుకే ముందు ఇంట గెలిచి రచ్చ గెలవమంటారు. మరి పంచాయతీ పెద్దలు, అధికారులు ఏ మేరకు స్పందిస్తారో ఏ మేరకు చర్యలు చేపడతారో వేచి చూడాలి్సందే

## 13లోగా ఇ-క్రాప్ నమోదు చేసుకోవాలి

బొండపల్లి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త



ఈ నెల 13వతేదీలోగా రైతులు ఇ-క్రాప్ నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ తాళ్ళపూడి కృష్ణ కోరారు. మండలంలోని గొట్లాం గ్రామంలో శుక్రవారం మండల వ్యవసాయాధికారి పి.వి.మల్లికార్జునరావు అద్యక్షతన గొట్లాం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో మండల వ్యవసాయ సలహా మండలి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్య అతిథిగా పాల్గొన్న సలహా మండలి చైర్మన్ తాళ్ళపూడి కృష్ణ మాట్లాడుతూ రైతులందరూ సకాలంలో తమ పంటను ఇ-క్రాప్ నమోదు చేసుకోవాలని, పి.ఎం కిసాన్ పతకమునకు అర్హులైన రైతులు ఇకెవైసి తప్పక చేసుకోవాలని కోరారు. రైతులు వ్యవసాయం సంబందిత సేవలను రైతుభరోసా కేంద్రాలు ద్వారా పొందాలని సూచించారు. ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ మహంతి రమణ మాట్లాడుతూ రైతులకు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ద్వారా పంట రుణాలను అందిస్తామన్నారు. వ్యవసాయశాఖ ద్వారా అందిస్తున్న పథకాలను రైతులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఉద్యానవనాధికారి రాజశేఖర్, సలహామండలి సభ్యులు సత్యనారాయణ, శ్రీను, అప్పారావు, మహిళా సభ్యురాలు లక్ష్మి, మీసాల తులసీరావు, మాజీ ఎంపిటిసి మండల రామునాయుడు, వ్యవసాయ విస్తరణాధికారి సంతోష్, గ్రామ ఉద్యానవన సహాయకులు సిరి చందన, పలువురు రైతులు పాల్గొన్నారు.

## జోరువానలో గడప గడపకు డిప్యూటీ సిఎం



సాలూరు, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

గత రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా జోరుగా కురుస్తున్న వర్షం వలన కనీసం ఎవరు బయటకు రాలేని పరిస్థితి నెలకొంది. కానీ ఇవేవీ పట్టించుకోకుండా గిరిజన సంక్షేమశాఖ మంత్రి, డిప్యూటీ సిఎం పీడిక రాజన్నదొర మండలంలో ఉన్న కూర్మరాజుపేట గ్రామంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. శుక్రవారం ఆ గ్రామంఆనికి చేరుకున్న డిప్యూటీ సిఎం వైకాపా నాయకులు, కార్యకర్తలు గ్రామ సచివాలయ సిబ్బందితో ఇంటింటికి వెళ్ళి వారికి అందుతున్న సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. వారు చెప్పిన సమస్యలను తెలుసుకుని త్వరితగతిన పరిష్కరించాలని సంబందిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. జగన్మోహన్‌రెడ్డి పాలనలో ప్రజాప్రతినిధులు, అధికారులు ఎప్పుడూ అండగా ఉంటారనడానికి జోరు వానను లెక్క చేయకుండా డిప్యూటీ సిఎం గడపగడపకు మన ప్రభుత్వంలో పాల్గొనడం ఆయన ఒక్కరికే సాధ్యమని అందుకే రాష్ట్రంలోనే సాలూరు నియోజకవర్గంలో ఈ కార్యక్రమం రాజన్నదొర ఆధ్వర్యంలో నెంబర్‌వన్‌గా నిలిచిందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ రెడ్డి పద్మావతి, రెడ్డి సురేష్, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు వ్యవసాయ అధికారులు అండగా నిలవాలి

నెల్లిమర్ల, సెప్టెంబరు 9 ప్రభాతవార్త

ఖరీఫ్ సీజన్‌ను దృష్టిలో పెట్టుకుని రైతులకు వ్యవసాయ అధికారులు ప్రయోజనకరమైన సూచనలు ఇవ్వాలని ఎంపీపీ అంబళ్ల సుధారాణి సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల వ్యవసాయ శాఖ సలహా మండలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎంపీపీ సుధారాణి మాట్లాడుతూ అవసరమైన ఎరువులను తెప్పించి రైతులకు అందుబాటులో ఉంచాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. దక్షిణ మధ్య రైల్వే సలహా మండలి సభ్యుడు అంబళ్ల శ్రీరాములు నాయుడు, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ జమ్ము అప్పలనాయుడు, ఎంపీడీఓ జి.గిరిబాల, తహసీల్దార్ రమణరాజు, మండల వ్యవసాయ అధికారిణి ఎం.పూర్ణిమ, కమిటి సభ్యులు కంది శ్రీనివాస రావు, నడుపూరి పరిసినాయుడు, నీటిపారుదల ఇంజినీర్ పి.శ్రీనివాసరావు, ఎంఇఓ ఎ.కృష్ణారావు పాల్గొన్నారు.



## శృతి మించుతున్న శృంగార నృత్యాలు

### గతి తప్పుతున్న నిమజ్జనోత్సవాలు

గరివిడి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

గణనాధుని నిమజ్జనోత్సవాల్లో శృంగార నృత్యాలు శృతిమించుతున్నాయి. అసభ్య ప్రదర్శనలతో సభ్యసమాజం తలదించుకుంటోంది. మద్యం మత్తులో యువత చేస్తున్న అశ్లీల ప్రదర్శనలు సామాజికులను ఇబ్బందికి గురిచేస్తున్నాయి. రణ గొణ ధ్వనుల మధ్య ఫూటుగా మద్యం సేవనంతో యువత చేస్తున్న నృత్యాలు సనాతన సంప్రదాయాలను మంటగలుపుతున్నాయి. వినాయక నిమజ్జనోత్సవాలు సాంప్రదాయ బద్ధంగా దేవుని స్మరణతో భక్తి ప్రపత్తులతో నిర్వర్తించుకోనాల్సిన స్థితిలో అందుకు విరుద్ధంగా యువత ఆటపాటలతో అశ్లీల నృత్య ప్రదర్శనలతో నిర్వహిస్తుండటం గర్హణీయం. పండగలు సంప్రదాయ బద్ధంగా ఆనందోత్సహాలు మధ్య నిర్వర్తించుకుని దేవుని అనుగ్రహం పొందాల్సి ఉంది. భక్తితత్వంతో గణనాధుని పూచించుకొనాల్సిన యువత అందుకు బిన్నంగా వ్యవహరిస్తూ సంప్రదాయాలను మంట గలపడం బాధాకరం. నేటి తరం యువతీ, యువకులు ఆటపాటలతో నిమజ్జనోత్సవంలో కలిసి చిందువేయడం ఎంతైనా సిగ్గు చేటు పలువురు మహిళలు సైతం ఈ నిమజ్జనంలో నృత్యాలు చేయడం, తమ అవయవ ప్రదర్శనలు, కదలికలతో చూపరులకు రెచ్చగొట్టే విధంగా ఉండటం ఎంతైనా గర్హనీయం. ఉత్సవాలు ఆనందోత్సహాలు మధ్య సంప్రదాయబద్దంగా నిర్వర్తించుకుని సత్‌సంప్రదాయాన్ని సనాతన దర్మాన్ని విలువలను కాపాడే ప్రయత్నంలో యువత ముందుకు వెళితే భవిష్యత్ తరాలకు ఉత్తమ సందేశం ఇచ్చేవారమవుతామనన విషయాన్ని యువత గ్రహిస్తుందని ఆశిద్దాం, మద్యం మత్తు అశ్లీల ప్రదర్శనలు విడనాడి దేవుని సంబరాలు నేత్ర పర్వంగా నిర్వహించుకుంటారని ఆశిద్దాం. తమ పిల్లలకు విలువలు, సంప్రదాయాలు, సనాతన దర్మం పట్ల తల్లిదండ్రులు ఇతోపదేశం చేయాలని ఆకాంక్షిద్దాం.

## నిర్లక్ష్యం వహిస్తే సిబ్బందిపై చర్యలు తప్పవు



పాచిపెంట, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

మండలంలో రైతుల పంటలను ఈ పంట నమోదులో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని సాలూరు వ్యవసాయ సహయ సంచాలకులు మధుసూదనరావు హెచ్చరించారు. పనుకువలస, ఎ.కొనవలస రైతుభరోసా కేంద్రాలను శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుభరోసా కేంద్రాలకు వచ్చిన పొటాసు ఎరువు వేసుకోవాలని ఆయన రైతులను కోరారు. పణుకువలస రైతుభరోసా కేంద్రానికి 15 టన్నులు పి.కోనవలస రైతు భరోసా కేంద్రానికి 15 టన్నులు పోటాష్ ఎరువు వచ్చిందని బస్తాఎరువు ధర 1700 రూపాయలని చిరు పొట్టదశలో పోటాష్ వేసుకుంటే తెగుళ్ల నివారించవచ్చని ఆయన అన్నారు. నాణ్యత దిగుబడి పెరుగుతాయని సాధారణంగా వరిపంటలో దమ్ములో 20 కిలోల పొటాష్ వేసుకుని మళ్ళీ చిరుపొట్టదశలో 15 నుంచి 20 కిలోల వరకు వేసుకుంటే సరిపోతుందని మెట్లు పంటలలో కూడా విత్తనం వేసే దశలో తప్పనిసరిగా పొటాష్ ఎరువు వేసుకోవాలని పనుకువలస రైతుభరోసా కేంద్రంలో రైతులను ఉద్దేశించి అన్నారు. అలాగే ప్రస్తుతం ఎరువులు రైతులకు అందుబాటులో ఉన్నాయని విచక్షణారహితంగా యూరియా ఎరువును వాడవద్దని రైతులకు సూచించారు. రైతులు తమ పంటలను తప్పనిసరిగా ఈ కర్షక్‌లో నమోదు చేసుకోవాలని తెలిపారు. అలాగే ఆర్.ఒ.ఎఫ్.ఆర్ రైతులకు బ్యాంకుల ద్వారా పంట రుణాలను మంజూరు చేసేటట్లుగా చూడాలని వ్యవసాయ సిబ్బంది ఆదేశించారు. పి.కోనవలస రైతుభరోసా కేంద్రానికి వచ్చిన ఎరువులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కె.తిరుపతిరావు, ఎఇఒ హైమ గ్రామ వ్యవసాయ సహయకులు పాల్గొన్నారు.

## నీట మునిగిన వరిచేను.. రైతుల గగ్గోలు



మెంటాడ, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

గడచిన రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కాలువలకు గండ్లు పడి వరిచేను నీటమునిగాయి. మెంటాడ అనంతసాగరంనకు వచ్చే బట్టి కాలువ గండిపడి వర్షపునీరుతో పాటు కాలువ నీరు పంటపొలాలు పూర్తిగా వరిచేలు నీట మునిగాయి. దీంతో రైతులు దిక్కుతోచని స్థితిలో గగ్గోలు పెడుతున్నారు. ఎకరాకు వేలాది రూపాయలు మదుపులు పెట్టిన రైతులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. మండలంలో పిట్టాడ, చింతలవలస, జయతి, ఇప్పలవలస గ్రామాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. తుఫాన్ వలన నష్టం సంభవించిన నష్టపరిహారం అంచనా వేసి ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకుని రైతులను ఆదుకోవాలని ఆదిరెడ్డి దేవుడు, కెంగువ శంకరరావు, సిరిపురం రామ తదితరులు కోరుతున్నారు.

## పంటలో పూతపిందె రాలకుండా జాగ్రత్త పడాలి



రామభద్రపురం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

మండలస్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం శుక్రవారం ఎంపిపి చొక్కాపు లక్ష్మణరావు ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మండల వ్యవసాయాధికారి పాల్గొని ప్రసంగించారు. ప్రస్తుతం వాతావరణ పరిస్థితిపై వివరించి పత్తి పంటలో పూత పిందే రాలకుండా ముందుగా పొలంలో నీరు నిల్వ ఉంచకుండా చూడాలి. తరువాత ఒక బస్తా యూరియా లేదా సింగిల్ సూపర్ పాస్ఫెట్‌ని వెదజల్లుకోవాలన్నారు. కాపర్ ఆక్సిక్లోరైడ్ పొడిని లీటరు నీటికి మూడు గ్రాములు మందుని ఎకరాకు 200 లీటర్ల ద్రావణాన్ని మొక్క మొదళ్ళ వరకు తడిచే విధంగా పిచికారి చేసుకోవాలని తెలియజేశారు. అనంతరం ఎంపిపి చొక్కాపు లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రతిరైతు కూడా పంట నమోదు చేసుకోవానలి తెలియజేశారు. ఈ సమావేశంలో సలహా మండలి సభ్యులు, ఎంపిడిఒ రమామణి, రైతులు పాల్గొన్నారు.

## మడ్డువలస ప్రాజెక్టును సందర్శించిన ఎమ్మెల్యే జోగులు

వంగర, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త



వంగర మండలం మడ్డువలస గొర్ల శ్రీరాములునాయుడు ప్రాజెక్టును రాజాం నియోజకవర్గం శాసనసభ్యులు కంబాల జోగులు శుక్రవారం సందర్శించారు. ఇటీవల కురుస్తున్న వర్షాలు కారణంగా మడ్డువలస జలాశయం నీటిమట్టం పెరగడంతో ఆయన ఆకిస్మకంగా ప్రాజెక్టును సందర్శించి ప్రాజెక్ట్ పరిస్థితులు పట్ల సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో చర్చించారు. ప్రాజెక్టు పరిసర ప్రాంత గ్రామాల భూములకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రాజెక్టు వలన ఇబ్బందులు ఏమైనా ఉన్నట్లయితే వెనువెంటనే ఎప్పటికప్పుడు తెలియజేయాలని సంబంధిత యంత్రాంగానికి, మండలస్థాయి అధికారులకు, మండల నాయకులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ డి.ఐజాక్, ఎంపిడిఒ బిహెచ్.శంకరరావు, పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పార్టీనాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విజయనగరం వార్త

25 Glorious years

## రాష్ట్రస్థాయిలో జిల్లాకు మంచి పేరు తీసుకురావాలి

### సెపక్‌తక్రా చాంపియన్‌షిప్ ఫర్ బాయ్స్ అండ్ గర్ల్స్-2022 పోటీలకు బయలుదేరి వెళ్లిన జిల్లా క్రీడాకారులు



విజయనగరం (ప్రభాతవార్త)

ఈనెలలో 25వ సబ్ జూనియర్, 32వ సీనియర్ ఇంటర్ డిస్ట్రిక్స్ సెపక్‌తక్రా చాంపియన్‌షిప్ ఫర్ బాయ్స్ అండ్ గర్ల్స్-2022 పోటీలు ఈనెల 10వ తేదీ నుండి 12వ తేదీ వరకు రాజమండ్రిలోని బొమ్మూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగనున్నాయి. ఈ పోటీలలో పాల్గొనేందుకు విజయనగరం జిల్లా నుండి సబ్ జూనియర్ విభాగంలో బాలురు ఐదుగురు, బాలికలు ఐదుగురు, సీనియర్ విభాగంలో బాలురు ఐదుగురు, బాలికలు ఐదుగురు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా విజయనగరం జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు గురాన అయ్యలు, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి సి.హెచ్.వేణుగోపాల్, విజయనగరం జిల్లా సెపక్‌తక్రా అసోసియేషన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి వై.రాజేష్, రాష్ట్రస్థాయిలో జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని క్రీడాకారులను అభినందించారు. క్రీడాకారులతో పాటు కోచ్‌గా జె.రామారావు, మేనేజర్‌గా బి.భవానీ వ్యవహరిస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు ఎంఎస్ఎన్ రాజు క్రీడాకారులను అభినందించారు.

## నిర్వాసితులకు మౌలిక వసతులు కల్పించాలి

### భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి -రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ



విజయనగరం (ప్రభాతవార్త)

భోగాపురం విమానాశ్రయ నిర్వాసితులకు అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పించాలని, అధికారులను రాష్ట్ర విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ ఆదేశించారు. కాలనీల నిర్మాణం, మౌలిక వసతుల కల్పన నవంబర్ నాటికి పూర్తి కావాలని ఆయన స్పష్టం చేశారు. జిల్లాలో జరుగుతున్న వివిధ ప్రాజెక్టుల భూసేకరణ, ట్రైబల్ యూనివర్సిటీ, సాగరమాల, భోగాపురం విమానాశ్రయ భూసేకరణపై శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్‌లో సమీక్షించారు. ఆయా ప్రాజెక్టులకు సంబంధించి ఇప్పటి వరకు జరిగిన భూసేకరణ ప్రక్రియను, కోర్టు వివాదాలను జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ విమానాశ్రయానికి సంబంధించి మొత్తం భూసేకరణను వీలైనంత త్వరగా పూర్తి చేసి, శంకుస్థాపనకు సిద్ధం చేయాలని ఆదేశించారు. నిర్వాసితుల పునరావాస కాలనీలను నవంబర్ నాటికి పూర్తి చేయాలని సూచించారు. వారికి రోడ్లు, త్రాగునీరు, విద్యుత్, కాలువలు తదితర అన్ని మౌలిక వసతులతో పాటు అవసరమైన చోట పాఠశాలల ఏర్పాటుకు సర్వే చేయాలని సూచించారు. అలాగే ప్రస్తుతం జరుగుతున్న పంచాయతీరాజ్ రోడ్ల నిర్మాణ పనులను కూడా త్వరగా పూర్తి చేయాలన్నారు. కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయానికి చేపట్టిన భూసేకరణ ప్రక్రియపై ఆరా తీశారు. ఇప్పటికే దాదాపు భూసేకరణ ప్రక్రియ ఒక కొలిక్కి వచ్చిందని, దీనిలో వెంటనే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తారకరామతీర్ధ సాగర్ ప్రాజెక్టు నిర్మాణంపై సమీక్షిస్తూ సారిపల్లి గ్రామ సమ్యలపై చర్చించారు. సంబంధిత ఉన్నతాధికారులతో మాట్లాడి గ్రామస్థులకు న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జెడ్పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, ఆర్‌డిఓ సూర్యకళ, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, ఆర్‌డబ్ల్యుఎస్ సూపరింటెండెంట్ ఇంజనీర్లు, ఇతర అధికారులు, తహశీల్దార్లు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా సమీక్ష మండలి సమావేశం

పలాస, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

శుక్రవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలోజిల్లా సమీక్షా మండలి సమావేశాన్ని జిల్లా ఇన్‌చార్జ్. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యన్నారాయణ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర శాసన సభాపతి తమ్మినేని సీతారాం, రాష్ట్ర రెవెన్యూ శాఖమంత్రి ధర్మాన ప్రసాదరావు, జిల్లాపరిషత్ అధ్యక్షులు పిరియా విజయ, జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్‌తో పాటు రాష్ట్ర పశుసంవర్ధక పాడిపరిశ్రమ మరియు మత్స్యశాఖ మంత్రి, కాకినాడ ఇన్‌చార్జ్ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అప్పలరాజు మాట్లాడుతూ శివారు ప్రాంతాల్లో ఉన్న భూములకు సాగునీరు అందించే అవకాశాన్ని గురించి చర్చించారు. డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు మాట్లాడుతూ పోలాకి మండలంలో ఇంత వరకుకొన్నిభూముల్లో వరినాట్లు జరగలేదని, సముద్రతీర ప్రాంత గ్రామాల్లో పంట పొలాల్లోకి సముద్రం నీరు వస్తుందని, వరినారు ముదురుపోయిందని చెప్పగా బూస్టర్‌డోస్ వేయాలని, ఎరువులు రెండుసార్లు వేయాలని, శాస్త్రవేత్తలను తీసుకు వస్తామని జెడి చెప్పారు. జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ మాట్లాడుతూ తీర ప్రాంత రైతులకు ఒక అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి అవగాహన పర్చాలని జెడిని ఆదేశించారు. అలాగే హైస్కూల్ అప్‌గ్రేడ్ చేసి జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేసిన వాటి గూర్చిమాట్లాడడం జరిగింది. పలాస మండలంలో రెండు హైస్కూళ్లు అప్‌గ్రేడ్ కోసం ప్రతిపాదనలు పంపినట్లు మంత్రి సీదిరి అప్పలరాజు చెప్పారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్, జిల్లాఎస్పీ రాధిక, శాసనసభ్యులు రెడ్డి శాంతి, శాసన మండలి సభ్యులు పివిఎన్ మాధవ్, శాసన మండలి సభ్యులు దువ్వాడ శ్రీనివాస్, పార్లమెంటు సభ్యులు బెల్లాన చంద్రశేఖర్, డిసిఎంఎస్ అధ్యక్షులు చల్లా సుగుణ, డిసిసిబి అధ్యక్షులు కరిమి రాజేశ్వరరావు, జిల్లాగ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎస్.సువర్ణ, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.విజయ సునీత, వ్యవసాయశాఖ జెడి శ్రీధర్, వంశధార ఎస్ఇ డోల తిరుమలరావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ వరప్రసాద్, సమగ్ర శిక్ష ఎపిసి జయప్రకాష్, గృహ నిర్మాణ శాఖ పడి గణపతిరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బి.మీనాక్షి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఆట

# పాకిస్థాన్‌పై శ్రీలంక విజయం



దుబాయి: ఆసియాకప్ టోర్నీలో మంచి జోష్‌మీదున్న పాకిస్థాన్‌కు శ్రీలంక జట్టు ఝలక్ ఇచ్చింది. శుక్రవారం 12వ మ్యాచ్‌గా సూపర్‌ఫోర్ మ్యాచ్‌జరిగిన దుబాయిలో పాకిస్థాన్‌పై శ్రీలంక 18 బంతులు మిగిలి ఉండగానే ఐదు వికెట్ల తేడాతో విజయం సాధించింది. సూపర్‌ఫోర్ మ్యాచ్‌లో ఆల్‌రౌండ్ ప్రదర్శన చూపించిన శ్రీలంక టీమ్ పాకిస్థాన్ జట్టుపై సులువుగా విజయంసాధించింది. అటు బౌలింగ్‌లోప్రతిభనుచూపించి 121 పరుగులకే పాక్‌జట్టును కుప్పకూల్చింది. అలాగే బ్యాటింగ్‌లోకూడా పాక్‌బౌలర్లు ఎంత ప్రయత్నించినా దూకుడుగా ముందుకుసాగి ఐదు వికెట్ల నష్టానికి 124 పరుగులుచేసి జట్టు విజయం నమోదుచేసింది. ముందు

## ఆదివారం ఈరెండు జట్ల మధ్యనే ఫైనల్స్

బ్యాటింగ్‌చేసిన పాకిస్థాన్‌జట్టును 20 ఓవర్లలో 121 పరుగులకే ఆలౌట్‌చేసి శ్రీలంక బౌలర్లు పాక్ బ్యాటర్లను బెంబేలెత్తించారు. తదనంతరం బ్యాటింగ్‌చేపట్టిన శ్రీలంక 17 ఓవర్లలోనే నైదు వికెట్ల నష్టానికి 124 పరుగులుసాధించి విజేతగా నిలిచింది. ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా వనిందు హసరంగ డిసిల్వా ఎంపికయ్యాడు. 21పరుగులు ఇచ్చి మూడు వికెట్లు తీసాడు. మరో రెండు క్యాచ్‌లుకూడా అద్భుతంగా పట్టాడు. శ్రీలంక జట్టులో వనిందు హసరంగ పదిపరుగులుచేసాడు. బౌలింగ్‌లో తన ప్రతిభనుచూపించాడు. పాథుమ్ నిస్సంక 48 బంతుల్లో 55పరుగులుచేసి రాణించాడు. జట్టుస్కోరుబోర్డునుపెంచాడు. నిస్సంక అర్థసెంచరీతో అద్భుతంగా ఆటతీరు చూపించాడు. రాజపక్ష 24, కెప్టెన్ దనుస్ శనక 21పరుగులుచేసి లంక విజయంలో కీలకపాత్రపోషించారు. అయితే మరో ఓపెనర్‌గా వచ్చిన కుశాల్‌మెండిస్, నెంబర్3గా వచ్చిన గుణతిలకలు డకౌట్‌గా వెనుదిరిగారు. తర్వాత వచ్చిన ధనంజయ డిసిల్వా 12 బంతుల్లో తొమ్మిదిపరుగులుచేసాడు. ఒకే ఒక్క బౌండరీసాధించి తక్కువస్కోరువద్దనే ఔట్ అయ్యాడు. దీనితో శ్రీలంక శిబిరంలో కంగారు పెరిగింది. కానీ ఓపెనర్ నిసాంక మద్దతుతో భానుక రాజపక్స 24 పరుగులుచేసి జట్టుకు ధైర్యం నింపాడు. ఇక పాక్‌బౌలర్లు హారిస్ రవూఫ్‌రెండు, మహ్మద్ హోస్నైన్ ఒక వికెట్‌తీసారు. అంతకుముందు పాకిస్థాన్ జట్టు 121పరుగులకే కుప్పకూలింది. మూడు ఓవర్లు మిగిలి ఉండగానే శ్రీలంకకకు విజయం అందించింది. పాకిస్థాన్ కెప్టెన్ బాబర ఆజమ్ 30, మహ్మద్‌నవాజ్ 26, రిజ్వాన్ 14పరుగులతో రాణించారు. మిగిలిన ఆటగాళ్లలో ఏ ఒక్కరూ మంచిగా రాణించలేకపోవడంతోపాటు జట్టుకు స్కోరును కూడా కనీసస్థాయిలో పెంచలేకపోయారు. దీనితోపాక్‌జట్టు 20 ఓవర్లు పూర్తిచేసి 121 పరుగులకే పరిమితం కావాల్సి వచ్చింది. శ్రీలంకతో ఇపుడు పాకిస్థాన్ ఆదివారంజరిగే ఫైనల్‌మ్యాచ్ అ్యంత ఉత్కంఠగా మారనున్నది.



## నా సెంచరీ నన్నే ఆశ్చర్యపరిచింది

### విరాట్ కోహ్లితో రోహిత్‌శర్మ ఇంటర్వ్యూ

**న్యూఢిల్లీ:** టి20ల్లో తొలిశతకం సాధించడం నాకే ఆశ్చర్యంగా ఉంది. ఆఫ్ఘన్‌మీద భారీ ఇన్నింగ్స్ తర్వాత టీమిండియా స్టార్ బ్యాటర్ కోహ్లి చేసిన వ్యాఖ్యలు. సెంచరీకోసం సుమారు 1080 రోజులపాటు నిరీక్షించి చివరకు ఆఫ్ఘన్‌తోజరిగిన మ్యాచ్‌లోసాధించి ఫాన్స్‌కు జోష్‌తెచ్చాడు. వచ్చే ప్రపంచకప్‌లో విరాట్‌కోహ్లి భారీగా పరుగులుచేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు అంచనావేసారు. మ్యాచ్ అనంతరం కెప్టెన్ రోహిత్‌శర్మ చేసిన ఇంటర్వ్యూలోకూడా కోహ్లి కొన్ని వ్యాఖ్యలుచేసాడు. ఆసియా కప్ వ్యక్తిగతంగా తనకెంత ముఖ్యమో జట్టుకూడా కీలకమేనన్నాడు. ఆసియాకప్ నాకౌట్ దశలో బయటకు వచ్చేసాం. ఒత్తిడి ఇఎక్కువగా ఉన్నా మనలక్ష్యం ఆసీస్ వేదిగా జరిగే టి20 ప్రపంచకప్. అందుకోసం జట్టును మరింతగా తీర్చిదిద్దాలని, ఓడిన మ్యాచ్‌లనుంచి పాఠాలు నేర్చుకున్నామని, విరామం తీసుకునేందుకు జట్టుసభ్యులంతా మద్దతుగా నిలిచారన్నాడు. ఎంతో రిలాక్స్‌డ్‌గా భావించానని, దీనితో ఆసియాకప్‌లో ఎంతోస్వేచ్ఛగా బ్యాటింగ్‌చేసానని అన్నాడు. బాగా ఆడితే జట్టువిజయంలో నాపాత్ర ఎక్కువ ఉంటుందని కోహ్లి అన్నాడు. సెంచరీచేసి సుమారు మూడేళ్లు కావస్తోంది. ఆతడి మొహంలో నవ్వు వికసించికూడా చాలాకాలమే అయింది. ఆఫ్ఘన్‌పై శతకంతో నవ్వులు విరిసాయి. ఈసారి నవ్వుతూ బ్యాట్‌తో అభివాదంచేసాడు. ఇక రాబోయే రెండుమూడునెలలు చాలాముఖ్యమని ఉత్తమ జట్లతో మ్యాచ్‌లు ఆడుతున్నామని, ఆస్ట్రేలియాకువెళ్లేందకు తగినంత వ్యవధి ఉందని, ప్రపంచకప్ తొలిమ్యాచ్‌నాటికి సన్నద్ధంగా ఉంటామనేదాంట్లో ఎలాంటి సందేహంలేదని విరాట్ పేర్కొన్నాడు. ఆఫ్ఘనిస్థాన్‌తోమ మ్యాచ్‌సందర్భంగా భారీ ఇన్నింగ్స్ ఆడటంపై కోహ్లితోచర్చించినట్లు రోహిత్ వెల్లడించాడు. రోహిత్‌కోహ్లి ఇంటర్వ్యూను బిసిసిఐ తన వెబ్‌సైట్‌లో పొందుపరిచింది.

## డైమండ్‌లీగ్ ట్రోఫీ సాధించిన నీరజ్‌చోప్రా





**న్యూఢిల్లీ:** భారత్ స్టార్ జావెలిన్‌త్రో అథ్లెట్ నీరజ్‌చోప్రా మరో అరుదైన ఘనత సాధించాడు. గత ఏడాది జరిగిన టోక్యో ఒలింపిక్స్‌లో స్వర్ణం చేజిక్కించుకున్న నీరజ్ తాజాగా జ్యూరిచ్‌లో జరిగిన డైమండ్ లీగ్‌లోనూ చోప్రా విజేతగా నిలిచాడు. డైమండ్‌లీగ్‌లో భారత అథ్లెట్ విజేతగా నిలవడం ఇదే తొలిసారి. మోచేతి గాయం కారణంగా కామన్వెల్త్‌గేమ్స్‌కి దూరంగా ఉండిపోయిన 24 ఏళ్ల నీరజ్‌చోప్రా డైమండ్‌లీగ్‌లో తొలి దశలోనే 84.15 మీటర్లు జావెలిన్ విసిరాడు. కానీ చివరికి అది ఫౌల్‌గా తేలింది. కానీ తర్వాత రెండోసారి 88.44 మీటర్లు జావలిన్ విసిరిన నీరజ్‌చోప్రా టైటిల్‌ని సొంతంచేసుకున్నాడు. చోప్రా మిగిలిన మూడు సార్లు కూడా జావెలిన్‌ని 88 మీటర్లు, 86.11 మీటర్లు, 87 మీటర్లు, 83.60 మీటర్లు చొప్పున విసిరాడు. రెండోస్థానంలో నిలిచిన వ్లాలచ్ విసిరిన దూరం 86.94 మీటర్లు. జర్మనీ అథ్లెట్ వెబర్ 83.73 మీటర్లతో మూడోస్థానంలోనిలిచాడు. 2017, 2018 డైమండ్‌లీగ్ ఫైనల్స్ మీట్‌కు నీరజ్ అర్హత సాధించినా పతకం సాధించలేకపోయాడు. గత ఏడాది టోక్యో ఒలింపిక్స్‌లో స్వర్ణంతో సంచలనం సృష్టించిన నీరజ్ ఈ ఏడాది ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో రజతంతో మెరిసాడు.


## నా బాధ్యతపై నాకు స్పష్టత ఉంది



### భారత్‌జట్టు హెడ్‌కోచ్ రాహుల్ ద్రావిడ్

**దుబాయి:** ఆసియాకప్‌లో భారత్ తన చివరిమ్యాచ్‌లో ఆఫ్ఘనిస్తాన్‌తో ఆడిన తర్వాత మ్యాచ్‌ఫలితం టీమిండియాకు అటు ఆఫ్ఘనిస్తాన్‌కు కూడా ప్రయోజనం లేదు. ఈ మ్యాచ్‌కు రోహిత్ విశ్రాంతి తీసుకోగా కెఎల్‌రాహుల్ కెప్టెన్సీ బాధ్యతలుచేపట్టాడు. ప్రధాన కోచ్‌గా బాధ్యతలుచేపట్టాక రాహుల్ ద్రావడ్ మార్గదర్శకత్వంలో టీమిండియా పాల్గొన్న తొలి మెగా టోర్నీ ఇదే. కోచ్‌గా తన పాత్రపై తనకు స్పష్టత ఉందని భారత్‌కోచ్‌ద్రావిడ్ వెల్లడించాడు. టీమిండియా క్రికెట్‌పరంగా నాపాత్రగురించి నాకు స్పష్టంగా తెలుసునని, జట్టుసభ్యులకు కెప్టెన్‌కు మద్దతివ్వడమే నా కీలకమైన విధి అని వారిలోని ఉత్తమప్రతిభను వెలికితీసేందుకు సాయంచేస్తానని అన్నాడు. అయితే మైదానంలోకి దిగిన తర్వాతమాత్రం కెప్టెన్, ఆటగాళ్లు మాత్రమే ప్రణాళికలు అమలుచేస్తారని ఆసియా కప్ సూపర్‌ఫోర్‌లో తొలిరెండుమ్యాచ్‌లను ఓడిపోయాం. ఇలాంటిపిచ్‌లపై ఛేదనలో ప్రత్యర్థులను కట్టడిచేయడం అంత సులువుకాదని ఏదో రెండుమ్యాచ్‌లు ఓడిపోయాం కాబటి టీమిండియాను భయంకరమైన జట్టుగా చూడాల్సిన అవసరం లేదన్నాడు. ఓటమిలపైనే తీవ్రంగా ఆలోచిస్తూ ఉండమని, మేం గెలిచినా, ఓడినా ఒకేలా ఉండేందుకు ప్రయత్నిస్తామన్నాడు. మామార్గంలోమేం ఇలాగే ముందుకుసాగుతామని ద్రావిడ్ చెప్పాడు. కాగా ఈనెల 20నుంచి25వరకూ ఆసీస్‌తో మూడు టి20ల సిరీస్‌ను భారత్ ఆడనున్నది.

## క్రికెటర్‌కు ఆటోగ్రాఫ్ నిరాకరించిన ఎలిజబెత్ రాణి



**లండన్:** బ్రిటన్‌ను ఏడుదశాబ్దాలపాటు పాలించిన ఎలిజబెత్ రాణికి క్రికెట్‌అంటే అమితమైన ఇష్టం. ఇంగ్లండ్ పర్యటనకువెళ్లిన క్రికెట్ జట్లకు తన నివాసం బకింగ్‌హామ్ ప్యాలెస్‌లో విందు ఇచ్చేవారు. అలాగే టీమ్‌తో కలిసి ఫోటోలు కూడా దిగేవారు. కానీ 1977లో ఆస్ట్రేలియాకు చెందిన ఫాస్ట్‌బౌలర్ డెన్నిస్ లిల్లీకి మాత్రం ఆటోగ్రాఫ్ ఇచ్చేందుకు నిరాకరించారు. తాజాగా లిల్లీ ఈ విషయం గుర్తుచేసుకున్నారు. 1977లో మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో సెంటెనరీ టెస్టు మ్యాచ్ నిర్వహించారు. ఆ మ్యాచ్‌కి క్వీన్ ఎలిజబెత్ ముఖ్య అతిథిగా వచ్చారు. దాంతో ఇరుజట్ల కెప్టెన్లుతమ ఆటగాళ్లని ఎలిజబెత్‌రాణికి పరిచయం చేసారు. కానీ డెన్నిస్ లిల్లీని ఆస్ట్రేలియా కెప్టెన్ పరిచయం చేయగా ఆతడు తన జేబులోనుంచి ఒకపెన్ పేపర్‌తీసి క్వీన్ ఎలిజబెత్2 ఆటోగ్రాఫ్ ఆడిగాడు. కానీ రాయల్ ప్రోటోకాల్ కారణంగా ఎలిజబెత్‌రాణి స్టేడియంలో ఆతనికి ఆటోగ్రాప్ ఇచ్చేందుకు నిరాకరించారు. డెన్నిస్ లిల్లీ ఆ సంఘటనను నేడు గుర్తుచేసుకన్నారు. స్టేడియంలో వేలాదిమంది ప్రేక్షకులు, టివిల్లో లక్షలాదిమంది వీక్షిస్తుండగా ఎలిజబెత్‌రాణి ఆటోగ్రాప్ ఇవ్వడానికి నిరాకిరంచారు. ఆమెను ఆటోగ్రాఫ్ అడగడానికి కారణం ఆమె మాకు రాణి అని లిల్లీ చెప్పాడు. ఆ తర్వాత వారంరోజుల వ్యవధిలోనే ఆతనికి క్వీన్ ఎలిజెబత్ సంతకంచేసి మరీ ఒక ఫోటోను పంపించారని లిల్లీ గుర్తుచేసుకున్నాడు.

# బియ్యంపై సుంకం..నూకలపై నిషేధం



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:** దేశంలో ఆహారధాన్యాల నిల్వలపై ఆందోళన వ్యక్త మవుతున్న వేళ కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే గోధుమ, దాని ఆధారిత ఉత్పత్తుల ఎగుమతులపై ఆంక్షలు విధించిన ప్రభుత్వం తాజాగా బియ్యాన్ని కూడా ఆ జాబితాలో చేర్చింది. ఉప్పుడు బియ్యం తప్ప, అన్ని బాస్మతీయేతర బియ్యంపై 20శాతంమేర ఎగుమతి సుంకాన్ని విధిస్తూ కేంద్రం గురువారం సాయంత్రం ఉత్తర్వులు జారీచేసింది. దేశీయంగా సరఫరాలను పెంచడం కోసమే ఈ నిర్ణయం తీసుకుంది. తాజాగా నూకల ఎగుమతులపై పూర్తి నిషేధం విధిస్తూ శుక్రవారం మరో ప్రకటన చేసింది. అయితే ఇప్పటికే ఎగుమతికి సిద్ధంగా ఉన్న వాటికి మాత్రం ఆంక్షల నుంచి ఉపశమనం కల్పించింది. సెప్టెంబరు 15 వరకు ఈ మినహాయింపులు ఉంటాయని తెలిపింది. ఇప్పటికే ట్రక్కుల్లోకి లోడింగ్ ప్రారంభమైన, నౌకాశ్రయాలకు చేరిన నిల్వల ఎగుమతులను కూడా ఆంక్షల పరిధి నుంచి తప్పించింది. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా గోదాముల్లో గోధుమలు, బియ్యం నిల్వలు తగ్గాయని వార్తలు వచ్చిన విషయం విదితమే. గోధుమ నిల్వలు 14యేళ్ల కనిష్టానికి పడిపోయినట్లు ఇటీవల ఓ ఉన్నతాధికారి తెలిపారు. బియ్యం నిల్వలు కూడా పడిపోయినప్పటికీ, ఇంకా కేంద్రం విధించిన పరిమితి కంటే రెండింతలు అధికంగానే ఉన్నట్లు పేర్కొన్నారు. మరోవైపు కరోనా సంక్షోభం నేపథ్యంలో కేంద్రం ప్రవేశపెట్టిన ఉచిత రేషన్ పథకం ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన సెప్టెంబరు 30 తర్వాత కొనసాగించాలా, లేదా అనే అంశంపై ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఇక ఈ సారి ఖరీఫ్ సీజన్‌లో వరిసాగు గత యేడాదితో పోలిస్తే గణనీయంగా తగ్గినట్లు గణాంకాలు చెబుతున్నాయి.

## ఎడ్-టెక్ స్టార్టప్ కంపెనీ లిడో లెర్నింగ్ దివాలా

**ముంబై, సెప్టెంబరు 9:** పేటిఎం వ్యవస్థాపకుడు విజయ్ శేఖర్ శర్మ పెట్టుబడి పెట్టిన ఎడ్-టెక్ స్టార్టప్ కంపెనీ లిడో లెర్నింగ్ దివాలా తీసింది. కార్పొరేట్ వ్యవహా రాల మంత్రిత్వ శాఖ పోర్టల్‌లో కంపెనీ దివాలా కోసం దాఖలు చేసింది. లిడో లెర్నింగ్ తన వాటాదారుల నుంచి సెప్టెంబరు 5న మెజారిటీ పొందిన తర్వాత ఈ నిర్ణయం తీసుకుంది. ఈయేడాది ఫిబ్రవరిలో కంపెనీ కార్యకలాపాలను మూసివేసింది. కరోనా సమయంలో ఎడ్-టెక్ కంపెనీలు ఊపందుకున్నప్పటికీ అనతి కాలంలో నష్టాలయ్యాయి. ఏడు నెలల క్రితం 1200 మందిని కంపెనీ తొలగించింది. కరోనా మహమ్మారి తర్వాత స్కూల్స్, విద్యాసంస్థలు తెరచుకోవడంతో వ్యాపారం కోసం ఎడ్-టెక్ స్టార్టప్‌లు భారీగా నిధులను ఖర్చుచేశాయి. ఈ క్రమంలో భారీ తొలగింపులు తప్పలేదు. ఈ యేడాది మొత్తం 11వేల మందికిపైగా ఉద్యోగులను ఎడ్-టెక్ స్టార్టప్ కంపెనీలు తొలగించాయి. భారతీయ ఎడ్-టెక్ సంస్థలు ఈ యేడాది ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు కేవలం 733 మిలియన్ డాలర్లను మాత్రమే సేకరించగలిగాయి. గత యేడాది ఇదే కాలంలో సేకరించిన 1.92 బిలియన్ డాలర్లకంటే 61శాతం నిధుల లభ్యత తగ్గింది. కిండర్ గార్టెన్ నుంచి 12 వరకు గ్రేడ్ వరకు మ్యాథ్స్, సైన్స్, ఇంగ్లీష్ అండ్ కోడింగ్ కోసం చిన్న సమూహ ట్యూషన్‌ను అందించేలిడో లెర్నింగ్‌లో రోనీ స్క్రూవాలా పెట్టుబడులను పెట్టారు. రోనీ స్క్రూవాలా అప్‌గ్రాడ్, ఎంగురు వంటి ఎడ్-టెక్ సంస్థలకు మద్దతు ఇచ్చారు.





## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | (Rs. Per Kg) | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 106 |
| డ్రెస్స్‌డ్ | (Dressed) | 128 |
| విత్ స్కిన్ | (with skin) | 186 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 211 |

## ఐఫోన్ తయారీలోకి టాటా గ్రూప్ !

**ముంబై, సెప్టెంబరు 9:** ఆటోమొబైల్, ఐటి, స్టీల్ ఇలా వివిధ రంగాల్లో వ్యాపారాలు సాగిస్తున్న టాటా గ్రూప్ స్మార్ట్‌ఫోన్ తయారీలోనూ అడుగుపెట్టనున్నట్లు వార్తలు వస్తున్నాయి. భారత్‌లో ఐఫోన్ అసెంబ్లింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేసేందుకు తైవాన్‌కు చెందిన విస్ట్రన్ కార్పొరేషన్‌తో ఆ గ్రూప్ చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. విస్ట్రన్‌తో కలిసి ఎలక్ట్రానిక్ జాయింట్ వెంచర్‌ను భారత్‌లో ఏర్పాటు చేయాలని ఆ గ్రూప్ భావిస్తోందని సమాచారం. ఫోన్ల ఉత్పత్తి, సప్లయ్ చైన్, అసెంబ్లింగ్‌లో విస్ట్రన్ కార్పొరేషన్ నైపుణ్యాన్ని వినియోగించుకోవాలని టాటా గ్రూప్ భావిస్తోందని ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వ్యక్తి వెల్లడించినట్లు 'బ్లూమ్‌బెర్గ్' తెలిపింది. ఒకవేళ ఈ డీల్ ఓకే అయితే ఐఫోన్‌ను తయారు చేసే తొలి భారతీయ కంపెనీగా టాటా గ్రూప్ అవతరించనుంది. యాపిల్‌కు చెందిన ఐఫోన్లను తైవాన్‌కు చెందిన విస్ట్రన్ కార్పొరేషన్, ఫాక్స్‌కాన్ టెక్నాలజీ గ్రూప్ చేపడుతున్నాయి. భారత్, చైనాలో ఇవి ఐఫోన్లను అసెంబుల్ చేస్తున్నాయి. ప్రస్తుతం ఎక్కువశాతం కంపెనీలు ఫోన్ల తయారీ విషయంలో చైనాపైనే ఆధారపడడాన్ని తగ్గించుకోవాలని ఆయా కంపెనీలు భావిస్తున్నాయి. ఆపిల్ కూడా చైనాతో పాటు ఇతర దేశాల్లోనూ తయారీ చేపట్టాలని భావిస్తోంది. ఈ క్రమంలోనే టాటా గ్రూప్ విస్ట్రన్ గ్రూప్‌తో చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంలో రెండు గ్రూప్‌ల మధ్య ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. విస్ట్రన్ ఇండియాలో టాటా గ్రూప్ ఈక్విటీలు కొనుగోలు చేయొచ్చని, లేదంటే రెండు కంపెనీలు కలిపి ఓ కొత్త అసెంబ్లీ ప్లాంట్‌ను ఏర్పాటు చేయొచ్చని పేర్కొన్నాయి.



# వాణిజ్యం

## మళ్లీ పెరిగిన బంగారం, వెండి ధరలు

**ముంబై, సెప్టెంబరు 9:** బులియన్ మార్కెట్లో పసిడి, వెండి ధరల్లో నిత్యం మార్పులు, చేర్పులు చోటు చేసుకుంటాయి. మార్కెట్లో ధరలు ఒక్కోసారి పెరిగితే, మరికొన్ని సార్లు తగ్గుతూ వస్తుంటాయి. తాజాగా బంగారం, వెండి ధరలు మళ్లీ పెరిగాయి. శుక్రవారం ఉదయం వరకు నమోదైన ధరల ప్రకారం, దేశంలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.46,650 ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.50,890గా ఉంది. 22 క్యారెట్లపై రూ.250, 24 క్యారెట్లపై 270 మేర ధరలు పెరిగాయి. దేశీయంగా కిలో వెండి ధర రూ.1400 మేర పెరిగి రూ.54,200లుగా ఉంది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.46,650గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.50,890గా ఉంది. విజయవాడలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.46,650గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.50,890గా ఉంది. విశాఖపట్నంలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.46,650గా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.50,890లుగా ఉంది. విశాఖపట్నంలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.46,650గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.50,890గా కొనసాగుతోంది. దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.46,800గా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర



రూ.51,040గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.46,650, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.50,890లుగా ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.47,300 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.51,600గా కొనసాగుతోంది. కోల్‌కతాలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగా రం ధర రూ.46,650గా ఉండగా, 24క్యారెట్లధర రూ.50,890గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.46,700 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.50,940గా ఉంది. ఢిల్లీలో కిలో వెండి ధర రూ.54,200గా ఉంది. ముంబైలో కిలో వెండి ధర రూ.54,200గా ఉండగా, చెన్నైలో కిలో వెండి ధర రూ.59,500, బెంగళూరులో రూ.59,500, హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.59,500, విజయవాడలో రూ.59,500, విశాఖపట్నంలో రూ.59,500లుగా కొనసాగుతోంది.

## ఐపిఒకు అప్రమేయ ఇంజినీరింగ్





**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:** మెడికల్ ఎక్విప్‌మెంట్ తయారీ కంపెనీ అప్రమేయ ఇంజినీరింగ్ పబ్లిక్ ఇష్యూ బాట పట్టింది. ఇందుకు వీలుగా కేపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి ముసాయిదా ప్రాస్పెక్టస్‌ను దాఖలుచేసింది. ఇష్యూలో భాగంగా 50 లక్షల ఈక్విటీ షేర్లను తాజాగా జారీచేయనుంది. ఐపిఒ నిధులను వర్కింగ్ కేపిటల్, సాధారణ కార్పొరేట్ అవసరాలకు వినియోగించనున్నట్లు ప్రాస్పెక్టస్‌లో కంపెనీ పేర్కొంది. కంపెనీ ప్రధానంగా ఐసియూ, ఆపరేషన్ థియేటర్ల ఏర్పాటు, నిర్వహణ తదితర హెల్త్‌కేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సర్వీసులను అందిస్తోంది.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబై, సెప్టెంబరు 9:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం సానుకూలంగా ట్రేడింగ్‌ను ప్రారంభించిన సూచీలు మధ్యాహ్నం తర్వాత స్వల్పకాలం పాటు నష్టాల్లోకి జారుకున్నాఇయ. అక్కడ కనిష్టాల వద్ద కొనుగోళ్ల అండతో తిరిగి కోలుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాలు మార్కెట్లకు కలిసొచ్చాయి. చివరికి సెన్సెక్స్ 104.92 పాయింట్లు లాభపడి 59,793.14పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 34.60 పాయింట్లు లాభపడి 17,833.35 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.79.54 వద్ద స్థిరపడింది. టెక్ మహీంద్రా, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ మారుతి సుజుకి, టిసిఎస్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, యాక్సిస్ బ్యాంకు, విప్రో హిందుస్థాన్ యూనిలీవర్, ఐసిఐసిఐ బ్యాంకు, ఐటిసి వంటి షేర్లు పుంజుకున్నాయి. అల్ట్రాటెక్ సిమెంట్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎల్అండ్‌టి, బజాజ్ ఫైనాన్స్, టైటాన్, బజాజ్ ఫిన్‌సర్వ్, నెస్లే ఇండియా, సన్‌ఫార్మా, రిలయన్స్ డాక్టర్ రెడ్డీస్, హెచ్‌డిఎఫ్‌సి, భారతీ ఎయిర్‌టెల్ వంటి షేర్లు నష్టపోయాయి.

## పేనియర్‌బైతో యాక్సిస్ బ్యాంకు జట్టు

**ముంబై, సెప్టెంబరు 9:** మారుమూల ప్రాంతాల్లోనూ రిటైలర్లు, ఇతర కస్టమర్లకు కరెంటు, పొదుపు ఖాతాలను తెరిచే దిశగా ప్రైవేట్ రంగ దిగ్గజం యాక్సిస్ బ్యాంకు, డిజిటల్ సర్వీస్ నెట్‌వర్క్ పేనియర్‌బై జట్టు కట్టాయి. ఆధార్ ఆధారిత ఇ-కెవైసి విధానంతో స్థానిక దుకాణాల ద్వారా కూడా సులువుగా ఖాతాలను తెరిచేందుకు ఈ ఒప్పందం తోడ్పడగలదని యాక్సిస్‌బ్యాంకు గ్రూప్ ఎగ్జిక్యూటివ్ మునీష్ షర్దా తెలిపారు. గ్రామీణ, సెమీఅర్బన్ ప్రాంతాల్లోని వారు ఆర్థిక సర్వీసుల కోసం ప్రత్యేకంగా బ్యాంకు శాఖలకు వెళ్లాల్సిన అవసరంఉండని రీతిలో ఈ విధానాన్ని తీర్చిదిద్దినట్లు వివరించారు. ఖాతాను తెరిచేందుకు పలుపత్రాలు సమర్పించడం, సుదీర్ఘ ప్రక్రియలాంటి బాదరబందీ ఉండదని పేనియర్‌బై వ్యవస్థాపకులు ఆనంద్ కుమార్ బజాజ్ తెలిపారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.